శ్రీమదాంధ్ర విశ్వభారతము

పాంచభౌతిక పర్వము

ఉత్తరార్ధము

రామకృష్ణకటాక్ష

మొదటి ముద్రణ


ప్రతులు : 1000

జనవరి 1991

ప్రాప్తిస్థానము :
సుమిత్రా పబ్లికేషన్స్
23-332, జర్నలిస్టుకాలనీ
సి కె పల్లి పోస్టు
చిత్తూరు - 517 001.




వెల : రూ. 50/-




చిత్రకారుడు : శ్రీ గణేశా వారి

ముద్రాపకులు :
శ్రీ వెంకటేశ్వర ముద్రణాలయము,
జండామానువీధి, చిత్తూరు.

శ్రీరస్తు

ఆశీరక్షితలు

శ్రీ జయరాం నాకు నాలుగు దశాబ్దములనుండి పరిచితుడు

జయరాంది విశిష్టమైన విచిత్రమైన వ్యక్తిత్వము. లోకములో ఇట్టి వ్యక్తిత్వముగలవారు నా దృష్టిలో చాల అరుదుగానుందురు.

ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసము గావించు సమయమునుండియే వివిధ విషయాలమీద అత్యంత శ్రద్ధా సక్తులు కనుబరచే స్వభావముండేది. వీరిదొక మిత్ర మండలియుండేది. 1950 సంవత్సర ప్రాంతము అరగొండలో గ్రంథాలయములేదు. మిత్రు లక్కడక్కడ గ్రంథముల సేకరించి యొక చిన్న గ్రంథాలయము గావించారు. అందలి గ్రంధాలను పఠించేవారు. ఒక రొక రొక విషయముపై వ్యాసములువ్రాసి లిఖిత పత్రికను నడిపేవారు. ఆయ భ్యాసమే తదుపరి జీవితములో శ్రీ జయరాంతో గూడ కొందరిని పత్రికా సంపాదకుల గావించింది.

శ్రీ జయరాంలో కవితా స్రవంతి చిన్నతనములోనే స్రవింప సాగింది. చిఱుత ప్రాయములోనే వివాహాది శుభ సమయములకు పద్యరత్నా లితనినుండి చాలమంది పొందేవారు.

సాహిత్యములో ఇతని యభిరుచికి తగినట్లుగా మహాకవి పండితులు అష్టావధాని విద్యార్థి లోక శ్రేయమునే సదాకాంక్షించు కీర్తిశేషులు శ్రీ అల్లసాని రామనాధశర్మగారు గురువర్యులుగా సమకూరుట మరియొక భాగ్యము.

శ్రీ అల్లసాని రామనాధశర్మగారు మరింత విచిత్ర విశిష్ట వ్యక్తిత్వము గలవారు వారి ప్రతిభా వ్యుత్పత్తులకు అవధి యుండేదిగాదు. సంస్కృతాంధ్ర ఆంగ్ల సాహిత్యములలో వారి అభినివేశ మింతటిదని వాకొనుటకు

వీలుగాదు. వారి ప్రోత్సాహము శ్రీ జయరాంకు మరికొందరకు మిగుల నుపక రించింది. శ్రీ శర్మగారు సాహిత్య చర్చ కుపక్రమిస్తే ఆకలి దప్పులుగూడ మరిచేవారు. అనేక విషయాలు విద్యార్థుల హృదయాలకు హత్తుకొను విధంగా బోధిస్తూనే వుండేవారు. వారి పవిత్ర హృదయ కుహరమునుండి వెలువడిన విషయ పరంపరయే యీ గ్రథరాజమునకు ఆలంబనమని దీని పఠించినవారికి తప్పక అవగతము కాగలదు.

కవిత్రయ విరచిత శ్రీ మదాంధ్ర మహాభారతము లోక ప్రసిద్ధము గడియారము వారు రచించిన శివ భారతమును సుప్రసిద్ధమేకాని శ్రీ మదాంధ్ర విశ్వభారతము విన్నది కన్నదికాదు. ఇదియొక విచిత్రసృష్టి. సాహిత్యము లోనే దీని ప్రత్యేకత గోచరిస్తుంది.

భారతము మహేతి హాసము. అది కవి పుంగవులకు మహాకావ్య ముగ, పౌరాణికులకు బహు పురాణ సముచ్చయముగ, శాస్త్రజ్ఞులకు శాస్త్ర రాజముగ, నీతి విచక్షులకు నీతి శాస్త్రముగ వేదాంతులకు మహా వేదాంత గ్రంథముగ వైయాకరణులకు లక్షణ గ్రంథముగ ఎవరు ఏ విధముగా భావిం చిన వారి కావిధముగా గోచరించునని నన్నయ భట్టారకులు విశదీకరించారు. ఇదియు నంతియే. ఇందును పదునెనిమిది పర్వములేయున్నవి. భారతమున విషయ విస్తృతి విజ్ఞులకు సువిదితమే. ఈ గ్రంథ నామమునుబట్టి యిందు మరెన్నిరెట్లు విషయ విస్తృతి యిమిడియుండునో దాని నామమే వివ రిస్తుంది. ఇందులో పరమాణువుమొదలు పరమాత్మవరకు గల విశ్వ విశాల విషయాలకు స్థానముండునను విషయమున నిసుమంతయు సందియములేదు. కవిగారింకను ఆది పర్వమయిన పాంచభౌతిక పర్వమున నుత్తర భాగముననే యున్నారు.

శ్రీ మదాంధ్ర మహాభారత రచన కవిత్రయమునకు పదునొకండవ శతాబ్దమునుండి పదునాల్గవ శతాబ్దమువరకు పెక్కు ఒడుదుడుకులకు లోనై పూర్తియయినది. వాని యీ శతాబ్దమున మహా మహోపాధ్యాయులు ఉద్దండ

కవి పండితులు శ్రీశ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారొక్కరే భారతమునే గాక భాగవత రామాయణాది గ్రంథములగూడ పూర్తిగావించారు. వారి శక్తి యెంతటిదో మరి శ్రీ జయరాంగూడ అంతటి శక్తి సామర్థ్యములుండుట బట్టి యిట్టి యుద్గ్రంథ రచనకు బూనుకొన్నాడు.

కాలాను గణ్యముగ మహా గ్రంథముల రచించువారు అందున పద్య గ్రంథముల రచించువారు తగ్గుచున్నారు. పద్య గ్రంథముల చదువు ఓపిక గాని సమయముగాని సాహిత్య ప్రవేశముగాని యీ కాలమున తరుగుతున్నది పద్యము విద్యార్థుల కొక పెనుభూతముగ భయం గొలుపుతున్నది. అట్టి సమయమున ఇట్టి బృహద్గ్రంధమును జయరాం పద్య రూపమున రచింప బూనుట సాహసము. కాలచక్రములో మునుపటిస్థితి పునరావృతము తప్పక కాగలదను దృఢ విశ్వాసము శ్రీ జయరాంలో బలముగా పాదుకొన్నది. మన పూర్వపు గ్రంథములైన భారతాదులు చంపువులుగ కేవల పద్య గ్రంథ ములుగా నుండగా శ్రీ జయరాం గ్రంథమున గేయ కవిత్వమునుగూడా చేర్చి వినూత్న పద్ధతికి దారిచూపాడు.

శ్రీ మదాంధ్ర విశ్వభారతమున ఉత్తరార్థ భాగమును కొన్ని భాగా లను చదివాను. కవిత్వము సుందరము సుకుమారము, కథాకథనము చక్కగ సాగినది. శైలి అత్యంత రమణీయము. ఇందెక్కువగా చక్రవర్తుల చరిత్రలే చోటు చేసికొన్నవి. చాల కథలు చిరపరిచితములు అయినను రచనలోనవ్యత గోచరించి తీరుతుంది.

కొన్ని ముద్రణాలోపములు, కొన్ని యెడల చిన్న చిన్న వ్యాక రణ దోషములు దొరిలినవిగాన వానిని చక్కదిద్దుట యుచితము.

ఈ మహాగ్రంథ రచనకు పూనుకొని నిర్విఘ్నముగా కొనసాగి స్తున్న శ్రీ జయరాంకు రసహృదయులు సర్వదా సహాయ సహకారము లందివ్వగలరని, అందివ్వవలెనని నా ఆశ. అతని కృషికి భగవదనుగ్రహము

కలిగి తీరుతుంది. భగవంతు డతనికి సర్వశక్తి ప్రదాతకాగలడు అనతి కాలమునసే గ్రంథము పరిపూర్ణత నొందుతుంది. కార్యములన్నియు సుఖాంతములు శుభాంతములు కావలెనని మనసార భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జయరాంకివే నా శుభాకాంక్షలు!

గ్రంథకర్తకు తన్మిత్రులు మరిన్ని సద్గ్రంథా విర్భూతికి దోహదకారులగుదురు గాక!

లోకాస్సమస్తా స్సుఖినోభవన్తు.

నల్లపరెడ్డి వెంకటరెడ్డి,

చిత్తూరు.

కృతజ్ఞతలు

ఈ మహత్తర కావ్య యజ్ఞమునకు వెన్నుదన్నుగా విలిచి మానసిక దృఢత్వమును కలిగించిన సత్కవి శ్రీ వాసిలి వేంకట లక్ష్మీనరసింహారావు గారికి, నా హృదయదామంలో సర్వదా పదలంగా చోటుచేసుకొని, ఎత్తిన కలము దించవద్దని, ముందు ముందుకే పొమ్మని ఆప్యాయతతో ఆదేశించి మద్గురువులు శ్రీ వై. కే. వి. నరసింహాచార్యులకు, నన్నిప్పటికి కన్నబిడ్డలా అభిమానిస్తూ నాకు మార్గదర్శిగా, కవితా స్ఫూర్తిగా, నా హృదయంలో అమర మూర్తిగా శాశ్వతంగా నిలిచిపోయి, నన్నాశీర్వదించిన మద్గురువర్యులు విద్వాన్ శ్రీ నల్లపరెడ్డి వేంకటరెడ్డిగారికి, కవితా యజ్ఞానికి మానసికంగా నన్ను ఆయిత్త పఱచి, వెన్నుదట్టి భయముడిపి ప్రోత్సాహపరచిన సర్వశ్రీ యం. ఆర్. చంద్ర, సి. వేణు, ఇరువారం లోకనాథంగారికి, గ్రంధ ముద్రణకు ఆర్థికంగా సహాయం చేసిన మచ్ఛ్రేయోభిలాషులు, మిత్రులు, సాహితీ బంధువులైన పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

నమస్సులతో

రామకృష్ణ కటాక్షు,

(జయరాం)

మున్నుడి

ప్రకృతి చాల విచిత్రమైనది. విలక్షణమైనది. అనుగ్రహం కలిగినా ఆగ్రహంకలిగినా దానికి అంతముండదు. పుట్టిన ప్రతిజీవి మరణించుట ప్రకృతి ధర్మము. అట్టి ప్రకృతి బాహ్యాంతర శక్తుల పరిశోధన అత్యంత సాహసోపేత కార్యము.

అయినా నేటి మనిషి ప్రకృతితో అహరహం పోరాడుచూ గెలుపోటముల చవిచూస్తూ ముందునకే అడుగిడుచున్నాడు. అతని పరిశోధనకూడ ప్రకృతివలె అనంతమైనది. ఆ పరిశోధనల జయాపజయముల కించిత్ చిత్రణ తత్కాల చరిత్రాదులకు కించిద్వివరణ మాత్రమే. ప్రకృతిపై పోరాటమున మానవుని జయాపజయముల రేఖాచిత్రణ ఆనాటినుండి నేటివరకు జరిగిన జరుగుతున్న సాంఘిక జీవన విప్లవ విశ్లేషణమే శ్రీ మదాంధ్ర విశ్వభారతము.

ఇంతవరకు మానవుడు తెలిసికొన్న ప్రకృతి శక్తిదశ సహస్రాంశమున అత్యల్పముకన్న భూతకాల గెలుపోటములను సాంఘిక జీవన విధానమును జ్ఞప్తి యందుంచికొని వర్తమానముతో దానిని సమ్మేళన పఱచి భవిష్యన్నిర్మాణమునకు పునాదులు తీయుటకై మనిషి యనేక చిత్రాతి చిత్రములైన యంత్రముల సృజించినాడు. చివరకా యంత్రముల మధ్య తానొక జంత్రమై మనుగడ సాగిస్తున్నాడు. క్రమేపి బండబారుతున్న అతని గుండెకు రసస్పందన అవసరము. ఆరసార్ద్రతకు ఆలంబన కారకములు కళలు, ఆ చతుష్షష్టి కళలలో ప్రధానమైనవి సంగీత, సాహిత్య, నృత్య, చిత్ర శిల్పకళలు.

ఆ కళాకారుల జీవితము నిరంతర వేదనా పూరతములు, ఆవేదనలేనిదే హృదయ మథనము జరుగదు. హృదయ మథనములేనిదే లోకోత్తర కళా ఖండము కళాకారునినుండి వెలువడదు.

అట్టి కళాఖండమును సృష్టించడమే తన ధ్యేయంగా భావించిన మహోన్నతుడు, ప్రతిభావంతుడు, మహాభావుకుడు అవధాని శ్రీ అలసాని రామ

నాథశర్మ. ఆయన చావని కావ్యంవ్రాసి చనిపోతా" నంటూ మావంటి శిష్యుల దురదృష్ట వశాత్తు మొలకలచెఱువు రైలు ప్రమాదంతో కాలోపహతుడైనాడు.

ఆయన పరమపదించి నాలుగు దశాబ్దాలు గడచినా ఆయన అంతిమ కోర్కె నా హృదయంలో శాశ్వతంగా పాదుకొన్నది. ఆ కోరికను తీర్చాలనే పట్టుదల, సంవేదన, తపన, నా హృదయంలో ప్రారంభమైనవి. స్వర్గీయ శ్రీ రామనాథశర్మ ప్రేరణ కవితారసజ్ఞ, సత్కవి శ్రీ వాసిలి లక్ష్మీనరసింహారావు ప్రోత్సాహం, శ్రీ సి. డి. కె. రెడ్డి. శ్రీ బాలకృష్ణారెడ్డిగార్ల అలంబన నాకు ఎనలేని ఉత్సాహోద్దీపితములైనవి. తత్ఫలితమే శ్రీ మదాంధ్ర విశ్వభారతావతరణము.

ఈ కావ్యంలో ఇప్పటికి మొదటిదైన పాంచ భౌతికపర్వం రెండు భాగాలుగా రూపొంది విడుదలైనది. ఇంకా పదునేడు పర్వాలు పూర్తి కావలసి ఉన్నవి. రసహృదయులు ఇప్పటివలెనే సహాయ సహకారాల నందించగలిగితే కావ్యం త్వరలో పూర్తికాగలదని మనవి చేస్తున్నాను.

అటు వివిధ కావ్య శాస్త్ర పరిశోధన, ఇటు రచనావ్యాసంగము, ఒకవైపు వృత్తి నిర్వహణ, మతొవైపు ముద్రణా కార్యక్రమము కొంతైన వెసులుబాటు కలిగించ నందువలన ముద్రణాదోషముల సవరించలేక పోయాను రసహృదయులైన పాఠకాళి సహృదయుంతో మన్నింతురని విశ్వసిస్తున్నాను.

శ్రీ మదాంధ్ర విశ్వభారతాన్ని ఆ మూలాగ్రం చదివి ప్రోత్సాహించిన ఉద్దండ పండితుడు ముదిగొళం కృష్ణయ్య. శ్రీ వి. కృష్ణయ్యగార్లకు హృదయ పూర్వకములైన నా కృతజ్ఞతాభివందనములు.

భవదీయుడు,

రామకృష్ణశటాక్షు.

దిష్టి చుక్క

కాలం అనంతమని మన మనుకొంటున్నాము. అనంతమైన ఈ కాలానికి కూడా 'ఆది' అన్నది వున్నదని శాస్త్రజ్ఞు లంటున్నారు.

ఆధునిక పరిసరాల సహకారంతో మేధావులైన శాస్త్రజ్ఞుల నిరంతర పరిశోధనల తపస్సుల ఫలితంగా, ఈ బ్రహ్మాండం ఆవిర్భవించి రెండువేల అయిదుపందల కోట్ల సంవత్సరాలైనట్లు, సిద్ధాంతరీకరింప బడింది.

దాదాపు వేయికోట్ల మైళ్ళ వ్యాసం కలిగిన ఈ బ్రహ్మ గుడ్డులోని ద్రవ్యం కోటి టన్నుల బరువు వుండేదనీ, దాని మధ్య (కడుపు)లోని ఉష్ణోగ్రత ఆరుకోట్ల డిగ్రీలుండేదనీ, అందులోని ప్రోటీనులు, న్యూట్రానులు, ఎలక్ట్రానులు, న్యూట్రినోలు, అణుశకలాల ఒత్తిడికి తట్టుకోలేక బ్రహ్మాండం బ్రద్ధలైనందున అందులోని ద్రవ్యం చెల్లాచెదరై నలుదిక్కులకు విస్తరించి - ఆ తర్వాత పదిలక్షల సంవత్సరాలకు చల్లబడి సౌరకుటుంబం ఏర్పడిందనే, వాతావరణము, ప్రకృతి ఏర్పడి ప్రాణుల పుట్టుక ఏర్పడిందంటున్నారు శాస్త్రజ్ఞులు. నిముసానికి నలభై రెండులక్షల టన్నుల ఇంధనాన్ని ఖర్చుపెట్టి విశ్వాన్ని కాపాడుచున్న సూర్యుని బ్రహ్మాండ గర్భంనుండే సౌరకుటుంబం ప్రభవించిం దనీ, సూర్యునిలో ఇంధనం మరో మూడుకోట్ల సంవత్సరాలవరకూ సరిపోతుం దని వింటున్నపుడు సంభ్ర మాశ్చర్యాలు కలుగడమేగాక-బొత్తిగా నమ్మకం కుదరడంలేదు. కానీ చెబుతున్నవారు సాక్షికారం కలిగినవారు.

ఈ గొడవంతా యెందుకంటే - ఈ "విశ్వభారత" కవి వ్యాసమహర్షిలా మరో భారతాన్ని చెబుతాననుకొంటే - ఖగోళము, భూగోళము జన్యువులు. అణువులు, పరమాణువులు, వేదములు, షడ్దర్శనములు, షట్చక్రవర్తులు, షోడశ మహారాజులు, జానపద కథలు, చారిత్ర్యక సంఘటనలతో - తలాతోక లేని ఈబృహద్విషయంలో ఆది మధ్యాంతర హితుడై-ఆ కాళపుటంచులను దాటుకొంటూ, పాతాళపు లోతులను కొలుచుకొంటూ సర్వము తానై - తానే సర్వమై, ఈ మహా విశ్వ రజనకు మరో బ్రహ్మలా పూనుకొన్నాడు.

సాహిత్య ప్రక్రియలో సవ్యసాచివంటి ఈ కవిని గురించికానీ గాండీ వమువంటి ఈయన కలాన్ని గురించికానీ ఈయన మేధలో ఒదిగిన కవితల అక్షయ తూణీరాల దివ్య ప్రబంధాలను గురించిగాని చెప్పే సాహసం నాకు లేకపోయినా - "బావా! పాంచభౌతిక పర్వ ఉత్తరార్థము గురించి నాలుగు మాటలు వ్రాయ" మని ఆదేశించిన ఈ మహాకవి జయరామ్ ఆజ్ఞను ధిక్క రించలేక ఈ సాహసానికి పూనుకొన్నాను.

ఈయన కవిత్వము ఒకచో బ్రహ్మపుత్రలా ఉధృతమై, గంగలా గంభీరమై, యమునలా అతిలోక సుందరమై, సరస్వతిలా అంతర్వాహినియై, సమస్తనదుల సారమై, సప్తసాగర గంభీరమై సమస్త గిరుల భారమై ఓంకార నాదమై విశ్వాంతరాళాన్ని తన కుక్షిలో నిక్షిప్తంచేసుకొని కోటి సూర్య ప్రభల వెలుగును వెదజల్లి శాశ్వతత్వమేగాక - "నభూతో నభవిష్యతి" కావాలని ఉరకలువేస్తున్నది. అందుకే గ్రంథపైపు కన్నెత్తిచూసే సాహసం లేక కవిని దర్శించడానికి ప్రయత్నించాను.

దాదాపు నాలుగు దశాబ్దాలనాడు తెలుగు సాహితీ వనంలో మొలిచిన మొలక ఈనాడు మహావట వృక్షమైనది. ఈ వృక్షచ్ఛాయలో వేలాదిమంది విద్యార్థులు విజ్ఞానా మృతాన్ని గ్రోలి పునీతులౌతున్నారు.

నేటికీ ఉపాధ్యాయుడుగా చదువులోని సారాన్ని విద్యార్థుల అందిస్తున్న ఈయన కవిగా, రచయితగా, పాత్రికేయుడుగా, గొప్ప నటుడుగా తనకంటూ ఒక శైలినీ, శిల్పాన్ని మర్గాన్ని ఏర్పరుచుకొని అనితర సాధ్యుడై 'జయ' కేతనాన్ని ఎగురవేసినాడు.

ఈయన కవనంలోని అక్షరాలలో ఆదికవి అక్షరరమ్యత, 'సీసా' లలో శ్రీనాధుడు, కథాగమనంలో 'ఎఱ్ఱన' కథా కథనంలో నాటకీయతలో-తిక్కన, కవితా మకరందాలలో పోతన శృంగార పదాలలో పదచక్రవర్తి, క్షేత్రయ్య, భక్తి సాశవశ్య గేయాలలో అన్నమయ్య .... ఇంకా ఎందరో ..... ఎందరో మహానుభావులు ప్రత్యక్షమౌతారు.

ఉద్దండకవి పిల్లలమఱ్ఱి పినవీర భద్రుని వాణినారాణి అని అనక పోయినా ఈ కవి వాగ్దేవిని తన కలంలోనికి ఆ వహింపచేసుకొని ఆమెచే వివిధ రీతుల నర్తనం చేయిస్తున్నాడు.

కోటి నయాగరాల జలపాతాల జోరు ప్రళయ ఝంఝా మారుత ప్రభంజనాలహోరు, దిక్కులు పిక్కటిల్లే పిడుగుల భయంకర ధ్వని.

ఉషస్సు వెలుగుల రంగుల జిలుగులలో తుషారకన్యల అద్భుత నర్తన రీతులు వెన్నెల వానలో తడిసిన మల్లెల గుసగుసల పులకింతలు. గుబాళించే గులాబీ కన్నెల సుగంధభరిత మందహాసాల విందులు, జలధి తరంగ మృదంగ లయలలో మేనక నూపురనిస్వనాలు, సుందర నందనాల సుమ సౌరభాలలో మత్తెక్కిన జగదేక సుందరి శకుంతల విరహతాపాలు, పొన్నచెట్ల క్రీనీడలలో మధుర మురళీ రవాలకు పరవశించి పరిమళించిన పారిజాతాలు, ఎన్నని.... ఎన్నని చెప్పను:

ఒక్కటి మాత్రం నిజం. ఈ విశ్వభారతంలో తాను కొత్తగా చెప్పింది (చెప్పేది) ఏమీ లేకపోయినా, నాటి తొలిజీవి చేపనుండి నేటి తన (వర్త మానం) వరకు జరిగిన సృష్టి పరిణామాన్ని ప్రపంచ చరిత్ర పరిణామాన్ని ఒక్కచోటికి కుదించి (ఎన్‌సైక్లోపీడియా) ప్రమాణ గ్రంథంగా రూపొందించ డానికి కంకణం కట్టుకొన్న శ్రీ జయరామ కవిగారి సాహసం అద్భుతమైనది.

ఆరు పదులకు చేరువవుతున్న ఈ సాహస కవి వీరుడు చాల ఆల స్యంగా ప్రారంభించిన ఈ విశ్వభారతం పదునెనిమిది పర్వాలలో యిప్పటి వరకూ పూర్తయి మీ చేతికందినది తొలి పర్వమే - ముందున్నది ముసళ్ళ పండుగన్నట్లు యింకా పదిహేడు పర్వాల రచన సాగవలసివున్నది. అందుకు తగిన శక్తిని, సామర్థ్యాన్ని, సమయాన్ని కాలం అనుమతించవలసివున్నది. అనుమతింపగలదని ఆశించడం అత్యాశకాబోదు.

సకలకళా సమన్వితమైన జగదేక కవితా సుందరికి 'దిష్టిచుక్క' పెట్టే అదృష్టాన్ని నాకు కలిగించిన ఈ మహాకవికి సమకాలీనుడే గాక అత్యంత సన్నిహితుడైనందుకు ఎంతో గర్విస్తూ, అజరామరమైన ఈ విశ్వభారతిలో నాకూ చోటిచ్చి అమరత్వాన్ని ప్రసాదించిన బావగారిని ఆనందాశ్రువుల గాఢా లింగలనతో సంభావిస్తున్నాను.

యం. ఆర్. చంద్ర,
పల్లెసీమ కార్యాలయం, చిత్తూరు.

చరితార్థత

డాక్టరు ఐ. వి. యల్. నరసింహారావు

శ్రీ రామకృష్ణ కటాక్ష విరచిత 'శ్రీ మదాంధ్ర విశ్వభారతము' లోని పాంచభౌతిక పర్వమందలి 'పూర్వార్ధము' విడుదలయై మూడేండ్లు నిండలేదు. ఇప్పుడు 'ఉత్తరార్థము' విడుదలకు సిద్ధమైనది.

'పూర్వార్ధము'నకు పరిచయ వాక్యములు వ్రాయుచు ఈ మహాగ్రంథ మును నేను అభినవ మహేతి హాసముగా అభివర్ణించితిని. ఇది ఎంతమాత్ర మును అత్యుక్తికాదు; సహజోక్తి.

ఆంధ్రమునకును భారతమునకును నడుమ విశ్వమును నిలిపి పదు నెనిమిది పర్వములుగా విరచింప దలపెట్టిన మహాకావ్యము అభినవ మహేతి హాసము కాక మరేమగును?

పాంచభౌతిక పర్వముతో ఆరంభమై సాంఘిక - మత - వేదాంత - మహాపురుష - వాయు - జల భూగోళ-ఖగోళ-అణు. వైజ్ఞానిక - రాజకీయ- ఆర్థిక - సాహిత్య - తర్క - కళా యుద్ధ పర్వములుగా సాగి పదునెనిమిదవ దగు పునఃసృష్టి పర్వముతో, ముగియవలసియున్న మహేతిహాసము ఈ 'శ్రీ మదాంధ్ర విశ్వభారతము' ఈ పదునెనిమిది పర్వములు తిరిగి పూర్వార్థ- ఉత్తరార్థములతో మొత్తము ముప్పదియారు భాగము లగునేమో!

ఈ ప్రణాళికా స్వరూపమేమి? ఒక్కొక్క భాగము మూడువందలకు పైబడి సాగుచున్న ఈ కావ్యరచనా మహాపరిశ్రమమేమి? ఇందలి వస్తువై విధ్య విస్తృతి విశేషములేమి? ఈ యంశములనుగూర్చి ఊహించినంత మాత్రముననే ఒడలుగగుర్పొడుచుచున్నది. చిరకాలముగా పద్య రచనా వ్యవ సాయము యథావకాశము సాగించుచున్న అస్మదాదులకు రామకృష్ణ కటాక్ష ప్రయత్నము మిక్కిలి భీతి గొల్పుచున్నది. గ్రంథ ప్రణాళిక పరిశీలింపగా "ఒక్కకవి పరిమితమైన జీవితకాలములో పరిపూర్తిచేయగల పనియేనా ఇది?" అను సందేహముకూడ పొడముచున్నది.

"భారత భారతీ సముద్రము దరియంగ నీదను విధాతృనకైనను నేర బోలునే." అని నన్నయనాడు పొందిన విచికిత్స నేడీ రామకృష్ణ కటాక్షము పొందకతప్పదు. 'దుర్గమార్థ జలములు'గల ఈ మహాసముద్రము నీదుటకు బుద్ధిబాహు విక్రమ మొక్కటే శరణ్యము. రామకృష్ణ కటాక్షముచే 'గజయాతగా'దగు జయరాముడు ఈ మహాసముద్రము నవ్వలి యొడ్డుదాక ఈద గలడనియే నమ్ముచున్నాను. నా నమ్మకము వమ్ము కాకుండుగాక!

ఈ మహేతిహాస రచనలోనున్న అతి క్లిష్టమైన అంశము గ్రంథము యొక్క బృహత్ స్వరూపము మాత్రమేకాదు. పౌరాణిక గాథలతోపాటు ఆధునిక శాస్త్ర విజ్ఞానాది మహావిషయములను పద్యరూపమున పఠితృలోకమునకు సుగమముగా అందింపకలుగుట. ఇది బ్రహ్మ ప్రయత్నము. ఈ పనిని అవలీలగా సాధింపగల దృఢ విశ్వాసముతోనున్న గ్రంథకర్త ఆత్మబలము నభినందింపక తీరదు.

కవి పాంచభౌతిక పర్వ పూర్వార్ధములో శకుంతల కథచెప్పి వెనువెంట పంచభూత ప్రసక్తితెచ్చి భూమి పుట్టుక వరకుగల సృష్టి విజ్ఞాన విషయములను వివరించెను. ఒక్క కురువంశమునుగూర్చి మాత్రమేకాక గ్రీకు (యవన) వంశాదులైన పైదేశిక చరిత్ర విషయములనుగూడ వివరించెను. పౌరాణిక విషయములను చరిత్ర విజ్ఞానాది విషయములు వెంటాడుచు సాగు లోకోత్తర విశిష్ట రచనముగా పొడగట్టు ఆధునిక బృహద్గ్రంథము శ్రీ మదాంధ్ర విశ్వ భారతము.

ప్రస్తుత భాగమైన పాంచభౌతిక పర్వ ఉత్తరార్ధము హరిశ్చంద్రోపాఖ్యానముతో నారంభమైనది. ఈ ఉపాఖ్యానము వెంట జీవపరిణామ సంబంధి విజ్ఞానశాస్త్ర విషయములు వివరింపబడినవి. అట్లే ద్వితీయాశ్వాసములో నలోపాఖ్యానము వెంట ప్రత్యేక ఏక బహుకణ వృక్షకణ జీవోత్పత్తి కథనము సాగును. తృతీయాశ్వాసమందలి నర్మదాపురుకుత్సియాది పౌరాణికగాథల వెంట పుష్పతరులతా జీవ సహజీవన ఆదిమానవోత్పత్తుల కథనము కావ సాగును. చతుర్థాశ్వాసములోని పరశురామ వృత్తాంతము వెంట బుషికేశాది

జీవోత్పత్తి కథనము ప్రసక్తవగును. పంచమాశ్వాసము శ్రీరాముని వృత్తాంతముతో నారంభమై సాంఘిక జీవనోద్భవ విధాన శిలాయుగ విశేషములతో పరిసమాప్తమగును.

శ్రీ మదాంధ్ర విశ్వభారతమందలి ప్రథమ పర్వమైన పాంచభౌతిక పర్వమందలి విషయవిస్తృతి ఇట్టిది. ఇక తక్కిన పదునేడు పర్వములందలి విషయముల స్వరూప స్వభావాదులు పఠితృ లోకముయొక్క బుద్ధిశక్తికి ఊహాశక్తికి వదలుచున్నాను.

ఇంతటి అనంత విషయ విస్తృతికలిగినది కనుకనే ఈ 'విశ్వభారత' మహాసముద్రము అగాధము అగమ్యము అనుభయమునకు కారణభూతమగు చున్నది.

పౌరాణిక వృత్తములకును శాస్త్రవిజ్ఞాన విషయములకును అతుకు పొందికలు అమర్చుటలో గొప్ప క్లేశముకలదు. కథనకుశలుడైన ఎంతటి మహాకవికైనను ఈ క్లిష్టపరిస్థితినుండి గట్టెక్కుట కష్టమేకాని రామకృష్ణ కటాక్ష ఈ క్లిష్టపరిస్థితిని అవలీలగా అధిగమించి కథన శిల్పమునకు వన్నె గూర్చుట మెచ్చదగిన అంశము. పురాణ విషయమునుండి విజ్ఞానశాస్త్ర విషయమునకు కలమును కవి ఎంత నిపుణముగ త్రిప్పునో చెప్పుట కొక్క అంశము నుటంకింపకతప్పదు.

పురాణ పురుషులకాలమును నిర్ణయించుట సామాన్యమైన పనికాదు. ఉదాహరణకు హరిశ్చంద్ర సార్వభౌముని జీవిత కాలమున్నది. జ్యోతిశ్శాస్త్రజ్ఞుల లెక్కప్రకారము సుమారు ఇది 11, 98, 24, 300 సంవత్సరములు. అక్షరాల - పదునొకండుకోట్ల తొంబదియెనిమిది లక్షల ఇరువదినాలుగువేల మూడువందల సంవత్సరాలు వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు దీని నతిశయోక్తిగా దలంచినను ఇది కేవలము ఊహాపూర్వక పౌరాణిక గాథగా కొట్టివేయజాలరు; చారిత్రకులు దీనికి చరిత్రస్థానము కల్పింపకున్నను ప్రజలే దీనిని చరిత్రగా నిర్ణయించి పాడుకొనుట అందఱెరిగిన సత్యమే. నిజమునకు తరతరాలుగా శతాబ్దాలుగా ఒకరినుండి ఒకరికి సంక్రమించుచు వచ్చిన వైజ్ఞానిక శాస్త్రీయ సాంఘిక పాంచభౌతిక పరిణామమే చరిత్ర అనిబడును. (పుట 58)

ఇట్లు హరిశ్చం పౌరాణిక గాథనుండి విజ్ఞానశాస్త్ర విషయములోనికి ప్రసంగమును పరమనిపుణముగ తిగిచి జీవపరిణామాది శాస్త్ర విశేషములను వివరించుట కెంతో 'ప్రజ్ఞ' కావలెను. నవనవోన్మేషశాలినియైన ప్రతిభ కావలెను. బహువిషయ పరిజ్ఞానము కావలెను. అందును పద్యములో నొదుగని శాస్త్ర విషయ పరిభాష! రామకృష్ణ పద్యశిల్పి చేతిలో కఠినశిలలు మైనమువలె మెత్తవడివలసిన రూపమున కొదిగినట్లు శాస్త్ర పరిభాషకూడ పురాణకథవలె నిరాతంకముగ మెత్తవడి. మొగము మొత్తక చిత్తము నత్యంత మాహ్లాద పరిచినది. ముఖ్యముగా ఈ కవి తల్లజు నిందుకు అభినందింపవలసి యున్నది.

శ్రీ మదాంధ్ర మహాభారత కథ సూతుడు శౌనకాది మహామునులకు నైమిశారణ్య పుణ్యక్షేత్రమున చెప్పినట్లు కలదు.

శ్రీ మదాంధ్ర విశ్వభారత కథ శ్రీ అంసాని రామనాథశర్మ తన అంతేవాసులైన రాజేంద్ర ప్రభాకర దైవకటాక్షాదులకు అరగొండ మహాత్మ గాంధీ విద్యాలయ ప్రాంగణమున చెప్పినట్లున్నది.

ఇంతకంటెను విశిష్టమైన అంశ మింకొకటి కలదు.

కవి ఈ మహేతిహాసమును సమాజములో - సంసార మహార్ణవ జీవ నౌకను చుక్కానివలె నడిపించు స్త్రీమూర్తికి అంకితమిచ్చుట. ఆ స్త్రీమూర్తి ఎట్టిది? ఆ పాదమస్తకము - ప్రత్యణువు - త్యాగప్రతీకగా వొలుపొందిన దివ్యమూర్తి శిశువుగా, అక్కగా, చెల్లిగా, వదినెగా, ఇల్లాలుగా, తల్లిగా వంశ విస్తరణకై శ్రమించెడు విమలమూర్తి, రమ్యగుణమూర్తి, సుమధుర రాగమూర్తి.

"శ్రీ తత్త్వంబై, విచల చ్చైతన్యజ్యోతియై, ప్రచండానలమై
మాతృత్వంబై మనియెడు" చేతనత్వ మహామూర్తి.

శబ్దస్పర్శరూపరస గంధాత్మకమై పంచ భూతాత్మకమైన ఆ పరతత్త్వ మూర్తి, ఆ సుందర ప్రతిబింబవర్తి, ఆ పసిడిబొమ్మ, ఆ వరాలబొమ్మ, ఆ రతనాలబొమ్మ, ఆ వజ్రాలబొమ్మ (పుటలు 2, 3) రామకృష్ణ కటాక్షు నాత్మయందేకాక కావ్యమంతటను విండియున్నది.

ఇంతకంటె కావ్యమున కింకొక చరితార్థత యేముండును?

తథాస్తు!

— వి. వి. యల్. నరసింహారావు.

మిత్రనుతి

క॥ శ్రీరమ రమణీయముగా
వారక నీయింట నుండి - వాంఛలు దీర్పన్
తారార్క చంద్ర మగుచున్
ధారాళము నీదుకీర్తి - ధారుణి వెలయున్.

తే.గీ॥ కడలియందున నదులెల్ల - కలియునట్లు
చేరె విజ్ఞాన వాహినుల్ - చెలువు మెఱయ
విశ్వభారత మందున - వేన వేలు
అపర వ్యాసుండ వీవౌదు - వరసిచూడ.

క॥ కవితల రీతుల నన్నిటి
నవిరళ కృషితోడవ్రాసి - నాడవు నీదౌ
నవనీత కోమల హృదయ
మవగతమ్మౌగాదెచూడ - నాత్మీయవరా!

క॥ చాతుర్విధ కవి తల మది
నాతుర పడివ్రాసితివన - నౌనే నాకున్
చాతుర్యమ్మది సౌత్రై
చేతనెయున్నది గిలుకఁగ - చెలువుఁడ నీకున్.

క॥ కర్తవ్యమ్మికే స్త్రీ
మూర్తితెలిపె పంచభూత - ములతత్త్వంబుల్
నర్తిల వ్రాసితి పొత్తము
కీర్తి విసరుఁడగుదు రామ - కృష్ణ కటాక్షా!

ఇట్లు
భవన్మిత్రుఁడు
విద్వాన్ ముదిగొళము కృష్ణయ్య.

దీవెనలు

శ్రీ జయరామమూర్తి వయిచిత్తవశీకృత కావ్య దక్షుడై
ఆ 'జయ' భారతంబునకు ఆదట తుల్యమనంగ నొప్పునా
యోజను విశ్వభారతము నోర్పు మెయిన్ లిఖియించి నావహో
శ్రీ జయరామమూర్తికిని చిత్తము హత్తుకొనంగ భక్తుడై!

అపర వ్యాసుండ వగుచును అవనిబరగి
విశ్వభారత చరితంబు విమల ఫణితి
పదియు నెనిమిది పర్వాల బరగునట్లు
వ్రాయుచుంటివి కవిలోక వంద్యుడగుచు !

కల్పన మింతలేకిటుల కావ్యము వ్రాతురె మాధురీ రుచుల్
అల్పముగాక నుండెడివి అంచితమై ధృతి సొంపు పెంపునన్
విల్పము నీయశో లతలనిక్కము కల్పయుగాంత కాలమున్
విల్పితి వాఙ్మరందములనిక్కము కావ్యమునందు సత్కవీ !

ఈ యుగమందు సాటియగు యింపగు కావ్యము వ్రాసినాడవో
ఏ యుగమందు వ్రాయనిది ఏమిది చిత్రము చిత్రమౌర నీ
కాయము డెందమున్ గరుగ కావ్యము వ్రాసితి వ్యాసుపోల్కివిన్
మాయలు మర్మముల్‌గనక మంజులతా శుభమై ఖరిన్ ధృతిన్ః

కాబర్ను గడ్డంబు కరములబట్టెడి బాలవీరునిగాథ ప్రభలు కొనుట
శాకుంతలంబున చెల్వశాకుంతల ప్రాడ్వివాకుల సభ ప్రభలుగనుట
అరగొండయందలి అతిమోదమైనట్టి ప్రకృతి సౌందర్యంబు ప్రబలమౌట
స్వాతంత్ర్యసమరాన నదమలంబగురీతి దేశ భక్తుల సేవ తేజరిలుట.

విశ్వభారత చరితాన విపులముగను
సత్య శోభితమైయుండ నిత్యముగను
చవులు బుట్టంగ వ్రాసితి స్వాంత మలర
నీవె జయరామ మాత్రుండె నిక్కముగను !

– విద్వాన్ మధురాంతకం దొరస్వామి,
దామల్‌చెఱువు.

కర్మయోగి

స్నేహితుండుడా ! సుందరనాయుండా !

యంత్రముంబలె శ్రమియించి యహరహంబు
పేరుగాంచితి వయ్య చిత్తూరునందు
నీ స్వయంకృషి దృఢదీక్ష నిపుణతలకు
సాక్షి బాలాజిహేచరి ! సాక్షినేను !

నీలోగల పట్టుదలయె
బాలాజీ హేచరీకి ప్రాణప్రదమై;
సాలక్ష్మజంబై జి
ల్లాలో గడు కీర్తినొంది లక్ష్యముగాంచెన్;

సుందరనాయుడీవు, కడు సుందరమూర్తివి, నీ ప్రవర్తనల్
సుందరమయ్య, లేవగవు చొత్తిలు నీ మొగమందు స్నేహ సౌ
గంధముజిందు, నీయెడద గర్వము మొకింతయులేదు;- నీవు మా
యందరి డెందముల్ గెల్చితయ్య సుధీవర కర్మయోగివై .

గావ్యమును ముద్రణంజేసి కరుణ నొసగి
నట్టి వేంకటేశ్వర ముద్రణాలయంబు
నందు కార్మికులకు, నేతయైన రాజ
శేఖరునకును మ్రొక్కెదం జేతులెత్తి.

గురుస్తుతి :

ప్రేమతోడ చెవుల బెనవైచి ముక్తి మా
ర్గమున నన్నునడపు రాజయోగి,
వర సమాధి శక్తి వడసిన శ్రీరామ
లింగస్వామి కంజలింతు భక్తి.

పక్ష్మలియించగ మత్కవి
తా క్ష్మజ లతాంతగంధ తారకుడగు శ్రీ
లక్ష్మని వాసిలి వేంకట
లక్ష్మీ నరసింహరావులను నుతియింతున్.

మిత్రమా !

హితుడవు సద్గుణవతి మా
లతి ధవుడవు స్నేహ సవన లాలసుడవు స
న్మతివగు నీదరి నే జే
రితి జేవీదకుము బాలకృష్ణారెడ్డి !

చెలికాడా !

కనులన్ మూసిన తెఅచిన
కనిపింతువు తలచినంత గనువిందుగ ని
న్ననిశము సుమంగళాయుతు
దనియించుత కోటి సురలు దైవకటాక్షా.

నేస్తుడా !

మిత్రుడవై ప్రేమగ స
ర్వత్ర ననుంగంటి ఱెప్పవలె గాచెడు నీ
మిత్రత్వ మనారతము ధ
రిత్రిని వెలుగొందుగాత రెడ్డపరెడ్డీ !

మిత్రులారా !

మంచివాడు భక్తిమార్గాన చనువాడు
శ్రీమతి అనసూయ చిత్తహరుడు
స్నేహశీలి రసిక సింధువు కృష్ణయ్య
జల్లనయ్య నెపుడు నన్నుతింతు.

జీవితమునకు బాష్యంబు చెప్పినట్టి
నేస్తుడౌ పురుషోత్తము నిండుమదిని
దలతు నేవేళ నాతని దైవమెపుడు
కాచుగావుత తులలేని కరుణతోడ.

విషయ సూచిక

శీర్షిక	పుట
—: ప్రథమాశ్వాసము :—	
మంగళాచరణము	1
శ్రీ రాజరాజేశ్వరీ పంచపాద పంచవృత్త ప్రార్థనము	3
కృతి స్వీకారమూర్తి ప్రశంస	4
హరిశ్చంద్రోపాఖ్యానము	5
వశిష్ఠ విశ్వామిత్రుల శపథము	7
హరిశ్చంద్రుని వాగ్దానము	10
మతంగలకన్య నాట్యాభినయము	14
హరిశ్చంద్రుని రాజ్యత్యాగము	21
హరిశ్చంద్రుని వనవాసము	27
నక్షత్రకుడిడు హింసలు	30
చంద్రమతి దావాగ్నినార్పుట	31
ఋణవిముక్తికి నక్షత్రకు నుపాయము	37
చంద్రమతి విక్రయము	41
హరిశ్చంద్రుని నక్షత్రకుడమ్ముట	43
లోహితుడు సర్పదష్టుడగుట	45
చంద్రమతి లోహితునకై దుఃఖించుట	46
శవదహన ప్రయత్నము	48
హరిశ్చంద్ర చంద్రమతుల దుఃఖము	50
కాశీవిభుని సుతునిహత్య	52
విశ్వామిత్రు నాగమనము	55
హరిశ్చంద్రుడు చక్రవర్తియగుట	57
జీవ పరిణామము	59
ఏకకణ జీవులు	60
బహుకణ జీవులు	61
స్త్రీ, పుంస్త్వములు	61
జలచరములు	63
భూచరములు	63
ద్విచరములు	63
కీటకోత్పత్తి	64
అకశేరుకాలు	64
సకశేరుకాలు	65
అండజ క్షీరదములు	66
—: ద్వితీయాశ్వాసము :—	
నలోపాఖ్యానము	71
కలహంస వాగ్దానము	73
అంచ నలునకు దమయంతిని గూర్చి చెప్పుట	76
రాయంచ దమయంతి నెదవలపు కలిగించుట	77
నలదూత్యము	80
స్వయం వరోత్సవము	84
నల దమయంతి కల్యాణము	86
కలినలునిపై పగబూనుట	88
పుష్కరుడు కలిప్రేరితుడగుట	89
దమయంతి హితబోధ	91
ద్యూతమున నలుడోడుట	92
నలుని పరిదేవనము	93
దమయంతి వనదేవతం బ్రార్థించుట	96
నల విలాపము	98
దమయంతి నలునకు ధైర్యము గఱపుట	98
చీకటి వర్ణన	100
నలుడు దమయంతిని విడిచివెళ్ళుట	104
దమయంతి దుఃఖించుట	107

శీర్షిక	పుట
దమయంతి కిరాతకుని శపించుట	109
దమయంతి ఛేది దేశముచేరుట	110
నలుడు సర్ప ద్రష్టుడగుట	117
నలుడయోధ్యంజేరుట	119
దమయంతి ద్వితీయ స్వయంవరం	121
నల దమయంతుల పునస్సంధానము	128
ప్రత్యేకైక బహుకణ జీవులు	131
వృక్షకణ జీవోత్పత్తి	134

తృతీయాశ్వాసము

శీర్షిక	పుట
పురుకుత్స సార్వభౌముడు	138
నర్మదాదేవి దర్శనము	140
నర్మద వృత్తాంతము	144
నర్మద పురుకుత్సుల వివాహము	147
పురూరవ చక్రవర్తి	147
బుధుని వృత్తాంతము	149
ఇలా వృత్తాంతము	150
పురూరవుని వివాహము	152
ఊర్వశి జన్మవృత్తాంతము	154
ఊర్వశీ పురూరవుల సంగమము	155
సగర చక్రవర్తి	158
కార్త వీర్యార్జునుడు	169
శిబి చక్రవర్తి	174
అంబరీషోపాఖ్యానము	181
పుష్పముల పుట్టుక	193
తరులతాదు వంశ విస్తరణ	194
జీవుల సహజీవనము	195
ఆదిమానవోత్పత్తి	197

—: చతుర్థాశ్వాసము :—

శీర్షిక	పుట
గయమహారాజు చరిత్ర	203
పృథుమహారాజు	206
యయాతి మహారాజు	215
శశిబిందుడు	231
మాంధాత	234
భాగీరథ మహారాజు	241
దిలీపుడు	245
పరశురాముడు	251
ఋక్ష కీశ కుసుమ్యుపాఖ్యానము	274
ఆది మనివాసి జీవన విధానము	276

—: పంచమాశ్వాసము :—

శీర్షిక	పుట
శ్రీరాముడు	284
రంతిదేవుడు	326
అనంగ మహారాజు	332
మరుద్రాట్చరిత్ర	335
సుహోత్రుడు	347
నృగుడు	351
సాంఘిక జీవనోద్భవ విధానము	355
శిలాయుగము	355



శ్రీరస్తు

గణేశ శారదా గురుభ్యోనమః

శ్రీమదాంధ్ర విశ్వ భారతము

పాంచ భౌతిక పర్వము - ఉత్తరార్ధము

:- ప్రథమాశ్వాసము :-

మంగళాచరణము


కారుణ్య గుణప్రధాన మహిమన్ సేవ్యాంత రారామ ది
వ్యైకాకృష్టత బూత జాత హృదయవ్యాపార చైతన్య శో
ధా కాశ్మీరము మానవత్వము సదావర్ధిల్ల గావ్యాత్మగా
నా కల్పాంతము విశ్వభారతము కథాహంసంబు వెల్గొందుతన్

వ॥ అని మంగళాచరణముంజేసి కావ్యరససిద్ధికి, విజయంబునకై గణనాయకుని పద్మజురాణిని ప్రార్థించి. సంస్కృతాంధ్ర కవుల సంస్మరించు విధానం బెట్టిదనిని

సీ॥ విజయంబు కొఱకునై విఘ్నేశు, సుమధుర
భావ, భాషార్థమై వాణిగొలిచి,
వాల్మీకి వ్యాసాది బాణ, భారవి భాస
భవభూతి సంస్కృత కవులకెఱగి,
నన్నపార్యుందిక్కనను నెఱ్ఱనలగొల్చి
పోతనార్యుని పాదపూజజేసి
సర్వప్రబంధ విస్తార సారయశోధు
రంధరులగు కవులందలంచి,

తే. గీ॥ అష్టదిగ్గజ కవితతి కంజలించి
మ్రొక్కి శ్రీనాథు పదకంజములకు విశ్వ
నాథ సత్యనారాయణునకు నెఱంగి
వ్రాయ మొదలిడి తీవిశ్వభారతమును

వ॥ తత్సందర్భంబున మత్కుల కలశాబ్ధి జాత చంద్రుడును, యోగపుంగ
వుండునైన శ్రీ జ్యోతి రామలింగస్వామిని హృద యాలయంబునం
బూజించుచు

మ॥ మరుదూరందున బుట్టి ఘోరమగుమా మాలిన్యముల్ బాప శ్రీ
ర్కరుణీగర్కుల పారిజాత సుమమై గంధంబు నల్దిక్కులం
బరగన్, జ్ఞానము జిందుచుండెడు తిరుట్పాదై దయంబాడితే
శిరసా మ్రొక్కెదనయ్య సద్గురువరా శ్రీ రామలింగప్రభో

వ॥ అని శ్రీజ్యోతిరామలింగస్వామిని మనంబునం దారాధనంజేసి
యిమ్మహాకవితాంబోనిధిం దాటలేక కొట్టు మిట్టాడుచున్న తఱి మద్గుర
వరేణ్యుండునా మానసంబునందోచి శ్రీ రాజరాజేశ్వరి నాశ్రయించుమని
యానతిడి మాయంబైన సమయంబున జేతులమోడ్చి కనులమూసి
వద్దే వినారాధించు విధానంబెట్టి దఃన

శ్రీ రాజరాజేశ్వరీ పంచపాద పంచ వృత్త ప్రార్థనము

శా॥ శ్రీవక్షస్థిత కౌస్తుభాభరణమై చిచ్ఛక్తి పూర్ణంబునై
భావాతీతము విశ్వభారతము విశ్వఖ్యాతి జెన్నొందు, నె
త్తావుల్ చిమ్మ దిశాళి నీ తలపు సంధానించి నానమ్మ, నా
భావోద్రేక తరంగ శృంగములు సంవర్ధిల్ల దీవించి నీ
చేవన్ నాకిది చేదుకోగదవె శ్రీ శ్రీరాజరాజేశ్వరీ !

శా॥ ఏదో వ్రాయుమటంచు మద్గురువి సత్యేంద్రంబు చిత్తంబులో
పాదుల్ తీయగ మిత్రులందఱును సంభావింపగాబూని నే
మేధావింబలె కావ్యయజ్ఞమునకున్ మేకొంటి నేడింక నీ
పాదాబ్జంబులె దిక్కునాకు దయతో వాదోడు చేదోడుగా
వేదందీర్చి జయంబునిమ్మ జననీ శ్రీరాజ రాజేశ్వరీ

శా॥ ఏ నేశాస్త్ర పురాణముల్ చదివి యొక్కింతేని స్వారస్యమున్
జ్ఞానంబున్ గడియింపకుండ తుద కీక్షానార్ణవంబున్ సురా
పానాయత్త ప్రమత్త చిత్తనిగతిన్ బ్రారంభమున్ జేసితిన్
కానీ ధైర్యము చాలదాయెనిక నిక్కార్యంబునం దోడువై
శ్రీనిం దిగ్విజయంబు నిమ్మ జననీ శ్రీ రాజ రాజేశ్వరీ!

మ॥ సతమా కావ్యపురాణశాస్త్ర తతికిన్ సారంబుగా సర్వ వ
న్నతిపై విద్య సమైక్యధామముగ తన్మధ్యస్థ సూత్రంబుగా
యతులున్ గేస్తులు సర్వులుంజదువ దివ్యంబైన వేదంబుగా
కుతలంబందున సాటిలేని కృతిగా కోట్యర్కనందీప్త సు
స్థిత తత్వంబలరన్ జయంబువిడుమా శ్రీ రాజ రాజేశ్వరీ

శా॥ అష్టైశ్వర్యములిమ్మ వంచు వినునే నర్థింపగాబోను నా
కిష్టంబిం చణిమాది సిద్ధులకు కేలే నొగ్గినానా? దయా
వృష్టిందుష్టి రసంబు పుష్కలముగా పెల్లుబ్బదీవించి సం
క్లిష్టంబియ్యది విశ్వభారతకథన్ కీర్తింప వైమర్శకుల్
శిష్టార్థప్రద పూర్తిచేయగదవే శ్రీ రాజ రాజేశ్వరీ

వ॥ అని శ్రీ రాజ రాజేశ్వరిని వినుతించి, మానవత్వము కావ్యాత్మగా వెల్గొందు నిక్కావ్య పాంచ భౌతిక పర్వోత్తరార్థంబును మానవతకు మాతృకయు కరుణ శాంతికి నిలయమైన శ్రీతత్త్వ విభూతంబైన శ్రీతత్త్వంబున కంకిత మొసంగితి

బాహ్యాంతర నేత్రంబుల కగమ్యమైనదయు, ప్రకృతిసృష్టికి మూల క్రియాత్మక శక్తియైన శ్రీ మూర్తిమత్వ మనంత రూపములతో నమేయ శక్తితో పరిఢవిల్లు. విష్టా గరిష్టులైన తపోనిధులకైన, సరస్వతీ స్వరూపులైన మహాకవులకైన దశసహస్రాంశమైన దన్మహిమంబు నెఱుంగుట యశక్యంబు. అయినను సాహసించి మద్గురువరేణ్యులు శ్రీ యణసాని రామనాథశర్మ కృపా కటాక్షంబున ప్రకృతికి రూపాంతరంబును, మత్కావ్య స్వీకారమూర్తియు నైన శ్రీ మూర్తి మత్వంబును నాహృద్గోచర మగునందాక వివరింతు.

-: కృతి స్వీకారమూర్తి ప్రశంస :-



శ్రీ తత్త్వంబై ఎచల
చైతన్యజ్యోతియై ప్రచం డానలమై
మాతృత్వంబై మదియేడు
చేతన మిలనెలుగాత సిరుల నొసగుచున్

సీ॥ శిరమున వెంద్రుక చివరినుండియు పాద
నఖముల కొనదాక నడుమగల్గు
తనువు నందునను ప్రత్యణువును త్యాగ ప్ర
తీకగా బొలసిన దివ్యమూర్తి
శిశువుగా నక్కగా, చెల్లిగా వదెనగా
నిల్లాలు దల్లిగా ని సమాజ
మందు సంసార మహార్ణవ జీవ నౌ
కను నడిపించు చుక్కాని, వంశ

తే. గీ॥ విస్తరణకై శ్రమించెడు విమలమూర్తి
రమ్య గుణమూర్తి సుమధుర రాగమూర్తి
యైన స్త్రీమూర్తికివి కావ్య మంకితముగ
నిచ్చితిని, మెచ్చబుధులు, తరించజన్మ

వ॥ మఱియు

సీ॥ పంచ భూతాత్మక పరతత్త్వ సుందర
ప్రతిబింబ మడగిన పసిడిబొమ్మ

యాకాశ తత్త్వ శబ్దాకర్షణ నినాద
రమ్యత నింపు వరాలబొమ్మ;
వాయుసంజాత శబ్దస్పర్శ బోధిత
నాట్యాభినంద్య రత్నాలబొమ్మ;
యనలాత్మకము రూపమును శబ్దసంస్పర్శ
జాత చేతనము వజ్రాల బొమ్మ; 4

తే॥ గీ॥ జలగుణ రవరూప రస సంస్పర్శనముల,
వసుధ గుణ గంధరవ రస స్పర్శనమ్ము
రూపములవేత సంపూర్ణ రూపమంది
నట్టి; స్త్రీత్వంబు, నెమ్మది నంజలింపి,

వ॥ నాత్రాయంబూనిన శ్రీమదాంధ్ర విశ్వభారత
పాంచభౌతిక, పర్వోత్తరార్ధంబును వివరించు వి
ధానంబెట్టి దనిన, నరగొండ మహాత్మాగాంధీ విద్యాలయ
ప్రాంగణంబున, గురుమూర్తి శ్రీయలసాని రామనాథ శర్మం
బరివేష్టించి, రాజేంద్ర, ప్రభాకర, దైవకటాక్షాది. 5

కం॥ అంతేవాసులు, తమ తమ
స్వాంతంబుల నిండుభక్తి భావముతోణతన్;
వింతౌ యీభారతకథ
సాంతంబుగ జెప్పు మనుచు సాగిలి పడియున్. 6

చ॥ వితత పదార్థ శాస్త్రగుణవీచి, సమగ్ర చరిత్ర సర్వగు
ప్తతిమిత సత్యసార రససంగ్రహ శాస్త్రమునైన, విశ్వ భా
రతమును, కర్ణపేయముగ, రంజిల మాయెదలన్నినించి ధీ
యుత గురువర్య జ్ఞాన యరుణోదయ స్వాంతులజేయ వేయమమున్ 7

తే॥ గీ॥ పాంచభౌతిక పూర్వార్ధ భాగమువిని
పులకరించె నెడందలు మోదకలన,
వినివి యుత్తరభాగంబు మనమునందు 8
కలుగు సందియముల బాప వలయునయ్య!

వ॥ యని పలుదఱంగుల, శిష్య ప్రార్థితుండై
శ్రీయలసాని రామనాథ శర్మాహ్వయుండు. 9

మత్తకోకిల॥ పండువెన్నెల, బాలవెల్లి ప్రపంచమంతట బాఱగా
గుండెలన్ని ముదంబుపొంగి, గగుర్పొడం గురురాజ తే
జుండు భారతగాథఁ బంధుర సుందరంబుగ గద్దె కూ 10
ర్చుండి పాడదొడంగె శిష్యుల సోడుముట్టగ సోలమున్.

ఉ॥ అపమునందు దేలి నడయాడెడు, బంతివిధంబు దోచు నీ
భూపద సాంద్ర గర్భయుత భూరి నగోన్నత శృంగపంక్తి సం
జ్ఞాపన భూతలంబు, కడుజామగ, గన్నులవిందు సేయుచున్
ద్వీపము లేడు గాదనరె, ధీపిత ధీమస దూరసారమై; 11

వ॥ యద్దీవులు, జంబూ, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాక, శాల్వల,
పుష్కర నామంబులఁ బరగు, వానిం ధర్మ బద్ధంబుగా పలువురు
రాజేంద్రులు, పరిపాలించిరి. నావుడు బిందుమాధవి లేచి
పితామహా! 12

తే. గీ. భరతుఁ డాదిగ భారత పాలనంబు!
జేసిన ధరాధిపులఁ గూర్చి చెప్పినార
లంతకును ముందు రాజు లేయవని నేలి
నట్టి వారలు లేరొకో? యనిన నగుచు. 13

—: హరిశ్చంద్రోపాఖ్యానము :—

వ॥ బిడ్డా' యీరావరిక వ్యవస్థ కడు ప్రాచీనమైనది. అందున భారత దేశము సనాతనమైనది, కొన్ని కోట్ల వర్షంబులకు ముందు నుండి హరిశ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవ, సగర, కార్తవీర్యాభి ధానులైన షట్చక్ర వర్తులచేత, శిబి చక్రవర్తి చేత, మఱియు, గయ అంబరీష, శశిబిందు అనంగ, పృథువు, మరుత్తు, భరతుడు. సుహోత్రుడు, శ్రీరాముడు, పరసరాముడు, దిలీపుడు, నృగుడు, రంతిదేవుడు, యయాతి, మాంధాత, భగీరథ షోడశమహారాజులచేత పాలింపబడినది. త్యాగ శీలత ధర్మ దీక్ష కలవారైనందున, వారు కీర్తి కాయులై నేటికి ప్రకాశించు చున్నారు నావుడు విజయరాజు మాతా మహ 14

కం॥ యా చక్రవర్తు లేగతి
భూచక్రం బేలికీర్తిఁ బొందిరి. తద్ధ
ర్మోచిత, చరితల మధు సం
వాచకులరు, మీరు తెలుప వలయుం దాతా॥ 15

ఆ॥ వె॥ యనెడు విజయరాజు నంకముజేర్చి, యొ
కనిమిషమ్ము మౌనమును వహించి
విశ్వ భారతమ్ము, వినిపించ సాగితి
గురు నమేయ కరుణ గురియనెడద॥ 16

—: దేవేంద్రుని కొలువు కూటము :—

చం: అది యమరావతీ నగర మాధ్యులు నిర్జర రాజధాని, స
మ్ముదమున విశ్వ కర్మ కృత మోహన సృష్టి, మనోజ్ఞ శిల్ప సం
పదల కొటారు, దేవపతి వాసవు డుండెడు పుణ్యభూమి, యొ
ప్పిదముల కొప్పిదంబగుచు, వెల్గెడు నప్సర సాళి వాసమున్ 17

సీ॥ గంగా తరంగాల సంగీత సాహిత్య
సంకేతము లవటి, సంస్కృతులవి;
శ్రీనంద నోద్యాన సిక్తముక్తక పారి
జాత సుగంధముల్, శాస్త్రచయము,
దివ్యాప్స రాంగనోద్దీపిత సౌందర్య
రోచిష్ణువుల్ నాట్య రూఢిమములు;
తారుణ్య లావణ్య తరుణీ మణీరూప
దర్పణంబులు హర్మ్య ధళవిభూతి,

తే॥ గీ॥ సతము మరణము క్షుదను, తృష్ణల దొరంగి
పుణ్యజీవులు జీవించు గణ్యతలము;
దాన నొకనాడు, నిండోలగాన కొలువు
దీరె బృందారకులు గొల్వ దేవవిభుడు 18

వ॥ గరుడ, యక్ష, గంధర్వ, కిన్నెర, కింపురుష, సిద్ధ, సాధ్య,
పురుషులును, మహామునులును, పలువురు నిండియున్న
నాసభలో కాలి యందియులు, ఘల్లని రవళింప,
రంభా ద్యప్సరసలు తమ నాట్య విన్యాసంబు జూపుచు 19

—: గేయము

పల్లవి:— నీసరి లేరెవ్వరూ
సురరాజ! సుందరా! నీసరి కారెవ్వరూ ॥నీ॥

అ, పల్లవి:- అద్వితీయ వజ్రాయుధ ధారణ
అమరావతి పట్టణ పరితోషణ
పాకాసుర గర్వాప హారణ
వృత్రాసుర ప్రాణాపహారణా ॥నీ॥

చరణము 1. రారామార; సుకుమారధీర; సురలోక సార్వభౌమా
సరస నృత్య సౌందర్య గాన రస తరుణ తరుణీ కామా
సర్వదిక్పతి, నృప మకుట మణి పాదకాంతి ధామా
లాస్య హాస్య విన్యాస సర్వసుఖదా ప్రమోద సోమా! ॥నీ॥

2. కీర్తి చంద్ర దేవేంద్ర సర్వగుణ సాంద్రమాని వంద్యా!
ధీర విక్ర మోపేత శ్వేత చారిత్ర్య పూత హృద్యా
ఘోరరాక్ష సైశ్వర్య భాగ్య సంతాన ప్రాణ వధ్యా
బాహు విక్రమ జ్వలిత రక్షిత స్వర్గ మర్గ శుభ్యా ॥నీ॥ 20

వచనం॥ తద్విధంబున నప్సరసలాది సభ నలరింప జేసిరి.
తత్సమయమున సందర్భాను వశమున దేవపతి. 21

ఆ॥ వె॥ "యాడి తప్పనట్టి వాడొక్క డెవడైన
ధరణి గలడె" యనగ ధర్మ శాస్త్ర
శిష్టమూర్తి సుగుణ సింధు వగు వసిష్ఠు
డంత లేచి సభకు ననియె నిట్లు; 22

—: వశిష్ఠ విశ్వామిత్రుల శపథములు :—

కం॥ "కలడు మహోన్నత శీలుడు
వలరాజ సముండు నేకపత్నీవ్రతుడై,
నెలదాల్పు త్యాగంబున
బలయుతుడై నిత్య సత్య వాక్పాలకుడై 23

వ॥ విలసిల్లు వాడును మఱియు. 24

సీ॥ ధర్మంబు నాల్గు పాదంబుల సాగ న
యోధ్య బాలించు మహోన్నతుండు

రవి వంశ కలశవారాసి రాకా సుధా
కరుడాప్త జన శుభంకర గుణుండు;
సాహసమూర్తి త్రిశంకుని సూనుండు
నక్షయ సద్గుణ రక్షితుండు
కుందనపుబొమ్మ కుంజోడు చంద్రమ
తీదేవి నాథుడు దీప్తమూర్తి;

తే॥ గీ॥ వరుణుఁ గొల్చియుఁ దద్దయ వంశ కరుని
లోహితుని గన్నవాడు శేషాహియైనఁ
జాలడు నుతింప, నాహరిశ్చంద్ర విభుని
నిక్క మీమాట నమ్ముమా నిర్జరేశ; 25

వ॥ యన్నంత వశిష్ఠ మహర్షి పొడగిట్టని విశ్వామిత్ర మౌని
దిగ్గున లేచి తమ వ్యక్తిగత వైరంబు లెడందల రగులుచుండ 26

ఉ॥ "రాజులు భోగ లాలసులు, రాగవిమోహిత, చిత్త మత్తులా
శాజని తాంగ కాముకులు సంతత శోణిత పాన రక్త సం
యోజిత స్వార్థ బుద్ధులు నియోజన దుర్మధ పూర్ణ నిత్య స
త్యాజప స్వప్రయోజక యహం కృతులుందురె సత్య శీలురై ; 27

కం॥ యధి కారంబును మద్యము
నధరము నాక డొకడె పురుషు నంధు నొనర్చా
యధి రాజుకుండు మూడును
నధికాముడు సత్యవంతుడగునే పగిదిన్; 28

ఆ॥ వె॥ కాంచ నెత్తువారి కరముల బిడ్డలౌ
నృపుల నీతిఁ జూడఁ నేతి బీర;
తప్పు గలరు మాట, తాము గొంతుకు దాక
మునుఁగగా దరిద్రమునకు వెఱచి 29

కం॥ వంకల క్రిందున దన న
ల్వంకలఁ దారుణ్య మంజు లావణ్య వధూ
టంకముల దేలు వాఁడెటు
వొంకక జీవింపఁ గలడుబో యీభువిపై" 30

చం॥ ననిన వశిష్ఠమౌని దరహాసము జిందగ గాధి సూనుతో
ననియెఁ "త్రిశంకు పుత్రుడు మహాత్ముడు సూనృత శీలి రాజ్యమున్
దనువుఁ సతిన్ సుతున్ విడుచు, ధర్మము, న్యాయము, నీతి సత్య పా
లనకయి, కాని లంపటుల లక్ష్యము సేయఁడు రాజభోగముల్"31
వ॥ నిక్కం బిడియని దేవేంద్రుని మొగంబై. 32
తే॥ గీ॥ యేల మాటలు వేయి దేవేంద్ర వినుమ
మాట నిచ్చినం దిరుగని మాన ధనుఁడు
సత్య పాలకుఁ డాహరిశ్చంద్ర విభుని
మించు వాడెందు లేడు గాలించి చూడ 33

సీ॥ అనిన" వశిష్ఠునిఁ గనియు గాధి సుతుండు
లేచి చివాలునఁ, జూచి సభను
మోమెఱ్ఱ వారగా ముకు పుటంబులు విస్ఫు
తంబై కసు లవిణోమంబు దాల్చి
ముడి పడ భ్రూలతల్ వడఁకగా బెదవులు
గుండెలన్ ద్వేషాగ్ని గుప్పు రనగ
"నతని పురోహితుండైన కతంబున
బొగడె వశిష్ఠుఁడా భూమి పతిని

తే. గీ. పంతమంది యబద్ధ మాడింతు దీన
నతడు గెల్చిన నింద్రు నర్ధాసనమున
నునిచి నాతప శ్శక్తి నాతని కొసంగు
దనుచు భీకర ప్రతిన సేకొనియె నంత 34

వ॥ వశిష్ఠుండును హరిశ్చంద్ర భూపతి బొంకినచో ఖండిత కేశుండనై కిటి తిరు పుండ్రంబులు ధరించి ఖర వాహనుండనై కల్లుం ద్రావుచు దక్షిణదిక్కై చను వాడనని భీకర ప్రతినం జేసె" పిదప విశ్వా మిత్రుండు కార్యా చరణ చిత్తుండై దేవ లోకంబు విడిచి చనిన సభాసదు లందరీ మునుల కలహ కారణంబున హరిశ్చంద్రుఁ డెన్ని యిడుముల బడయ నున్నా డోయని మనంబుల భీతి జెందిరి. దేవేంద్రుండును వేదనా భర హృద యుండై సభాస్థలిని విడిచి శచీదేవితో కలసి యంతి పురంబున కరిగె తదుపరి. 35

—: హరిశ్చంద్రుని వాగ్దానము :—

తే॥ గీ॥ నెట్టులైన వశిష్ఠు నోడింపఁ దలచి
బద్ధ కంకణుడై గాధిపట్టి త్రిదివ
మును విడిచి వేగ భూలోకమున త్రిశంకు
సూనుగన నయోధ్యాపురిం జొచ్చెతఱిని॥ 36

గేయము :—

దారి పొడవు రమణీయ దృశ్యముల నరసెను జటదారి!
తేలె సోలె నాతని రస హృదయము మధుర భావల హరీ ॥దా॥

హిమ కణముక్తా హారను శోభిత
లతాంత సుమ బాలలు స్వాగత మిడ
పచ్చలు బొదిగిన వృక్ష రాజములు
పచ్చిక బైళ్ళు పరాకు పరాకన ॥దా॥
అడుఁ గడుఁ గునఁ గల తోటలు దొరువులు
ఆటగల కర్షక కార్మిక యువతులు
కలుష రహితమౌ తన్ముఖ దీప్తులు
రసికుల హృదులకు మల్లెల తావులు ॥దా॥

సస్య భరితమౌ కేదారంబులు
ఫల భారానత వృక్ష సంతతులు
వికసిత పరిమళ సరసీ రుహములు
ప్రకృతి కన్నెకు పులకాం కురములు ॥దా॥ 37

కం ఆగతి ప్రకృతి మనోజ్ఞతఁ
వాగధి దేవతకునైన వర్ణన సేయన్
సాగని, సొబగుల గాంచుచు
నాగాధి సుతుండు యోధ్య కతిపడి చేరెన్॥ 38

కం॥ అట నిండు సభను సేనా
నటభట గాయక సుకవి జనంబుల నడుమన్
బటు తర తేజో వలయా
స్ఫుటుని హరిశ్చంద్రు సత్య పాలకు గనియన్॥ 39

వ॥ దీవించి వారిచే నర్ఘ్య పూజాదులం ప్రమోది తాత్ముండై 40
కని "మహారాజా!

చం॥ యడిగి నిరాశ రిక్తమగు హస్తముతో జని నట్టివాఁడు నీ
యడుఁగుల వ్రాలకుంత మనుజాధిపుడై మనునట్టివాఁడు. నీ
నుడుల నతిక్రమించి మన నూల్కొను వాఁడును లేడు కాన ని
న్నడుగగ వచ్చితిన్. ధనము యాగ నిమిత్తము రాజశేఖరా 41

కం॥ వీరుండవు త్యాగ దయా
శూరుండవు సూర్య వంశజుఁడవు శ్రితజనా
ధారుండవు సత్య గుణా
వారుండవు నీకు నీవసాటి ధరిత్రిన్॥ 42

కం॥ ప్రజ్ఞావంతులు మెచ్చగ
విజ్ఞత, శాంతియు, సుఖంబు వెలుగగ జగతిన్
యజ్ఞము జేయగ దలచియు
సుజ్ఞానివి యర్థమడుగఁ జొచ్చితి నిటకే॥ 43

కం॥ ననిన" హరిశ్చంద్రుండును
మనమున సంతోష మొంది "మౌనివ రేణ్యా
కొని పొమ్మొసగెద వలసిన
ధన మనుచు నమాత్యుజూచి తాపస వర్యున్; 44

వ॥ దోడ్కొని సని కోశా గారంబు నందీయన కోరినంత ధనంబు నొసంగి
సత్కరించి పంపుడని యానతి నిడె. 45

కం॥ నావుఁడు విశ్వామిత్రుఁడు
గావలసిన వేళ వచ్చి కైకొనియెద నీ
కై వశమున గల నానిధి
ధీవర కాపాడు కట్టు డిట్టమ్ములతోన్॥ 46

వచనం॥ నని పలికి వీడ్కోలు వడసి నిజాశ్రమంబున కుంజని దుర్భరంబైన
యిడుములం గుడిపి హరిశ్చంద్రుడు బొంకించు దృఢ నిశ్చయంబుతో
విపరీతంబులైన విశేష మాయా మృగంబుల సృజించి హరిశ్చంద్రు
రాజ్యంబున విచ్చల విడిగా సస్యంబుల నాశంబు జేయుండని యాన
తిచ్చి పంపిన, నవి రైతు జనంబుల పాలిట ధూమకేతువులై చరింప
దిక్కు తోచని ప్రజలు తమ యేలిక కడకుంజని నమస్కరించి 47

ద్విపద:— యాహవ భీమ దాహక రిపు ధామ!
శ్రీహరిశ్చంద్ర సుస్థిర యశస్సాంద్ర! 48
క్రూర మృగంబులు గుంపులు గట్టి
పైరు పచ్చల నాశపరచు చున్నయవి 49

యేతెంచి మృగముల నెల్ల వేటాడి
రైతు జనంబుల రక్షించు కొమ్మ. 50
రాజాధి రాజ సూర్య కులాబ్ధి చంద్ర
తేజో నిధాన పృథ్వీ కమలేశ. 51

వ॥ యని కన్నీరొలుక పలికిన, వారి మొరాలకించి, దయార్ద్ర హృదయుండై హరిశ్చంద్ర భూజాని. 52

తే॥ గీ॥ వేట కుక్కలు వెంటరా, వేటగాండ్రు
వలలు విల్లమ్ములురులు జంకలను బ్రేల
బయలు దేరిరి. కొమ్ములం బట్టి ఘోర
విపినమున, క్రూర మృగముల వేటలాడ. 53

తరువోజ:— పటుల సుందర హరిశ్చంద్ర భూజాని, సాహ సౌదార్య
విస్తార యశుడు
పటుతర శౌర్య ప్రభాకర సముడు బహుళ శస్త్రాస్త్ర
సౌభాగ్య సంయుతుడు
భటనట సేనాధి పతులు నాయకులు, జయలు వేరెడు రీతి
పరికించి జూచ
అటవి కమోఘ్యయే యరుదెంచు నట్టు, అనిపించె, మురిపించె
నందరి జనుల 54

వ॥ ఇవ్విధంబున చంద్రమతీ ద్వితీయుండై లోహితునితో బాటు హరిశ్చంద్రుడు భయంకరమైన కీకారణ్యముం జేరి వేటలాడ, సాగె; నజేయమైన యితని తేజంబున, విశ్వామిత్రుని మాయా మృగంబులు, భస్మంబు కాఁబొచ్చె నవ్విధి నుఃయావి మధ్యాహ్నంబువాక వేటలాడి యలసి, సొలసి, యాహెవొక, శీతల తరుచ్ఛాయం గ లలతా మంటపంబున సతీ సుతులతో సేదదీర్చు కొను సుందని ద్దరు సుందర సుస్వరూపలైన కన్యకలరుదెంచి. 55

—: మతంగ కన్యల, నాట్యాభి నయము :—

సీ॥ మేని సౌరభముతో మిళితమైన సుగంధ
ముల గంధవాహుడే పులకరించ;
మింటి నుండియు దిగి మంటి జేరిన మించు
తీవెలు నర్తింప తెలుగు దోప,
దశవిధ గమకాల తాళ మర్దళ సవ్వ
డుల, మేళవింప, నందెల రవాలు
స్పందించు హృదయాల ప్రతి నాట్య భంగిమ
హత్తి నిరాచ్యమౌ మత్తు నింప

తే॥ గీ॥ నాట్యరీ విన్యాస రీతుల, నవరసాలు
గుప్ప, ప్రత్యంగ చలిత నిగూఢ మగ్న
సోయగము రాజు హృదికిని, హాయి గూర్ప
సూర్య కులపతి మంత్రిని జూచి పలికె, 56

కం॥ వెనలేని గీత నృత్యము
లను నైపుణిజూపి యెడదలను లోగొనియున్
గనులకు జెవులకు విందుల
నొన గూర్చిన వీరి కొసగు ముచిత బహుమతుల్, 57

కం॥ దరణీశ లెల్ల, దప్పని
సరిగా నిరతమును సత్కళా కారుల
దరి జేర్చియు, బోషించిని
సిరులా రాజ్యంబునందుఁ జెలగు తిరంబై, 58

వ॥ యనవు డమాత్య వరుండా కన్యలం జేరి. 59

మధ్యాక్కర:— పారాడి నర్తై సల జూచి పాదపంబులు బొదల్ వెదకి
నారసింహుని రీతిరేగి నారాచముల జేతబూని

ఘోరాట విని వేటలాడి క్రూర జంతుల నేల గూల్చి
మాజు మారాణి సోల , మాతంకిగా వచ్చి మీర; 60

కం॥ లలిసట తీరగ హర్షము
నలిగొన సంగీత గీత నాట్యంబులతో
తులలేని ముదము గూర్చిన
చెలులారా కానుడు, వీని వీనాంబరముల్ 61

వ॥ వానితో బాటు నవరత్న రాసులను బహూకరించిన, న క్క న్ని య లు
వానిని జిందర వందరగ నేలం జిమ్మి ధరణీ ధవుని మొగంబై। 62

ఉ॥ కూటికి లేని వారమను కొంటివె? మీ నజరానకై కళా
పాటవ మేర్పడంగ, నిట పాడితి మాడితి మంచు నెంచి యీ
పాటి బహూకృతుల్ నెఱపి పంపఁ దలంచితి వేమొ? నీపయిం
ఘాటపు మోహ మగ్గలముగా దరిజేరిన మమ్ము నిర్దయన్- 63

ఉ॥ పంపుట న్యాయమా? కుసుమ బాణుడు క్రూర శిలీ ముఖమ్ములన్
జంపెను. నీదు పాదముల చల్లని నీడల జేర్చి వేగమ
మ్మింపె సలారా, నీకవుగ లింతల జేర్చుమ జాల మేల మా
వంపులు, సొంపులంగని యవారణ రీతుల నేలుకొమ్మురా! 64

తే॥ గీ॥ యతుల తారుణ్య లావణ్య వతుల మేము
చేరితిమి గంపె డాసతో కోరి నిన్ను
ఈహిమ జ్వాల నుంత భరించ లేము
బాలు, మమ్మేలరా, హరిశ్చంద్ర చంద్ర। 65

ఉ॥ చక్క దనాన చంద్రమతి చాలదు. మాచెలు కాలి గోటికిన్
చక్కెర మోవి మారుకయి జారగు రూపము నీకె దక్కెరా!
యక్కున జేర్చి మమ్ము విరహంబును బాపర మార సుందరా
వెక్కులు యేలనిన్ విడిచి పెట్టము మాతమి దీర్చ కున్నచో 66

వ॥ నను నామాతంగ కన్నియలత్తో 67

ఆ॥ వె॥ ఇనకు లుండుననియె నేవేక పత్నీ వ్ర
తుండ, నింతులార హొండు కరుణ
ధర్మ పథము సుంత దప్ప మఱింతగా
వలయునేని గొనుడు బహుమతులను. 68

వ॥ అనెడు హరిశ్చంద్రుని కౌగలించుకొనం పైబడు మతంగ స్త్రీల యాగ
డమును సైపలేక నాపుడమి పతి తన సమీపంబున ని లు వం బ డి
యున్న వేత్రహస్తుని చేత వెండి బెత్తంబుగొని వారలం దొలగ ద్రోసిన
వారు రోష కషాయత లోచనలై వ్రేటువడ్డ యుర గాం గ న లం బ లె
బుసగొట్టుచు ముక్కు పుటంబు లదర. 69

శా॥ ఔరా యెంతటి క్రూర చిత్తుడ విసీ యోషామణుల్ కౌగిలిం
జేరం బిల్వ నపుంస కుండ వగుచున్ జేజేసి కోనేల నీ
ధీరత్వంబు మగంటిమిం దెలిసె నీదేవేరికే రీతి సో
కారం జేసితి కామ వాంఛల ననూహ్యంబాయె నీచెయ్దముల్ 70

తరలము॥ వలచి వచ్చిన మమ్ము నిర్దయ బట్టి నెట్టిన నిన్ను భూ
తలము నందున దాగనెందు మదంబు డించక బోడు ని
ర్మల తపోధనుడైన గాధి కుమారు డాతని బిడ్డలై
వెలుగు మమ్ముల గాసి బెట్టుట వేసురా సురులడ్డినన్. 71

వ॥ అని బుసలిడు నక్కన్నియల శాంత పరుప నెంచి చం ద్ర మ తీ దే వి
వారిం జేరి సామ వచనంబుల బలుకుచు బుజంబులపై జేతులు వైచి
నంత విసరి కొట్టి కసురుచు వారు. 72

ఆ॥ వె॥ మగ తనంబులేని మగనితో కాపుర
మెట్లు చేసితివి? జనించె నెట్లు
సంతు? తెలిసె నమ్మ చంద్రమతీ దేవి
జాణ లంపున నెరజాణ వీవు 73

కం॥ అనినం గోపము నణచియు
మను జాధిపుజూపు నెఱిగి మన మెఱియగ నా
వనితల బల వంతంబుగ
ననిచిరి యనుచరులు గౌర వాదరములతో॥ 74

మ॥ బల వంతంబుగ ద్రోపుడుల్ వడియు నావాలల్ మహోగ్రంబుగన్
వలిపంబుల్ తగజించి వేణి భరమున్ వైక్లబ్యముం జేసి గా
జులు చిట్లం దనువెల్ల గాయములునై జొత్తిల్ల కన్నీటి ధా
రల దోగన్ ముఖబింబముల్, తొలుచు తోరంపైన దుఃఖంబుతో 75

కం॥ వేరియు విశ్వామిత్రుని
దోరన విలపింప కోప భూయిష్ఠుండై
వారిం ద్రోడ్కొని భూధవు
జేరంజనె ప్రకృతి కనుల చెమ్మ దలిర్పన్ 76

—: హరిశ్చంద్రుని - దుస్వప్నము చంద్రమతి యోదార్పు :—

తే॥ గీ॥ చంద్రమతి యంకపీఠి శీర్షంబు నిడియు
నిట హరిశ్చంద్రుడున్ శయనించె; నంత
గాఢ నిద్ర దుస్వప్నంబు గాంచి కలగి
దిగ్గురన్ లేచి హృదిలోన దిగులు జెంది. 77

వ॥ తనువు జెమ్మటలం దోగ మొగంబు వసివాడ చంద్రమతిం
జూచి. 78

మ॥ చెలియా కాంచితి పెద్ద దౌకలను నన్ సింహాస నాసీను ను
జ్వలుడౌ మౌని యొకండు వచ్చి కడు కోపంబంది మచ్ఛిర్షర
త్న లిపంబౌ మకుటంబు నేలపడగా దాడించె పాదంబుతో
గలయే యింత భయాన కంబైన నిక్కంబెంత భీభత్సమో 79

మ॥ అని చింతిల్లెడు వాని ఘర్మజల ముక్తా హార్య లాలాటికున్
జని తాంఘోశిత చిత్త సంకలితునిన్ సత్యాశ్రయున్ ధార్మికున్
గని చేలాంచల మెత్తి నెమ్మదిగ నా కాంతా శిరోరత్నమున్
ఘన సంతాపము వాయగా తుడిచి వాక్రైన్య పుణ్యా మొప్పారగా 80

కం॥ భయమే భయపడు గన న
క్షయమగు నీధైర్య శౌర్య సాహసములకున్
నయమే యీగతి నిప్పుడు
దయ నీయము గాగనుంట ధాత్రీనాథా॥ 81

కం॥ ధర్మము దప్పని వారల
కర్మలు వేదార్థ పూర కములు సుఖదమౌ
నిర్మల మోక్ష ప్రదమను,
మర్మము మీరెఱుగ రేమి మనుజా ధీశా॥ 82

కం॥ ఇడుములు కలిగిన వేళల
తడ బడకన్ పురుష వరుడు ధైర్యము తోడన్
జడియక దాని నెదుర్కొని
కడ గండ్లను గుడుసుగాని కలతంబడునే 83

వ॥ యని చంద్రమతి పలు తెఱంగుల ధైర్యంబు గరప కలకవేరి కూర్చున్న
హరిశ్చంద్ర సామ్రాట్టుం జేరజని కౌశికుం డుగ్రుండై 84

శా॥ ఔరా దుష్టుఁడ! పాప వర్తనుఁడ! క్రూరాత్ముండ! నిన్ గోరియున్
జేరన్ వచ్చిన నాయనుంగు సుతలన్; సిగ్గగ్గులన్ వీడియున్
ఘోరంబౌ గతి గొట్టి పంపితివి, నీకున్ నేడు నూరేళ్లి దే
తీరెంజూడక దుర్మదాంధ యనుచున్ దీవ్రంబుగా బల్కుచున్ 85

తే॥ గీ॥ పరిపూర్ణంబును నేవేళ బాయనట్టి
చేప ధూను రాక్షితలను చేపరిల్లు
శిరమున్కై గల మకుటంబు ధరణి పడగ
కాల పాదింప ముక్కోపి కౌశికుండు 86

సీ॥ స్తబ్ధమై ప్రకృతి నిశ్శబ్దతన్ రోదింప
మలయ మారుతము నిశ్చలత బూనె
మృగములు వెఱగంద ఖగములున్ శ్వాసని
శ్వాసలు మరచి నిశ్చలత నిల్వ;
చైతన్య రహిత వృక్షల తాంతముల తోడ
నడవి ఛాయా చిత్ర మనగ దోప;
సత్యవంతుని గుణ సాగరు తన వంశ
కరు బాటుగని దినకరుడు గ్రుంగ;

తే॥ గీ॥ చేత నాచేతములు నచేతనమ్ము
లాయె క్షణ కాలమున్ కాలమాగి నట్లు
దోపె; రాజు మొగాన దోబూచు లాడె
చెప్ప వెవరని లేనట్టి చిత్ర గతుల 87

ఉ॥ నివ్వెర వోవ సైనికులు నిండ కనుంగవ బాష్ప పూరముల్
నొవ్వ మనంబు చంద్రమతి నోటను కొంగును దోపి యేడ్వగా,
నవ్వచ రాజమౌళి మునినాధుని పాద యుగంబు పట్టి నా
కి వ్విధి శిక్ష వేయ గత మేమియొ తెల్పుమ తాప సోత్తమా; 88

తే. గీ॥ కఠిన మయ నవరత్న నికరము తోడ
నిర్మితమ్మౌ మకుటము సుస్నిగ్ధ మగు భ
వత్పదంబుల నిట గాయ పరచె నేమొ
కౌశిక మునీంద్ర యొకసారి గాంచ నిమ్మ; 89

చం॥ అనవుడు కౌశికుండు మఱియాదగ నీవు మతంగ కన్యలన్
గొనుమ వివాహ పద్ధతిని కూడదు కాదన రాదనంగ, దా
మనమున గ్లేశ మొంది జనమాన్యుడు నిర్మల ధర్మ కర్మ వ
ర్తనుడు త్రిశంకు పట్టి గుణ ధాముడు పల్కెను నిశ్చితాత్ముడై॥ 90

—: హరిశ్చంద్రుని - సత్యదీక్ష :—

మ॥ చెడ మార్గంబుల బోవు మమ్ము గుణ సంవృద్ధుల్ మిముం బోంట్లుడు
ర్నుడలీ గంగను మందలించియును సన్మార్గంబునం జొన్పుటల్
కడు గణ్యంబగు గాని ధర్మపథ సంగాతిన్ ననుంబల్కి మై
చెడు మార్గంబుల బోవ గెంటుట మహా చిత్రంబుగా దోచెడిన్. 91

ఉ॥ ధర్మ పథంబు భూవరులె దప్పినచో బ్రజలెల్ల ఘోర దు
ష్కర్మకులై, విశిష్టజన ఘాతుకులై దురితాత్ములై మహా
మర్మద కాములై భయద దుర్దయ దుర్జయ దుర్వివింత్యులై
నిర్మద నేచ్చ శాంతిపథ నిర్వృతి సేయుదు రంచెఱుంగవే: 92

చం॥ పురుషుని కొక్క భార్య పువుబోణికి నొక్క మగండు చొప్పునన్
నిరతము కష్ట సౌఖ్యముల నీడగ తోడుగ నేక భావ సం
భరితులు కాగ నొక్కటయి పావన జీవన గాము లౌట కి
గ్ధరణి వివాహ బంధ పథ ధర్మము లేర్పడె నంచె ఱుంగవే 93

తే॥ గీ॥ ఇచ్చ వచ్చిన రీతి చరించు నట్టి
నరులు మృగముల కన్న హీనంబుగాదె?
యగ్ని సాక్షిగ నుద్వాహి నైతి కాన
పరుల కాంతల తల్లుల భాతిc దలతు, 94

వ॥ నేను వివాహితుండను మతంగ కన్యల వివాహ మాడి ధర్మ మార్గంబు
మీర జాల నని వెండియు, 95

ఉ॥ కామము జీవితంబున నొకానొక భాగమె కాని కామమే
భూమిని జీవితం బనగ బోలదుగా పురుషార్థ సంచయ
స్థేమ విఖ్యాతి నిర్వహణ శీల వివాహక చర్య కాము క
స్తోమము కాదటంచు నెద చూపవా! ధార్మిక మూర్తి కౌశికా! 96

ద్రువకోకిల :— కులము నిల్పగ జాలు వారసు కోసమట్టి వివాహ చ
ర్యల మహోన్నతు లశాస్త్ర బద్ధ సురక్షిత స్థితి జేసి రీ
వెలియ జంద్రమతిన్ వివాహము జేసి కాంటిని లోహితున్
బలయుతున్ సుగుణాల వాలుని పట్టిగా గని పెంచితిన్. 97

మత్తకోకిల :— అట్టినేను వివాహమాడ ప్రజాళి నవ్వదె ధర్మమే
పట్టు దప్పదె? లోకులందరు పాడి తప్పరె? కోపమున్
నెట్టి యావల శాంతముం గొని నిక్కమారసి నీతి ని
ష్ఠట్టునం దయ గావ వేడెద పాహి పాహి తపోనిధీ॥ 98

—: హరిశ్చంద్రుని రాజ్య త్యాగము :—

వ॥ యనివిఖ్యాత మకుట శీర్షుండునైన హరిశ్చంద్ర భూమి ధవుడు జడదారి
యడుగుల బడి వేడినం గారంబుగా జరిగి మాతంగకన్యలం
జూచి 99

తే॥ గీ॥ నీ కుతర్కంబు చాలించి నేడు వీరి
పాణులం గొనకున్న శాపంబు తప్ప
దన్న వేలా వలయిత రాజ్యంబు సిరుల
వీడెదను గాని సీతిని విడువ లేను. 100

వ॥ అన విని రాజ! సౌఖ్యముల కాకరమైన విశాల రాజ్యల
క్ష్మిని విడనాడి కష్టముల పేకొన నేల? మతంగ కన్యలన్

గొని సుఖ వార్ధి దేలెడెవా కూర్మి సతీ సుతుతో దరిద్రుడై
వనముల కేగెదో తెలియ బల్కుమ మాటలు వేయునేలరా: 101

వ॥ అనవుడు సుదృఢాభి ప్రాయుండై హరిశ్చంద్రుడు. 102

కం॥ వీడెద సర్వస్వము కా
పాడగ సత్యంబు ధర్మ పథమును;- గొనుమా
నేడిట రాజ్యము, నన్నిక
వీడుము నేజేర సనెద విపినాంతరమున్. 103

వ॥ అని పలికి త్రిశంకు సూనుండు గంగా జలంబు దెప్పించి వేదోక్తంబుగా మకుట ధారిగా విశ్వామిత్రు నభిషేకించి, త న సర్వ స్వ ము న త ని కర్పించిన, నీవిషయం బెఱింగి యయోధ్యావాసు లరు దెం చి, కన్నీరు మున్నీరుగా విలపించుచు నంత రంగంబుల ముని వరుం దిట్టుకొనుచు శాపంబున కోడి ప్రకాశంబుగ నేమియు ననజాలక చిన్నారి లోహితుని పతివ్రతా శిరోమణి చంద్రమతిని సత్య సంధుడైన భూప తిం జూ చి, వెక్కిళ్ళ మధ్య రాజుతో నిట్లనిరి, 104

—: పౌరజనుల - వీడ్కోలు :—

సీ॥ కంటి పాపల గాచు కనురెప్పల విధాన
మము గాచు కొన్నట్టి మధురమూర్తి!
రాత్రిం బవళ్ళ మారక్షణ పోషణ
భారకార్యోన్ముఖ, చంద్రమూర్తి!
తండ్రిగా మన్నించి దయతోడ దరిజేర్చి
లాలించి నట్టి కల్యాణమూర్తి!
సత్యంబు కోసమై సర్వస్వముం ద్యాగ
ముం జేసినట్టి సత్పుణ్యమూర్తి!

తే. గీ. ధర్మమును గావగా జడదారి కిపుడు
మంత్రి బద్ధమౌ నాగంబు మాడ్కి లొంగి
విపినముం జేర నడచెడు ప్రేమమూర్తి
ధర్మమే మీకు రక్షగా దనరు గాత! 105

వ. యని వెండియు 106

తే. గీ. బిడ్డలము మమ్ము విడనాడి విపినములకు
బయలు జేరితిరా ప్రభూ బ్రదుకలాయె
వెతలు, మీతోడి దేలోక మినకు లాభి
చంద్ర! మేమీ వియోగంబు సైపలేము. 107

సీ. పదవైని జడదారి యెడదపై దయవీడి
నడచు మంటిరె ప్రభూ యడవులకును;
కడుపునం బెడి పెల్లి కదలక కాపాడి
నుడి గాలిలో ప్రభూ విడువ దగునె?
యెడద గదు గందు నీ యడ పొడ లడరించు
నడవడినో ప్రభూ మఱువ టెట్లు?
తడబడి జడియు ప్రేమదడి తడి యారిన
నోళులందున ప్రభూ నుడులు రావు;

తే. గీ. అడి యడలము ప్రభూ గాసి కడలి నడుమ
విడచి నిర్దయతో ప్రభూ, వెడలు నట్టి
గడుసు దనమునకున్ ప్రభూ కడగి నావె?
కడతు మెటు ప్రభూ యీవియోగంబు మేము? 108

వ. అని దుఃఖించు పౌరుల నను నయించి ధైర్యంబు జేకూర్చి.
విశ్వామిత్రు చక్రవర్తిగా గొలువ నాదేశించి మంత్రి
సామంత సేనా నాయక దండ నాయక భట నట

గాయక సమూహంబుల పేర పేరం బ్రస్తుతించి
వారి వీడ్కొల్పి చంద్రమతీ లోహిత యుతుండై
హరిశ్చంద్రుడా ప్రదేశంబు విడివి బయలు వేరు నెడ
విశ్వామిత్రుండు, 109

తే॥ గీ॥ నగలు దుస్తులు నావి కాన పుడమిా
విడువు దనినంత నన్నిట విడిచి వైచి
నార వీరెల ధరియించి, వారలంత
పయన మైనారు, దుర్గమ వనము నకును 110

వ॥ రాజ దుస్తులం ధరించి నపుడు మూర్తీ భవించిన, క్షాత్ర స్వరూపులై
కనుపించని వారు నారవీరలతో రూపొందిన శాంతి దయా మూర్తులై
కనిపించి చూపరులకు నయనానందకరులైరి. అవ్విధిని రాజ చిహ్న
లను, లాంఛనములను ఆభరణముల త్యజించునెడ, చంద్రమతీ దేవి
పాతి వ్రత్య మహిమంబు వలన తన్మాంగల్యంబు కనిపించదాయె, నది
తప్ప తక్కిన వన్నియు నొలిచి యతిరాజు చేతనిడి రాజ వరుండు
ముందు కేగు నెడ జనంబులు తమలో. 111

తె॥ గీ॥ నిన్న సమ్రాట్టు; సన్యాసి నేడు భళిరె!
కలిమి లేములు విధి చెయ్దములు గణింప;
పుడమి చదరంగ మందు పావులుగ జనులు
పాత్రలను మార్చు విధియను సూత్రధారి; 112

సీ॥ అతని యానతి బొంది యాకైనని సుమంత
కదలును వీచును గాలి తెరలు;
నతని యానతి తోడ నర్కశశాంక న
క్షత్రముల్ వినువీధి సంచరించు;
నతని సత్కరుణ బ్రజావళిన్ వృద్ధి క్ష
యంబులు జరుగు క్రమంబు తోడ;

అతని చూడ్కులతోనె యన్నిరాసులు తమ
పరిధి తప్పక పరిభ్రమణ సేయు;

తే॥ గీ॥ అణుగణంబుల సృజియించి యందమేయ
శక్తిఁబొదిగిన యాస్వయం శక్తియుతుని
సర్వలోకముల్ శాసించు సార్వభౌము
లీలలను వర్ణనం జేయ జాలరెవరు. 113

గేయము॥

పల్లవి॥ ధీశాలుడనని పొంగకురా
విధి చేతిలోని కీల్బొమ్మవురా

కాల పురుషుని చదరంగములో
పావులు మానవు లీజగత్తులో
సుఖ దు:ఖములకు, పొంగక, క్రుంగక
మను మేధావులె మహాత్ములు ॥ధీ॥

నింగినంటెడు మహారణ్యములు
క్షణము నందగు మహార్ణవమ్ములు
విధి హృదయములో సంకల్పించిన
మహాబ్ధు లన్నియు ఘోర కానలగు ॥ధీ॥
కర్తృత్వంబది తమదని కొందరు
మహాంకారమున విఱ్ఱవీగెదరు
పరోక్షమందున తము నాడించెడు
మహాశక్తిని మరచి పోయెదరు ॥ధీ॥
అంతులేని జీవన మథనమున
బాధా పూరిత మగు జగత్తున
విజయ మెవరికో అపజయ మెవరికొ
విధి నిర్ణయ మనుమాట నిక్కము ॥ధీ॥ 114

వ॥ అని మౌనివరులు జీతించుచుండ బ్రజలు పలు విధముల విలపించు చుండ నిర్ధనుఁడై నను, యశోధనుండై వారిని గడవి రాజు సతీ సుతులతో గొంత దవ్వరిగెనో లేదో విశ్వామిత్రుఁడుగ్రుఁడై కనుల నిప్పులు రాల భయంకరమైన కంఠ స్వరంబుతో, 115

మ॥ అరెరే యెంతటి మోసకాడవుర మాయాజాలముల్ నాయెడం
బరికింపంబని సేయ జాలవుర; త్రోవం బోపు టప్పీయకన్
సరియా? నిర్మల రాజ ధర్మ మిదియా? వాలుం దురాత్ముండ దు
స్తర తేజోనిధి నాక నామమిడగా జిత్తంబునందెంచితో। 116

కం॥ అని పల్కునట్టి మునితో
కనిపించగ మందహాస కాంతి మొగమునన్
చనుదెంచి మ్రొక్కి "సర్వము
ననఘా నీకిచ్చినట్టి యాధన చయమున్॥ 117

కం॥ కౌశికముని! భద్రముగా
కోశా గారంబునందు గూర్చితిఁ గొనుమా
దేశాధిపతికి నేపర
దేశిని నేమీయ నేర్తుఁదెలుపు మహాత్మా"॥ 118

వ॥ అనిన హరిశ్చంద్రునితో కుశిక నందనుండు 119

ఉ॥ ఎంతటి జాణకాడవుర యాధరణీతల మెల్లనాది నా
సొంతపు డబ్బు నాకొసగ జూచెడు త్యాగివి! వాలు వాలు నీ
కింతగ బాధలేల ధనమిత్తు నటంచును జెప్పలేదనన్
సుంతయు కుంద బోనెడఁద జూతు మఱొక్కనినే ధనార్థినై. 120

ఆ॥ వె॥ అన్నమౌని పలుకు లాలించి భూధవు
డనియెనే ననత్యమాడ ననిన

కౌశికుండు కనుల్ గ్రమ్మ కెంజాయలు
ధనము నివ్వి విదగఁ దరలుఁ డనియె. 121

—: హరిశ్చంద్రుని వనవాసము:—

తే. గీ. కాశి చేరుట బట్టియు గడువు పొంది
పయనమైన హరిశ్చంద్ర పార్థివుగని
"వచ్చు నక్షత్రకుఁడు శిష్యవరుడు తోడు
పంపుడు గడువులోన ద్రవ్యం బొసంగి. 122

కం. అకలంకుని నక్షత్రకు
సుకుమారుని ప్రేమతోడ జూచుచు ఋణమున్
నికరమును గడువులో ద
ప్పక నిచ్చియు భద్రముగను బంపుడటంచున్. 123

వ. ఆరునెలల గడువొసంగి నక్షత్రకునకు జెప్ప వలసిన మాటలంజెప్పి వారితో జతపరచి పంపె. నత్తఱి ప్రకృతి విషాదచ్ఛాయల నలుము కొనియె నింగినుండి యీవింతజూచు సిద్దసాధ్య గంధర్వ కిన్నెర కిం పురుషాదులుం దమ తమ మనంబుల 124

సీ. ఎండ కన్నెఱుగని యిల్లాలు పేరెండ
గంట కావృత పథగామియాయె;
కష్టమే యెఱుగని గారాల కుఱ్ఱ వా
డిడుములే కూడుగా గుడువ వలసె;
సార్వభౌముడుగ దిక్చక్రంబు ద్రిప్పిన
భూపతి వనచరు బోలి నడచె;
పట్టణంబున భోగ భాగ్యాల దేలిన
వారు ఘోరారణ్య వాసులైరి;

తే॥ గీ॥ షడ్రసోపేతమైన భక్ష్యముల దినెడు
వార లాకలముల దినవలసె నకట
కాల పురుషుడాడు చదరంగంబు నందు
పావులేగద మనుజులే పగిదిఁ జూడ 125

తే॥ గీ॥ సర్వ సుఖభోగి నిన్నటి చక్రవర్తి
నేడు భైక్షకుడాయె వినీతు డగుచు
విధి రచించెడు నాటక వృత్తమునకు
జగమె వేదిక :— పాత్రలీ జనము లెల్ల. 126

వ॥ అని మనంబులం కుందుచు దమ తమ నెలవుల కరిగిరి 127

తే॥ గీ॥ ఎదిగి వైజ్ఞానికమున జయింప వచ్చు
రోదసిని :— చంద్రలోకాన పాదమూన
వచ్చు, ప్రకృతితో పోరగవచ్చు, భావి
నేక్షణంబున నేమౌనొ యెవని కెఱుక; 128

తే॥ గీ॥ సత్య జీవనుడా హరిశ్చంద్ర విభుని
వేదనముఁ జూడలేని జాబిల్లి మించి
మంచు కణముల కన్నీరు మహిని గురిసె
ఖగ మృగంబులు స్తబ్దమై గలత నొందె; 129

ఆ॥ వె అంత రెండుజాము లాయెను మగత ని
ద్దురకు లోనుగాగ గురుడు విశ్వ
భారతంబునాపి పవ్వళించు డటంచు
శిష్యతతిని బంపి వేరె సెజ్జ. 130

ఆ॥ వె పచ్చ పచ్చనైన పంట చేనుల మీద
ప్రాకి ప్రాకి వచ్చు పైరగాలి

తాపముడప భారత కథా కవిత్వ సు
ధా రసంబు నింపె పారవశత 131

వ॥ తదుపరి మరుదినంబు నంతే వాసులందరు గుమి గూడి గురుని కడ
కరిగి మ్రొక్కి తదనుజ్ఞ వడసి సుఖాసీనులై హరిశ్చంద్ర భూపతి కథను
సంపూర్ణముగా విన నివ్వెగల వారై 132

కం॥ సురదేవ కుశిక సుతుడా
ధరణీసుండా త్రిశంకు తనయు నటుల ని
ష్ప్రపణా హృదయుండై యే
పరణిని బాధలను బెట్టె శపథము కొరకై; 133

వ॥ తెలియ జేయుండని ప్రార్థింపం గొంతవడి యంతర్ముఖుడై యుండి
త దు ప రి ప్ర స న్న త మో ము సం జిం దా డ శి ష్య త తి తో
చిరంజీవులారా! 134

తే॥ గీ॥ "బాలుడగు లోహితుడు పడుబాట్లు జూచి
నలిగి పోయిన తద్వదనమును జూచి
కడుపునం జేయి నిడియును కలియబెట్టి
నట్లుగాన్ జంద్రమతి డెందమందు కుంది. 135

ఉ॥ ఆదర మొప్ప సేవక చయంబు సదా కొలువంగ ప్రేమతో
పాదులు క్రింద దింపక ముదంబున బెంపగ బట్టు పాన్పునన్
ప్రోదిగ నుంటివో తనయ పొందితి విప్పుడు ఘోర కష్టముల్
నా దురదృష్టమిద్ది సుకుమార! కుమారక లోహితాస్యుడా" 136

ఆ॥ వె॥ అనుచు పిల్చి కౌగిలిని జేర్చి తనువెల్ల
దడవి పైటతోడ తుడిచి చెమట;
గుల్లరాలు ముల్లు గ్రుచ్చిన గాయాలు
చిమ్ము చుండెడి రుధిరమ్ము తుడిచె; 137

వ॥ తద్దృశ్యంబుం గాంచిన హరిశ్చంద్రుడు వెను దిరిగి వచ్చి లోహితుని కమలిత పాదంబులను డస్సిన మొగంబును బరికించి ధీరోదాత్తుడుగాన దుఃఖంబు దిగమ్రింగె వానిని బుజంబుపై కూర్చుండ బెట్టుకొని రెండు మూఁడడుగులు నడచినంత నక్షత్రకుఁడు. 138

—: నక్షత్రకుఁడిడుహింసలు :—

తే॥ గీ॥ లోహితుఁడు జూడ మీకుమారుండు కాన
ఎత్తుకొంటిరి, దిక్కు నాకేది యిచట
నడువ జాలను మఱుమాట నుడువ జాల
ననుచు చతికిల బడెనప్డు డవనిపైన 139

వ॥ అవిధ్వంబున నక్షత్రకుడు శారీరకముగా మానసికముగా రాజకుటుంబ మును చిత్ర హింసల జేయుచు నిందించినంత. 140

సీ॥ పయ్యెదం గొడుగుగాఁ బట్టి చంద్రమతి హ
రిశ్చంద్రు డడుగుల రేకులొత్త;
లోహితుడంత భూరుహ పల్లవములతో
వీవన నిర్మించి విసరుచుండ;
కొంత సేపటిదాక కూర్చొని యాపైని
భూజాని విస్తృత భుజమునెక్కి;
పలుతెఱంగుల పలు బాధల బెట్టుచు
కసిదీర మనసుల గాయపరచి;

ఆ॥ వె॥ యప్పుఁ గట్టునట్టి యవకాశమేలేని
యీవదెట్టు దీర్తు విపుడు ఋణము
మింగ మెతుకులేదు మీసాలకేల సం
పంగి నూనె? సత్య వాదమేల? 141

కం॥ అని యెత్తిపొడిచి వారల
మనముల నొప్పింప నపుడు మది మండిన దో
యన దావానల కీలలు
వనమున వ్యాపించె మిగుల భయంకరం బగుచున్, 142

—: చంద్రమతి దావాగ్నినార్పుట :—

కం॥ పటపట రవములతో ది
క్తటములను శిఖలు వ్యాపించి పెరల్
పుటపటన మాడె; ప్రాణులు
నటు నిటు పరువెత్తసాగె సకలము వడిగాన్. 143

కం॥ ఎన్నెన్ని బాధలిడ వా
రన్నన్ని విధాల పుటము నందలి కనకం
బెన్నగ వన్నెలఁ జిన్నెల
మెన్నుం గనుఁ రీతి కాంతి మెందిరి వారల్. 144

వ॥ పుటములఁ స్ఫుటమైన బంగారంబువలె కష్టంబుల రాటుదేలి సత్యవా
క్పరిపాలనా బద్ధుండైన హరిశ్చంద్రుని వొంకింపు మటకై విశ్వా
మిత్రుండు. 145

చ॥ అతుల భయం కరంబగు దవాగ్ని సృజింప తదగ్ని కీల సం
తతులను రేపి నింగికిని ధాత్రికి నేకముగాగ మండుచున్
హత మొనరింప బ్రాణితతు లన్నిట చంద్రమతీ పురంధ్రి ప్ర
స్తుతమతి నాధునానగొని తోరపుభక్తి, గరాల మోడ్చియున్ 146

తే॥ గీ॥ పతిని దైవమ్ముగా గొల్చు వనితనేని
నేబతివ్రత ననుమాట నిక్కమేని
ఘోర దావాగ్ని కీలలు నారిపోవు
గాత! శుభము ప్రాణులకును గల్గుగాత. 147

సీ॥ అనినంత దావాగ్ని యడగె నల్దెసలందు
వనలక్ష్మి కనుపండు వలను గూర్చి;
చచ్చిన ప్రాణులు జవ సత్వములతోడ
బ్రతికి లేచినవి సంభ్రమముతోడ;
అస్తమింపగ రవి యాక్రమించెను చీక
టులు దట్టమై ధరావలయ మెల్ల
దారి యలసట చంద్రమతి లోహితుడు న
క్షత్రకుల్ భూరి వృక్షంబు క్రింద;
ఆ॥ వె॥ నొడ లెఱుంగక భూదేవి యొడిని విశ్
మించి నారలు వార్ రక్షించు కొరకు
హస్తమందున దాల్చి ఘోరాసిజేడు
కావలిం గాయుచుండె మేల్కొని యొకండ. 148

తే॥ గీ॥ క్రూర మృగములు భూతముల్ జేరనీక
కాచుచున్ నేల నిదించు కాంతc జూచి
దారుణంబగు వేదనం దల్లడిల్లి
డెందమందున భూపతి కుందసాగె. 149

—: హరిశ్చంద్రుని పరిదేవనము :—

సీ॥ చందన శుద్ధాంత నందన వన విహా
రమున కలసెడు మరాళ గమన;
రాకా సుధాకర రచితమౌరే యెండ
లకు సౌమ్య సిగ్గెడు లలిత మూర్తి;
శుక, పిక, శారికా, సుస్వర రవశికే
యులికెడు చిలుకల కాలికి కలికి;
కలహంస మృదుతూలి కాశయ్య సైపని
కుసుమ సదృశ ముగ్ధ కోమలాంగి;

తే॥ గీ॥ వన్య మృగ కాక ఘూకరవాలమధ్య
బండరాలపైన కటూపరుండ వలసె!
మండుటెండల కుంపటిన్ మాడవలసె
నెప్పుడెయ్యది యేమగు నెఱుగతరమె? 150

వ॥ అని పలుతెరంగుల నంతరంగం బ్రునంజింతించి తదుపరి లోహితుని
గని. 151

సీ॥ ఆకలములు పరమాన్నంబు బంచ భ
క్ష్యంబు లాయెనుర బంగారు తండ్రి;
గులక రాళులనేల కుసుమ శయ్యాతల
మాయనేమిర వరహాల తండ్రి;
అటవీతలము నింగినంటు మహోన్నత
హర్మ్యంబు లాయె ముత్యాల తండ్రి;
నార చీరెలు నిన్ను జేరిరాజోచిత
చిహ్నంబు లాయెర చిట్టి తండ్రి

తే. గీ॥ ఓడలే బండ్లుగా మారునొక్కవేళ
చూడ బండ్లోడ లౌకదా! సూత్రధారి
యై జగన్నాట కమ్మిటు నహరహంబు
నడుపు విధిలీల నేరికి నుడువ తరము! 152

తే॥ గీ॥ అనుచు నక్షత్రకుం జూచి మనసులోన
పాపినై నట్టి నావెంటబడిన కతన
కూడుగా గష్టనష్టముల్ కుడుచు చుంటి
తండ్రి! గాచుత కరుణనిన్ దైవమింక. 153

వ॥ నని హరిశ్చంద్రుండు మనంబు నంజింతించునెడ నటకౌశికుండు తన
తపశ్శక్తిచే ఘోర భూతంబును సృజించి భూజానిపై కుసిగొల్పిన

నడియు ఘోరాకారంబు దాల్చి పదఘట్టనంబునం గండ శిలలు
బిండిగా నడచివచ్చి చంద్రమతీ దేవ్యాదుల భక్షింపం బయిపడ పుడమి
ఱేడు కరవాలంబున దాని నవల ద్రోసి 154

ఉ॥ పౌరుష శాలివైన కరవాలము గైకొనుమా ముఖాముఖిన్
బోర బలాబలంబులను పోడుము లేర్పడ నీవు గెల్చినన్
వీరి భుజింపవచ్చు మఱి వీగిన నీయటవీ తలంబునం
జేరగరాకు; పోరునకు సిద్ధము కమ్మిక భూతరాజమా! 155

కం॥ అనుచుం గరవాలము దూ
సిన కినిసియు భూతపతి విచిత్రముగా భూ
మిని గాలి గగన తల ముం
దున బోరియు ప్రాణములను దొరగె చివరకున్. 156

వ॥ ఇవ్విధంబుగా విశ్వామిత్రుండు పన్ను మాయోపాయంబులు భూజాని
సత్యవ్రత కుఠార ధారా విలుంఠనంబులు కాగా నక్షత్రకుని పలుకులు
మనస్సునకు ములుకులు కాగా దరిద్రంబు దుర్భరంబై హృదయంబును
వికలంబు జేయ సైచి హరిశ్చంద్రుండు సత్య సహనంబులు రక్షా కవ
చంబుగా కాశీ పట్టణంబు జేరి విశ్వేశుదర్శించి, 157

వ॥ భక్తి వరవశుండై చంద్రమతీ లోహితులతో నద్దేవ దేవు
నికి సాష్టాంగ దండ ప్రణామంబు లాచరించి పలువిధ పుష్పంబులం
బూజించి 159

మ॥ మనసారన్ నిను గూర్చి పాడుచును నీనామామృతం బానుచున్
తన వారంగను గంగలో మునుగుచున్ దత్త్వార్థులైనట్టి స
న్మని పాదాంబుజ ముక్త పూతరజమే ముక్తిం బ్రసాదించు జూ
చినచో నిన్ను మఱెంత గల్గును శివా! శ్రీకాశి విశ్వేశ్వరా! 158

మాలికా బంధము



పురహర నారదాది మునిముఖ్య ముముక్షు మనః మహోమణీ
సురవర ధీర దివ్యసుఖ సుమ్న సుధర్మ సుబా సుభాసురా
వర చరణారవింద భవభవ్య భగోల పరంపరా పణో
త్కర సురపారకా నిగమ గమ్య గణ స్తవకావరావతే.

శా॥ పోనీ రాజ్యము గిజ్యమున్, బహుళమౌ భోగంబులున్ సౌఖ్యముల్
రానీ లెక్కకుమించి పైబడుచు దుర్వార్యంబులౌ కష్టముల్
మాన ప్రాణము లిత్తు నీవడిగినన్ మన్నించి సత్యాశ్రయ
శ్రీనిం బ్రేమనొసంగ వేడెద హరా శ్రీకాశివిశ్వేశ్వరా

వ॥ అని శ్రీకాశివిశ్వేశ్వరుని మనమార భక్తిబూజించి తదుపరి లోకమాత
యగు కాశివిశాలాక్షికిం బ్రణామంబు లాచరించి

మ॥ అహాముం జెందిన మూఢమానవులు దైత్యుల్ భవన్మాయ దు
ర్విహితార్థ స్ఫురితాత్ములై లవము నిన్ వీక్షించగా లేరు నీ
బహుళ స్ఫారిత రూప దర్శన మహాభాగ్యంబులంగన్న యా
మహితాత్ముల్ నిను బిల్వ బల్కెదు గదా మాతాన్నపూర్ణేశ్వరీ

మ॥ అరిషడ్వర్గము లెల్లరేగ హృదయ వ్యాపార మార్గంబులన్
దురితోన్మాద పథంబునన్ నడచు తద్దుర్దాంత దుర్వార సం
భరితాత్ముల్ నిను వేడజాలు తొలగున్ పాపౌఘముల్ నేడు నిన్
స్మరియింతున్ దయగావ రమ్మ జననీ మాతాన్నపూర్ణేశ్వరీ

శా॥ కన్నుల్ కానక భోగమత్తుడగుచున్ గర్వాంధకారంబునన్
చిన్నంబుచ్చితి నేమొ భక్తతతి మున్ జిత్తార్తి తత్పాపమే
నన్నీ పుట్టువు నందు జుట్టి గుడిపెన్ నానాగతిం గష్టముల్
మన్నింవంగదె దీనునిం గరుణతో మాతాన్నపూర్ణేశ్వరీ

ఆ.వె॥ శిరము వాల్చి మ్రొక్కి సృష్టికిన్ స్థితిలయ
ములకు కారణంబు మూల శక్తి
దల్లు లందఱకును దల్లి కాశీశ్వరిన్
ఋణ విముక్తి కొఱకు ప్రణుతి జేతు

వ॥ అని పలు తెఱంగుల బురాణదంపతులం గీర్తించి సాష్టాంగ దండ
ప్రణామములాచరించి హర్షబాష్పపూర నేత్రుడయి వెండియు

—: దండకము :—

శ్రీమన్మహాదేవ దేవేశ గౌరీశ కైలాస వాసా! హృషీకేశ! లోకంబులంగాచు కల్యాణముం గూర్చు చిత్తంబుతో నీవు కైలాసమున్ వీడి కాశీనద్వైరాగ గౌరమ్మ నీతో విశాలాక్షిగా వచ్చి కాశిన్ విరస్థాయిగా నిల్చె; మీదివ్య వారి త్ర్యమే కీతివర్ణింతు మీసన్నిధిం జేర నీలాను పాపాలు మీదివ్య నామంబు పోకార్చు కష్టాలు మీదివ్య తీర్థంబు పోద్రోలు పాపాలు మీపాద సంస్పర్శ మిచ్చింపు మోక్షాలు మీభక్త సంసేవ సోకార్చు కష్టాలు మీశక్తి వర్ణింప నేనెంత వాడన్ త్రిలోకేశ యీగా విశాలాక్షి వక్త్రాబ్జ సౌందర్య మాధుర్య సౌగంధ శోభామరందంబు నిత్యంబునుం గ్రోలు గంగాతరంగ ప్రపూతాం తరంగ ప్రపూతాంతరంగా హరా భక్త హృత్పంక జోల్లాసరంగా సదానంద మాతాన్న పూర్ణేశ్వరీ మానస స్తుత్యభృంగా మహోల్లాస నృత్యాభి రక్తుం డవై సత్యధాముండవై వెల్గుమూర్తిన్ నినుంగోరి పూజింతు, ఓంభూత నాథాయ, ఓం కాల కంఠాయ, దేవా నమోజ్యోతిలింగా; నమోవాయులింగా నమోపృథ్విలింగా, నమోవ్యోమలింగా, నమోజంబులింగా, నమస్తే, నమస్తే నమః 164

క॥ అని శివస్తుతిం జేయుచు నిలువబడియున్న ప్రార్థిపుంగని నక్షత్రకుండు నీవెంత ప్రార్థించినను విశ్వేశ్వరుఁడు నీఋణంబు జెల్లింపడు గడువు సమీపించు చున్నను నిమ్మకు నీరెత్తి నట్లుండుట మీబోంట్లకు తగదు. మునివంద్యుని శాపాగ్నిని శలభంబుల వలె మాడుట కన్న నొక బొంకు బొంకి రాజ్యలక్ష్మీ యుతుండవై గృహలక్ష్మీ సహితుండవై సుఖంబుల బడయుట యుక్తంబగు: నావుడు. 164

—: ఋణవిముక్తికై నక్షత్రకు నుపాయము :—

తే॥ గీ॥ సర్వముం గోలుపోతిని సంయమివర
ధనము నెట్లొడ గూర్తు నేననిన గినిసి

యాలి నమ్మియునైన మహర్షి ఋణము
నిమ్ము భూనాధ యాలస్యమేల యనిన. 166

వ॥ హరిశ్చంద్రుండు రెండు కరంబులం జెవులు మూసికొని 167

చం॥ హరి హరి! యెంత నిష్ఠురుడవై యిటులాడితి వగ్నిసాక్షిగా
పరిణయమైన కాంతను శుభంకరిఁ; లోహితు వంశ వర్ధనున్
వరసుతు గన్న సూర్యకుల వంద్యను చంద్రమతిన్ వివేకమున్
దొరగియు విక్రయించి యిలదోషిగ ప్రాణము నిల్పనేర్తునే. 168

ఆ॥ వె॥ అనుచు కుములు భర్త ననురాగ మూర్తిని
సత్త్వగుణుని జూచి చంద్రమతియు
చెంతఁజేరి యతని చేతులఁ జేతులం
బట్టి, దృఢత దోప బలికె నిట్లు 169

చ॥ సుగుణ గుణాభిమూర్తివి, విశుద్ధ యశుండవు ప్రాణనాథ యీ
వగనయినన్ సహాయపడు భాగ్యము నాకిటఁ గల్గనీయు మా
వగలను వీడి యీవిపణి వాటికలోనను విక్రయించి నే
పగదినినైన నీఋణము బాపుకొనంగదె ప్రాణనాయకా. 170

వ॥ అనవు డాతఁడు. 171

సీ॥ సత్యసంధుడు, హరిశ్చంద్రుఁ జీవితమున
మాసిపో నట్టి దీమచ్చ కాదె?
నాప్రాణమునకు బ్రాణంబవై సతమునన్
నమ్మిన నిన్నెట్టులమ్మ కొందు?
ముని ఋణంబును దీర్చుకొనలేక సతినమ్మి
కొన్న దుష్టుండని నన్ను లోక?
మెల్ల దెప్పుచు వ్రేల నెత్తి చూపింపదే
తర తరంబుల దొక చరితలోన;

తే॥ గీ॥ సంపమూగగా నెవర రోదించునట్టి
భర్త కన్నీటి కాంగును బట్టి యొత్తి;
యువికి వచ్చెడు దుఃఖంబు నోపలేక
వెక్కి యేడ్చుచు పతిపాద పీఠి వాలి. 172

—: చంద్రమతి నిర్ణయము :—

సీ॥ అని మొనఁ గాయమంచున నెత్తురలిన
నాడు వినామొగ మింత వాడలేదు;
రాజ్యంబు మునికి ధారా దత్త మిడు నాడు
వాడలేది సుమంత వదన కాంతి;
కాఱడవిం గాయ కసరుల దినునాడు
కందదు కాంతి మొగంబులోన;
సార్వభౌ ముండయ్యు సన్యాసివలె కాన
కరుగు వేళంగళల్ తొరగ బోవ;
తే॥ గీ॥ విపుడు గత్యంతరము మనకేది గలదు
గుండెలం బండగా జేసికొని యెడంద
కోర్కెలం ద్రుంచి ఋణ విముక్తుడవు కమ్ము
రక్షణము సత్యమాత సర్వత్ర మనకు! 173

చ॥ ఎపుడొ జనాళి మిమ్ము హసియించు నటంచు దలంచుటల్ ధరా
ధిపసరియే? విమర్శకులుఁ దీరుగ నాటికి నేటి సంఘ మం
దు పరపకాన్న దుష్టతర దుండగ దుస్థితులన్ విమర్శ నా
తపమున జూచిరేని మిము తప్పును బట్టుట న్యాయమారమౌ 174

తే॥ గీ॥ పడతుకల పూరుషావలి బానిసలుగ
కొనుట లమ్ముట లీసంఘమున రివాజె;
కాన సత్య పథంబును గాచు కొఱకు
విక్రయింపుము నన్ను పృథ్వీశ యనియు. 175

కం॥ మీ కవమానము కల్గిన
నేకరణి సహించు దాన, నేవిధినైనన్
నాకర్తవ్యము కాదా
మీకష్టము బాపుటయును మీ సతి నగుటన్. 176

తే॥ గీ॥ అప్పు తీర్పగ నేయుపాయంబు లేదు
కాన నను విక్రయించి యాగాధి సుతుని
ఋణము దీర్పుము లేసిచో నృపవరేణ్య
యిపుడ ప్రాయోప వేశము సేనొనర్తు. 177

వ॥ అను పల్కు చంద్రమతింగని నక్షత్రకుడునీకున్నపాటి జ్ఞానంబుగూడ బుద్ధి భూమీశునకున్నట్టు లేదు. మహర్షి యప్పు నెగుఁగగొట్ట యత్నించు తెఱంగు దోచెడి నావుడు హరిశ్చంద్రుడు విచార వదనుండై చంద్ర మతి శిరము దువ్వి లోహితుని కౌగిలించుకొను నెడ చెలియలి కట్టం ద్రెంచుకొని వెలికురుకు కెరటంబుల మాడ్కి దుఃఖ తరంగంబులు పెల్లుబుక చంద్రమతి లోహితుడు ఏడువ సాగిరి, అప్పుడు నక్షత్రకుఁడు భూజానింగని. 178

ఉ॥ ఏడువ తీరునా ఋణము లిప్పుడు సొమ్ములు బొందకుంట నే
గూడును ముట్టబోను; సుమకోమలి సత్యము రెంటిలోన నీ
కేడుగ డేదియా యిపుడ యేర్పడ జెప్పుము ప్రార్థివేంద్ర నీ
జాడలఁజూడ జారుకొను చందము దోచెడు మోసపుచ్చియున్ 179

కం॥ అను నక్షత్రకు మాటల
మన మెరియగ పతికి చంద్రమతి యిట్లనె నే
వినజాల దూషణమ్ముల
జనపతి నన్నమ్మి ఋణ విశంకుడ వగుమా; 180

వ॥ అని పలుతెఱంగుల బ్రార్థించిన వేఱు గత్యంతరము లేమి, హరిశ్చంద్రుడు చంద్రమతిం దీసికొనిపోయి సాంద్ర తరజనంబులుగల యొక విపణి వీథిని విక్రయింప నిలఁబెట్టెనని. 181

—: చంద్రమతిని విక్రయించుట :—

సీ॥ వారణాసీపుర వాసులారా రండి
రారండి! కొనుఁడీ మరాళ గమన;
గను సన్న బరిచారికలచేత బనిగొన్న
కాంతామణిం దాసిగా కొనుండు;
రిపుమర్దనుండు హరిశ్చంద్ర భూజాని
యారవ ప్రాణ మీయతివ గొనుడు;
రవి వంశ రాజ గౌరవ సాంద్రమూర్తి యీ
మానశీలను చంద్రమతిని గొనుడు;
తే॥ గీ॥ ఈరమణి పాదమూనిన యింటిలోన
సంపదలు పొంగు సుప్పొంగు శాంతి సుఖము
కనికరము బూని యొకసారి కన్నులార
గనుడు మేలిమి వజ్రమీ కాంతఁ గొనుడు 182

వ॥ రండనుచుం గొంతెత్తి బిలిచిన నప్పటి జనంబు లొకసారి భూధవుని వేరొకసారి చంద్రమతిం బరికించుచు వారిరూప లావణ్యాదుల కచ్చెరువందు చుండుతఱి వికృత రూపుండును కఠోర హృదయుండైన కాలకౌశికుండను బాపడరుదెంచి హరిశ్చంద్రు డడిగిన పైకంబిచ్చి చంద్రమంత్రిని బిలిచి తోడ్కొని పోవ నెడ 183

ఆ॥ వె॥ తండ్రి వెంటఁ నిలుచు తనయు లోహితుజేయి
పట్టికోపమొంది బాపడంత
అవు గొన్న వానివేను దూడ యటంచు
బలికి నీడ్చు కొనుచుఁ బాలుజనియె. 184

చం॥ బుడుతడు లోహితుండు జనకుం గని తలిదండ్రుల కాల కంటు న
య్యెడగని యేడ్చుచున్ జనియె నెగ్గెది యోయని యెంచియున్ హృదిన్
వడవుచు దండ్రి మోమునను నాటిక చూడ్కి సహింపలేక ని
క్కడుగిడ జేత బెత్తమున గాయము లేర్పడ మొత్తి బాపడన్ 185

ఆ॥ వె॥ నెట్ట కనుల నిండ నీరుంచి తలిదండ్రి
వైపుజూచి తరలు బాలుగాంచి
పొంగి వచ్చు దుఃఖమును మ్రింగిరా హరి
శ్చంద్ర చంద్రమతులు సత్య నిధులు, 186

కం॥ ఉల్లమున నిబ్బరంబుగ
తల్లియు దండ్రియును దుఃఖ తరణి సహించినన్
బెల్లుగ కాశీ రమణియు
గొల్లని విలపించసాగె గుండెలు బగులన్. 187

వ॥ తత్సమయంబున నయనంబులం గన్నీరు విప్పిరా భర్తకుం బ్రదక్షిణంబు జేసిన, నామె మొగంబును గనలేక పెడమోమై దుఃఖంబు నాపుకొన సర్వశక్తి యుక్తులం బ్రయోగించు భర్తకెక్కుడావేదన గలుగ నీయ రాదను దలంపున నతని మోముంజూచు కోరిక నెడందన నడంచుకొని కాల కౌశికు ననుసరించుచు వెనుదిరిగి తిరిగి పతింజూచుచు చంద్రమతి లోహితుడు వెంటరా కాలకౌశికు గృహమున కుంజనియె. నిట హరి శ్చంద్రుడు చంద్రమతిని అమ్మగా వచ్చిన ధనంబు నక్షత్రకుని చేతి కిచ్చి ముని ఋణంబు తీరినదని పలికి తద్ధనంబు కౌశికున కీయవలసిం దని ప్రార్థించిన నక్షత్రకుండది. 188

తే॥ గీ॥ ఇన్ని దినములు నీవెంటనున్న నాకు
దారిబత్తెంబునకు జెల్లు ధరణినాథ!
మౌని ఋణము నొసంగినన్ మఱలు వాత
కాల హరణంబు సేయుట మేలుకాదు. 189

చం॥ అనవుడు వేదనా భరితుఁడై జననాధుడు మౌనివర్య! ని
ర్ధనుడను భార్య నమ్మితిని తాపసికై కఠినాత్మకుండనై ;
ననుదెగ నమ్మి వచ్చెడు ధనమ్మును గైకొనియుం బ్రశాంతి నె
మ్మనమున నిల్పవేడెదను మాన్యుని కౌశికుఁ నిన్ను భక్తితో. 190

కం॥ అనవిని నక్షత్రకుడున్
తనపై పటమునను గట్టి ధరణీశు కరం
బును, వారణాశి విఫణికి
గొని చనియెన్ విక్రయించుకొను కోరికతో

—: హరిశ్చంద్రుని నక్షత్రకుడమ్ముట :—

వ॥ మహా తేజోవంతుడైన హరిశ్చంద్ర భూపతిని బానిసగా గొనుటకు వెఱచి జనంబులు వెనుకనుగిడ పుడమీశుంగొని వాడ వాడలం దిరుగుచు జడదారి శిష్యుండు. 192

సీ॥ కొనరే హరిశ్చంద్ర జననాధు దాసుగా
వారణాసీ పుర వాసులారా;
కొనరారె జనులారా యినవంశ సోముని
బాహుబలాఢ్యుని బానిసగను;
కొనుడహెూ సార్వభౌముని త్రిశంకుని సూను
శౌర్య యశోగుణ సారమతిని;
కొనరండు సత్యసంధు నయోధ్య నేలిన
యట్టి ధర్మాత్ముని యలఘుమతిని;
తే. గీ॥ ఆలసించిన దొరక దీయ మృత గడియ
చౌక బేరము కొనవేగ సాగిరండు
కాశి కాపుర జనులార! గణ్యులార!
ధీర మతులార విజిత కుబేరులార! 193

చం॥ అనవుడు వేదనా భరితుఁడై జననాధుడు మౌనివర్య! ని
ర్ధనుడను భార్య నమ్మితిని తాపసికై కఠినాత్మకుండనై ;
ననుదెగ నమ్మి వచ్చెడు ధనమ్మును గైకొనియుం బ్రశాంతి నె
మ్మనమున నిల్పవేడెదను మాన్యుని కౌశికుఁ నిన్ను భక్తితో. 190

కం॥ అనవిని నక్షత్రకుడున్
తనపై పటమునను గట్టి ధరణీశు కరం
బును, వారణాశి విఫణికి
గొని చనియెన్ విక్రయించుకొను కోరికతో

—: హరిశ్చంద్రుని నక్షత్రకుడమ్ముట :—

వ॥ మహా తేజోవంతుడైన హరిశ్చంద్ర భూపతిని బానిసగా గొనుటకు వెలచి
జనంబులు వెనుకనుగిడ పుడమిాసంగొని వాడ వాడలం దిరుగుచు
జడదారి శిష్యుండు. 192

సీ॥ కొనరే హరిశ్చంద్ర జననాథు దాసుగా
వారణాసీ పుర వాసులారా;
కొనరారె జనులారా యినవంశ సోముని
బాహుబలాఢ్యుని బానిసగను;
క్రొనుడహో సార్వభౌముని త్రిశంకుని సూను
శౌర్య యశోగుణ పారమతిని;
కొనరండు సత్యసంధు నయోధ్య నేలిన
యట్టి ధర్మాత్ముని యలఘుమతిని;
తే॥ గీ॥ అలసించిన దొరక దీయ మృత గడియ
చౌక బేరము కొనవేగ సాగిరండు
కాశి కాపుర జనులార! గణ్యులార!
ధీర మతులార విజిత కుబేరులార! 193

194

వ॥ అని వెండియు

సీ॥ పిలిచిన వారికై తలనైన నొసగెడు
బహుశౌర్య ధైర్య సంపన్నుడితడు
యజమాని సౌఖ్య మయంబగు బ్రతుకుకై
కొసి యిచ్చు నితండు గుండెనైన
కనుచూపు తోడనే మనమెఱింగియును సే
వలజేయ గల్గు నేర్పరి యితండు;
మాఱు పేరగుచు నమ్మకమునకు సతంబు
సామిని గొల్చు విశ్వాసి యితండు;
తే॥ గీ॥ కాలఁ జెప్పిన పనుల కరాలతోడ
జేసి మెప్పించెడు వినయ శీలుఁ డితఁడు
చౌక బేరము కాశికా జనములార
కొనుడు రాజును పుణ్యంబు గనుడు మనుడు 195

వ॥ అనుచు నక్షత్రకుడు బలుతెఱంగులఁ జెప్పినను ప్రజలా హరిశ్చంద్రు
నికి మ్రొక్కి హృదయముతో తలగి చనుచుండిరి. కాని ధారణజేయ
సాహసించరైరి. అత్తఱి కాశీపుర కాటికాపరి వీరబాహుడను వాడు
విచ్చేసి నక్షత్రకుని కీవలసిన ధనమొసంగి హరిశ్చంద్రుం గొనియె;
ధనము చేతులంబడినదే నక్షత్రకుఁడు. 196

చం॥ తులువ తనంబుతో మిగుల దుష్టుడనై నినుగాసి బెట్టితిన్
తలచిన నాదు బెద్దయముల తల్లడిలున్ హృదయంబు, బాధ గుం
డెల దెగబిండ సాగెను పడిన్ ధర సత్యము దప్పనట్టినిన్
గొలుచుత! సర్వకాలముల కోవెలలన్ వెలయించి లోకముల్ 197

చం॥ పలుకగ మాటరాదు నిను వర్ణన జేసెడి భాషలేదు, నీ
వలెఁ గడు సత్య సంధుఁడు ప్రపంచము నందునలేఁడు రాడికన్

కలుగుత రాజ్యభోగములు క్రమ్మఱ, నీకును కీర్తినిల్చుతన్
తొలగుత! నీతి బాధలు,సుతుండును భార్యయు నిన్ను జేరుతన్ 198

—: వీరబాహుని కట్టడి :—

వ॥ అని హరిశ్చంద్రుఁడు వీడ్కొల్ప నతని సత్యదీక్షకు వెఱగంది నిర్భయత్వమున కానందమంది తనచేతలకు సిగ్గుపడుచు నక్షత్రకుఁడు కౌశికు కడకుంజనె, నంత వీరబాహుఁడు హరిశ్చంద్రుఁ జూచి.199

తే॥ గీ॥ కానుమ రూకను కాటిలోనను శవమ్ము
దహనమొ, ఖననమో, జేయుజనము కడను
వారలిడు రూక నాకిచ్చి వసు చయము
నీవుఁ గైకొమ్మ తప్పక నీతి పథము. 200

ఆ॥ వె॥ అనగ వల్లె యంచు నాహరిశ్చంద్రుండు
కాటి కాపరిగను కాల తరణి
గడవసాగె దాటగా కాలపురుషుని
యాన ధాత్రి నెవరికైన తరమె? 201

—: లోహితుడు సర్పదష్టుడగుట :—

వ॥ హరిశ్చంద్రుని కుటుంబ మివ్విధ చిన్నాభిన్నమైనను జెక్కుజెదరని గుండె ధైర్యంబుతో కాలంబు గడుపు వారికి మఱిన్ని యిడుములపడి పించి వారి చిత్త స్థైర్యంబును నీరు గార్చనెంచి విశ్వామిత్రుఁ డొకనాడు దర్భలు సమిదలు దేనడవి కేగిన లోహితుని సర్పదష్టుం గావించి ప్రాణంబుల హరించె. నివ్విషయంబు తోడి బాలురచే నెఱింగిన చంద్రమతి పుత్రశోకాకుల చిత్తయై బయలుదేఱు సమయంబున కాలకౌశికుని సతి మండిపడి. 202

సీ॥ లోతుగాగల నూతిలో నీరు వేగ తో
డించి యంట్లను కడిగించి; యింటి
ముందు నీరము జల్లి ముగ్గులు బెట్టించి
బెట్టించి చల్ల, దివ్వెలను బెట్టి;
బియ్యంబులో మట్టి బెళ్ళల రాలనే
ర్పఱిచియు కాయగూరలను తరిగి;
ఏరికే వంటకమిష్టమో వారల
కది వండి వడ్డించి యందఱకును;
తే॥ గీ॥ తీసి విస్తరులట శుద్ధిజేసి యల్లి
నల్లన న్పొత్తి కౌశికు నతివకాళ్ళ,
నామె నిదురించ దుఃఖ దావానలంబు
పైకొనం జంద్రమతి నిశిఁబయన మాయె; 203

తే॥ గీ॥ కన్నుగానని కటిక చీకట్లలోన
కొఱవి నొక్కటిఁ జేపట్టి ఘోరమైన
విపినమున బుత్రుశవమును వెదకికొనుచు
సాగె; దుఃఖంబు తోడుగాన్ జంద్రమతియు. 204

ఉ॥ భూత పిశాచ సంఘములు బొబ్బలు వెట్టుచు నాట్యమాడ ఖ
ద్యోత చయంబు చూప పథ, మప్పుడు గూయగ గ్రుడ్ల గూబలున్
వీత కుచాగ్ర వస్త్రయయి వీపున వేణి కలంగి వ్రేలగా
జేతము క్రుంగ కన్నులును బిమ్మన గ్రోవులుగాగ నేడ్చుచున్ 205

క॥ ఘోరాట విం జిమ్మచీకటి నొంటి జని సని. 206

—: చంద్రమతి లోహితు శవముగని దుఃఖించుట :—

ఆ॥ వె॥ చెట్టుకింద నొకట విన్నారి లోహితు
శవముఁగాంచి దుఃఖ చయముచేత

చేత దక్క రాతి శిల్పమ్ము వలె నిల్చి
పిదప తెప్పరిల్లి పీన్గు పైన, 207

ఆ॥ వె॥ బడియు, లేచి, లేపి యొడిజేర్చి ముఖమున
ముఖముజేర్చి చుబుకమును స్పృశించి
చెక్కిళులను నిమిరి చేర్చి కవుంగలి
నింతి వాయి విచ్చి యేడ్వసాగె. 208

సీ॥ కన్నెత్తి యొకసారి నన్ను జూడవదేల
చిన్నారి పొన్నారి చిట్టి తండ్రి;
"అమ్మా" యటంచు నన్నిమ్ముగా నొకసారి
పలుకరించర; మురిపాల తండ్రి;
లేచి కంఠము కౌగిలించి మాటాడి దు:
ఖమును బాపుముర బంగారు తండ్రి;
యులుకక పలుకక యూరకున్నా వేల
రమ్ము నవ్వుచును గారాల తండ్రి;

తే॥ గీ॥ ముద్దు మాటల పలుకరా ముద్దుకూన!
జాలిజూపవ దేల వజ్రాలమొలక;
నీవు లేకున్న నీధాత్రి నేను లేను
అమ్మ కన్నీటిఁ దుడువ లేలెమ్మ రమ్మ; 209

కం॥ లేరా కన్నుల దెరువర
రారా! కౌగిలిని జేర రారా తనయా!
నోరార పలుక వేరా;
మారాములు సేయకుము కుమారా; రారా! 210

ఉ॥ కంటిని లేక లేక నిను, కన్నుల నొత్తులదాల్చి పెంచితిన్
కంటికి నీవ వెల్గువని కంటక దాచితి గుండె కోటలో
కంటికి రెప్పవోలె నను కాదని నిర్దయ బోతివేర న
న్నొంటరి జేసి నాహృదయ మోపదు నీదు వియోగ బాధలన్ 211

వ॥ అని పలు తెఱంగుల దుఃఖించి విధి నుద్దేశించి 212

ఉ॥ ఇచ్చితి వొక్కసూనుఁ గరుణించి కృతజ్ఞత తోడ మాయెదల్
విచ్చిన పూవులై కనుల విందొనరించెడు వేళఁ గాలుబే
రుచ్చుల ద్రోచి చంపనెటు లూరట గల్గును గర్భశోకమన్
చిచ్చది గాల్చు బ్రాణితతి చిత్తములుంగుము లంగ నీటుగాన్ 213

ఆ॥ వె॥ కడుపు కోత నోర్వ గా లేదు లోహితు
బ్రతుకజేసి వీని బదులు నాదు
ప్రాణములను కొమ్ము ప్రార్థింతు హతవిధీ
ఆలసింప తాళజాల నింక. 214

—: లోహితు శవదహన ప్రయత్నములు :—

వ॥ తద్విధంబునం జంద్రమతి లోహితు మొగముఁ బలుసార్లు చుంబించుచుఁ
తన నుదురు నెదను బాదుకొనుచు వెలుంగురా పడ ఘోరారణ్యంబు
నం జిమ్మ చీకటి విలపించుచు మూర్ఛిల్లి వెండి తెప్పరిల్లి త్వరిత గతిం
దిరిగి రమ్మన్న యజమానురాలి యానం దలంచి కాళ్ళు సేతులాడక
విలపించుచు కర్తవ్య నిర్వహణా యత్త చిత్తయైఁ లోహితుం దహ
నంబు జేయ నిశ్చయించుకొని కాశికాపుర స్మశాన వాటికకుంజని
యట శవదగ్ధ శేషంబులైన దారు ఖండంబుల సేకరించి చితిగా జేర్చి
దానిపై లోహితుంబరుండ బెట్టిన సమయంబున. 215

తే॥ గీ॥ మలిన వస్త్రాల ధరియించి మాసినట్టి
జడలు గడ్డంబుఁ దనుపు నాజానుబాహు
వులు సమున్నత కాయంబుగల విశాల
వక్షుడైనట్టి కాటి కాపరి యొకండు 216

తే. గీ. వచ్చి చితిపైన నున్న శవంబుగాల
దన్ని నడురాత్రి పీనుంగు దహన పఱువ
వచ్చితివి. కాటి సుంకంబు వస్త్రఖండ
మును మఱిదెమ్ము తండులమును బిరాన. 217

వ॥ అని కఠినాతి కఠినముగా వ్యవహరించు కాటి కాపరి యెడంద కరుగగా
రెండుచేతులు జోడించి యిట్లనుచు. 218

చం. అబలను దీనురాల, ననహాయను, బానిస వృత్తి జేసి, నే
కబళము సేయు బాన, ననుకంపముతో నను జూడుమయ్య, బా
డమును గర్భమందిడి కడంక వసించెడు పేదరాల, నా
గుబులు నెఱింగి సుంకమును కోరకు పాదములంటి మ్రొక్కెదన్
219

కం. అనవుం డాతడు కరిగిన
మనసున నిట్టనియె వినుమ మానిని వస్త్రం
బునునే దయతోడ విడివి
నను సుంకం బీయ వలయు నాయధి పతికిన్. 220

వ॥ యజమాని యెడ నపచారంబు సల్పుటకే నొడంబడ గాన నెటులైనను
కాటి సుంకంబుం తెచ్చి యిమ్ము. 221

—: చంద్రమతి హరిశ్చంద్రుని గుర్తించుట

కం॥ అని పదముల బడియేడ్చెడు
వనితంగను వేళ నామె పయ్యెదలో ధ
ళ్కనుమన్ మాంగల్యం బది
కనిపించిన జూచి కాటికాపరి పలికెన్. 222

కం॥ మగువా నిరుపేద ననం
దగవా మెడలోన వ్రేలు తాళిం దర్వరగా
దెగనమ్మి కాటి సుంకము
తగఁ దెమ్మిక పొమ్మటన్న తరుణి వగచుచున్. 223

శా॥ నామాంగల్యము జూడ జాలరు పరుల్. నానాథు నేత్రంబులే
నేమం బొప్పగ గాంచగల్గు వరమున్ నేందితిం గాన నీ
భామన్ చంద్రమతిం దయన్ గనుమికన్ ప్రార్థింతు మీపుత్రుడే
స్వామీ! యీగతి దుర్విధిన్ శవముగా సామీప్య మందుండెడున్ 224

వ॥ అన్నంతనే హరిశ్చంద్రుండు చంద్రమతిం బిగ్గ కౌగిలించుకొన నామె దుఃఖ మోపజాలక వాయివిచ్చి బిగ్గరగా నేడ్చె. కనులం ధారలు చేత గట్టి వర్షించు కన్నీటిం గుడిచేతం దుడుచుకొనుచు నామె వీపు నెడమ నిమురుచు దుఃఖ భారము తీరునందాక యేడువనిచ్చి తదుపరి దూరంబున మండుచున్న చితినుండి కొన్ని కాష్ఠంబులం దెచ్చి నెగడి వేసి యావెలుంగున లోహితుం గాంచి ఖిన్నుండై కౌగిటజేర్చె. 225

—: హరిశ్చంద్ర చంద్రమతులు దుఃఖించుట :—

సీ॥ పొంగు దుఃఖము తోడ బుత్రుని దేహమున్
దనివి తీరక జేత దడవి తడవి;
చెదరని మమతతో మృదులమౌ నునుబాల
చెక్కుటద్దంబుల నొక్కి నొక్కి;
చిన్నారి మొగమునం జెదరిన ముంగురుల్
తొడరి కెంగేలతో దువ్వి, దువ్వి;
సడలని పుత్ర పాశంబుతో కన్నీట
తనయుని దేహముం దడిపి, తడిపి
గుండె వ్రయ్యలుగా నేడ్చె కుళ్ళి కుళ్ళి

కన్న కడుపులు రగులుగా కనలి గనలి
యిసు మండించిన బాధతో నేడ్చి యేడ్చి
సొమ్మసిల్లిరి విధిచేతి బొమ్మలగుచు. 226

తే॥ గీ॥ వరుణు దయతోడ బుట్టిన వాడవగుట
భరత రాజ్యంబునకు జక్రవర్తి వగుదు
వనుచు గన్నట్టి కలలన్ని యవని పాలు
కాగ శవమైతి వేమిరా కన్నతండ్రి! 227

తే॥ గీ॥ రక్తి గోభూహిరణ్యాంబరములు నన్న
దానముల జేసినట్టి భూధవుని సుతున
కకట! జానెడు నేల కీయవని పైన
కఱవు వచ్చిన దేమిరా! కన్నతండ్రి. 228

వ॥ అని విలపించుచు భూధవుండేరి పాటజూచి తాను వెడలినది మొదలాతని వృత్తాంతము విని యునికి వేషాదుల బరికించి చంద్రమతి యనుమడించిన శోకంబున. 229

సీ॥ బంగారు పీఠంబుపై గొల్వు దీరెడు
వాడు మంచె వసింప వలసి వచ్చె;
రాజ దండమును కరమున దాల్చెడు వాడు
సెలగోల జేపట్ట వలసి వచ్చె;
మాణిక్య కాంతుల మెఱసేడు విభిరేగు
వెలుగుల దిడ గాడ వలసి వచ్చె;
నాట్య సంగీత విజ్ఞాని యీ ఘూక వి
హ్వాల నిస్వనము వినవలసి వచ్చె;

తే॥ గీ॥ పరిజనుల్ గొల్వ రాజ మందిరము నందు
తిరుగువాడు పిశాచ వేదిక శ్మశాన
వాటికిని కావలిం గాయవలసి వచ్చె;
కాలమా! నాస్తి నీకు నక్కటిక మకట 230

వ॥ అని కన్నీరు మున్నీరుగా విలపించు చంద్రమతిని హరిశ్చంద్రుండును హరిశ్చంద్రుని, చంద్రమతియు, పరస్పరము నోదార్చుకొని శవదహనంబు జేయ నిశ్చయించి రాజు తన సతితో. 231

—:హరిశ్చంద్రుని ధర్మదీక్ష :—

కం॥ స్వామి ద్రోహంబును నే
బాములు గల్గినను జేయువాడనె? మీయా
సామిని వేడియు రూకం
భామిని కొనితెమ్మ సత్యపథ గామినివై. 232

కం॥ అని చెప్పి పంప నామెయు
జని కౌశికు జేరి వేడ సణుగుచు నతడుం
గొని తెచ్చి యిచ్చి రూకను
పని నెరవేర్చియు తడవక వడిరమ్మనుడున్. 233

వ॥ చంద్రమతి వెనుదిరిగి హరిశ్చంద్రుని జేరవచ్చు నెడ, విశ్వామిత్రుండు వారికి మఱికొన్ని యిడుమల కలిగింప నిచ్చగల వాడై. 234

ఉ॥ నాకము నేల నేకముగ నర్తిలగా వికటాట్ట హాసయై
చీకటి కన్నె నల్లనగు చీరె ధరించియు వేణి వీడగా
ఘూక చయంబు నేత్రముల గుప్పగ నెత్తుటి మంట; నొంటిన
స్తోక చరిత్ర చంద్రమతి తూపు గతిం జను దెంచువేళలోన్ 235

వ॥ విశ్వామిత్రుఁడు 236

—: కాశీ విభుని సుతుని హత్య :—

తే. గీ॥ మాయ జేసియు కాశికా మానవ పతి
సుతుని నాతని తల చంద్రమతి యొడిఁ బడ
వేసె, నారాజ బటులామె, వెదకి గునుచు
వచ్చి బందించి బెఱపాల వైచినారు; 237

సీ॥ చక్రవర్తిగ, ధరాచక్రంబు పాలించు
ప్రభు డిట కాటి కాపరిగ మాఱె;
తూగు టుయ్యాలలో నూగు లోహితుడ నా
థ శవమై పడియుండె ధరణిపైన;
రాణియే నేడు కారాగార వాసియై
శృంఖలా బద్ధయై వింతఁ గుమిలె;
కష్టముల్ పెక్కులు గల్గినన్ సత్య ప
థంబును వీడని దంపతులను;

ఆ॥ వె॥ దారి మళ్ళింపగా జడదారి పెక్కు
బాధలం బెట్టి వారు కోపంబుతోడ
పరుషమున నొక్క పలుకైన పలుకరైరి
సత్యశూరుడు నా హరిశ్చంద్ర విభుడు 239

వ॥ అని త్రిలోక వాసులు వేనోళ్ళ నుతించుచుండ తనకుల సంజాతు కష్టంబులం బరికించి గాలేక, సూర్యుండు ప్రాగ్దిశం జేరె; నంత కాశీపండు సభదీర్చి శిశుహంతకి యైన చంద్రమతికి శిక్ష విధింపు డని ప్రాడ్వివాక్కులఁ గోరగా వారామెకు మరణ దండన విధించిరి. రాజభటు లామెను శిరచ్ఛేదనంబునకై కాటికిం బిలుచుకొని వెడలునెడ. నప్పట్టణ పడతుకలీ సుకుమారి, కఠిన హృదయయమై రాకుమారుం జంపెననుటకు ఘనం బొప్పకున్నది. మఱెవ్వరైన నీహత్యా దోషంబీమెపై మోపిరో, లేక రాజ భటులు ఈమెపై కక్ష వహించిరో యని పలు తెఱంగుల నంతరంగంబుల తర్జన, బర్జన పడుచుండ భటులు, చంద్రమతిని స్మశాన వాటికకుం గొనిపోయి, రాజాజ్ఞ వినిపించి యామెకు శిరచ్ఛేదనము గావింపుమన, ఆదంపతుల మాడ్కి లొక్క క్షణము పరస్పరము కలసికొనఁ చంద్రమతి తలవాల్చి నిలువబడ భూధవు డంత రంగంబున. 240

—: హరిశ్చంద్రుని కర్తవ్యదీక్ష :—

చం॥ కలిగిన వేళ డెందమున కారసముందగబో నడంచినే
నలసిన వేళలందు ప్రణయాంకము నందిడి సేదదీర్చి కొ
వలసిన వేళ హర్షసుఖ వార్ధిని దేల్చిన ప్రేమరూపిణిన్
దలదును మంగ జేసితివి. దైవమ నీకొక చిత్రమున్నదా? 241

చం॥ తెలియును నీకు మాకిలను తీరని తిప్పలుగల్గు హేతువుల్,
తెలియును నాకుఁ జంద్రమతి తీయని మెత్తని, చిత్త వృత్తులుం
దెలియును నీకు రాణి నిట దేరకు హంతకి జేసిరంచు నే
కలగను ధర్మ నిర్వహణ కార్యములందని నీవెఱుంగవే. 242

వ॥ అని దృఢ నిశ్చయుండై "నిర్దోషివైన నిన్ను శిక్షించు నన్నుక్షమించు" మను చూడ్కితో ప్రార్థించి యామె యనుమతిఁగొని కంఠంబు నుత్తరించుటకై మోకరిల్లి తలవాల్చు మన, నామెమొగంబు నంజిరు నగవు చిందులాడ పసివాడని నెమ్మోము, భర్త సామీప్య ప్రభావంబున మఱింత శోభాయమానమై ప్రకాశించ హరిశ్చంద్రునకు ప్రదక్షిణంబు జేసి నమస్కరించె. 243

తే॥ గీ॥ అవనిపై నేబతివ్రతనైతి నేని
శౌర్య, ధైర్య, యశోధర్మ సత్యగుణుడు
జన్మ జన్మల నీహరిశ్చంద్ర విభుడు.
పూత శీలుడు భర్తయౌగాత! నాకు. 244

వ॥ అని ప్రార్థించి మోకరిల్లి తలను వాల్చియున్న చంద్రమతి కంఠంబును అరిరార్గుణ కంఠ యమ దండంబుబోని దక్షిణ కరంబునెత్తి నిశిత కరవాలంబున నామె కంఠంబుపై విసిరిని నది నెత్తావి నీను మల్లెపూదండయై కంఠసీమ నలంకరించ తదృశ్యంబు గాంచిన వారలంద రచ్చెరు వందిచూడ వియచ్చములు నిచ్చ మెచ్చుకొనుచుండ హరిశ్చంద్రుండు· 245

కం॥ రెండవ పర్యాయంబును
రెండు కరంబులనుబట్టి రెక్కొను శక్తిన్
ఖండింప గత్తి విసరిన
దండై సొబగులను గూర్చె, దరుణి మణికిన్. 246

తే॥ గీ॥ వింతజెంది హరిశ్చంద్ర విభుడెడంద
ధర్మమున్, సత్యమున్, నుంత దప్పనేని
యేక పత్నీవ్రతం బనుష్టింతునేని
మహిని వడుగాత తెగి చంద్రమతి శిరంబు. 247

కం॥ అని మూడవసారియు నె
మ్మనమున దైవమును బ్రార్థనం బొనరచి క
త్తి ని పైకెత్తి న కౌశిక
ముని గట్టిగ బట్టియు గరమును వాలంబున్. 248

—: విశ్వామిత్రు నాగమనము :—

మత్తకోకిల :— అగు మాగుమ పుత్రకా క్షణమాగు మయ్య ముదంబునన్
దోగె సర్వుల డెందముల్, కడుదోరమౌ పలుకష్టముల్
వీగె, సౌఖ్య రసాబ్ధి దేలెడు వేళవచ్చెను భూమినీ
త్యాగపూత వినీతమౌ చరితంబు శాశ్వత మయ్యెడున్. 249

వ॥ నావుడు హరిశ్చంద్రు డతనికి నమస్కరించి 250

కం॥ యతివర నీపదముల బడి
బ్రతిమాలెద నన్ను ధర్మబద్ధుని నిక దు
ర్గతి బడ నెట్టకు నేనీ
సతి కంఠము ద్రెంతు గాతు సత్యవథంబున్. 251

కం॥ భూమీశనాన దాటియు
స్వామి ద్రోహంబు సేయజాల దొలగు మా
మామా బాధల విధులం
దేమాత్రము శిరము దూర్చ కేగుమ దయతో। 252

కం॥ అని పట్టు వదల కుండెడు
జన నాధుని పూత నిత్య సత్య వ్రతమున్
ముని మెచ్చుకొని వశిష్ఠుని
మనమున బ్రార్థింప వచ్చె మౌనివరుండున్. 253

సీ॥ గెలిచిన షడ్వర్గములకు చిహ్నంబుగా
కాషాయ వస్త్రంబు కటిని దాల్చి;
రోసిన యిహ సౌఖ్యరాసికి గుర్తుగా
పొడవుఁ దట్టములైన జడల దాల్చి;
సర్వ శాస్త్రాగమ సంకేతముగ పాల
మందున నామంబు పొందు పరచి;
శమ దమాదులు ననుష్ఠాన చిహ్నముగ బ్రి
శాంతి ముఖంబున సందడిల్ల;
తే॥ గీ॥ వ్రేల కంఠాన రుద్రాక్ష మాలికలును
దండముంజేత; జంక కమండలువును
వెలయ కౌశికు బ్రార్థనా బలముచేత
జేరె నటకాక్షణంబ వశిష్ఠమౌని. 254

కం॥ గురువుం గాంచిన భూపతి
తరుణియు మరు మాటలేక తత్పదపీఠిన్
ధరిణిం గూలెడు తరువుల
కరణిం బడినారు హృదుల కలగ జనంబుల్. 255

ఉ॥ వారిని లేవదీసి మునివంద్యుడు కౌగిటజేర్చి, యద్దుచున్
ధారలు గట్టు బాష్పము లుదారత; శీర్షములన్ బుజంబులన్
జేరిచి దువ్వి వీపులను చిన్నగ దట్టుచు లాలనంబుగా
గారణ జన్ములున్ వగవగా తగునాయని పల్కి ప్రేమతో 256

వ॥ తనకు విశ్వామిత్రునకు దేవలోకంబున జరిగిన వంతంబును వినిపించి సత్యవాక్య పరిపాలకుడై ధర్మబుద్ధితో పుత్ర పౌత్రాదులతో రాజ్యం బేలుమని దీవించిన చంద్రమతి హరిశ్చంద్రుదు బిక్క బిక్కన మొగం బున వశిష్ఠు బరికించిన వారి భావంబెఱింగిన విశ్వామిత్రుడు తనమాయ నుపసంహరించు గొన్నంతనే. 257

తే॥ గీ॥ కాల కంతుడు ననలుడు గాగ, వీర
బాహువు సమవర్తిగను భూవరుని ముందు
నిలువ నాడుచు సుడిగాలి వలెను కాశి
రాకుమారుడు విచ్చేయ రాజుకడకు; 258

తే॥ గీ॥ శిక్షనాప శ్మశానంబు జేరె రాజు
లేచె లోహితుడుసు నిద్రలేచినట్టు
కుసుమ వర్షంబు గురిసె నాకసము నుండి
దేవతల్ గుప్పినారలుదీవెనలను; 259

వ॥ తదువరి చంద్రమతి హరిశ్చంద్రుల నయోధ్యం జేర్చి కౌశిక వశిష్ఠులతని మకుటాభిషిక్తుం జేసిన. 260

—: హరిశ్చంద్రుడు చక్రవర్తి యగుట :—

సీ॥ చక్రవర్తికి హరిశ్చంద్ర భూజానికి
పాల కావళియు జేజేలు పలుక;
గెలిచియు నేడు దీవుల యజ్ఞ యాగాది
క్రతువుల జేసి పుష్కలముగాగ;

ప్రథముడై షట్చక్రవర్తులన్ బ్రజలను
కన్నబిడ్డల రీతిగాంచి, దాన
ధర్మంబులం జేసి తగనృత్య సంగీత
కళల పోషించి దిగ్వలయమందు;
ఆ॥ వె॥ నధి వసించి దేవేంద్రు నర్ధాసనమున
కోట్ల వర్షముల్ గడచినం గూడ కీర్తి
కాయుడై పురాణాదులన్ కావ్యతతుల
జరితలో నిల్చె ననుట నిజంబు సుమ్మ. 261

వ॥ ఈ హరిశ్చంద్ర సార్వభౌముని కాల నిర్ణయం బతిక్లిష్టంబైనను జ్యోతి శ్శాస్త్రము ననుసరించి దాదాపు పదునొకండుకోట్ల తొంబది ఎనిమిది లక్షల యిరువదినాలుగువేల మూడువందల యేండ్లుగ నిర్ణయింప బడి నది వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు దీని నతిశయోక్తిగా దలంచినను నిది కేవల మూహాపూర్వకపౌరాణిక గాథగా కొట్టివేయ జాలరు. చారిత్రకులు దీనికి చరిత్ర స్థానము గల్పింప కున్నను ప్రజలే వీనిని చరితగా నిర్ణయించి పాడుకొనుచుండు టందరెఱిగిన సత్యంబ; నిజంబునకు తరతరాలుగా శతాబ్దాలుగా నొకరినుండి యొకరికి సంక్రమించుచు వచ్చిన వైజ్ఞానిక శాస్త్రీయ, సాంఘిక, పాంచభౌతిక పరిణామమే చరిత్ర నాబడు. 262

కం॥ నన జయకృష్ణయు దాతా
మును శాస్త్రీయముగ బంచభూతంబులు త
జ్జని తాణుగణములు రసా
యనికములగు మార్పు కూర్పులన్నియు మాకున్. 263

ఆ॥ వె॥ కరుణ దెల్పి; జీవపరిణామ దశలను
విడిచి వేఱు కథల నుడివినారు
జెప్పుమయ్య సర్వజీవులే పగిది నే
ర్పడియె జాత శాస్త్రరసధురీణ. 264

కం॥ అన రామనాథశర్మయు
తన విరచిత విశ్వభారతము శిష్యులకున్
వినిపించిన దానిని నే
వినిపింప దొడంగినాడ, వివరము కాగన్ 265

—: జీవ పరిణామము :—

సీ॥ అట్లు వాయువునీర మాకాశమగ్నియు
భూమి వేర్వేరుగా బుట్టియొక్క
త్రాట గట్టినటు పరస్పరాకర్షణ
శక్తి జరింపగా సౌరరాసి
జన్మకారణమౌచు చైతన్యవంతమై
రాత్రియు బవళు లేర్పడగ నింగి
పాలపుంతల బెక్కు ప్రభవింప నక్షత్ర
మండల మొప్పుచు నుండ, వాన
తే॥ గీ॥ నీట నుప్పొంగివచ్చు మున్నీటి యలల
దడిసి పంకమేర్పడియు లెక్కిడగరాని
కోట్లు కోట్లాదిగా నణుకోట్లు బుట్టె
సృష్టికిని పాదు లేర్పడ జేసె ప్రకృతి; 266

కం॥ తినఁ గదలఁ బ్రతుకదానే
ర్చిన" స్యూడోపోడి" యాను సృష్టించి తగన్
పునరు త్పత్తిం జెంచుట
వినగన జెప్పంగ జాల వింతగనుండున్, 267

ఆ॥ వె॥ జడము నందునుండి చైతన్య మదిబుట్టె
నందునుండియు బరమాణు కణము
లవియుఁ బెక్కుచేరి యణుగణంబులుగ రూ
పొందె నందునుండి పుట్టె ప్రాణి 268

—: ఏక కణజీవులు :—

వ॥ లవ్విధంబునణు, పరమాణు, ఘర్షణంబుల వలన చైతన్యముం బొంది తదుపరి యేర్పడిన తగు వాతావరణమున కొన్నికోట్ల వర్షంబులకు ఫల ధీకరణంబు జెంది తద్వారా యసంఖ్యాకములైన నక్షత్రంబులు సూర్యుడు గ్రహంబు లుత్పత్తి జెందె. పంచభూతంబులు తదితర యణు కణంబుల వలన ప్రకోపించిన చైతన్యము వలన చేత నాచేతనములైన, ప్రాణికోటి జననంబాయె. నందు మొట్టమొదట 269

తే॥ గీ॥ నీటఁ గాలిలో భూమిపై నింగిలోన
సూక్ష్మ దర్శినితో గాని చూడలేని
యేక కణజీవ తతులు జన్మించె బెక్కు
లందులో "నమీబా" ముఖ్యమై తనర్చు. 270

వ॥ నయ్యమీబా కణజీవులు 271

మ॥ వెసజాతిం దగపెంచ నవ్వియు "ద్విధావిచ్ఛిత్తి" నింబొందు త
ద్వసతిం బెంచ మఱొండుపొందు "బహుధావిచ్ఛిత్తి" నాతీరె రెం
డెసలారంగను వాల్గు నెన్మిదిగ నెంతెంతెంతొ రెట్టింపుగా
నసమంబైన "యమీబ" రేగు నిముసంబైనంతఁ గోట్లాదిగా! 272

శా॥ నాయా కాలములందునం దగిన నాయా రూపముల్ దాల్చివే
యాయా జీవుల జుట్టి ముట్టుటకు నయ్యా కారముల్ బొందుచున్
తోయంబందున గాలిలో ధరణిపై దోతెంచుడున్ సూక్ష్మమై
యాయారీతి వినశ్వరంబన నజేయంబై యమీబావళుల్. 273

వ॥ తదేక కణజీవులైన యమీబా 274

కం॥ యుపయోగంబును బట్టియు
విపులముగా శాస్త్రవిదులు వివరించిరి తా
ముపమించి రెండు తెఱగుల
నపకార, పరోప కారులని కణగణమున్ 275

తే॥ గీ॥ ఏక కణజీవులిట్లు జన్మించి పెఱుగ
తరుణ రేడియో, లేరియా తనుల నుండి
యదలు "గ్రోబిజిరైను" దేహాల నుండి
కవచములు రాలి యబ్ధి పంకముగ మాఱె. 276

—:బహు కణజీవులు :—

తే॥ గీ॥ మురిగి కరిగిన బురదలో మొట్ట మొదట
నేక కణజీవ తతులు జన్మించె పిదప
పుట్టి బహు కణజీవు లపూర్వముగను
వేడిమిని తట్టుకొని యభివృద్ధిఁ జెందె; 277

ఉ॥ శక్తిని సంతరించుకొన జాలిన యాక్రిమి జాలసంతతుల్
వ్యక్తముకాని రూపముల నందుచు దామె పరస్పరంబిటన్
భోక్తలు భోజ్యమై ధరణి బొల్చియు మార్పుల జెంది చెంది యా
సక్తి సెలంగ విస్తరిలె క్ష్మాస్థలి భూ నభ మధ్యమందునన్. 278

కం॥ ప్రతి వస్తు వణుగణ విని
ర్మితమై చేతన గుణంబు మేకొన తత్సం
తతులభివృద్ధిని గను ప
ద్ధతులను జేపట్టె ప్రకృతి ధర్మం బదిగాన్- 279

—: స్త్రీ పుంస్త్వములు :—

కం॥ ధరణీ కణముల సంఖ్యయు
బరగంగా నెక్కుడగుచు బ్రబవించిన యా

పురుగులు పెంటివి యగుచుం
గరమరుదుగ మార్పునొందె గాల నియతిమై. 280

తే॥ గీ॥ అగ్నికణముల శాతంబు నధికమైన
పురుగులవి పుట్టె ధరణిపై పోతులనగ
పంచభూత గుణోద్భూత ప్రకృతి శక్తిఁ
మైధునము రెండు తెగల సామాన్యమాయె. 281

సీ॥ అగ్నికణంబులు నవనీ కణంబులు
సమమైన పాషండ జన్మమబ్బు;
అగ్ని కణంబులు నధికమౌ జీవుల
శౌర్య, ధైర్య, ప్రకాశంబు గల్గు;
వాయు కణంబులు ప్రభలమై యున్నచో
విజ్ఞాన శక్తియు వెల్లివిరియు;
జల కణంబులు బెక్కుశాతమైనను వచ్చు
గణిత శాస్త్రంబు నగ్గలము కాగ;

తే॥ గీ॥ భూకణంబులు నధికమై బుట్టిరేని
నిగమ శాస్త్ర వేదాంతాల నేర్పుకల్గు
ఖగణ సంతతు లెటన సంఖ్యాకములగు
నట విరియు గాన, కవిత, నాట్యాది కళలు 282

వ॥ ఇట్లేర్పడిన లింగబేధంబులం జీవులు పరస్పరాకర్షితములై యాహార విహార వాతావరణాది కాల గమనము వలన ఋతుబద్ధ శక్తుల వలన కోరికలుప్పొంగ మైధునమునం బాల్గొని ప్రకృతి సిద్ధముగా తమ తమ సంతతిం బెంచుకొన సాగె. 283

—— :జలచరములు :——

కం॥ జలమున బుట్టిన ప్రాణులు
జలమున పెరుగుచును మనుచు జలమున గాలిన్
వలసిన యాహారము గొని
జలచరములు నాగనిట బ్రశస్తిని గాంచెన్. 284

——: భూచరములు :——

కం॥ జననము నాహారము జీ
వనమును వంశాభివృద్ధి వసుధను సతతం
బును జరిపెడు ప్రాణి చయం
బును శాస్త్రజ్ఞులు నుడివిరి భూచరములనన్. 285

——: ద్విచరములు ;——

కం॥ జలమున భూతలము పయిన్
వలసిన సమయంబు లందు వసియించెడు బ్రా
ణులనుం ద్విచరము లనుచున్
బిలిచిరి విజ్ఞాన శాస్త్రవేత్తలు ధాత్రిన్. 286

వ॥ ఇవ్విధంబున జలభూ ద్విచరంబులు వేలాది వర్షంబులు గడిచిన తర్వాత వైకల్యంబొంది యాయా పరిసరములకుం దగినట్టు తమ జీవిన విధానముల మలచు కొనుచు నాకార వర్ణంబుల నునికింబట్టి మార్చు కొనుచు బెక్కు మార్పుల జెంది. ప్రకృతి ప్రభావంబున 287

తే॥ గీ॥ జీవజణములు నభివృద్ధి జెంది చెంది
పుష్కలంబుగ ప్రాణులు పుట్టి, తగిన
మంచి వాతావరణమును బంచభూత
ములకు గల్పించె దాన జీవులను బుట్టె 288

—: కీటకోత్పత్తి :—

కం॥ జలభూ ద్విచరంబులు
కలిసియు మనుచుండు నట్టి కతమున బుట్టెన్
పలురకములైన కీటక
ములు రెక్కలు గలిగి కడు నపూర్వముకాగన్. 287

వ॥ అవియుం దాము నివసించు ప్రదేశంబులం బ్రతుకుట కనువుగా నేర్పడిన యవ యవ నిర్మాణముతో నాహారము సాధించుటకై వలసలం బోవుచు విభిన్న రూపములుగల కీటకములతో సహజీవనంబు గడుపుచు కొన్నివేల వర్షంబులం గడిపిన పిదప మఱికొన్ని విలక్షణమైన యాకారంబులతో క్రొంగ్రొత్త కీటకంబులు జనించె నందు. 290

తే॥ గీ॥ మార్పు కీటకములలో క్రమంబు గాను
కలిగె దాన విబేధముల్ గలిగె, పగలు
దిరుగు లాడెడునవి దినచరములాయె;
రాత్రి దిరుగునవి, నిశాచరంబులాయె. 291

—: అకశేరు కాలు:—

కం॥ తిమిరమున జరించెడు జీ
వములుం దినమందు దిరుగు ప్రాణులు మఱియుం
క్రిమి కీటకముల నుండియు
క్రమ మొప్ప విభిన్న జీవకణములు పుట్టెన్. 292

వ॥ ఆ జీవకణంబు లాధారంబుగ 293

తే॥ గీ॥ స్పంజికలు బద్దె పురుగులు వానపాము
వఱకు రూపాంతరము బొంది బహుళమైన

సీ॥ చక్రవర్తిగ, ధరాచక్రంబు పాలించు
ప్రభు డిట కాటి కాపరిగ మారె;
తూగు టుయ్యాలలో నూగు లోహితుడ నా
థ శవమై పడియుండె ధరణిపైన;
రాణియే నేడు కారాగార వాసియై
శృంఖలా బద్ధయై చింతఁ గుమిలె;
కష్టముల్ పెక్కులు గల్గినన్ సత్య ప
థంబును వీడని దంపతులను;

ఆ॥ వె॥ దారి మళ్ళింపగా జడదారి పెక్కు
బాధలంబెట్ట వారు కోపంబుతోడ
పరుషమున నొక్క పలుకైన పలుకరైరి
సత్యశూరుడు నాహరిశ్చంద్ర విభుడు 239

వ॥ అని త్రిలోక వాసులు వేనోళ్ళ నుతించుచుండ తనకుల సంజాతు కష్టం బులం బరికించి గాలేక, సూర్యుండు ప్రాగ్దిశం జేరె; నంత కాశీశుండు సభదీర్చి శిశుహంతకి యైన చంద్రమతికి శిక్ష విధించు డని ప్రాడ్వి వాక్కులఁ గోరగా వారామెకు మరణ దండన విధించిరి. రాజభటు లా మెను శిరచ్ఛేదనంబునకై కాటికిం బిలుచుకొని వెడలునెడ. నప్పట్టణ పడతుకలీ సుకుమారి, కఠిన హృదయమై రాకుమారుం జంపెననుటకు మనం బొప్పకున్నది. మఱెవ్వరైన నీహత్యా దోషంబీమెపై మోపిరో, లేక రాజ భటులు ఈమెపై కక్ష వహించిరో యని పలు తెఱం గుల నంతరంగంబుల తర్జన, బర్జన పడుచుండ భటులు, చంద్రమతిని స్మశాన వాటికకుం గొనిపోయి. రాజాజ్ఞ వినిపించి యామెకు శిరచ్ఛేద నము గావింపుమనఁ, ఆదంపతుల మాఱొక్క లొక్క క్షణము పరస్ప రము కలసికొనఁ చంద్రమతి తలవాల్చి నిలువబడ భూధవు డంత రంగంబున. 240

—: హరిశ్చంద్రుని కర్తవ్యదీక్ష :—

చం॥ కలిగిన వేళ డెందమున కారసముందగబో నడంచినే
నలసిన వేళలందు బ్రణయాంకము నందిడి సేదదీర్చి కా
వలసిన వేళ హర్షసుఖ వార్ధిని దేల్చిన ప్రేమరూపిణిన్
దలదును మంగ జేసితివి. దైవమ నీకొక చిత్తమున్నదా? 241

చం॥ తెలియును నీకు మాకిలను తీరని తిప్పలుగల్గు హేతువుల్,
తెలియును నాకుఁ జంద్రమతి తీయని మెత్తని, చిత్త వృత్తులుం
దెలియును నీకు రాణి నిట దేరకు హంతకి జేసిరంచు నే
కలగను ధర్మ నిర్వహణ కార్యములందని నీవెఱుంగవే. 242

వ॥ అని దృఢ నిశ్చయుండై "నిర్దోషివైన నిన్నుశిక్షించు నన్నుక్షమించు" మను చూడ్కితో ప్రార్థించి యామె యనుమతింగొని కంఠంబు నుత్తరించుటకై మోకరిల్లి తలవాల్చు మన, నామెమొగంబు నంజిరు నగవు చిందులాడ పసివాడని నెమ్మోము, భర్త సామీప్య ప్రభావంబున మఱింత శోభాయమానమై ప్రకాశించ హరిశ్చంద్రునకు బ్రదక్షిణంబు జేసి నమస్కరించె. 243

తే॥ గీ॥ అవనిపై నేబతివ్రతనైతి నేని
శౌర్య, ధైర్య, యశోధర్మ సత్యగుణుడు
జన్మ జన్మల నీహరిశ్చంద్ర విభుడు
పూత శీలుడు భర్తయౌగాత! నాకు. 244

వ॥ అని ప్రార్థించి మోకరిల్లి తలను వాల్చియున్న చంద్రమతి కంఠంబును అరిరార్గుణ కంఠ యమ దండంబుబోని దక్షిణ కరంబునెత్తి నిశిత కరవాలంబున నామె కంఠంబుపై విసిరిని నది నెత్తావి నీను మల్లెపూదండయై కంఠసీమ నలంకరించ తదృశ్యంబు గాంచిన వారలంద రచ్చెరువందిమూడ వియచ్చములు నిచ్చ మెచ్చుకొనుచుండ హరిశ్చంద్రుండు·
245

కం॥ రెండవ పర్యాయంబును
రెండు కరంబులనుబట్టి రెక్కొను శక్తిన్
ఖండింప గత్తి విసరిన
దండై సొబగులను గూర్చె, దరుణి మణికిన్. 246

తే॥ గీ॥ వింతజెంది హరిశ్చంద్ర విభుడెడంద
ధర్మమున్, సత్యమున్, సుంత దప్పనేని
యేక పత్నీవ్రతం బనుష్ఠింతునేని
మహిని వడుగాత తెగి చంద్రమతి శిరంబు. 247

కం॥ అని మూడవసారియు నె
మ్మనమున దైవమును బ్రార్థనం బొనరచి క
త్తిని పైకెత్తిన కౌశిక
ముని గట్టిగ బట్టియు గరమును వాలంబున్. 248

—: విశ్వామిత్రు నాగమనము :—

మత్తకోకిల :— అగు మాగుమ పుత్రకా క్షణమాగు మయ్య ముదంబునన్
దోగె సర్వుల డెందముల్, కడుదోరమౌ పలుకష్టముల్
వీగె, సౌఖ్య రసాబ్ధి దేలెడు వేళవచ్చెను భూమినీ
త్యాగపూత వినీతమౌ చరితంబు శాశ్వత మయ్యెడున్. 249

వ॥ నావుడు హరిశ్చంద్రు డతనికి నమస్కరించి 250

కం॥ యతివర నీపదముల బడి
బ్రతిమాలెద నన్ను ధర్మబద్ధుని నిక దు
ర్గతి బడ నెట్టకు నేనీ
సతి కంఠము ద్రెంతు గాతు సత్యవధంబున్. 251

కం॥ భూమిాశనాన దాటియు
స్వామి ద్రోహంబు సేయజాల దొలగు మా
మామా బాధల విధులం
దేమాత్రము శిరము దూర్చ కేగుమ దయతో। 252

కం॥ అని పట్టు వదల కుండెడు
జన నాధుని పూత నిత్య సత్య వ్రతమున్
ముని మెచ్చుకొని వశిష్ఠుని
మనమున బ్రార్థింప వచ్చె మౌనివరుండున్. 253

సీ॥ గెలిచిన షడ్వర్గములకు చిహ్నంబుగా
కాషాయ వస్త్రంబు కటిని దాల్చి;
రోసిన యిహ సౌఖ్యరాసికి గుర్తుగా
పొడవు దట్టముత్రైన జడల దాల్చి;
సర్వ శాస్త్రాగమ సంకేతముగ పాల
మందున నామంబు పొందు పరచి;
శమ దమాదులు ననుష్టాన చిహ్నముగ బ్ర
శాంతి ముఖంబున సందడిల్ల;
తే॥ గీ॥ వ్రేల కంఠాన రుద్రాక్ష మాలికలును
దండముంజేత; జంక కమండలువును
వెలయ కౌశికు బ్రార్థనా బలముచేత
జేరె నటకాక్షణంబ వశిష్ఠమౌని. 254

కం॥ గురువుం గాంచిన భూపతి
తరుణియు మరు మాటలేక తత్పదపీఠిన్
ధరిణిం గూలెడు తరువుల
కరణిం బడినారు హృదుల కలగ జనంబుల్. 255

ఉ॥ వారిని లేవదీసి మునివంద్యుడు కౌగిటజేర్చి, యద్దుచున్
ధారలు గట్టు బాష్పము లుచారత; శీర్షములన్ బుజంబులన్
జేరిచి దువ్వి వీపులను చిన్నగ దట్టుచు లాలనంబుగా
గారణ జన్మలున్ వగవగా తగునాయని పల్కి ప్రేమతో 256

వ॥ తనకు విశ్వామిత్రునకు దేవలోకంబున జరిగిన పంతంబును వినిపించి
సత్యవాక్య పరిపాలకుడై ధర్మబుద్ధితో పుత్ర పౌత్రాదులతో రాజ్యం
బేలుమని దీవించిన చంద్రమతి హరిశ్చంద్రుదు బిక్క బిక్కన మొగం
బున ప్రశిష్ఠు బరికించిన వారి భావంబెఱింగిన విశ్వామిత్రుడు తనమాయ
నుపసంహరించు గొన్నంతనే. 257

తే॥ గీ॥ కాల కంతుడు ననలుడు గాగ, వీర
బాహువు సమవర్తిగను భూవరుని ముందు
నిలువ నాడుచు సుడిగాలి వలెను కాశి
రాకుమారుడు విచ్చేయ రాజుకడకు; 258

తే॥ గీ॥ శిక్షనావ శ్మశానంబు జేరె రాజు
లేచె లోహితుడును నిద్రలేచినట్టు
కుసుమ వర్షంబు గురిసె నాకసము నుండి
దేవతల్ గుప్పినారలుదీవెనలను; 259

వ॥ తదుపరి చంద్రమతి హరిశ్చంద్రుల నయోధ్యం జేర్చి కౌశిక వశిష్ఠులతని
మకుటాభిషిక్తుం జేసిన. 260

—: హరిశ్చంద్రుడు చక్రవర్తి యగుట :—

సీ॥ చక్రవర్తికి హరిశ్చంద్ర భూజానికి
పాల కావళియు జేజేలు పలుక;
గెలిచియు నేడు దీవుల యజ్ఞ యాగాది
క్రతువుల జేసి పుష్కలముగాగ;

ప్రథముడై షట్చక్రవర్తులన్ బ్రజలను
కన్నబిడ్డల రీతిగాఁచి, దాన
ధర్మంబులం జేసి తగనృత్త్య సంగీత
కళల పోషించి దిగ్వలయమందు;

ఆ॥ వె॥ నధి వసించి దేవేంద్రు నర్ధాసనమున
కోట్ల వర్షముల్ గడచినం గూడ కీర్తి
కాయుఁడై పురాణాదులన్ కావ్యతతుల
జరితలో నిల్చె ననుట నిజంబు సుమ్మ. 261

వ॥ ఈ హరిశ్చంద్ర సార్వభౌముని కాల నిర్ణయం బతిక్లిష్టంబైనను జ్యోతి శ్శాస్త్రము ననుసరించి దాదాపు పదునొకండుకోట్ల తొంబది ఎనిమిది లక్షల యిరువదినాలుగువేల మూడువందల యేండ్లుగ నిర్ణయింప బడి నది వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు దీని నతిశయోక్తిగా దలంచినను నిది కేవల మూహాపూర్వకపౌరాణిక గాథగా కొట్టివేయ జాలరు. చారిత్రకులు దీనికి చరిత్ర స్థానము గల్పింప కున్నను ప్రజలే వీనిని చరితగా నిర్ణయించి పాడుకొనుచుండు టందరెఱిగిన సత్యంబ; నిజంబునకు తరతరాలుగా శతాబ్దాలుగా నొకరినుండి యొకరికి సంక్రమించుచు వచ్చిన వైజ్ఞానిక శాస్త్రీయ, సాంఘిక, పాంచభౌతిక పరిణామమే చరిత్ర వాఁబడు. 262

కం॥ నన జయకృష్ణయు దాతా
మును శాస్త్రీయముగ బంచభూతంబులు త
జ్జని తాణుగణములు రసా
యనికములగు మార్పు కూర్పులన్నియు మాకున్. 263

ఆ॥ వె॥ కరుణ దెల్పి; జీవపరిణామ దశలను
విడివి వేఱు కథల నుడివినారు
జెప్పుమయ్య సర్వజీవులే పగిది నే
ర్పడియె జాత శాస్త్రరసధురీణ. 264

కం॥ అన రామనాథశర్మయు
తన విరచిత విశ్వభారతము శిష్యులకున్
వినిపించిన దానిని నే
వినిపింప దొడంగినాడ, వివరము కాగన్ 265

—: జీవ పరిణామము :—

సీ॥ అట్లు వాయువునీర మాకాశమగ్నియు
భూమి వేర్వేరుగా బుట్టియొక్క
త్రాట గట్టినటు పరస్పరాకర్షణ
శక్తి జరింపగా సౌరరాసి
జన్మకారణమౌచు చైతన్యవంతమై
రాత్రియు బవళు లేర్పడగ నింగి
పాలపుంతల బెక్కు ప్రభవింప నక్షత్ర
మండల మొప్పుచు నుండ, వాన
తే॥ గీ॥ నీట నుప్పొంగివచ్చు మున్నీటి యలల
దడిసి పంకమేర్పడియు లెక్కిడగరాని
కోట్లు కోట్లాదిగా నణుకోట్లు బుట్టె
సృష్టికిని పాదు లేర్పడ జేసె ప్రకృతి; 266

కం॥ తినఁ గదలఁ బ్రతుకదానే
ర్చిన" స్యూడోపోడి" యాను సృష్టించి తగన్
పునరుత్పత్తిం జెందుట
వినగన జెప్పంగ జాల వింతగనుండున్, 267

ఆ॥ వె॥ జడము నందునుండి చైతన్య మదిబుట్టె
నందునుండియు బరమాణు కణము
లవియుఁ బెక్కుచేరి యణుగణంబులుగ రూ
పొందె నందునుండి పుట్టె ప్రాణి 268

—: ఏక కణజీవులు :—

వ॥ లవ్విధంబునణు, పరమాణు, ఘర్షణంబుల వలన చైతన్యముం బొంది తదుపరి యేర్పడిన తగు వాతావరణమున కొన్నికోట్ల వర్షంబులకు ఫలధీకరణంబు జెంది తద్వారా యసంఖ్యాకములైన నక్షత్రంబులు సూర్యుడు గ్రహంబు లుత్పత్తి జెందె. పంచభూతంబులు తదితర యణు కణంబుల వలన ప్రకోపించిన చైతన్యమువలన చేత నాచేతనములైన, ప్రాణికోటి జననంబాయె. నందు మొట్టమొదట 269

తే॥ గీ॥ నీటఁ గాలిలో భూమిపై నింగిలోన
సూక్ష్మ దర్శినితో గాని చూడలేని
యేక కణజీవ తతులు జన్మించె బెక్కు
లందులో "నమీబా" ముఖ్యమై తనర్చు. 270

వ॥ నయ్యమీబా కణజీవులు 271

మ॥ వెసజాతిం దగపెంచ నవ్వియు "ద్విధావిచ్ఛిత్తి" నింబొందు త
ద్వసతిం బెంచ మఱొండుపొందు "బహుధావిచ్ఛిత్తి" నాతీరె రెం
డెసలారంగను వాల్గు నెన్మిదిగ నెంతెంతెంతొ రెట్టింపుగా
నసమంబైన "యమీబ" రేగు నిముసంబైనంతఁ గోట్లాదిగా! 272

శా॥ నాయా కాలములందునం దగిన నాయా రూపముల్ దాల్చివే
యాయా జీవుల జుట్టి ముట్టుటకు నయ్యా కారముల్ బొందుచున్
తోయంబందున గాలిలో ధరణిపై దోతెంచుడున్ సూక్ష్మమై
యాయారీతి వినశ్వరంబన నజేయంబై యమీబావళుల్. 273

వ॥ తదేక కణజీవులైన యమీబా 274

కం॥ యుపయోగంబును బట్టియు
విపులముగా శాస్త్రవిదులు వివరించిరి తా
ముపమించి రెండు తెఱగుల
నపకార, పరోప కారులని కణగణమున్ 275

తే॥ గీ॥ ఏక కణజీవులిట్లు జన్మించి పెఱుగ
తరుణ రేడియో, లేరియా తనుల నుండి
యదలు "గ్రోబిజిరైను" దేహాల నుండి
కవచములు రాలి యబ్ధి పంకముగ మాఱె. 276

—:బహు కణజీవులు :—

తే॥ గీ॥ మురిగి కరిగిన బురదలో మొట్ట మొదట
నేక కణజీవ తతులు జన్మించె పిదప
పుట్టి బహు కణజీవు లపూర్వముగను
వేడిమిని తట్టుకొని యభివృద్ధిఁ జెందె; 277

ఉ॥ శక్తిని సంతరించుకొన జాలిన యాక్రిమి జాలసంతతుల్
వ్యక్తముకాని రూపముల నందుచు దామె పరస్పరంబిటన్
భోక్తలు భోజ్యమై ధరణి బొల్చియు మార్పుల జెంది చెంది యా
సక్తి సెలంగ విస్తరిలె క్ష్మాస్థలి భూ నభ మధ్యమందునన్. 278

కం॥ ప్రతి వస్తు వణుగణ విని
ర్మితమై చేతన గుణంబు మేకొన తత్సం
తతులభివృద్ధిని గను ప
ద్ధతులను జేపట్టె ప్రకృతి ధర్మం బదిగాన్- 279

—: స్త్రీ పుంస్త్వములు :—

కం॥ ధరణీ కణముల సంఖ్యయు
బరగంగా నెక్కుడగుచు బ్రబవించిన యా

పురుగులు పెంటివి యగుచుం
గరమరుదుగ మార్పునొందె గాల నియతిమై. 280

తే॥ గీ॥ అగ్నికణముల శాతంబు నధికమైన
పురుగులవి పుట్టె ధరణిపై పోతులనగ
పంచభూత గుణోద్భూత ప్రకృతి శక్తిఁ
మైధునము రెండు తెగల సామాన్యమాయె. 281

సీ॥ అగ్నికణంబులు నవనీ కణంబులు
సమమైన పాషండ జన్మమబ్బు;
అగ్ని కణంబులు నధికమౌ జీవుల
శౌర్య, ధైర్య, ప్రకాశంబు గల్గు;
వాయు కణంబులు ప్రభలమై యున్నచో
విజ్ఞాన శక్తియు వెల్లివిరియు;
జల కణంబులు బెక్కుశాతమైనను వచ్చు
గణిత శాస్త్రంబు నగ్గలము కాగ;

తే॥ గీ॥ భూకణంబులు నధికమై బుట్టిరేని
నిగమ శాస్త్ర, వేదాంతాల నేర్పుకల్గు
ఖగణ సంతతు లెటన సంఖ్యాకములగు
నట విరియు గాన, కవిత, నాట్యాది కళలు 282

వ॥ ఇట్లేర్పడిన లింగబేధంబులం జీవులు పరస్పరాకర్షితములై యాహార విహార వాతావరణాది కాల గమనము వలన ఋతుబద్ధ శక్తుల వలన కోరికలుప్పొంగ మైధునమునం బాల్గొని ప్రకృతి సిద్ధముగా తమ తమ సంతతిం బెంచుకొన సాగె. 283

—— :జలచరములు :——

కం॥ జలమున బుట్టిన ప్రాణులు
జలమున పెరుగుచును మనుచు జలమున గాలిన్
వలసిన యాహారము గొని
జలచరములు నాగనిట బ్రశస్తిని గాంచెన్. 284

——: భూచరములు :——

కం॥ జననము నాహారము జీ
వనమును వంశాభివృద్ధి వసుధను సతతం
బును జరిపెడు ప్రాణి చయం
బును శాస్త్రజ్ఞులు నుడివిరి భూచరములనన్. 285

——: ద్విచరములు ;——

కం॥ జలమున భూతలము పయిన్
వలసిన సమయంబు లందు వసియించెడు బ్రా
ణులనుం ద్విచరము లనుచున్
బిలిచిరి విజ్ఞాన శాస్త్రవేత్తలు ధాత్రిన్. 286

వ॥ ఇవ్విధంబున జలభూ ద్విచరంబులు వేలాది వర్షంబులు గడిచిన తర్వాత వైకల్యంబొంది యాయా పరిసరములకుం దగినట్టు తమ జీవిన విధానముల మలచు కొనుచు నాకార వర్ణంబుల నునికింబట్టి మార్చు కొనుచు బెక్కు మార్పుల జెంది. ప్రకృతి ప్రభావంబున 287

తే॥ గీ॥ జీవజణములు నభివృద్ధి జెంది చెంది
పుష్కలంబుగ ప్రాణులు పుట్టి, తగిన
మంచి వాతావరణమును బంచభూత
ములకు గల్పించె దాన జీవులను బుట్టె 288

—: కీటకోత్పత్తి :—

కం॥ జలభూ ద్విచరంబులు
కలిసి ము మనుచుండు నట్టి కతమున బుట్టెన్
పలురకములైన కీటక
ములు రెక్కలు గలిగి కడు నపూర్వముకాగన్. 287

వ॥ అవియుం దాము నివసించు ప్రదేశంబులం బ్రతుకుట కనువుగా నేర్పడిన యవ యవ నిర్మాణముతో నాహారము సాధించుటకై వలసలం బోవుచు విభిన్న రూపములుగల కీటకములతో సహజీవనంబు గడుపుచు కొన్నివేల వర్షంబులం గడిపిన పిదప మఱికొన్ని విలక్షణమైన యాకారంబులతో కొంగ్రొత్త కీటకంబులు జనించె నందు. 290

తే॥ గీ॥ మార్పు కీటకములలో గ్రమంబు గాను
కలిగె దాన విభేదముల్ గలిగె, పగలు
దిరుగు లాడెడునవి దినచరములాయె;
రాత్రి దిరుగునవి, నిశాచరంబులాయె. 291

—: అకశేరు కాలు:—

కం॥ తిమిరమున జరించెడు జీ
వములుం దినమందు దిరుగు ప్రాణులు మఱియుం
గ్రిమి కీటకముల నుండియు
గ్రమ మొప్ప విభిన్న జీవకణములు పుట్టెన్. 292

వ॥ ఆ జీవకణంబు లాధారంబుగ 293

తే॥ గీ॥ స్పంజికలు బద్దె పురుగులు వానపాము
వఱకు రూపాంతరము బొంది బహుళమైన

వత్సరంబులు మార్పులం బడసి పడసి
వెన్నెముకలేని జీవులు వెలసెఁ బెక్కు. 294

వ॥ వెన్నెముకలేని కతంబున నాప్రాణుల కశేరుకంబులని పిలువంబడె, కాల క్రమంబునం బెక్కుమార్పులు, చేర్పులు, కూర్పులు జరిగి ప్రకృతి పంచభూతంబులుం దోడ్పడ శల్యా ధారంబులైన విలక్షణ శరీరంబులు గల ప్రాణులుద్భవించినవి.. 295

—: సకశేరుకములు :—

కం॥ జల భూచర ద్విచరంబులు
కలిసియు సంకరములైన కతమున బుట్టెన్
లలి "య్యేకేనియ" లనగ
దల పుట్టెలు గలుగు జీవతతి బహుళముగాన్; 296

వ॥ తదుపరి 297

తె॥ గీ॥ పుట్టె బహుకణజీవులు పుట్టె. దవడ
వెన్నెముకలతో శాస్త్రకోవిధులు కాల
గతిని బిలువగా "సకశేరు" కాలటంచు
జంతు సృష్టికి నాంది వాచకము కాగ, 298

కం॥ సకశేరు కమ్ములాగతి
నకరణముగ జేసి బుట్టె
లక బహుళ జీవులు కలిగె
నుకలల కలిమములుగల వినూతన ప్రాణుల్. 299

మత్తకోకిల :— అందునుండి సరీసృగావళు లరిదునుండి ఖగ వ్రజం
బందునుండి మృగాళి జన్మములందె బెక్కులు జంతువుల్
మంద మందలుగా జనించి సమస్త మానవజాతికిన్
ముందు మాతృకలైన కోతుల మూకలేర్పడె చిత్రమై 300

కం॥ సకశేరుకముల నుండియు
ప్రకటిత మగు రూపు మలచబడి వానరమై
వికలముగ గొరిల్లాయై
నికటంబగు మనుజమూర్తి నియతిం దనరెన్. 301

—: అండజ క్షీరదములు :—

కం॥ పండిన మేధం బ్రాణుల
నిండిన విజ్ఞాన శాస్త్ర నిపుణత్వముచే ని
నండజములు క్షీరదములు
రెండుగ విభజింప బడియె రీతిదలిర్పన్ 302

వ॥ అండంబుల మూలంబున పిండోత్పత్తిని సాధించెడు కోడి, పిచ్చుక కొంగ, నెమలి, రాబందు, చక్రవాకము, పాములు, మొసళ్ళు, నండ జంబులనియు, గర్భంబుదాల్చి ప్రసవించి క్షీరమునిచ్చి సంతానంబును పోషించు జీవులు క్షీరదంబు లనంబడియె నివ్విధంబున చేతన ములనుండి జీవులు జన్మించి గొరిల్లాల వరకు రూపొందుటకు కొన్ని కోట్ల వర్షంబులు పట్టె.

చీలిన గిట్టలుగల గొఱ్ఱె, మేక, కృష్ణసారము వంటి జంతువులు డెక్కలుగల గాడిద, గుఱ్ఱము, గౌరమృగము, శరభము వంటి జంతువులు ముంగాళ్ళను సమయాను సందర్భముగా చేతులుగా నుప యోగించు కోతులు, గొరిల్లాలు, భల్లూకములాది జంతువులు క్షీరదం బులు నాబడు. 303

తే॥ గీ॥ అవ్విధిన్ రూపనుంది విహంగమములు
కథలు కావ్యాలలో ప్రముఖమ్ములైన
కార్యముల నిర్వహించి విఖ్యాతిగాంచి
శాశ్వతంబుగ గొన్ని యాచరిత నిలిచె 304

తే॥ గీ॥ ప్రకృతి శాస్త్రజ్ఞులు చదువు పాఠశాల
మూ డదసి యొక పరిశోధనాల
యంబు; పరిశోధకుల మేధ కనవరతము
పెక్కు సృష్టి రహస్యముల్ చిక్కసాగె. 305

సీ॥ ఇలసర్వ జీవాళు లేశక్తి వీక్షణ
మాత్రాన కరగును మంచువోలె;
చెలరేపి పెనుతృష్ణ సృష్టి కార్యంబున
కేశక్తి మూలమై యిచ్చు బలము;
సర్వ జీవులు తమ సంతాన వృద్ధికై
పట్టుదు రేశక్తి పాదయుగళి;
కామినిగా మోక్ష కామినిగా భోగి
యోగుల నేశక్తి బాగుపఱచు;

తే॥ గీ॥ అమల మూర్తియై నాహృదియందు నిలిచి
నన్ను జేపట్టి నడిపించు చున్న మూర్తి
సూక్ష్మ రూపమ్ము దర్శించి సొక్కి సోలి
యంజలింతును భక్తితో నన వరతము 306

తే॥ గీ॥ మోక్ష పథగామి యగుచును మునుల నెల్ల.
కాముకుల హృదులకును బంగారు బొమ్మ
మాడ్కి కనిపించునా మహామాయ కేను
మ్రొక్కు వాడను కరముల మోడ్చి భక్తి! 307


సీ॥ అరివీర సమవర్తులగు వీరవరులకే
స్పర్శ రసామృత చందనమగు;
క్రూర మృగంబులు క్రూరులే స్పర్శచే
కరిగి పోదురు హిమకణములట్లు;

శిశుబాల వృద్ధులే శీతలాలింగస
　　ములకు రోదింతు రపూర్వముగను;
జవ్వనంబున జీవసంతతులే స్పర్శ
　　మునకు తపించు నమోఘ ముగను
తే॥ గీ॥ నట్టి మధుర మంజుల దృఢమైన స్పర్శ
　　గల్గి లోకములేలు సంకల్ప శక్తి
యైన స్త్రీత్వంబు సత్కవితా మృతంబు
　　జుట్టుగావుత కోర్కెల సురభియగుత; 308

—: గద్యము :—

ఇది శ్రీమదలసాని రామనాథకవి చంద్రపాదాం
బోరుహ మరందపాన మత్త చిత్తుండును
కవితా రసజ్ఞ శ్రీవాసిలి వేంకటలక్ష్మీ
నరసింహాచార్య సత్కవీంద్ర ప్రేరితుండును
మిత్ర వామానుసూచిత రామకృష్ణ కటాక్షాభి
ధానుండును రుక్మిణీ కుప్పయార్యుల కుమా
రుండును కృష్ణవేణి వల్లభుండైన జయరామ
విరచిత శ్రీమదాంధ్ర విశ్వభారతమున
పాంచభౌతిక పర్వోత్తరార్థంబున
హరిశ్చంద్రోపాఖ్యాన యుక్త ప్రథమాశ్వాసంబు

—: సంపూర్ణము :—



శ్రీరస్తు
గణేశ శారదా గురుభ్యో నమ;

శ్రీ మదాంధ్ర విశ్వభారతము

పాంచభౌతిక పర్వము - ఉత్తరార్ధము



-: ద్వితీయాశ్వాసము

—(౦)—

శంకరాచార్య చిత్పంక జాసన
సమయాఖ్య వెలుగు ప్రసన్నశక్తి;
స్మృతి హీనమైన ప్రకృతికి స్తజం బిచ్చి
సృష్టి గల్పించు విశిష్టశక్తి;
సృష్టి విస్తరిలంగ జీవులలో గాఢ
మోహంబు రేపు సమ్మోహ శక్తి;
కవిసార్వభౌమ హృత్కమల సీమ(గవిత్వ
పీయూషమిడెడు నభేద శక్తి;

తే॥ గీ భూ న్యోంతరాళమ్ములం బూని కోట్లు
కోట్లుగా నణుగణముల, గోళములను
సృష్టిజేసి లయింపగా(జేయుశక్తి
స్త్రీత్వమునకును మ్రొక్కెదన్ జేతులెత్తి 1

వ॥ ఏశక్తి, భూమి, నీరు, పావక. వాయ్వాకాశ, మనస్తత్త్వాత్మకములైన, మూలాధార, మణిపూర్వక, స్వాధిష్టాన, అనాహత విశుద్ధాజ్ఞా చక్రముల యందును, యోగి గమ్యములైన, తేజస్సులకంటె, పైసహస్రారమున బైందవమను నమృత సముద్రమున చంద్ర బింబమువలె ప్రకాశించునో తద్దేవీ తత్త్వ ప్రతిబింబమైన స్త్రీమూర్తి మత్వమును ధ్యానించి తచ్ఛక్తికి నాకావ్య మంకితం బొనర్తు వెండియు 2

సీ॥ జడమగు ప్రకృతికి చైతన్యముం గూర్చి
తెరనుండి నడుపు నదృశ్యశక్తి;
నహముతోడ పరోక్షమగు తన్నెఱుంగక
వికటించు ప్రకృతికి వెన్ను విఱిచి;
మృత్యుహేళిని లీలమ్రింగి పునఃసృష్టి
చేయు ననిర్వాచ్య చిత్స్వరూప
పావనగంగా స్రవంతినివలె కల్మ
షమున, కంటని, సుతేజ స్వరూప;

తే॥ గీ॥ కామమును నిర్మలాను రాగముగ మార్చి
మనుజ జాతికి దివ్యమానవత(గూర్చి
చిజ్జగంబుల జగమేలు స్త్రీత్వమునకు
భక్తి నొనరింతు పాదాభి వందనంబు. 3

ఉ॥ స్థూల శరీరమందుగల సోయగముంగని సొక్కునట్టి స్త్రీ
లోలురు, కాముకుల్, హృదయలోచనులై, కడుసూక్ష్మరూపమై
నేలకు నింగికిన్ నడుమ నిత్యమునుం బరమాణు రూప భృ
త్కలల కౌముదిన్ సతముగీల్కొను స్త్రీత్వ మెఱుంగ నేర్తురే. 4

కం॥ తన మాయ నెఱుగ జాలని
మనుజుల జ్ఞానము హరించి మది మమకారం
బును నింపు శక్తిని భగవ
తిని స్త్రీతత్త్వంబు గొలుతు దృఢ చిత్తముతో 5

వ॥ నివ్విధంబున శ్రీమదాంధ్ర విశ్వభారత పాంచభౌతిక పర్వోత్తరార్ధ కృతి స్వీకార కర్తయగు దేవీత్వంబును నిండు హృదయంబులో బ్రార్థించి నేజెప్ప దొరకొన్న కథా క్రమం బెట్టిదన. 6

కం॥ పుత్రిక కల్యాణియు దౌ
హిత్రుడు విజయుండు మఱియు నిర్వురు సుతులున్
పౌత్రియు, కోడండ్రల్లుఁడు
మిత్రులు తదితరులు జేరి మిక్కిలి ప్రీతిన్ 7

ఆ॥ వె॥ ధరణి సర్వశాస్త్ర ధర్పణం బైయొప్పు
విశ్వభారతంబు విని ప్రమమ్మ
పాణిబట్టి మోక్ష పథమును జేర్పగా
వేడుకొందు మయ్య విమల చరిత 8

వ॥ అనివెండియు జీవాణువు లేర్పడి యవి జలభూచర ద్విచరఖేచరంబులుగా
విభజించి ప్రస్తాన వశమున ఖగచరంబులు కూడ చరిత్ర ప్రసిద్ధి చెం
దినవని వివరించు తఱి 9

తే॥ గీ॥ తత్సమయ మంమ బిందుమాధవియు లేచి
ఖగములేగతి, చరిత ప్రఖ్యాతి జెందె
నవి యొనర్చిన మిగుల సాహస యుతంబు
లైన క్రియలను దెల్పు మహాత్మయనిన. 10

వ॥ మద్గురువరేణ్యుం డల్లసాని రామనాథశర్మ శిష్యతతికి వినిచిన విషయం
బును సవిస్తరంబుగా వారికి వినిపించ నిచ్చగల వాడనై ప్రకృతిలో
నణువులు, జీవులు, క్రిములు. కీటకము లేర్పడిన విధానమును బోధించి
యట్లేర్పడిన ఖగంబులు చేసిన ఘన కార్యంబులం జెప్పదలంచి హంస
దూత్య ప్రభావితమైన నలచక్రవర్తి గాధను వినిపించ దొడంగతి 11

—: నలోపాఖ్యానము :—

చ॥ కలఁడు గుణాభిధాముఁడు, సకాశ మరుండుడు రాజసన్నిభుం
డులులిత శాత్రవాంగుఁడు, కడుంగడు ధైర్య పరాక్ర, విక్రమో

జ్వలితుఁడు దాంతిగుణ సాగరుఁడున్నత వజ్రాకాయుఁడున్
నలుఁడు మహాత్ముఁడా నిషధనాథుఁడ ఖండ,యశో విలాసుఁడున్ 12

ఆ॥ వె॥ వీరసేను సుతుఁడు, విభుధేశ్వరేశుండు,
సర్వ శాస్త్ర నిగమ చయ రసంబు
గ్రోలినట్టి విబుధకోటి లో ప్రథముండు
స్వాతికుండు రసిక చక్రవర్తి 13

సీ॥ ఫాలంబు గనులు విశాలమై కామినీ
జన హృదబ్జముల లోగొనుచు నుండఁ;
బదములు, నాలుక, పెదవులు మృదులమై
యరుణమై తమిరేపఁ దరుణులందు;
గరికరంబులడంబుఁ గరిగించు నాజాను
బాహువుల్ వెలయ సమ్మోహనముగ;
బదములఁ గరములఁ బద్మచామర రేఖ
లొప్పి కందర్పునే దెప్పుచుండ;
తె॥ గీ॥ నెగు భుజంబులు తాబేటి పొగరడంచ
నాసటిపై నైదురేఖలును కరముల న
ఖండమౌ కీర్తి భాగ్యరేఖలు, విరాయు
వలర శుభ లక్షణములతో నలరు నలుఁడు 14

—: నలుని వన విహారము :—

వ॥ నవ యువకుండైన వీరసేనుసూనుం డొకనాడు నందన వనసోయగం
బుం దలదన్ను తన శుద్ధాంత వనంబున 15

చం॥ నతఁడొక నాడటన్ వనవిహారముఁ జేయుచు సాంధ్యవేళ వి
స్తృత మగు నింగిలీక రుచిఁజిమ్మెడు పూవుల కాంతిఁ గూడియున్
వితత మయూరపింఛముల వీచి పరాగపు ధూళిరేప నం
తత సుమరాగ రాగరజ ధామ నిధానము గాంచి మెచ్చుచున్ 16

తే॥ గీ॥ ఏకతంబున నెద పులకించు చుండ
పరవసండౌచు శుద్ధాంత వనములోన
విమలచంద్ర శిలాకాంత వేదికపయి
నమరి ప్రకృతి సుస్నిగ్ధ సోయగము గనుచు. 17

వ॥ నతఁడు 18

కం॥ వనకన్నె హొయలు విభవం
బును గాంచుచు బరవశత్వమున దేలెడు వే
శను నభమున సిత సుమ మా
లను బోలెడు రాజహంసల గమిని గనియెన్. 19

శా॥ ఆసంధ్యారుణవేళఁ గుమ్మరుచు రాయంచల్ నభోవీధిలో
నాసక్తిన్ నిషధేశ నందనము దేవాధీశ పూదోటగా
భాసింపంగను కోర్కెరెమ్మలిడ నాప్రాంతంబునం డిగ్గి సం
త్రాసంబింతయు లేక స్వేచ్ఛగ నటం దవ్వాడగా గాంచియున్. 20

కం॥ నలుడా హంసల సోయగ
ముల కలరియు పట్టనెంచి పొదల మఱుగు నం
దల నల్లపొంచి సనియొక
కలహంసను బట్టె నరుణ కరకమలములన్ 21

కం॥ పట్టిన ముక్కున గోళ్ళను
గట్టిగ బొడుచుచును గిరి కఱచి విల విలం
గొట్టుకలాడుచు దుదకది
యిట్లనియెను మనుజ భాష నింపెసలారన్. 22

—: కలహంస వాగ్దానము :—

వ॥ బలుకు పలుకున మాధుర్య ముట్టిపడ భాషాపాండిత్య గరిమ తొణికిస
లాడ సంభ్రమాశ్చర్యములతో దనుగను భూజానితో. 23

కం॥ రంగారు తెక్కలందున
బంగారము దక్కునంచు భ్రాంతిపడకు నీ
కుం కడు శుభమొన గూర్తు న
నంగనిభా! నిషధనాధ! నను వీడినచో॥ 24

కం॥ పులుగేమి మేలు సేయం
గలదని భావింప వలదు ఖగముల మోటన్
బలుదేశ గగన ప్రాంతం
బుల దిరుగుచు నుందు మనము! భుక్తింబడయన్. 25

వ॥ కాన మాచూడని దేశంబులుగాని ప్రదేశంబులుగాని మానవులుకాని వారి
జీవన విధానంబులుగాని లేవని వెండియు 26

కం॥ కంతు జయంతున్ కువలయ
కాంతున్ దలవాల్చ జేయగల యందము నీ
సొంతము నీకుం జోడగు
నింతిని సేకూర్తు నిక్కమిది ధరణీశా; 27

కం॥ కావున నను నేడు దయం
బోవిడువుమ నీకుగల్గు పున్నెము మఱియుం
భావిని సర్వ సుఖంబులు
ధీవర! సేకూర్తునిపుడు తీయకు మునురుల్. 28

కం॥ అన నవ్వినలుడు రాయం
చను నిమురుచు పొగసరి! గడుసరి! నిమగన నా
మనముప్పొంగెను శుభమగు
జనుమా నీవారిగూడి సంతస మొప్పన్. 29

కం॥ వినుమా ప్రత్యుపకారము
నొనరింతు వటంచు దలచియును నేనిపుడున్
నిను వీడలేదు పొంగెడు
నను కంపము తోడ విడిచి తనఘా వినుమా। 30

వ॥ యని విడిచిన తద్రాజ హంసయు నలుని రూపలావణ్యములు గుణగణం
బులు హృదయమునందు ప్రత్యేకమైన గౌరవభావంబు నేర్పడ చరించు
చుండ నొకనాడు తోడింరాయంచలా రాజు కిచ్చిన వాగ్దానంబు గూర్చి
న విషయంబు నడుగ. 31

ఉ॥ వావుడు రాజహంస జననాథు దయార్ద్ర హృదంతరాళ సం
భావన గుర్తెఱింగి తగు బాలను జంటగ గూర్పనెంచి పల్
తావుల దీవులంగని విదర్భ పురాంతర సీమజొచ్చియున్
భావజు నింతిచేతి విరిబంతిని బోలెడునింతి నోర్తుకన్. 32

వ॥ గని మొదట విభ్రాంతింజెంది పిదపకు విత్తంబున 33

కం॥ ఆతని సరిజోడీమెయు
సీతన్వికి తగు నతండు నిరువురు నొకటౌ
నాతంతు సఫలమైనన్
భూతలమున జాలరెవరు బోల్పగ వీరిన్॥ 34

వ॥ అని మనంబునందెంచి సంతృప్తింజెంది తిరిగి యొకనాడు నిషధాధిపు(
డైన నలుడు వనవిహారము సేయుతరి నతని వెంతజేరిన నెడమ ముం
జేతిపై దాని నిడి నవ్వుచు దక్షిణ హస్తంబున దచ్ఛరీరంబు ప్రేమతో
దువ్వుచుండ రాయంచ యతనితో. 35

—: అంచనలునికి దమయంతి గూర్చి దెల్పుట:—

ఉ॥ కంటి విదర్భ దేశమున క్రమచలచ్చికురన్ శిరీష బృ
ద్ఘంటిక, నాశికన్, మరు నికార్ముక భ్రూనిభ, చంద్రబింబ హృ
త్కంట ముఖారవింద నవకాంచన దేహను నీలవేణి వా
ల్గంటిని సింహ మధ్యఁ,గల కంఠిని గన్యకబల్ల వాధరన్ 36

సీ। రాయంచకులుకుల రట్టుఁ జేసియు పరి
హాసంబుఁ జేయు నొయ్యారి నడలు;
తీయ తీయని తెల్గు తెనెతెట్టుల యూట
పట్టుకు సరినడ బావి మోవి;
నును జెక్కుటద్దాల నొక్కులు రసి కాగ్ర
గణ్యుల హృదయాలఁ గడలు సుడులు;
శృంగార రసరాజ సిక్తముల్ ఘన కుచ
కచ జఘనముల వికాసరుచులు;

ఆ॥ వె॥ అంద చంద గుణము లందామె కుసుగాన
మీడు చూడదగిన జోడు నీకు
జన్మమిచ్చి ధాత జంట గూర్చియు నేను
చరిత నిల్పగలము శాశ్వతముగ 37

తే॥ గీ॥ వినుము విదర్భ రాజైన భీమునకు దమను
డను మునీశ్వరు వరమున జననమొంది,
వరలె దమయంతి యను పేర సురలకైన
గాంచ వలపుల దలపులు గలుగు మిగుల 38

వ॥ నివ్విధి నలుని హృదయ క్షేత్రంబున దమయంతి గూర్చిన వలపు దల
పులు మొలకలెత్తవిత్తి యతనిచే వీడ్కోలు వడసి రాజహంస నిజేచ్ఛం
జనియె కతి పయదినంబులు గడిచిన పిదప నొకనాడు భీమ భూపతి
పుత్రిక దమయంతి శుద్ధాంత సుందరో ధ్యానంబునఁ గ్రుమ్మలుచుండ
నా రాయంచయిడియ యదనని హృదినెంచి యామెవెంగట గ్రాలిన 39

—: రాయంచ దమయంతినెద వలపు కలిగించుట :—

మత్తకోకిల :— చెంతవ్రాలియు వింతరంగుల జిమ్ము చుండు విహంగమున్
స్వాంతమందున విభ్రమంబును సంతసంబును పొంగగా
నింతియా దమయంతి హస్తము లెత్తి దానిని పట్టగా
చెంతజేరిన మెల్ల మెల్లగ చిక్కి చిక్కక నేర్పుతో 40

కం॥ అలయించి తోటనలు మూ
లల బరువెత్తించి దేహలత ఘర్మజలం
బులదేల ముగ్ధ మోహన
చెలువము పులకించు చెలియచేతికి చిక్కెన్ 41

కం॥ జిక్కిన మక్కువతోడం
జక్కవ గవబోలు మిట్టపను గుబ్బలపై
నక్కువ జేర్చియు విను మో
టక్కరి నేసైప నీదు టాటోటులికన్ 42

తే॥ గీ॥ అంచ దెలిపిట్ట చెమట చేలాంచలమున
దుడిచి మెడ మేను తెక్కలఁ దడవి దాని
యంద చందంబులకు పొంగి డెందమందు,
ముద్దులాడగ సాగె నాముద్దరాలు. 43

ఆ॥ వె॥ అట్టివేళ రాజహంసంబు దమయంతి
విభ్రమంబుతోడ విస్తుపోవ
మనుజ భాషణముల మాటాడె పల్కుప
ల్కునను గురియ పనస తొనల తీపి. 44

చం॥ జలజ దళాక్షి నానుడు లసత్యమటంచు దలంచబోకు నీ
వలన బ్రయోజనంబు గొను వాంఛలఁ జిక్కినదాన గాను నీ

చెలువము జూచి మెచ్చుకొని సృష్టివిచిత్ర కళావిలాసమున్
కలికి తనంబుఁ జేరువగ గాంత మటంచును నీకు జిక్కితిన్ 45

మత్తకోకిల :— ఇంత సుందరమైన నీకు మఱెంత జానగుచితమో
కాంతమంచును జిక్కితిన్ సురకాంత లీర్ష్యగలంగగా;
గంతు రాణి యసూయ జెందుచుగా నినుంగని నంతనే
స్వాంతమందు :— పొగడ్త కాదిది సారసాక్షి నిజంబగున్ 47

చం॥ అలికులవేణి నీకుసరియౌ జతగానిని జూచి వచ్చితిన్
నలుడను భూవరున్ నిషధనాధుని నాతని కీవు నీకతం
డిల దగుజంట మిమ్ము సృజియించె విధాత బలే పసందుగా
నలమట శిల్పచాతురియు నందము నిద్దరి లోన కూరియున్ 37

సీ॥ చక్కెర విల్కాడు చక్కదనంబున
బనికి రా డాతని ప్రక్కనిలువ;
ముక్కంటి శౌర్యంబు నెక్క సక్కెములాడు
మొక్కవోని యతని భుజబలంబు;
కామ ధేనువు మఱి కల్పశాఖియు నొద
లలవాని దానశీలతకు వాల్చు;
సర్వకళామయి శారద సంభ్రమ
ములదేలు శాస్త్ర నైపుణ్యమునకు
తే॥ గీ॥ మీర లిరువురుం గలిసిన మేల్మిబంగ
రమునకుం దావి హత్తు తెఱంగు దోచు;
కాన నలుచితో నీపెండ్లి కాయపరతు
కరుణతో నన్ను విడువుమా కమలనయన. 48

వ॥ అని దమయంతిచే వీడ్కోలు వడసి రాయంచ సనిన నొకరు నొకరి
జూడకున్న నగ్గలంబైన వలపు తమ కంబుతో నయ్యువతీ యువకులుం
బరస్పరం బాకర్షితులై యుండు నెడ. 49

—: దమయంతి స్వయంవరాహ్వానము :—

తే॥ గీ॥ అతివ దమయంతి కంత స్వయంవరోత్స
వంబు చాటించి పలుదేశపాలకుల వి
దర్భ జేరగ రప్పించె ధర్మసత్య
నిరతు డాభీమరాజు సుస్థిరయశుండు 50

సీ॥ నవరత్నమయ భూషణమ్ముల కాంతి చే
మార్తాండు తేజంబు మసకబార;
రాణ్మకుటాంతస్థ రత్నప్రసార కాం
తుల రాత్రులుం బవళులుగమాఱ;
పంచేంద్రియముల మించిన షష్ఠమేం
ద్రియమేదో యెడద నుత్తేజ పఱచ;
దమయంతి దివ్యసౌందర్య ధీధితి మగ్న
మానసుండై సభాస్థానమునకు;

తే॥ గీ॥ చేరవచ్చె ఘనుండు విస్తార బలుఁడు
స్మరజయంత వసంత ప్రచార సుంద
రుండు దమయంతి హృదయచోరుండు శౌర్య
ధనుఁడు సుగుణుండు సౌశీల్య ఖని నలుండు 51

వ॥ నలుండాగతి విదర్భ నగరంబు జేరవచ్చునెడ నిటశుద్ధాంత పురంబున దేవ్యాలయంబునకుంజని దమయంతి తద్దేవిముందు మోకరిల్లి నిమీలితనేత్రయై నిండు మనంబుతో. 51

సీ॥ గౌరివై జన్మించి ఘోరతపముఁజేసి
పశుపతి పతిగాగ బడసినావు;
పాలసంద్రమునందు ప్రభవించి లక్ష్మివై
యమరితి వచ్యుతు నంకసీమ;

వాణివై వల్లకీపాణివై వలచి యా
బ్రహ్మదేవుని పాణిబట్టినావు;
అన్నిశక్తులకెన్న నాధారభూతమౌ
ఆదిశక్తి నాహృదంబు జంబు;
తే॥ గీ నలుని కోరెను మారేది పలుక కుండ
భర్తగానిచ్చి నన్ను కాపాడు కొమ్మ
అమ్మ ముగురమ్మలకు మూలమైన కొమ్మ
ఇమ్మ నాకీవరమ్ము నేకొమ్మనుతులు. 53

—: నలదూత్యము :—

వ॥ అనుచు దమయంతి నిట గిరిరాజ సుతం బ్రార్థించు చుండనట దమయంతీ సౌందర్యాకర్షితులై దేవేంద్రుడాది నల్వురు దిక్పాలకు లామె బడయగోరి నేతెంచు నలుని సౌందర్యంబున కచ్చెరువంది స్వయంవరంబు జరిగిన రాకుమారి నలుని తప్పక వరించగలదని తమ కోరిక నెఱవేఱదని భావించి తమవలపు దలపు నతని కెఱింగించి తమలో నెవరినైన నాకని వైదర్భి వరించునట్లు దూత్యంబు నడపుమన విన్నవించిన. 54

తే॥ గీ॥ శాపమున కోడి సురల యాశల నెఱింగి
దేవకార్యంబు దూతగా దీర్పనెంచి
మరచి దమయంతి పైగల మరులు మమత
నలుడు దిక్పాలురజూచి పలికె నిట్లు. 55

ఉ॥ అంతములేని విక్రమ బలాఢ్య భటావృత దుర్గమందు శు
ద్ధాంతము నందునున్న దమయంతికి నేగతి మీదుమాట వి
న్పింతునటన్న వారువచియించిరి "నీవట కోటలోన కా
న్పింతువు రాకుమారికకు" వేఱొరు లెవ్వరు చూడలేరనన్ 56

తే॥ గీ॥ వలపు దలపుల హృదికి నంకెలలవైచి
ధూత్య ధర్మంబు ముందు ముందునకు నెట్ట
సురలు నేర్పిన యాతిరస్కరిణి మహిమ
నంతి పురిజేరెను నలధరాధి పతియు 57

ఆ॥ వె॥ ●దియ వరము కాగ నవనీశడౌ నలు
డరిగియు దమయంతి నంతిపురికి
తారకాళల నగ దనరు కన్యల మధ్య
నమృత కరునిభ దమయంతి గనియె; 58

ఆ॥ వె॥ ఆమె యతనిరాక కచ్చెరు వందుచు
పడతు కలకు కానబడని విషయ
మెఱిగి యతని సన్నెఱిగి వారల వెలు
భవనమున కనిపి వివరములడుగ 59

—: దమయంతి నిర్ణయము :—

వ॥ నలుండు దేవదూతయై తాను విచ్చేసిన విషయంబును వినిపి వారిచ్చిన వరంబు వలన తానితరుల కగోచరుండనై వచ్చితినని పలికి దిక్పాలు రం దేరినైన వరించి సుఖాబ్ధి తరంగ డోలికల నోలలాడుమని ప్రోత్స హించిన నామె. 60

చం॥ త్రికరణ శుద్ధిగా నలుని ధీవరు భర్తగ నెంచటంచునే
సకల దివౌక సాళిగడు సన్నుతిఁ జేసితిగాని, వారలే
వికృత మనస్కులై యిటుల విక్లబ మందియు బుత్రి బత్నిగా
వికలత గోరుటల్ సరియె విన్నజనంబులు నవ్విపోరొకో 61

ఉ॥ మానవ కన్యనేను సురమాన్యులు వారు వియో విలాసముల్
జాను తనంబు వారలకు శాశ్వతమౌ క్షణికంబు నాకు, సం

జ్ఞానులు వారు, నేనుఁగన జ్ఞానవిహీనను, మన్ను మిన్నులున్
మానగ వాసమై పరగు మాకెటు లొప్పు వివాహ బంధముల్ 62

వ॥ మఱియు జరారుజలు చావుపుట్టుకలు లేనివారితో తద్విరుద్ధమైన ప్రకృతి గల మానవ కన్యయైన నాకువివాహమెటు కలుగు? గలిగిన నది దృఢ తరంబై యెటులొప్పునని వెండియు 63

తే॥ గీ॥ పురుష పుంగవ శుద్ధాంత పురమునకును
విచ్చుకత్తుల బోను నంజొచ్చి యిట్లు
పలుకఁ బాడియ! పలుకుం బ్రవర్తనంబు
చాటు చున్నవి నీయాభి జాత్యసరళి

వ॥ కాన నింతటి గణ్యుండవైన తమరెవ్వ 65

చ॥ రనవుడతండు నేను నిషధాధిపుడైన నలుండ మాన సం
బను గుడిలోన నిన్నిడి నిరంతరమున్ భజియించినాడ ని
న్నని మిష నాధులే వలచి రంపిరి దూతగ వారి బొంది నీ
వనయము సౌఖ్యసంపదల నందుకొనంగదె కన్యకామణీ 66

తే॥ గీ॥ తానొకటి యెంచ వేఱొండు తలచు దైవ
లీల నిద్ధర మీర గాజాల రెవరు?
దూతగా వచ్చినాడ విద్యుక్తధర్మ
నిర్వహణ మిక ధర్మమౌ నీకు నాకు;

వ॥ నావుడు దమయంతి ముఖమెత్తి నలుందేరి పారజూచి. రాయంచవర్ణ నల కందనియాతని మనోజ్ఞమైన చెలువంబుగని కొంతవడి దిగ్భ్రాంతి జెంది తెప్పరిలి పదే పదే దిక్పాలకులం దెవ్వరినైన నొకని స్వయం వరంబున పతిగా వరించుమని నలుం 68

మ॥ డన డగ్గుత్తిక దోప కంఠమున దుఃఖావేశ ముప్పొంగ నా
తని సౌశీల్యము సద్గుణంబులును సౌందర్యంబు వీక్షించి ని
న్ననయంబున్ హృదినిల్పుకుంటి పతిగా నారాధనం జేసి తీ
మనసే రీతిని సమ్మతించెను ప్రభూ! మాటాడ నీరీతిగా! 69

వ॥ నని దుఃఖోద్వేగము నడంచుకొనుచు గన్నుల నీరుబుకుచుండ మోముం
బ్రక్కకు ద్రిప్పుకొని దృఢ నిర్ణయము తేటపడ. 70

తే॥ గీ॥ రాజులే గాదు ధాత్రిరారాజులైన
నమరులే కారు మారశశాంకులైన
నల జయంత వసంతాదులైనగాని
యెల్ల నినుదప్ప నితరుల నుర్వినాథ' 71

తే॥ గీ॥ కన్యకామణి హృదయ పంకజమునందు
హత్తుకొన్నట్టి ప్రియుని ముఖారవింద
చిత్రమును సురాసురులైన చెఱుపలేరు
కాయమది వల్లకాటిలో కాలువరకు 72

వ॥ నావుడు నలుం 73

చం॥ డమరుల పెండ్లియాడి చరితార్థతఁ జెందుమ నీదుమేని తే
జము వెలువంబ వాచ్యమగు సౌఖ్యము లబ్బును నందనంబునం
దమృతము ద్రావి సోయగము, యౌవనము ల్ పసివాడకుండ భో
గములను బొందవచ్చుగధ. కామిని! కామిత సిద్ధియౌగదా! 74

కం॥ అని పలు తెఱగుల నయ్యుం
తిని దమయంతిని నటఁనొక దిక్పాలకు సే
కొనుమని మఱి మఱి సెప్పిన
విననొల్లక మూసికొనియె వీనులఁ జెలియున్. 75

ఆ॥ వె॥ నిన్ను తప్ప పెరల నేవరించ నట స్వ
యంవరంబునను దయాంబురాసు
లౌ దివౌకసులు ధరాధిప నాకోర్కె
నెఱుగరేమి? మీర లేగుడింక 76

వ॥ అని వెండియు మీరుదేవతలకు వెఱవి కనుమరుగైనను లేదా దేవతలే
మిమ్ము మాయజేసి స్వయంవరోత్సవమునకు రానీక జేసినను. 77

ఆ॥ వె॥ చివరిమాట వినుమ యవనీశ ననుగన్న
తల్లి, దండ్రి, గురువు దైవమాన
బతిగ విన్ను నేను బడయనట్టి క్షణంబె
విడుతు బ్రాణములను విశ్వసింపు. 78

వ॥ మని, నలసార్వభౌముని వీడొల్పిన నతండు సేయునది లేక దిక్పాలకుల
కీవిషయంబెరింగింప చనునెడ నలద్యూత ధర్మనిర్వహణ క్రియా దక్ష
తను బరికించుట కదృశ్యరూపులై యుండిన దేవతలు దత్కార్య భం
గంబునకు చింతించుచు దమయంతి దృఢ నిర్ణయమునకు హర్షించుచు
నలుని నిష్కాపట్యత నుగ్గడించుచు నలునికన్న మున్న నిర్దేశించిన
స్థలంబునందు నతనికై వేచియుండి విషయంబులం గ్రొత్తగా విన్నట్టు
నటించి మాయమైరి. 79

—: స్వయంవరోత్సవము :—

తే॥ గీ॥ అది స్వయంవర మంటపమందు వరుస
పైడి గద్దెల నమరిన ప్రభుల దనువు
దనరు భూరిమ యాంగద తార హార
ముల వెలుంగులు నీరెండ(జిలుగుచుండ 80

సీ॥ తననై పుణిం జూప ధాత యీసౌందర్య
రాశిని నమలచెనో రమణికాగ
శస్మాసురుం దైత్యవరుల వంచించిన
యింతిని మించు మోహినియనంగ
ప్రకృతి నందన సీమ బరవిన స్త్రీత్వమే
పుట్టి మోహన స్నిగ్ధ మూర్తినాగ;
తారుణ లావణ్య ధామ లురగ సిద్ధ
దివిజ కాంతలకు ప్రతీక నాగ;

తే॥ గీ॥ అరుగు దేరిన యాదమయంతి, తమ్ము
వలచు నంచు నొక్కొక్క భూపతియు మెడను
చాప, దమయంతి ముందుకే సాగుచుండె,
భట్టు సుతులను బెడ చెవిబెట్టి, యట్లు 81

వ॥ ముందున కరుగు దమయంతి చేతి పుష్పధామంబు సుగంధము లీను
చుండ నొక్కడె నామె విభ్రాంత చేతస్కయై నిలువఁబడి. 82

తె॥ గీ॥ వేషభాషలఁ దాల్చిన భూషణముల
చూపు లందొడ్డు పొడుగుల రూపులందు
తారతమ్యము లేని శృంగార పురుష
లేగురం గాంచె నలురీతి నెనయు వారి. 83

తె॥ గీ॥ క్షణము విభ్రాంతి జెంది విచారముడిగి
దేవ మాయగ మనమునం దెలిసి భ్రమలు
దొలగ, దిక్పాలకుల యెడందలు ద్రవింప
ప్రార్థనన్‌జేసె భీముని పట్టి భక్తిఁ. 84

సీ॥ ఓదేవ పతులార! ఓదయా కరులార!
ధర్మరక్షణమె మీధర్మమేని;

శిష్టరక్షణ, దుష్టశిక్షణ, క్రియలు మీ
కర్తవ్యమనుట నిక్కంబయేని;
ఆపన్న రక్షకులనెడు మీబిరుదముల్
జగతిలో నక్షర సత్యమేని;
నలచక్రవర్తిఁ నావలపుల పంటగా
నర్పించు చుంట యదార్థమేని;
తే॥ గీ॥ భరతనారికి సర్వంబు పతియయేని
నిలిచి యుండురు గాత భూతలము వీడి
కొంతయెత్తున మీరలు, కోరుకున్న
నలుడు మీదయచేత నానాథుడగుత. 85

—: నలదమయంతి కల్యాణము :—

వ॥ మని దమయంతి కనులమూసి దిక్పాలురం బ్రార్థించిన దయార్ద్ర హృద
యులై వారు భూతలంబు విడిచి యంతర్మధ్యమున నిలువబడిరి. దమ
యంతి నిజమైన నలుని గుర్తించి యతని కంబు కంఠంబునం బుష్ప
ధామంబిడ దేవతలతోపాటు రాజులంద రాజంట కనులపంటగా కని
పింప వాశీర్వదించి రంత భీమప్రార్థివుఁడు. 86

కం॥ కుల పౌరోహితు వేగమ
బిలిపించియు వీరసేన పృథ్వీశ పడిం
బిలుచుకొని రండు పొండని
తుల లేనట్టి పలు బహుమతుల నిడి పనిచెన్. 87

వ॥ వెండియు వీరసేన మహారాజుకు తనమాటగా 88

తే॥ గీ॥ అనఘ మాదమయంతి స్వయంవరాన
మీకుమారుని వరియించె మీకు మాకు
వియ్యమది కల్గె నేఁడు దైవికముగాను
తరలి రండిక కరుణ నుద్వాహమునకు. 89

వ॥ అనేఁడు 90

ఆ॥ వె॥ పిలుపు నందు కొనియు వీరసేనుఁడు రా, స్వ
యంవ రోత్సవమున కరుగదెంచి
నట్టివారు నిలిచి; రంతియ కాక న
న్దిశల భూపతు లరుదెంచి నారు; 91

సీ॥ అతివైభవమ్మున నాకాశ మంతటి
పందిరివేసి భూవలయ మంత;
తిన్నె నిర్మించి యంతిపురి మఱి నగర
మునలంకరించి యపూర్వగతుల;
విచ్చేసినట్టి వివిధదేశ రాకుమా
రులకును తగు విడుదుల నొసంగి;
యయ్యాల లూగగా వియ్యాలవారల
హృదు లు సంతృప్తి సంపదలతోఁడ;
తే॥ గీ॥ మంగళరవాలు దశదిశల్ మారుమ్రోగ
సాంప్రదాయ యుతవేద శాస్త్ర పద్ధ
తులను జరిగెను దమయంతి నలుల పెండ్లి
శుభముహూర్తాన దీవింప శ్రోత్రియులును. 92

తే॥ గీ॥ సురలు కురిపింప సుమవృష్టి కెరటములను
కలిసె జనులిడు నక్షతల్; కలిసె మంత్ర
శబ్దమది దీవెనల శబ్ద సాగరమున
బడతి దమయంతి నలుఁడు వేఁబట్టువేళ; 93

చం॥ వలచి పరస్పరంబు పలుఁబాముల కోర్చి వివాహమాడి పె
ద్దలు వసుధామరుల్ జనులు తద్ద నుతింపగ రూపసంపదల్
పులకల రేప సంతత మపూర్వగతిన్ సుఖవార్ధి దేలుచున్
నలదమయంతు లీభువిని నాకము జేసిరి. నేత్రపర్వమై. 94

—: కలి నలునిపై పగబూనుట :—

కం॥ దమయంతి రూప సంపద
అమితంబగు తమిని రేపనట కలిపురుషుం
డమితంబగు తాపముతో
శ్రమపడుచు విదర్భ జేర చనుదెంచు తఱిన్. 95

వ॥ దేవేశ్వరుఁడాది గాగల దిక్పాలకులెదురై చెమ్మటల దోగుచు నాయాసమున నొగర్చుచు వచ్చు కలిపురుషుంగాంచి యెప్పటికి బయలుదేరుచుంటివన నతఁడు దమయంతీ స్వయంవరమున కేతెంచు చున్నాడ నెట్లైన నే నామె కరంబు గ్రహింపక పోనన వారునగుచు. 96

తే॥ గీ॥ జరిగిపోయె స్వయంవరోత్సవము నిషధ
నాథు వరియించె దమయంతి నాగవినియు
భగ్గురను నీర్షతో కలిపలికె వారి
ముప్పు తిప్పలముంచెద ముందు ముందు 97

కం॥ దివిజుల మిము కాదని మా
నవునిం బెండ్లాడి మదమునన్ సురులగు మీ
కవమానమ్ము ఘటించిన
యువిధకు పాఠంబు నేర్పకుందునె కలినై। 98

వ॥ యని పగబట్టిన వాఁడై నలదమయంతుల కిడుమల గల్గింప గృతనిశ్చయుండై, నలుని పినతండ్రి కుమారుడైన పుష్కరుని కడకు బ్రాహ్మణ రూపధారియై చని, యనతి కాలంబు నందతని యభిమానమునకుఁ బాత్రుడై సమయానుకూలంబుగా క్రమేపి నలునిపై యకారణ ద్వేషంబు రగిలించుచుండె. 99

ఇట వలచి వలపించుకున్న తన్మిధునమ్ము విదర్భదేశంబున పెద్దకాలంబు సుఖంబుండి రని మద్గురు దేవుడు నల దమయంతుల వివాహ గాధను వినిపించునెడ 99

తె॥ గీ॥ రెండు జాముల దాటె జంద్రుండు గ్రుంకె
క్రమ్మె చీకటి శిష్యలోకమ్ము నిదుర
మత్తునం దేలుచుండగా మఱుదినంబు
వినుతునని గురుడరిగెను విడిదిజేర; 100

కం॥ వరుసగ నంతేవాసులు
గురుజేరియు మఱుదినంబు కోరిరి గాధన్
కరుణను వినిపించుండని
కరములపై కెత్తి మ్రొక్కి కడువినయముతోన్. 101

కం॥ తల పంకింపియు గురుడున్
దలచి భవద్గురుని వాణి, దైవము హృదిలోన్
నల దమయంతుల గాధను,
కల కంఠముతోడ బాడగా సాగెనటన్. 102

—: పుష్కరుడు కలి ప్రేరితుండగుట :—

వ॥ తదనంతరం బిటగలి పుష్కరునితో 103

కం॥ నీపెదతండ్రి కుమారుడు
భూపతుల జయించి భూరిభుజబలయుతుఁడై
యీపృథ్వి నేలుచుండగ
నేపగదిన్ సైచి బ్రతికెదీవు మహాత్మా॥ 104

కం॥ యొక తీగెంగల రెమ్మల
కాకదాని కపూర్వమైన యున్నతదశ వే

శోకదానికి హీనస్థితి
యకలంకులు మానధనుల కతిదుర్భరమౌ! 105

కం॥ నినుజూడ జూడ నెమ్మది
ననయము కడు క్రుంగిపోదు; నత్యుగ్రముగా
గనలుదు వేశోక సారియు
ననఘా యీవిషమగతుల కంతము లేదా! 106

కం॥ నిను సార్వభౌముఁ జేసియు
గనుగవ సార్థకతఁ జెంద గాంచెద సింహా
సనమున నునిచెద దయతో
వినుమా! నామనవి నుంత వీరకుమారా! 107

కం॥ దయకుం ధర్మాగమ స
త్క్రియలకు చోటేది రాజకీయములోనన్
నయమున భయమున వంచన
నయినం బదవులను గొందురతి మేధావుల్. 108

కం॥ చరితం బరిశీలించిన
కరుణకు బాంధవ్యమునకుఁ గడుదూరంబౌ;
కరవాలంబు ధరించక
నరనాథునిఁ జేతునిన్ను నమ్ముమునన్నున్. 109

కం॥ కరములు నెత్తుట, దడయక
కరవాలము నెత్తనీక కడుభీకర స
గరము జరుగనీయక పు
ష్కర నిన్ జేతు ధరణిపగా నేనిపుడే 110

వ॥ అని పలువిధంబులం బ్రలోభపఱచి నలునిపై యీర్ష్య పగ రగిలించి యొక్కనాడు నలుఁడు కృతమూత్రుఁడై పాదశౌచము జేయుట మఱచి సంధ్యోపాసనకు కడంగు తఱి నతనిలో ప్రవేశించినది మొదలు నలుడు మనస్థిమిత రహితుడై ధర్మకార్య విరక్తుడై యుండునెడ దమయంత యతని మనః ప్రవృత్తిని పరికించి మనంబున. 111

—: దమయంతి నలుగూర్చి చింతించుట :—

మ॥ అయిదారేడులు సాగిపోయెను వివాహంబై సుశీలుండు, మ
న్నయ నానందకరుండు, షోడశకళానందుండు నానాథు డి
మ్మెయి నావేదన తోడ క్రుంగు కతమేమీ నీవ మాదిక్కురా
దయతో కావుమ చేయివీడకు పరంధామా! జగన్నాయికా! 112

సీ॥ రాచకార్యంబుల రక్తిచూపడు కదా!
చేర్చడే బిడ్డల చెంతనైన;
నాట్య సంగీత గానముల మఱచెఁగదా
కవితా ప్రసంగాల కనడు వినడు;
నిరతంబు నగుమునన్ ముఱిపించి మఱిపించు
రసికత స్ఫూర్తిఁ దొఱంగె నేమి;
తరుణేందు దరహాస వరకాంతు లీనెడు
వదన పద్మము పసివాడె నేమి;

తే॥ గీ॥ భటులతో చమూపతులతో పలుకడేల?
దీనుడై కుందనేల? యీమౌనమేల?
చింతలంబాపి కరుణతో శివునికొమ్మ
అమ్మ మమ్మేలుకొమ్మ దయాంబురాశి; 113

వ॥ యని దమయంతి పలువిధంబుల దుఃఖించుచు భగవంతుని ప్రార్థించు నెడ పుష్కరాహ్వానితుడై కలిమాయా ప్రేరితుడై యొకనాడు నలుఁడు ధూత్య క్రీడకు పోవునెడ దమయంతి డగ్గుత్తికతో భర్త చెంతజేరి మెల్లన. 114

—: దమయంతి హితబోధ :—

కం॥ కాముకునకు కనుచూపులు
సోమరికిం జెమట విలువ. జూదరికవి ధ

ర్మముఁ దెలిసి రావు, వినుపో
కుము కడుదుర్యశము కల్గు కువలయనాథా. 115

ఆ॥ వె॥ త్రాగుబోతు జూడ త్రాగిన యప్పుడ
పోలి మత్తుతోడ దూలుచుండు
కాని చూడ జూదగాడు సర్వావస్థ
లందు మునుగు మైకమందు నధిప. 11

కం॥ పరిజనులు గేలిసేతురు
కరుగును సంపదలు నెడదజ్ఞానముచెడు పో
కిరి కన్న హీనుడగు జూ
దరియను టెరిగియును బోవ తగ వౌనె ప్రియా! 117

కం॥ విలువైన కాలమునకున్
విలువయ లేనట్టు దోచు విద్యాబుద్ధుల్
కలగి నశించును మూర్ఖత
చెలరేగును బంధుజనులు చేర్చరు చెంతన్. 118

వ॥ అని పలుతెఱంగుల దమయంతి నలునకు ధర్మబోధ చేసి
పోవలదని. 119

చం॥ పలుకుచు పాదకంజముల పైబడ, నిద్దపుగండ సీమలన్
జలజలరాలి భాష్పములు వారలు గట్టగ నేడ్చుచుండగా,
గలి పురుషేచ్ఛలోబడి వికార మనఃస్థితి రెచ్చగొట్టగా
నలుడు పదంబులం బడిన నాతినిలేపి కవుంగలించియున్. 120

—: దూత్యమున నలుడోడుట :—

తే॥ గీ॥ ద్వంద్వ యుద్ధంబునకును జూదంబునకును
సంగరంబునకును బిల్వసాటిరాజు

రాను పొమ్మంట రాజ ధర్మంబు గాదు
పోక తప్పదు పోయెద(పూవుబోణి! 121

వ॥ యని నలు(డరిగిన దమయంతి యంతరంగంబున దుఃఖించి విశ్వాస పాత్రులైన కొందఱి భటుల పిలిపించి కుమారు డింద్రసేనుని కుమార్తె నింద్రసేనను భద్రంబుగా విదర్భ(జేర్చ ముడలనిడి నిరామయ నిరాసక్తమూర్తియై యుండునెడ కలి మహిమ వలన పుష్కరు(డు ద్యూత క్రియలో విజయుండై నలుని సర్వసంపదల హరించి కట్టుపుట్టములతో కానకేగ కట్టడియిడిన నలుం డంతఃపురంబు జేరి దమయంతితో 122

—: నలుని పరిదేవనము :—

మ॥ చెలియా! యోడితి సర్వసంపదల దుశ్చేష్టం(గియా శూన్యతన్,
కలగన్ దానికి పుష్కరోమలివి యుగ్రంబైన ఘోరాటవిన్
ఫలముల్, కం(దము, లోగిరంబులుగ నేభంగిన్ వెతంగుందెదో
తలపంగా హృది వ్రయ్యలయ్యెనుగ వైదర్భీ మనోహారిణీ 123

ఉ॥ పంతంబుబట్టి దేవతల ప్రార్థన కాదని నన్నుజేరి పె
న్వంతలె కూడుగా బ్రతుక వచ్చిన త్యాగమయీ! తలంచ నీ
పొంత వసించు నర్హతకు పోలను నిన్నిట కాన కీడ్చు నే
నెంతటి క్రూరకర్ముడ నిసీ ననుమించిన పాపులుందురే. 124

ఉ॥ క్రూరమృగావళుల్ బవలె గ్రుమ్మరు చుండెడు ఘోరకానతో
నీరజనేత్ర గాసిలెడు నిన్నెటు(జూతును? చూడలేను జి
న్నారుల దైన్యమూర్తులగనన్ మదినీరగు కాన నీవికన్
చేరుమ పుట్టినిల్లు దయచేసి మనంబున గుందబోకుమా! 125

తే॥ గీ॥ కష్టములు తీరి మనకు సుఖంబుగల్గు
నిముషమందున నీముందునిల్చి రాజ

లాంఛనంబుల గొనితెత్తు లంపటంబు
మాని మేలెంచి చూడు నామాటలందు. 126

వ॥ అని పలువిధంబుల వైదర్భికి నచ్చజెప్పిన నామె కన్నీరు మున్నీరుగా మౌనముగా దుఃఖించుచు పైమునిపంట క్రింది కెంబెదవిని నొక్కిపట్టి కొంత తడవూరకుండి బాష్పపూరంబుల కెంగేలం దుడుచుకొనుచు బిడ్డల విదర్భకుం బంపిన వైనంబుఁ దెలిపి వెండియు. 127

—: వనవాసమునకై దమయంతి భర్త ననుమతిగొనుట :—

వ॥ బ్రతికితి నిన్నదాక నెడబాయక నీజతఁ దోడునీడగా
వెతలకు నిన్ను నేవదలి వెళ్ళుట పాడియె? కష్టకాల మం
దతి వల లాలనాల బతులందరు బిడ్డలె కాననొంటిగా
క్షితిపతి నిన్ను వీడుటలు సేమమె నీకును నాకుదెల్పుమా! 128

శా॥ నాసౌందర్యము బ్రాయమున్. హృదయమున్. నైవేద్యముంజేసి గా
ఢాసక్తిన్ దమపాద కంజముల ముందర్పించి యర్చించి వి
శ్వాసం బొప్పగ వంశమున్ నిలపితిన్ సంతాన మందించియున్
నాసర్వస్వము గాన కిచ్చి చనభూనాథా! ప్రియా! పాడియే' 129

శా॥ పోవం జాలను నిన్నువీడి ననుపొమ్మన్నచో బోవునా
జీవంబుల్ నిజమిద్ది వేఱెదియు నేజెప్పన్ దయాదృష్టినన్
గావం జూడుమ కానసింబయిన స్వర్గంబౌను నీయున్కిచే
నీవేకావనినాడు నాకమయినన్ నిక్కంబు సాంద్రాటవౌ 130

తే॥ గీ॥ బెడియు పుట్టిన యింటి కేజేరలేను,
కష్టమో సౌఖ్యమో ఘోరకాననందు
వాసముం జేతు మీతోడు బాయకుండ
ప్రాణనాయక పొమ్మన వలదు వలదు; 131

వ॥ అని పాదంబులపై బడి విలపించు దమయంతిని లేవదీసి యక్కున జేరి నలసార్వభౌముఁడు. 132

చం॥ ఎదిగితి వెంతయెత్తు తరుణీ! సువిశాలము నున్నతంబు నీ
హృదయము; ధన్యవైతి వరియించి, తరింపేను మాకులంబు నీ
మృదుతర భాషణంబుల శమించె మనంబు క్షతంబు నుండి, నే
వదలను నీకరాంబుజము ప్రాణములుండెడి దాక ప్రేయసీ! 133

—: నలుడు ప్రజల నూరార్చుట :—

వ॥ అని దమయంతి నోదార్చి యామె వెంటరా కట్టు పుట్టంబులతో రాజమార్గమున నడచి పోవుచున్న రాడ్డం పతులంజూచి మనంబులం దువ్వెత్తున బాధాతరంగంబులు రేగ దుఃఖించుచు పౌరులు. 134

సీ॥ రణరంగ భీముడౌ రారాజు నలచక్ర
వర్తి సామాన్యుని పగిది నడువ;
సుకుమారి దమయంతి సొగసు మోమునువాల్చి
పతి పథాను గమన వర్తిగాగ;
పొంగివచ్చెడి దుఃఖముల ప్రమింగి వెంట న
మాత్య చమూపతుల్ మండలాధి
పతులురాన్, గన్నీటి బాష్పముల్ పైటల
దడుప వేదన దీర తరుణు లేడ్వ;

తే॥ గీ॥ నిషధ సామ్రాజ్య రూపలక్ష్మీ లలామ
సౌరుబాసి విలాపించు తీరుఁదోప
ఘోరమైన విషాద గభీర ప్రకృతి
యలముకొని పౌరతతి గుండె లవియుచుండ. 135

తే॥ గీ॥ కాలమా నీకుకల్గు పోగాలమింక
హతవిధీ పూర్తియాయె నీకాయువింక
ధర్మమా నీ సమాధికి తరుణమాయె,
సత్యమా నీవు నలువెంట జనుమ బ్రతుక. 136

వ॥ అని విలపించు జనంబుల నలదమయంతులు నూరార్చి వీడ్కొల్పి ఘోరారణ్య మధ్య భాగంబునం బ్రవేశించిరి. కలిపురుషుని మాయాజాలము వలన వారికిం గంద మూలాదులుగాని, కాయగసరులుకాని, యాకులలములుగాని లభింప లేదాయె నాకటిచే నారాజ దంపతులు సొమ్మసిలి యొక తరుమూల చ్ఛాయం గూలబడిరి. 137

—: దమయంతి వనదేవతం బ్రార్థించుట :—

కం॥ అడవులు పుడమికి మనుగడ
నిడు, జనములు వాని నాశ్రయింతురు బ్రతుకన్,
జడదారులకు కడుంగడు
బడుగుల కీయడవు లెన్న బ్రాణముకాదే. 138

సీ॥ అఖిల జీవుల జీవనాధార భూతమా
నీరమందించు పునీతమూర్తి;
క్రూరమృగంబుల కుందగు నాహార
మునుసిద్ధ పఱచెడు పుణ్యమూర్తి;
స్వాదు జీవులు పశుపక్ష్యాదులకును శా
కాహార మిడు కరుణార్ద్ర హృదయ;
పంటల నెఱువుల పంట నెఱకొసంగి
వ్యవసాయికుల గాచు పైడితల్లి;
తే॥ గీ॥ కోట్ల కోట్లాది జీవులకుం బసాధ
మిడుచు కాపాడు వనక్ష్మి యింతకైన
కరుణ గను మమ్మ; బాపు మాకల్లి నటంచు
హస్తముల మోడ్చె నాదమయంతి భక్తి. 139

తే. గీ॥ పొంగె జలములు సెలయేళ్ళ, భూరుహముల
బండె మధురాతి మధురమౌ ఫలచయంబు;
నలుఁడు దమయంతి దాన నాకలిదొఱంగి,
పయనమైనారు, వేఱొక ప్రాంతమునకు, 140

వ. నత్తెఱంగున వారు కానం గ్రుమ్మరునెడ కలిపురుషు ప్రభావంబున నను దినము పూట గడచుటయే కడు కష్టతరంబుగా పరిణమించె; నట్లతి క్లేశంబు నందుచు నెండల బెండువడి యొక నాడొక బండరాయి నీడను నిస్తేజమై పడిపోయిన దమయంతిని నలుం డంకసీమజేర్చి పైప టంబున నామెకు విసరుచు పసివాడి కళాహీనమై చిక్కిపోయిన యామె నేటి దీనదశను నాటి దివ్య సౌందర్యంబును దలపోయుచు దుఃఖించుచు. 141

సీ. గులక రాళ్ళను ముళ్ళు గ్రుచ్చి చీల్చిన మృదు
పాద శోణితముల బట్టి యొత్తి;
యలసటఁ ఫాలంబు నందూరు ఘర్మజ
లంబులఁ దుడిచి చేలంబుతోడ;
విడిపోయి రేగిన వేణీ భరంబును
శిరము, ముంగురుల, ముంజేత దిద్ది;
బడలి వాడిన ముఖ పద్మ రాజమును, జె
క్కిళుల క్రొంజివురు టాకులను దుడిచి;

తే. గీ॥ చేతనము లేక పడియున్న చెలువ మిన్న
వీపు నిమురుచు పొంగ నావేదనంబు
కనులు వర్షింప వికలమౌ మనసుతోడ
నలుడు విలపించె గొంతెత్తి కలఁగ దిశలు. 142

—: నలవిలాపము :—

మ॥ సకలాశాంతర మధ్యసీమల మహాసౌందర్య మేపారగా
నొక రాజన్యుని ముద్దుపట్టి వయి సర్వోర్వీపతుల్ చూడగా
నొక రాజేంద్రు గరంబు వట్టి తుదకీ యుగ్రాటవిన్, దీనవై
యకటాకుందుట జూడఁ జూడ చెలి! నీరాయెంగదా చిత్తమే; 143

చం॥ వలచిన దేవతాళి నొక వంద్యు వరించి సుఖించు మంచు నా
తలపుల వీడు మంచును సుధామయి వేడితి మున్ను నిన్ను, నా
పలుకు దృణీకరించి నను భర్తగ సేకొని ఘోరమైన బా
ములబడు నిన్ను జూడ హృది ముక్కలు జెక్కలు నాయె
ప్రేయసీ 144

వ॥ అని విలపించు నలుని కన్నీటి భాష్పంబు లామె ముఖార విందంబు నభ్రోక్షిత జలంబులుగాగా దమయంతి తెప్పరిలి దిగ్గున లేచి కూర్చొని దు:ఖ వివశుడైన నలుని శిరంబును నంకభాగంబు నంజేర్చి యతని మోముం దమ్మిని బయ్యెదచే దుడుచుచు. 145

—: దమయంతి నలునకు ధైర్యంబు గరపుట :—

సీ॥ పరిచారికల రీతి తరులతా సుమములు
సేద దీర్చుచు నుండ చిత్తములకు;
శుక పిక శారికా, సుస్వనంబులు మృదు
సంగీత మొసఁగు ప్రశాంతి నింప;
వనమయూరముల నర్తనములు నాట్య క
ళ్తైల ముద్ర భంగిమంబుల వెలార్ప;
మృగరాజ గర్జనల్ తగభేరి భాంకృతు
లై క్షాత్ర తేజంబు నధిగమింప;

తే॥ గీ॥ గిరి గుహావళి ప్రభునంతి పురముకాగ
ఘోరకానయ మన కుక్కకోటకాగ
జంతు తరులతా చయములు జనులుగాగ
బ్రతుకు మనకెట్లు రాజ్యలోపంబు కల్గు. 146

వ॥ అనుచు మనంబు నంబడ బాగ్ని దాచుకొని మొగంబునం గాంతిపులుము
కొని కెంబెదవికిం జిఱునవ్వు హత్తించుకొని గంభీరముగా బల్కు దమ
యంతి నిబ్బరము నలుని మఱింత క్రుంగదీయగా. 147

—: నలుని నిర్వేదనము :—

సీ॥ షడ్రసోపేత భోజన మివ్వలేకున్న
నాకలి కింత యాహార మొసగి;
యద్భుత చీని చీనాంబర మీకున్న
కట్టగా జానెడు బట్ట నొసగి;
యంబర మంటు సౌధంబు గాకున్నను;
నీడలు వాల్చగ జిన్ని గుడిసె నొసగి;
నవరత్న మయ భూషణంబు లీకున్నను
పూలు, కుంకుమ, నల్లపూస, లొసగి;

తే॥ గీ॥ సతిని కాపాడుకోలేని చవటకేల
పసిడి బొమ్మను బోలిన పడతి మిన్న
నష్ట జాతకుడైనట్టి నాకరంబు
బట్టి దమయంతి కష్టాల బడితి వకట. 148

సీ॥ వచ్చి దిక్పాలురే వరియింపు మని వేడ
వలదన్న ఘోరమౌ పాప ఫలమొ!
యొక కాలిపై నిల్చి యుడుము పట్టున జూద
రైనన్ జేపట్టి నట్టియఘమొ;

పైపై మెఱుంగుల భ్రాంతిలో బడియు నా
కరము గ్రహించిన కర్మఫలమొ;
సభలో స్వయంవర సమయాన గల రాజ
సూనుల హృదయ సంక్షోభఫలమొ;

తే॥ గీ॥ నేడు కసిదీర గానల నేడిపించె.
పెరుగు చుండెడి నీదివ్య ప్రేమ ఝురికి
దట్టుకోలేక విల విలం దన్ను కొనెడి
చిత్తమెటు స్వాస్థతం జెందు చెపుమ చెలియ! 148

వ॥ అని యొకరి నొకరు నోదార్చుకొనుచు కలిమాయ వలన క్రింద పఱచిన పైపటంబును మఱచి లేచి వేఱొక ప్రాంతంబునకుఁ జనిరి. అంత జీకటి క్రమ్ముకొనసాగె. 150

—: చీకటి వర్ణన :—

వచన కవిత :— పైడి గంటల గ్రుడ్ల గూబల నినాదములు
నిశీ కన్యకకు, మేలుకొలుపు పాటలైనవి :—
నిదురలేచి
శయ్యను పొరలి
వినీల దేహకాంతులు
నింగి, నేల పరచుకొన
తల విదల్చి
సొగసైన
తనువు విఱిచి
కనులఁ దెఱచి
కరయుగళమును కలిపి
మెటికలు విఱిచి
నోటికడ చిటికెలు వేసి

యూవులించినది.
దశ దిశావళిగని
చిక్కని కను కాటుక వంటి
చక్కని తనువున ధరించిన
నల్లని పుట్టము సరిదిద్దు కొన్నది :—
కాలి యందియలు
ఘల్లుమన
నిరుల గేలిసేయు
నల్లని
పొడవగు
వెంట్రుకలు నెఱికురులును
వీపు
నెన్నొసట
గునిసి యాడుచుండ
పైట సవరించుకొని
విలాసము చింద
సెజ్జను దిగినది :—
గగనమున
కాంతి హీన నక్షత్ర తతులు
విడి వడిన శిరోజాల
పేరొడిని
వాడి వత్తలై
తావి
వెలుగులు
మెత్త దనము
గోలు పోయిన
మల్లెల

వాలు దోచె :—

జార చోరుల హృదుల
హుషారు రేపినది
సకల జీవజంతు జనంబుల
బిగి కౌగిట
బరస్పరము జేర్చి
కామ శాంతికై
వినీల
హంసోత్తరీయంపు ముసుగు
విరియ జేసిన
నిశి యెంత
సరసురాలు! 151

కం॥ కూరుకు లేకంగనుల, కు
సూరని గడుపునను రేగు సొద హృది జీల్చన్,
వారా నిశి రాత్రిని జా
గారమునుం జేసి రడవి కడు వేదనతో. 152

గేయము :— "కొక్కరోకో" కోళ్ళు కూయగ
కల కలంబున కాకు లరవగ
నిదుర మత్తది తేలి పోవగ
మధుర స్వప్నములుం గలంగగ
ఇరుల తెరలవి తొలగు చున్నవి
జన పదంబులు మేలు కొన్నవి;

శుక పికాదులు పాడ బాడగ
క్రూర మృగములు గుహల జేరగ
సాధు మృగములు నిద్ర లేవగ

చల్ల గాలులు వీవ మెల్లగ.
బాల భాస్కరు డుదయ మొందెను
వసుధ సింధుర వర్ణ మలమెను;

చెట్ల నీడే మందిరంబుగ
పచ్చికయ మృదు కుసుమ శయ్యగ
నడక బడలిక నీరసంబున
వెలగి యాకటి విచ్చురగులగ
నిషధ భూపతి కనుల దెరిచెను
ప్రక్కగల దమయంతిఁ గాంచెను; 153

వ॥ దమయంతియు మగతగా స్మృతి హీన తెఱంగున బడియుండగని వేదన జెందు తరి నట కొంత దూరంబున నొక పారావతంబుల గుంపు నేల వ్రాలుటంగని వానింబట్టి క్షుధం దీర్చు కొననెంచి నలుండు. 154

తే॥ గీ॥ చుట్టు ప్రక్కల జూచియు చూపు మేర
కెవరు మనుజులు లేకుండు టెరిగి వాని
బట్టగా పుట్టమును విప్పి పైకి విసరె
గగన వీధికి పంచెతో నెగసెనవియు. 155

తే॥ గీ॥ నగ్నముగ నిల్చి సిగ్గున నలుడు మొగము
ద్రిప్పి దమయంతి నిద్దుర దేరకుంట
దెలిసి మెల్లన వచ్చి యాచెలువ చీర
కొంగు కొన జించి తాగట్టుకొనియె మొలకు. 156

—: వన దేవతల విచారము :—

వ॥ దుర్భరము, దుస్సహము నైన నలుని యావేదనంగని వనదేవత లాత్మ గతంబున. 157

సీ॥ చలువ పందిళ్ళిడి జన దాహమునుఁ దీర్చి
నట్టి వారికి నీరు పుట్టదాయె;
నిరతాన్న దాన సచ్చరితులకుం బట్టె
డన్న మునుం గఱువాయె నకట;
వస్త్ర. గో. భూదాన పరులకు మొలచుట్టుఁ
జెక్క జానెడు గుడ్డ చిక్కదాయె;
సత్రాల గట్టి ముసాఫిర్ల గాచిన
వీరికి నీడ లభింప దాయె;
తే॥ గీ॥ ఎదురు తిరిగినచో కాల మేరికైన
త్రాడె త్రాచయి కాటిడు దారుణముగ
నేకు పెనువాడి బాకునై యెడదఁ జీల్చు
కాలమా! నీవెఱుంవే కరుణ మనిన. 158

తే॥ గీ॥ మంచి చెడ్డల నుంత యోచింప బోవు
సుజన, కుజనుల, భేదంబు జూడ బోవు
మంచి వారల కూడ క్షమింప బోవు,
బండటే, కాలమా! నీదు గుండె కాయ. 159

—: నలుడు దమయంతిని విడిచి వెళ్ళుట :—

వ॥ అని వన దేవతలు పెక్కు భంగుల చింతించు తఱి నలుండు సొమ్మసిలి నిదురించు చున్న దమయంతి ముఖారవిందమ్ముం గను లార్పక కొంత సేపు పరికించి దీర్ఘమైన నిట్టూర్పు నిగుడించి పెల్లుబికి వచ్చు కన్నీటి నాపుకొని. 160

చం॥ అని మొన నన్ను శూరుఁడు. మహారథుడున్. బహుశాస్త్ర కోవిదుం
డని తర వీర విక్రముఁ డటంచు నుతించును శాత్రవావళుల్
కవ మవి విక్కమేని నిమ గన్న క్షణంబున మంచు రీతిగా
మనము కరంగనేల నభిమానము పొంగగనేల ప్రేయసీ; 161

తె. గీ॥ చూడఁగా లేను గడు పసివాడి నట్టి
నీదు నెమ్మోము దామర, నిన్ను విడిచి
పోవు చున్నాడ నీవైన పుట్టినిల్లు
ప్రేయసీ చేరి సుఖియింప వేడుకొందు. 162


ఉ॥ ఏను సతంబు ధర్మపథమించుక బాయని వాడనేని స
త్యాను గత ప్రవర్తనుఁడ నౌట నిజంబగునేని స్వప్న మం
దైన పరాంగ నందలప నట్టి సుశీలుఁడ నేని యామె యీ
కానల వీడి జేరుత సుఖమ్మగు చోటు నపాయ హీనయై. 163

వ॥ అని నిషధేశుండామెను వీడి కొంత దవ్వరిగి యమాయకంబైన యామె మొగంబు హృదయంబునుం గలంచ తిరిగి యామెంజేరి యాత్మ గతంబున బ్రకృతిం జూచి. 164

సీ॥ కాపాడ రమ్మ యేపాప మెఱుంగని
దమయంతి నోశకుంతంబు లార;
క్రూరత్వమును వీడి కారుణ్యమున నీమె
గావరే ఘోర మృగంబులార;
కడప కావల పాద కమలమ్ము లిడనట్టి
కాంతఁ గావరె వనకన్యలార;
పంచభూతము లార పల్లవ సుమగాత్రి
నింతి సతంబు రక్షించు కొనరె?

తే॥ గీ॥ తరులతా కుంజ కుసుమ బృదంబులార!
తరుణి దీవించి మీరు భద్ర స్థలంబు
జేర్చి కాపాడ రమ్మ నేజేతు లెత్తి
ఫాలమున జేర్చి ప్రార్థింతు భక్తి గదుర. 165

చక్రబంధము



శా॥ నవ్యంబాయెబ్రవీర పన్నగశరణ్యా! శైత్య కృష్ణాపరా!
భవ్యాలమ్బున వీక్షణ స్థగణ సంవక్షుండ పాహిప్రభో!
భవ్యాకృష్ట దయల్ చిగుర్పగను నీవాడన్ ప్రవృతాధ్వరా
రా! వ్యాక్షోభహరా భవా! దినకరా! రారావిభో శ్రీధరా!

తృతీయావర్తనము :— బాలాకృష్ణా! హితా!
షష్టావర్తనము :— వి. వి. యల్. శైషుండన్

వ॥ అని పలువిధంబులం భగవంతుం బ్రార్థించి, విడిచిపో మనంబురాక కొంతతడవు. నిలువంబడి యామె సుస్నిగ్ధమనోహర రూపవైభము నొక్కసారి కన్నెత్తి పరికించి, ప్రేమార్ద్ర హృదయుండై యామె గండ భాగంబును చుంబింప ముందునకు రెండు మూడడుగులిడి, స్పర్శ మాత్రమున నామె మేల్కొన్న తన నిష్క్రమణ కాటకంబు కల్గునని భీతిలి, తత్ప్రయత్నము మానుకొని కన్నుల ధారాపాతమై వర్షించు చున్న బాష్పతోయంబుల ముంగేల దుడుచుకొని, తిరిగి యామెజూచిన తన మనంబు చంచలించునను తలంపున వెనుదిరిగి చూడక బిరబిర అడుగు లిడుచు నలుండాఘోర కాన నదృశ్యుండాయె, కొంత తడవునకు దమయంతి సేదదేరి

దమయంతి దుఃఖించుట

ఉ॥ డిగ్గునలేచి చెంత పతిదేవునికానక సందియంబెదో
యగ్గలమై హృదంతర దవానలమై చెలరేగి కాల్చగా
నొగ్గిశిరంబు, కాలమునకోడి భయంబు మనంబునిండ గా
నుగ్గడమైన వేదనల సుమ్మలికంబున మూర్ఛజెందియున్

ఆ. వె॥ తెప్పరిల్లి హృదినితేకువ ఘటియించి
ఫల చయంబు కందములు జలంబు
కొఱకు నరిగె నేమొ కొరమాలిశంకించు
నంత బేలనైతి నేమినేను.

చ॥ అనుకొని కొంతసేపు హృదయంబున ధైర్యముమాని వేచి చూ
చిన పతి రాడు రాడనెడు శంకమనంబును క్రుంగదీయగా
జనపతి రాడు రాడనెడు శంకమనంబును క్రుంగ దీయగా
మునుకొను దుఃఖభారమును మోయగలేక కలంగియేడ్చుచున్

వ॥ కొంతవడకి తనంతదాను సేదదేరి నలుదిశల దృక్కులసారించుచు, నెందకు బెంవవడి, కిసలయ పాపద్మములు రాలదెబ్బకు నెత్తురోడ దుఃఖించి నెలుగెత్తి

సీ॥ సురగరు డోరగ నరులార దెలుపరే
ప్రాణేశుడేగిన పథమదేదో?
యక్ష కింపురుష విద్యాధరులార నా
ప్రియుడెటు పోయె జూపింపరారె?
గంధర్వ సాధ్య రాక్షస సిద్ధులార నా
పతి సన్న జాడల పలుక రారె?
పంచభూతము లార వన కన్యలార నా
కాంతుండునే పథగామి యాయె?

ఆ॥ వె॥ ఖేచరంబు లార, భూచర తతులార
వన చరంబులార. మనసు నొచ్చి
మాన్యు డేగినట్టి, మార్గంబు జూపించి
నిలుపుడింక జీవనములను కరుణ। 172

వ॥ అనుచు విలపించి వెండియు 173

సీ॥ తరులతా పల్లవ తతులార నాస్వామి
యెటులేగె, నాకెఱిగించ రారె;
ఝురులార కుసుమ కుంజములార, నాప్రియు
డేగిన దారి చూపింప రారె;
శిలలార, గిరి గుహావళులార నాపతి
దేవు డేగిన దారిఁ దెలుప రారె;
దీవించి నట్టియో దిక్పతులార నా
ప్రియుని జాడలను చూపింపరారె;
తే॥ గీ॥ అతడు లేనిది లేదు జీవితము నాకు
మిన్నయౌ రూపు నవనీత మెన్న మనసు
నేను లేనిది క్షణమైన నిలువ లేఁడ
తం డొకం డపుడేగె నాదారిఁ జెపుడు? 174

వ॥ అని పెక్కు భంగుల దుఃఖించి, మూర్ఛిల్లి తనంతట మూర్ఛదేరి విల పించుచు, నాథా. నాథా! యని డగ్గుత్తికతో గొంతెత్తి పిలుచుచు గిరి గుహావళుల, ప్రతిధ్వనులు, నాథుని ప్రతి పిలుపుగా భ్రమించుచు నడ విని చెట్టు, చెట్టు పుట్ట, పుట్ట వెదకుచు పరిభ్రమించు తఱి నామెంగని. 175

—: కిరాతకుని దమయంతి శపించుట —:

ఉ॥ పన్నగ మొండు మ్రింగుటకు పైబడి వచ్చె భయంక రంబుగా
నున్న మహాగుహాంతర సముజ్జ్వల వక్త్రము విప్పి నాల్కలన్
గ్రన్నన జూచుచున్ గనులు గ్రక్క విషానల ఘోర కీల లా
పన్నను నన్ను గావరె యపాయము నుండి దయా సముద్రులై. 176

వ యని గొంతెత్తి దమయంతి రోదించుచు నలునుద్దేశించి, 177

చం॥ అబలను దీనురాల నసహాయను మున్గితినే మహాపదన్
కబళము గాగొనంగ నురగం బొకడక్కట వక్త్ర గహ్వరం
బు బలిమి బెద్దగా దెరచి ముందుకు వేగమ వచ్చు చుండగా
సబబె యరణ్య మధ్యమున జాయను వీడి చనంగ నోప్రియా! 178

ఆ॥ వె॥ అనుచు వాయివిచ్చి కనలెడు దమయంతి
కూయి విన్న నొక్క బోయవాడు
పరుగు తోడ వచ్చి బల్లెంబుతోఁ బాముఁ
జంపివైచె మిగుల సాహసమున. 179

ఆ॥ వె॥ ఉరగ మట్లు బావ యజ్జ్వలమౌ యామె
చక్కదన మెడంద సొక్క జేయ
బోయవాడు కామ మోహితుడై చెంత
జేర నామె మ్రొక్కి చేతులెత్తి, 180

ఆ॥ వె॥ కరుణ ప్రాణములను కాపాడి నావన్న
నీఋణంబు దీర్చనేర నైన
నిండు భక్తితోడ రెండు చేతుల నెత్తి
మ్రొక్కుదాన తోడబుట్టు వనుచు. 181

కం॥ అనినఁ గిరాతుడు నాఋణ
మును దీర్పగ నెంచదగునె మ్రొక్కులతో బా
మును జంపి నిన్ను గావితి
నను గావు మడంచి మారు నారాచములన్. 182

వ॥ అని వెండియు. 183

మ॥ లలనా నీకమనీయ సోయగము నన్ లంకించె పూర్ణంబుగా
వల దన్నన్ నిను వీడబోననుచు నావైదర్భిఁ జేపట్టియున్
బలవంతం బొనరింప జూచునెడ నాభామా శిరోరత్నమున్
కలతం జెందియు మానసంబున మహోగ్రంబైన కోపంబుతో. 184

తే॥ గీ నే బతివ్రత ననుమాట నిక్కమేని
సర్వవేళల హృదయ కంజంబు నందు
పతినె పూజింతునేని యీవన చరుండు
బూదియౌ గాత మని శాపమును నొసంగె. 185

— దమయంతి చేది దేశమునకు చనుట :—

వ॥ తచ్ఛాప వశంబున గిరాతుండు బూదికాగా దమయంతి యావేదనా భార హృదయయై యలమటించు తరి చెంతన నొకముని వాటిక కనిపించెఁ నామె యటకుం జని తన్మౌని శేఖరునకు మ్రొక్కులిడిన నతండు సుఖీభవ సౌభాగ్య సిద్ధిరస్తు! ఈప్సితార్థ ప్రాప్తిరస్తని దీవింప దమయంతి 186

కం॥ మునివర నా దురదృష్టం
బున రిత్తగునేమొకో యమోఘములగు దీ
వెనలని యేడ్వగ నాకాం
తనుగని ముని బల్కె నెడద దైన్యము వాయన్. 187

ఉ॥ జాలి యొకింత లేని పెనుజాలము నేర్చిన క్రూరమైన దీ
కాలము: కజ్జ నాగ ము కాటుకు దాని మహత్వ శక్తిచే
నేల కలంగ నీచరిత మెల్ల నెఱింగితి నమ్మ దైవ లీ
లా లఘుతంబు కట్టడుల లక్ష్యమెఱుంగ నశక్య మేరికిన్. 188

ఉ॥ కుందకుమమ్మ కష్టములకున్ ధృతి వీడకుమమ్మ! లెమ్మ ము
న్ముందు సుఖించు కాలమదె ముంగిట నున్నది. తెప్పరిల్లి సే
యందగు కార్య నిర్వహణకై బిగియింపుమ కాసె కొంగుఁ కన్,
ముందుకు సాగి పొమ్ము జయముం గొను మంచను బల్కె ధీరయై
189

వ॥ మునికి నమస్కరించి వీడ్కోలు వడసి యాదారి వెంట చేది దేశమునకుం
బోవు సార్థ వాహుల బిడారంబుతో గలసి చివరకు చేది నగరంబు జేరు
కొని, బేహారుల వద్ద సెలవు గైకొని దారి తెన్ను గానని చోట నొంట
రిగా రాజ మార్గంబున రాజ గృహోన్ముఖియై చనుచుండ దమయంతిం
గాంచి పౌర పురంధ్రులు. 190

ఉ॥ కోపముతో పతిన్ విడచి కుందు సురేంద్రుని ధర్మపత్నియో!
శాప వశంబునం ధరణి జన్మము నెత్తిన చంద్రరేఖయో!
తాపముతోడ భర్తఁగన ధాత్రిని జేరిన మారురాణియో!
పాప ఫలంబుచే భువికి వచ్చిన లక్ష్మి, భవాని, వాణియో 191

తే॥ గీ॥ మసి యలందిన మేలిమి మణి విధాన
నల్లమబ్బు మఱుగున జాబిల్లి రీతి

మలిన వస్త్రాల నుండియు వెలికి జిమ్ము
చున్న దాయింతితులలేని సోయగమ్ము. 192

వ॥ అని తమలో దాము వితర్కించు కొనుచుండ ననవత ముఖియై చను దెంచు నాసుందరిని రాజహర్మ్యంబు గవాక్షంబునం గాంచి రాజమాత యకారణ వాత్సల్య కుతూహలా యత్తచిత్తయై చేటిని పిలిచి రాజమార్గ మున వచ్చు దమయంతిం బిలిపించి. 193

ఉ॥ ఎవ్వరి దానవమ్మ యిటు లెవ్వటి కేగుచు నుంటివమ్మ నీ
వివ్విధి నొంటిగా జనుట కేమి గతం బెఱిగింపు మమ్మ నిన్
దవ్వున జూచినంతనె ముదంబు నెడందను బొంగెనమ్మ నీ
కెవ్విధి నే సహాయ మొనరింపగ గల్గుదు నోతలోదరీ; 194

వ॥ నావుడు దమయంతి. 195

కం॥ వినుమో మాతా సద్గుణ
ఖని జిత సోయగ జయంతు కంతు వసంతున్
జన పతి నలుసతి గొల్చుచు
మనుచుంటిని సర్వసౌఖ్య మగ్న హృదయనై 196

వ. కాని నాపూర్వ జన్మ కృత కర్మవలన పుష్కరునితో జూదమాడి నలుండోడి కానలకుం జను తరి నాపతి రాజభక్తి దురంధరుండా పుడమీశునికిం దోడు నీడగా నుండి పరిచర్య సేయ వెంట జన నొంటిగానేను కాలంబు గడప వలసి వచ్చె నలుని సతిని దమయంతిం గొల్చి సైరంధ్రిగా నామె మెప్పు వడసితి వారు తిరిగి నిషధకు వచ్చు వరకు మీ రనుజ్ఞ నిడినచో మిమ్ము సేవించుచు కాలంబు వెళ్ళబుత్తు నంతియ కాక నేను పరపురుషులతో మాటాడను పదము లొత్తుట వంటి నీచంపు బను లసేయ నొల్లను ఉచ్ఛిష్టంబు దినను నాపతి వద్దనుండి వచ్చు దరామరులతో మాత్రము పలుకుచుందు నిందుకు మీరియ్య కొన్నచో నిట వసింతుననన. 197

ఆ॥ వె॥ పలుకు తీరు తెన్ను చెలియ చక్కదనంబు;
నమ్రతయును నడక నాణ్యములును;
కట్టు, బొట్టు, జుట్టు కామిని యాభిజా
త్యంబు జాట రాజ తరుణి హృదిని. 198

ఆ॥ వె॥ సంతసం పడి దమయంతిని ప్రేమతో
చేరదీసి కరుణ చిప్పిలంగ
ఎట్టి కొరతలేక యీయిల్లు నీదిగా
నాకు పుత్రిగా మనంగదమ్మ. 199

వ॥ అని దమయంతికి రాణ్మాత రాజాంతః పురింబున నిలువ నీడ గల్పించె. 200

—: విదర్భరాజు నలుని వెదికించుట :—

చం॥ అచట విదర్భ భూమిధవు డల్లుడు పుష్కరుతోడ ద్యూత సం
విచలిత భాగ్య దూరుడయి వీడియు సర్వము పత్ని తోడుత
ద్వవనము రీతిగానల నివాసము జేయగ బోయె నన్న యా
వచనమె ఘోరమౌ పిడుగు పాటుగ గుండెల గుల్ల జేయగా 201

చం॥ వ్రతముల నాచరించియు తపంబులు జేసియు దానధర్మ సం
తతుల నొనర్చి సద్గుణ నిధానము నౌ దమయంతి గంటి భూ
పతుల జయించి సద్యశము బర్వ దిశావళి సార్వభౌముడౌ
హిత జనశీలియౌ నలుని కిచ్చితి జేసితి బెండ్లి గొప్పగా; 202

ఆ॥ వె॥ పుత్రి జీవితంబు మూణ్ణాళ్ళ ముచ్చట
లాయె నేల? చీకటాయె నేల?
కాంతు లీను నిషధ కాంతుని భావి జీ
వితము వెతల కథల విరియనేల? 203

కం॥ అని భూధవు డాత్మగతం
బున జింతించియును కాలమువ కెదురీదన్
మనుజున కశక్య మతడున్
జన వలెను నదృశ్య శక్తి శాసించు గతిన్. 204

కం॥ ఓడలు బండ్లౌ యోడల్
తోడన బండ్లౌను కాల దోర్బల శక్తిన్
నీడకు వేడికి వానకు
వాడికి నలవాటు పడగ వలె మానవుడున్. 205

—: దమయంతిని వారులు గుర్తించుట :—

వ॥ అని బహుభంగుల యోచించి, చింతించి, నేర్పరులైన, బ్రాహ్మణోత్తముల రావించి నల దమయంతుల వెదుక దశ దిశలకుం బంపిన వారు జట్లు జట్లుగా విడిపోయి దేశము నలు మూలల వెదుక సాగిరి. అందు కొందరు చేది దేశంబునకుం జని యారాజ దంపతులకు నల దమయంతులకు వచ్చిన కష్టంబుల వివరించు సందర్భమున. 206

కం. రూపొందిన దైన్యంబో
శాప వశంబునను భువికి జారిన మెఱుపుల్
తాపిన యింద్ర ధనస్సో
యీపడతి యనంగ నొక్క యింతియు నటకున్. 207

కం॥ మసి పేలిక జుట్టంబడి
వసి వాడిన పైడితమ్మి వలె వచ్చియు నా
వసుధామరేంద్రు లంగని
వసుధం జూపులను నిలిపి పడతి నిలిచినన్ 208

కం॥ ద్విజులుం దమ యెడదల న
క్కజ మందియు భీమవిభుని కనుపాపకు ది

గ్విజయంబు గల్గు గాత ది
విజులు సభయం బొసంగి ప్రేమ మనుచుతన్. 209

వ॥ అని యాశీర్వదించిన నంతవరకు తలవాల్చి నేలచూపుల నిగుడించి నిలువబడి యున్న దమయంతి తలయెత్తి వచ్చిన పుట్టింటి కుల పురోహితులంగని కన్నీరురల మాటలురాక వారిపాదంబుల కెఱగ మూర్ఛితురాలాయె. తదుపరి శీతల పరిచర్యా నంతరం కనులు దెరచినవారలు జేతులెత్తి 210

తే॥ గీ॥ "అస్తు శుభమస్తు, సౌఖ్య దీర్ఘాయురస్తు
ఉర్వి సంతాన సౌఖ్య సంయోగమస్తు
వసుధ నున్నత రాజ్య సంప్రాప్తిరస్తు
భాగ్య సౌభాగ్య కీర్తి యారోగ్యమస్తు" 211

కం॥ అని దీవింపగ గతయా
తనలుం దహియింప ఘోరదావానలమై
మనమును వివశత్వముతో
గ నలుచు దమయంతి యేడ్చె కలకంఠముతో 212

వ॥ కొంత వడి యేడవ నిచ్చి దుఃఖ భారంబు దీరిన తదుపరి యాపారులా రమణితో. 213

కం॥ ఇడుములు గలిగిన వేళన్
జడియక దిగులొందబోక సామర్థ్యముతో
నడుగిడు ముందున కెవడా
తడు విజయుం డగుట నిజము తరుణీ వినుమా! 214

కం॥ పుట్టితి విరాచ పుట్టుక
పట్టితివా వీరసేను పట్టి కరంబున
దిట్టయగు భీము ముద్దుల
పట్టి సామాన్య రీతి వగచుటు వితమే! 215

కం॥ వలదని దిక్పాలకులన్
వలచియు నలు పాణిబట్టి వంశాకురముల్
వెలయించి బతివ్రతగా
నెలకొని తుది నిట్టులేడ్వ నెలతా తగునే. 216

కం॥ కలగుదురెట చేడియ లా
వలకుల వికటాట్ట హాస భయదాయినియై
బలిగొను జనుల నరిష్టము
కలికీ దుఃఖింప మేలు కల్గునె చెపుమా! 217

కం॥ శమదమ మూర్తి వియచ్చర
రమణుల లావణ్య తరుణ రమ్యతలోనన్
దమియింపఁ జేసినందున
దమయంతిగ సార్థకముగ దనరితవమ్మా 218

కం॥ గ్రోలితివి శాస్త్రసారము
జాలితివి సురాళి వలపు సంకెల ద్రెంచన్
బోలరు తదితర సతులీ
నేలను నీకెంచి చూడ నీరజ నయనా; 219

కం॥ వరియించిన వాని స్వయం
వరమున సేకొంటి సార్వభౌము నతడు నీ
కరమును వీడునె బిడ్డా;
త్వరలోనను మీవియోగ బాధ తొలంగున్. 220

తే॥ గీ॥ కలుగు సంయోగమున్ దాన గలుగు సుఖము
పగలు వెనుకనె రాత్రి యాపైన బవలు
వచ్చు గతి కష్టసౌఖ్యముల్ వచ్చుచుండు
వానిగని బుద్ధిశాలురు వగవరమ్మ. 221

వ॥ యని పలు తెఱంగుల నొదార్చిన వేది రాజమాత దమయంతిని తన తోఁబుట్టు కు ర్తెగా గుర్తించి యామెను బిగ్గ కౌగిలించుకొని విలపించుచు "బిడ్డచేతి సేవలు చేయించుకొన్న దుష్టురాలనని" తన్ను తాను వేదనతో శపించు కొనుచుండ దమయంతి యామె నమ్మలికంబు స్వాంత వచనంబులఁ బోఁద్రోలెఁ. తదనంతరంబు వేది రాజుచే బహుమతులందుకొని దమయంతిం దోడ్కొని పురోహితులు విదర్భ కరిగిరి ఇట నలుండు కానలో వేరొక పథంబునం దిరుగాడుచు. 222

—: నలుడు సర్పద్రష్టుడగుట :—

మ॥ కలిమాయా వృత చిత్తసం జనితమౌ కాఠిన్య ముప్పొంగి కా
నలకుంబొమ్మని ద్రోయముందునకు మాన్యంబై ప్రగాఢంబునౌ
వలపుల్ వెనక్కు నీడ్వగా నలుడు దుర్వార్య శ్రమా వేద నా
కలితో న్మాదముతో నరణ్యమున సాగన్ దుఃఖ చేతస్కుడై. 223

తే॥ గీ॥ దారి ప్రక్కను దట్టమై తగుల బడియు
కాలు చుండెడి పొదనుండి "కావు" మనెడు
నా ర్తనాదము వినియు భూభర్త గాంచె
దిరిగి కర్కోటకుండను నురగ విభుని 224

వ॥ అయ్యదియు. 225

కం॥ అపన్నుండను దయతో
కాపాడుము, దీనజనుల గాచుట చేతన్
భూపాలురాది విష్ణువు
రూపులుగా నిగమ తతులు రూఢిగ పలుకన్. 226

కం॥ అని పలు తెఱఁగుల బ్రార్థిం
చిన కరిగిన మనసుతోడ క్షితిపతి దూరం

బున(బడ పొడవా వాసం
బున బాముసు నెట్టె కరుణ పొంగ నెడందన్. 227

కం॥ ఆపద దాటిన క్షణమే
యాపన్నగ ముగ్రమూర్తియై లేచియు నా
భూపతిని కాటు వేసెను
పాపాత్ముల కేది నీతి పరికింపంగా. 228

ఆ॥ వె॥ పాలు(బోసి పెంచ(బాము విషము జిమ్మ,
పెంచ బానకమున వేము(దాని
చేదు పోదు; మేలు చెసిన నిసుమంత
కుజన తతికి, దుష్టగుణము పోదు. 229

వ॥ కర్కోటకుడు కాటువేసినదే నలుని దివ్యసుందర విగ్రహము, వికృత రూపంబు దాల్చె మేలు చెసిన వారికి కీడు జేయ బాడియేయని వుడమీ శుడడుగ గర్కోటకుండు " మహాత్మా నీకీ వికృత రూపము కూడ లాభింప గలదు. నీవయోధ్య కుంజని ఋతుపర్ణ మహారాజు నింట వంటల వాడుగా నుండి సమయము వచ్చినపుడు నీవెఱిగిన యశ్వ హృదయం బను మంత్రంబు నతనికి నేర్పి యాత(డెఱిగిన యక్షయ హృదయ విద్యను నీవు పరి గహించుము దానివలన నీకు శుభము గల్గు నీకు వలసి నప్పుడు నన్ను దలంచుకొన్న నేనరుదెంచి నీనిజ రూపంబు నీకు గల్గింతునని చెప్పి మాయంబయ్యె. తదనంతరంబు 230

తే॥ గీ॥ దేశ ద్రిమ్మరి రీతిగా దిరిగి తిరిగి
యుర్వీపతి పట్టి విపరి కయోధ్య జేరి
యచట న ఋతాయు వనెడు ధరాధి నాథు
సుతుడు ఋతు పర్ణ రాజును(జూచి మ్రొక్కి. 231

—: నలుడయోధ్యం జేరి వంట వాడగుట: —

సీ॥ అయుతాయువు సుతా! మహావీరుడైన సిం
ధూ ద్వీపు పౌత్ర ప్రదోష హరణ;
యోధాగ్ర గణ్య యయోధ్యా మహాపుర
పాలక ఋతుపర్ణ పార్థివేంద;
వీరసేనుని కూర్మి బిడ్డడు నలచక్ర
వర్తి గృహంబున వంట వాడ;
బాహుకుఁడను పేర బరగుచు నిషదేశ
తలలోని నాలుకవలె మెలంగి;
తే॥ గీ॥ ఱేడు కానల పాలుగా- నీడలేక
వచ్చి నాడను నిత్యంబు నచ్చినట్టి
షడ్రసోపేతమైన భోజనము వండి
నిన్ను మెప్పింతు, బనిగొమ్ము నన్ను కరుణ. 232

ఆ॥ వె॥ బనుల గొమ్ము మీకు వలసిన వేళల
బార్థివేంద్ర యశ్వ పాలకుండ
నగుచు గాతు వాని, దగిలిన రోగముల్
బాపునట్టి నేర్పు బడసినాడ. 233

వ॥ అని బహుభంగులం బ్రార్థించి ఋతుపర్ణు నింట వంటల వాడై యుండు తరి నట దమయంతి పెక్కుర వేగుల రప్పించి నలుని జూడ నరయ దిక్కు దిక్కులకు బంప, వారు సనికతి పయ దినంబులకుఁ దిరిగి వచ్చి విచార వదనులై నలుఁ జూడ గనిపింప లేదనిరి. కానియందు క్రొంద ర యోధ్యా నగరంబున ఋతుపర్ణునింట వికృత రూపంబుగల వంటల వా డొకండు క్రొత్తగా చేరినాడనియు వాని వంటకంబు లొక్కసారి భుజిం చిన మఱచి పోజాలమనిన నలుని వంటకంబుల నెఱింగి నదికాన నాం త రంగికులైన వారుల రావించి వారికి మఱికొన్ని విషయంబులం

దెలిపి యట నడచుకొన వలసిన రీతులం జెప్పి పంపిన వారయోధ్యం
జేరి వంటశాలం జొచ్చి నలుఁడు వినునట్లుగా తమలో తాము మాటాడు
కొను రీతి నిట్లనిరి. 234

చ॥ ఇడుములు కల్గుగాక దయయించుక లేక యరణ్య మందునన్
విడిచి నలుండు భార్యనటు వెళ్ళుట పాడియె నీతి ధర్మ మి
య్యెడ కలవాయనే పురుషులింతటి వంచకులైరి దేమ నా
వుడు విని బాహుకుండు హృది పొంగగ దుఃఖము వల్కె మెల్లగా.
235

సీ॥ వలపించి వలచి యుద్వాహమై ప్రాణ స
మానగ మనిచిన మాననీయ
నడవిలో నిడుమలఁ బడుచుంట గనలేక,
తామరుగ్గైనవో తల్లి తండ్రి
జేరి, సుఖముగ వసించునన్ భావంబు
నం గాన నొంటిగా నాతి విడిచి;
యుండవచ్చును గదా! యుర్వీనాథుని వైపు
నుండి యోచించుట త్యుత్తమంబు;

తే॥ గీ॥ : మంచి చెడు నిరుగడల యోచించి నిజము
నేర్పించియు పలుకుట నీతి; నోటి
ధురద తీరగ బరులను దూర తగునె
వేద, వేదాంగ విదులైన, విప్రులకును. 236

ఆ॥ వె॥ అనుచు బాహుకుండు దనలోన తానను
కొనెడు పగిది ననిన వినిన విప్రు
లునువిదర్భ దేశమును జేరి దమయంతి
కెఱుగ జేయ విషయమెల్ల నెఱిగి 237

—: దమయంతి ద్వితీయ స్వయంవరము :—

వ॥ బాహుకుండ నలుండని దృఢంబుగ దలంచి తండ్రిని రావించి విషయం బెఱింగించి మానధనుండైన నలుండు తగిన కారణంబున్న గాని రాడని భావించి దమయంతికి ద్వితీయ స్వయంవరోత్సవము జరుగునను వార్త ఋతుపర్ణునకు మాత్ర మందునట్లు పంపగా. 238

ఆ॥ వె॥ వార్త తెలిసిన ఋతుపర్ణ మహారాజు
భీమ విభునకేమి పిచ్చిపట్టె;-
కొడుకు గ్రూఁతుగన్న కూఁతున కల్లుడు
బ్రతికి యుండునెడ వివాహమెట్లు; 239

తే॥ గీ॥ జేయనెంచె విధి విచిత్రంబు తద్విష
యం బెఱుంగ వలయు నాపవలయు
నీతి బాహ్యమైన నీచమో యీస్వయం
వరము కాని నాకు వలను పడునె. 240

తే॥ గీ॥ ఎట విదర్భ దేశము జూడనెట నయోధ్య;
గడువు బరికింపగ దినమొకండె గలదు
చనెడు దూరమా నూఱుయోజనము లాయె
పోవకెట్లుందు? నేరీతి పోగలాఁడ? 241

వ॥ అని యోచించునెడ బాహుకుండు జెప్పిన విషయంబు జ్ఞప్తికిరాగా నతని బిలిపించి విషయంబు నెఱింగించి. 242

తె॥ గీ॥ విడిచెను నలుఁడు దమయంతి నడవితోన
నామె కిపుడు ద్వితీయ స్వయంవరోత్స
వంబు జరుగు నటంచు నాహ్వానమందె
గలదొక దినంబు మాత్రమే గడువు మనకు. 243

చం॥ అన దమయంతి రూపు హృదయంబు గలంచగ జీవితంబుపై
కినిసి స్వయంవర గ్రహణఖేలను గాంచగనెంచి ప్రేమ బం
ధన మదిత్రోయ ముందుకు సుతన్సుతు జూచెడు కోర్కె రేగ రా
జునకు "విదర్భ దేశమును చూడుమ చేర్చెద నాక్కరోజునన్. 244

ఉ॥ మిమ్మని" పల్కి తేరునకు మేలిమి గుఱ్ఱములెంచి పూన్చి తా
నుమ్మలికంబు పోనడచి యోపికతో నాగలెక్కి చేత ప
గ్గమ్ముల బట్టినంత తురగంబులు వాయు మనోజవాల నా
క్కమ్మడి మించె రాజునెఱి కూకటిపై పటముల్ చలింపగన్ 245

చం॥ కనులను మూసియు దెఱచు కాలమునందున గొన్నియామడల్
చనెడు రథంబు పైనగల క్ష్మాపతు లిద్దరి మానసంబు లం
దున దమయంతి గూర్చియును దోప విరుద్ధములైన భావ సం
జనిత విచార భావములు; జారెను గాలికి రాజు చేలమున్. 246

తే॥ గీ॥ బాహుకా! జారె నాదు పైపటమటన్న
మాత్రమున నవ్వి యాతడో మానవేంద్ర
వినుమ మీపల్కులవి నాకు వినెడు కాల
మందె రథమర్థయోజనమఱిగెనయ్య. 247

తే. గీ॥ బదులు నేనిచ్చునంతలో కదలిపోయె
నర్ధయోజన మీరథ మదనముగను
కాన నామీద దయయుంచి మానసమున
మఱచి పొమ్మిక చేలంపు మాటలనిన 248

వ॥ ఋతుపర్ణుడు మనంబున రథవేగంబునకు, తురంగంబుల ఎంపిక కచ్చె
ఱువు వడి. 249

తే. గీ॥ దీనిలోన రహస్యంబు దెలుపు మనిన
బాహుకుఁడు మ్రొక్కి యాఋతుపర్ణునకును

అశ్వ హృదయంబు విద్య నాకవగతంబ
టంచు పలికెను:- సుంత యోచించి రాజు. 250

వ॥ సుదూరమున 251

తే॥ గీ॥ అర్ధయోజ పర్యంతమూ పరించి
పెరిగి శాఖోప శాఖలై విస్తరిల్లి
దట్టమై యున్నయొక తాండ్ర చెట్టుజూపి
పలికె, బాహుకుతో ఋతుపర్ణుడిట్లు. 252

కం॥ ఆ వృక్షంబున గల్గిన
పూవుల రెమ్మలను పత్రముల గొమ్మలవే
భావించి సంఖ్య జెప్పెద
నీ వదిపరికించి చూడు నిక్కమొ కాదో; 253

—: నల ఋతుపర్ణుల పరస్పర విద్యాదానము :—

వ॥ అనియొక సంఖ్యం జెప్పిన బాహుకుండు రథంబు నటనాపి నొగలడిగ్గి వానిని లెక్కిడి సరిగా నుండు టెరిగి సంతోషాంత రంగుండై రాజును వినుతించిన నతండు నతనికడ నశ్వ హృదయ విద్యను స్వీకరించి తను నేర్చిన యక్షహృదయంబును నలున కొసంగె. తన్మహిమ వల నను నలుని సత్యవ్రత శీలాదుల తీవ్రత వలనను దమయంతి పాతివ్ర త్య మహిమ వలనను కర్కోటకుని కాలకూట విష ప్రభావంబునను నలుని దేహంబున నిలువలేక కలిపురుషుడు నెత్తురు గ్రక్కుచు వెలికి వచ్చె నలుండును వాని దుశ్చేష్టల కాగ్రహించి శపింప దలంచి నంతనే వడవడ వణకుచు దత్పంబుల పైబడి దీనాతి దీనముగా కలి"మహాత్మా నీలోనుండి నేబడ్డపాట్లు ననుభవించిన నరకబాధ యింతింత కాదు దయతో నన్ను క్షమించుమని వేడ దయాంత రంగుండైన నలుండు తన చరిత విను, కను, చదువు వ్రాయు వారల చెంతకు పోరాదని నతని విడిచి పుచ్చె. 254

ఆ॥ వె॥ జూదగాండ్రలోన జూదశాలల త్రాగు
బోతులందు పొగరు బోతులందు
పానశాల ముట్టు బట్టల నొదిగి శ
నైశ్చరుండ మనుమ నిశ్చలముగ. 255

తే॥ గీ॥ తల్లి దండ్రుల బీడించు తనయులందు
సతుల హింసించు దుష్టులౌ పతులయందు
తాండ్ర చెట్టున దప్పాయ దానహీను
లందు నివసించు చుండు మటంచు మఱియు. 256

తే గీ॥ అశుచిగల చోట్ల దారిద్ర్యవశుల నింట
బొంకు వారల నోటిలో రంకు జరుగు
చోట మలమూత్రముల వీడు చోటులందు
కలి వసింపు మదాన యొదలను దాల్చి; 257

ఆ॥ వె॥ దొంగలందు. గురుల దూషించు వారల
తల్లి దండ్రి గొట్టు తనయులందు
పేద జనుల బీల్చి పిప్పి జేసెడు కుజ
జల వసింపు మయ్య కలి! సతంబు 258

కం॥ జననీ జనకులు కడు ముది
మిని లేమిని దైన్యముగ శ్రమించగ వారన్
గనికరమున జూడని ద
త్తనయుల గలిపురుష మనుమ తప్పకు నానన్ 259

వ॥ యని కలిని శాసించి యేమియు నెఱుగని వానివలెతిరిగి ఋతుపర్ణుం జేరు
కొని విదర్భకు పయనమాయె. 260

కం॥ వచ్చిన ఋతుపర్ణునకును
నచ్చిన యొక విడిది నొసగి నరనాథుండున్
మచ్చిక సౌకర్యంబు ల
విచ్ఛిన్నముగా నొనర్చె ప్రేమదలిర్పన్. 261

ఆ॥ వె॥ కాని సంబరములు కనబడ వాయె వి
దర్భ దేశమందు ధాత్రి విభులు
వచ్చినట్టి జాడ మచ్చునకైన ర
వంత దోచదాయె బట్టణమున. 262

వ॥ తద్వాతవరణంబొక ప్రక్క సందియంబును కల్గింప నల ఋతుపర్ణు లేమి
యు బలుకక తమ విడిది నుండ. 263

ఉ॥ అంతట దాసినోర్తు దమయంతి రహస్యము గాగ పంప భూ
కాంతుని జేరి, నెయ్యమది కట్టి జరింపుచుఁ బూరుషాళి కొ
క్కింత దయాగుణంబు కనిపించదు, నావుడు నామె వైపు బె
న్వింతగ జూచె బాహుకుడు, వీసరపడ్డ మనంబు క్రుంగగా. 264

వ॥ అట్లు తన్ను బరికించు నలునుద్దేశించి యన్యాపదేశంబుగా 265

తే॥ గీ॥ క్రూర మృగముల మధ్య కాంతారమందు,
పతియ ప్రాణంబుగా బలుపాట్లు పడుచు
వెంట చనుదెంచు దమయంతి విడిచి వెళ్ళ
పాడియే యన నల చక్రవర్తి పలికె. 266

తే గీ। ప్రాణమునకును బ్రాణమై పరగునట్టి
సతిని విడిచెడు వేళలో పతి మనంబు
పడెడు వేదన వర్ణింప వలను పడునె
యనుభవించిన వారల కవగతమగు. 267

వ॥ నని యచ్చోటు వాసి నలుండరిగిన, యాదాసి, దమయంతి కడకేగి
యట జరిగిన విషయము, యథా తథము వినిపింప నామె ఋతుపర్ణుని
విడిదినుండి రహస్యముగా గొన్ని వంటకంబులం దెప్పించి భుజించి
యవి నలునిచే వండంబడి నవని నిర్ణయించి వెండియు దాసిని బిలచి
ఇంద్రసేను, నింద్రసేనల విడిదిం జూచు నెపంబున బంపిన వారిం
గన్నదే బాహుకుఁడు. 268

చం॥ కనుగవ భాష్ప దారలొలుకన్ బిగి కౌగిటం జేర్చి వెక్కలం
దనివి సెలంగ ముద్దులిడి తంకము దీరగ గాఢవాంఛ మూ
ర్కొనుచు శిరాల దువ్వుచును గూకటు లంకము జేర్చి పైడిగి
న్నెమ చిలుగోటి ముద్దలను నేర్పున బెట్టుచు నవ్వ చేడ్చుచున్. 269

ఉ॥ పోయిన పెన్నిధిన్ తిరిగి పొందిన రీతి ముదంబుపొంగ, కం
దోయి ననంతమై విరియు దోరపు కాంతులుఁ జెంగలింపగా,
కాయము పుల్కరించగ మొగంబు వినూత్న మరీచికా రుచిం
దీయము నొంద బాహుకుని తేజము పర్వుట జూచి దాసితాన్ 270

తే॥ గీ॥ నిచట జరిగిన సంగతులెఱుగ జెప్పి
నంత నలుడాతడని దమయంతి హృదిని
విశ్వసించియుఁ దల్లికి విషయమెల్ల
విప్పి చెప్పియు నతని రప్పించుకొనియె. 271

—: నలదమయంతుల పునస్సంధానము :—

వ॥ అగతి శుద్ధాంత పురంబునకు రప్పించబడిన నలునుద్దేశించి దమయంతి. 272

కం॥ తన తోడిదె లోకంబని
వనమునకుం జన్న నన్ను వదలి యదయుఁడై

చనె నలుఁడది ధర్మంబే
యనఘా వివరింపుమన్న నాబాహుకుడున్. 273

కం॥ నలునిది యొప్పని యేగతి
బలికెడ, సుకుమారి వీవు వనమున బాను
ధల పడఁటంగన లేక వ
దలియుం జనియుండనోపు దైవ ఘటనవే. 274

కం॥ కానల వసింప భయపడి
మానసమున తెగువగల్గి మానిని తుద కుం
బూని విదర్భకు సని సం
తానముతో మనునటంచు తలచెనొ వింటే. 275

వ॥ యని వెండియు నామెంగని 276

కం॥ నలుని వరించి యతని కిం
గుల కాంతవుగా మెలంగి కులము నిలుపగా
గల సంతానము నిచ్చియు
జలజాక్షి తప్పనగునె సత్యపథంబున్. 277

కం॥ రెండవసారి స్వయంవర
మండపమును జేరఁబోవు మానిని నీకుం
బండుగయై జీవితమే
పండగ దీవించు నలుడు వచ్చిన యెడలన్. 278

కం॥ కలుగుత! శుభములు నీకని
బలుకుచు జెక్కిళుల దొరలు బాష్పంబుల నా
చెలి చూడకుండ తల నా
వలి దిశకుం ద్రిప్పుకొనియు వడి వడి సనినన్. 279

వ॥ "నాథా! యాగు మాగుమని డగ్గుత్తికతో బలుక నలుడట్టె క్షణమాగి" నంత బరుగున వచ్చి దమయంతి యతని పద పద్మంబుల వ్రాలి పవిత్ర బాష్ప పూరంబుల వాని నభిషేకించుచు. 280

తే॥ గీ॥ మధుర మంజుల నవనీత మానసంబు
వజ్ర కాఠిన్య సదృశ్యమై పరగెనేమి?
యబల నాపన్ననైన నన్నడువులందు
నొంటరిగ వీడ మీకెట్టు లుచితమాయె? 281

ఉ॥ నిద్దుర లేచియున్ వెదకి నీపొడఁ గానక ఘోరకానలో
బెద్దగ నేడ్చుచున్ బిలిచి పేరున బేరున చెట్టు పుట్టలుం
దద్దరిలంగ ఘోరమృగ దారుణ గర్జన లంగలంగి నే
నిద్దరి నిన్నుజూడ ధరణీశ్వర నిల్చితి మ్రోడు మాడ్కిగన్ 282

తే॥ గీ॥ అధిప నేను ద్వితీయ స్వయంవరోత్స
వంబు నిన్ను రప్పించు కార్యంబు కొఱకె
జాటబంచితి వేఱు యోచనలు లేవు
సత్య మీమాట దైవంబసాక్షి సుమ్ము. 283

కం॥ వేచితి నిన్ని దినంబులు
చూచితి మనసార నీదు సుందర మూర్తిన్
కాచు కొనుమింక బిడ్డల
ధీచరితా! చితిబడి కడదేరెద నికనే. 284

వ॥ నని దమయంతి ప్రాయోపవేశంబు సేయ సంకల్పించిన తద్విషయ మెఱింగి ఋతుపర్ణుఁడు నటకేతెంచిన నలుడు నిజంబునరసి కర్కోట కుం దలంచి ప్రార్థించిన నతండు ప్రత్యక్షమై యొసగిన నాగాంబర మును ధరియించినంతన సమ్మోహనమైన నిజస్వరూపంబుగలిగె: నలుని రూపంబుంగని పాదంబుల బడి మూర్ఛిల్లిన దమయంతి నక్కునఁ జేర్చి, సేద దీర్చునెడ వాయుదేవుఁడు ప్రత్యక్షమై 285

కం॥ నల సార్వభౌమ! హృది శం
కల విడిచియు, పరమసాధ్వి కాంతామణియౌ
చెలి దమయంతిం చేకొని
కల కాలము మనుడు మీకు గల్గుత శుభముల్. 286

వ॥ అని పల్కి మాయంబైన, బరిశుద్ధ మనస్కులైన, నల దమయంతులు మాటలురాక, యొకరి ముఖంబుల, నొకరు చూడ్కుల నిల్పి, శిల్పముల వలె నచేతనులై యుండ బరిజనంబు వారి కేకాంతంబు కలిగింప నచ్చోటు వాసిచనిరి, వారు తెప్పరిలి. 287

సీ॥ ఒకరి కన్నీరు. వేరొకరి కిరాంగుళు
లద్ద, నిర్మల రాగబద్ధులగుచు;
సెగల పొగలరేగి, రగిలినయా వియో
గాగ్నిఁ సంయోగ శీతానిలముల;
జల్లారగా, బరస్పరము సంతృప్తిగా
నధరా మృతంబులనాని, గతము;
మఱచియు, ననురాగ మకరంద, మాధుర్య
సౌఖ్యాబ్ధి ఫేన సుస్నాతు లగుచు;
తే. గీ॥ ప్రణయ గాథల కెల్లను ప్రాణమగుచు
చరితలోనిల్చి పూత సుస్థిర యశంబు;
గాంచి నారలు తత్కథం గన్న విన్న
వ్రాయ పఠియించ చెప్ప శుభంబుగల్గు. 288

వ॥ అవ్విధంబున నలుడత్త వారింట గొంతకాలముండి తదుపరి దూతచే యుద్ధమునకైన దూత్యమునకైన రమ్మని పుష్కరునికిం జెప్పి పంపిన నలుని శౌర్య, ధైర్య, పరాక్రమ విక్రమంబులం దెలిపినవాడుగాన నతఁడు జూదమున కొడంబడి పరాజితుండై నం, భినతండ్రి కుమారుండు కాన, వాని దండింపక వదలిపెట్టి సతీసమేతుండై తిరిగి నిషధ రాజ్యంబునకు పట్టాభిషిక్తుండై. 289

తే॥ గీ॥ రాజులందర నోర్చి పరాక్రమమున
నశ్వమేధాది యజ్ఞంబు లాచరించి
సార్వభౌముడై నిషధ దేశంబునేల
సాగె, నలచక్రవర్తి ప్రచండబలుడు. 290

వ॥ తద్విధంబున నలుండు సార్వభౌముండై ప్రజల గన్న బిడ్డల వలె పాలించుచు షడ్చక్రవరులం బ్రసిద్ధిజెంది సౌరమానంబు ననుసరించి యతని కాలము దాదాపు పదికోట్ల ముప్పది ఆరులక్షల పదియేడువేల యొక్క వందగా కాలజ్ఞులు నిర్ణయించిరి. సూర్యగోళ మేర్పడి పదివేల కోట్ల వత్సరంబులైన దన్న నణుజన్మము ప్రాణికోటి జననము కొన్ని కోట్ల వర్షంబులకు ముందేర్పడి యుండుననుట నిర్వివాదాంశంబని వెండియు. 291

ఆ॥ వె॥ భూమి వయసు జూడ బోనైదు వందల
కోట్ల వత్సరములు గొఱతలేదు
రెండు నూర్ల కోట్లు ప్రాచీన తమ శిల
వయసు శాస్త్రవిధుల పలుకు లవియ. 292

ఆ॥ వె॥ వందకోట్లు సాగె ప్రాణికోటి జనించి
పుట్టి మానవుండు ముప్పదైదు
కోట్ల వర్షములును గొనసాగె గాన ష
డ్చక్రవర్తుల నిజ చరిత మందు 293

వ॥ కాలము నిర్ద్వంద్వముగానిర్ణయింప లేకున్నను పైజెప్పిన కాల నిర్ణయంబు సమంజసమై దోచెడు, 294

కం॥ అని దెల్పు గురుని గాంచియు
మనముల నుప్పొంగి శిష్యమండలి మాకున్
విన జీవుల పరిణా మం
బును కౌతుహలము హెచ్చె పుణ్యచరిత్రా! 295

వ॥ నావుడు శ్రీయలసాని రామనాధశర్మ కీటకోత్పత్తి తర్వాతదానన్
మార్పుజెందిన వింతజీవుల గూర్చి వివరింప దొడంగె. 296

—: ప్రత్యేకైక బహు కణజీవులు :—

కం॥ విని చితిని ము న్నమీబా"
లను సూక్ష్మంబైన జీవులను "ప్లాస్మోడియ
మ్మనునవి ట్రిప నోజోమా
యనునవియు బ్రమాదకరములై యొప్పుధరన్. 297

ఆ॥ వె॥ దీర్ఘమైన నిద్ర తెగులుదెచ్చు "ట్రిపనో
జోమ" యనెడు, దుష్టసూక్ష్మజీవి;
వచ్చు సూక్ష్మజీవి "ప్లాస్మోడియము" చేత
నధికముగ మలేరియా జ్వరంబు. 298

ఆ॥ వె॥ కోళ్ళ గుంపులకు తెగులు"కాక్సిడియ" యను
సూక్ష్మజీవి వలన సోకుచుండు:-
మత్స్యములను జంపి మఱియు "నాక్టిల్యూక"
కడలి నెఱ్ఱబరచ గలుగు వినుడు. 299

తే॥ గీ॥ స్పాంజి కణముల గణమ స్థిపంజరముల
గలిగి యుప్పునీట వసించు(గడలిలోన-
వింతయౌవాని యాకార విభవ మరయ
సంబరము కల్గుచుండు శాస్త్రజ్ఞులకును; 300

కం॥ "మెటజోవా" జీవుల(బ్రా
కటముగ "హైడ్రా" కణంబు కడువిచిత్రంబై
యట పిల్లి మొగ్గ లేయుచు
పటుతరమౌ చలనశక్తి భాసిలు చుండున్. 301

కం॥ కెలుచు సంద్ర పుటలలన్
గాలులను సుదూరతీర గాములగుచు "పై
సోలియ" కణములు లలిత వి
నీలపు వర్ణముల నింపు నీరధినెల్లన్. 302

వ॥ యాకణంబులు. 303

ఆ॥ వె॥ నూలు పోగు బోలి వాల సన్నంబునై
"టెంటికల్సు" నీరుటెంకి కాగ
బ్రాకు నాలుగైదు బారల తోతు నీ
రంబుదాక నోగిరంబు బడయ. 304

సీ॥ సూక్ష్మజీవులు "హైడ్రోజను కోర్సలు" బ్రే
కియొబ్రాడ్సు" మొదలగు క్రియచయంబు;
జిగురు పదార్థము మిగుల స్రవింపగా
నది "కాల్షియము సిలికాదు" లగు ప
దార్థంబుఁ ఘనపదార్థమై పరగె "కో
రల్లీపు" లనెడు పేరన్ ధరిత్రి
బుట్టెను లక్క దీవులును మాల్దివులు
దీన ననగ వింతఁ దేలుజము;

తే॥ గీ॥ పుడమి "సీ-ఫేను" "సీయెనిమోను" వింత
జీవులై ధాత్రి సతతంబు జెలగుచుండు
నవని "నికొరాలి యంర్యూబ" మనెడు జీవు
లందు "స్పికుృాల్సు" పగడంబు లౌట నిజము. 305

వ॥ అని వె.డియు మానవుని గర్భమందు "టేస్‌వర్మ్స" లేర్పడు దాని తల మిల్లిమీటరు కలిగి వెనుకకు పోవుకొలంది వెడల్పధిక మగుచు దాదాపు ముప్పదారడుగుల పొడవుండు మఱియు నేలపామువలె నుండి తద్విరు

ర్ధముగా జనుల కపకారులగునేలిక పాములు సుమారు పది పదు నాలు
గంగుళములు పొడవుండి కడుపునొప్పికి కారణ భూతమగు అంతియ
కాక కడుపున "రౌండ్‌వర్మ్స్" "హుక్‌వర్మ్స్" వంటి యనేక జీవులుం
డు. నవి యొక్కొక్కసారి యొకకోటి గ్రుడ్లను విడుదలఁ జేయునన విని
జయకృష్ణ తాతా! యీజీవుల విషయంబు విన విన నచ్చెరువు కల్గుచున్న
యది. 306

సీ॥ నావుడు చాంద్రమానమున "ఫిలోవర్మ్స్"
నిర్ణీత కాలాన నీటిఁ దేలి
వడి గులము బునరుత్పత్తి జేసెడు భాగ
ముల వీడి నీటిలోపలికు బోవు-:
న త్తకాయంపు టుత్పత్తి "మొలస్క్యయన్"
ద్రవమది రక్షణ కవచ మగుచు;
"గ్యాస్ట్రోపోడా" తరగతి గవ్వలెను బది
వేలరకమ్ములీ నేల దొరకు;
తే గీ॥ భయదమైన "యాక్టోపస్" "సెఫియ" ల శంఖ
మాలి చిప్పల రకములు వేలకొలది;
నవనిపైన "నార్ధోపోడా" యనెడు జీవ
తతులు తనరెడు తండోప తండములగ. 307

సీ॥ సాలీడు, బొద్దింక, నల్లులు, గొంగలిపుర్వు
కందురీగెయు. పీత, కాళ్ళజెఱ్ఱి
దోమలు చీమలందున నుండి బుట్టి సీ
తాకోకచిలుకల తతులు, రొయ్య,
లును, శాక్యులైన నల్లులు, తెనెటీగలు
మిడుతలు, గ్నాట్లు, చిమ్మెటలు, తొండలు, పట్టు
పురుగులు "మేగట్లు" "ప్లై" రకములును

తే॥ గీ॥ వెలుగ నక్షత్ర మత్స్యజాతులు "నెపిడ్సు"
మఱియు "డైనోట్సుజెల్లెట్ల" మెఱపు కాంతు
ల గురియు "పొలాను డాక్టెయలసు"లు బెక్కు
కోట్లు కోట్లాది ప్రాణు లీకువలయమున. 308

వ॥ బుట్టి జీవించు చున్నయవి యని వెండియు. 309

తే॥ గీ॥ అండజంబుల జాతియై యలరునట్టి
ప్రాణి ప్రసవించియును ప్రేమ పాశబంధ
మగుచుఁ బాలిచ్చు పెంగ్విన్ విహంగమంబు
విధముగన భూమినొక పెద్దవింత గాదె! 310

తే॥ గీ॥ కడుపు క్రిందుగ నొకతిత్తిగల్గి పుట్టు
శిశువు గడు భద్రముగ దానజేర్చి పాల
నిచ్చి పోషించు కంగారు మెచ్చుబడసె
వింతమృగమని శాస్త్రకోవిదులు వొగడ; 311

—: వృక్ష కణజీవుపోత్పత్తి :—

వ॥ ఇవ్విధంబున జీవాణువులు, ప్రాణులు జన్మించి రూపాంతరంబులం బడసి మహామృగములైన చందంబున వృక్ష కణంబులు బెక్కు రూపాంతరంబుల బొంది మహాభూరుహములై భాసిల్లె. 312

తే॥ గీ॥ మురిగి, క్రుళ్ళిన, భూమిపై బూజువంటి
వృక్ష జీవాణు కణగణ మక్షయముగ
బుట్టి కొంగ్రొత్త లౌజాతి మొక్కలకును
జనన కారణమైనట్టి సరళి వినుఁడు 313

వ॥ బూజు వృక్షకణ సంయుతమైన, జీవకణములై కొన్నిసంవత్సరములదాక ప్రకృతిలో రసాయనిక భౌగోళిక, వాతావరణ, సంబంధములైన పెక్కు మార్పులకులోనై యందుండి స్పాంజి నాచువంటి మొక్కలు పుట్టుటకు నాంది పలకె.

ఆ॥ వె॥ పుట్టె నాచు నీటిమొక్కయై; పిదప నీ 314
రమ్మిలింక భూతలంబుపైన
గడ్డిగాగ మారె కాలమ్ము గడవగా
గడ్డిలోన పలురకాలు పుట్టె, 315

ఆ॥ వె॥ జలములందె కాక యిలపైన మొలిచెడు
మొక్కలకును ప్రాణమగును బొగ్గు
పులుసు గాలి జీవముల నిల్పుకొనుచుండు;
ప్రాణితతులు పీల్చు ప్రాణవాయు. 316

ఆ॥ వె॥ వులను వృక్షజాలములు జీవకోటులు
వనిలు వలన బ్రతుకుఁ గనుచు సతము
జరుపు కొనుచు నుండు శ్వాస నిశ్వాసలు
బహుళశక్తి ప్రకృతి వరముకాగ. 317

తే॥ గీ॥ ఏకదళ బీదీ సంతతు లెదిగి యెదిగి,
ద్విదళ బీజ జన్మలకువ నాస్పదముకాగ;
పర పరాగ, పరాగ సంపర్క మంది
ద్విదళ బీజాళి, బహుళమై. వెల్లివిరెసె. 318

వ॥ కాలక్రమమేణ ద్విదళ బీజంబులనుండి స్వపరాగ పర పరాగ సంపర్కముల ద్వారా గొన్నివేల యేండ్లు గడచిన తర్వాత పెక్కు మార్పులం జెంది రూపాంతరంబులం బొంది వృక్ష సముదాయము విరాజిల్లె. నని మద్గురుమూర్తి జీవ వృక పరిణామంబు గూరి వినివె! తదుపరి. 319

కం॥ నవశక్తులుగా రోదసి
భువిని ఖగోళము నణుగణములతో నిర్మిం
చి వికాసము చైతన్యము
నవిరళముగ నింపుశక్తి కంజలి సేతున్. 320

చం॥ ఒకరి శరీర వృద్ధికిఁ బయోధర ధారలొసంగునేవి? వే
ఱొకరి మనంబు లోగొనెడు నున్నతి సౌరు వెలార్చు నేవి? కా
ముకుల హృదంతరాళముల మోహచటల్ వెలిగించునేవి? యా
లికుచ పయోధరిం దెలియలేరిల మోహతమో మనస్కులున్. 321

—: గద్యము :—

ఇది శ్రీమదలసాని రామనాధకవి చంద పాదాం బోరుహ
పాన మత్త చిత్తుండును, గవితా రసజ్ఞ వాసిలి వేం
కట లక్ష్మీ నరసింహాచార్య, సత్కవీంద్ర ప్రే
రితుండను, మిత్ర నామాను సూచిత,
రామకృష్ణ కటాక్షాభి దానుండును,
రుక్మిణీ కుప్పయార్యుల కుమా
రుండును, కృష్ణవేణీ వల్లభుం
డైన జయరామ విరచిత
శ్రీమదాంధ్ర విశ్వభారతమున
పాంచభౌతిక పర్వోత్తరార్థంబున నలచక్రవర్తి కథయు ఏకకణ, బహుకణ, జీవతతుల కీటకోత్పత్త్యాది విషయంబుగల ద్వితీయా శ్వాసంబు

—: సంపూర్ణము :—



శ్రీరస్తు

గణేశ శారదా గురుభ్యో నమః

శ్రీ మదాంధ్ర విశ్వ భారతము

పాంచ భౌతిక పర్వము - ఉత్తరార్ధము

-: తృతీయాశ్వాసము-:

(— ○ —)



చిద్విలాస లాస్య సు
రోచిష్ణత నింపి, సతము రోదమునను తే
జోచిత సృష్టి నొనర్చు మ
హాచితి స్త్రీతత్త్వమూర్తి కంజలి నిడుదున్. 1

ఆ॥ వె॥ వారి వారి కర్మబట్టి ప్రాణులలోన
మోదమును రగిల్చి, ముంచి తమిని,
భక్త జనములకు నుపాసకులకును, వై
రాగ్య మొసగుశక్తిఁ బ్రస్తుతింతు. 2

ఆ॥ వె॥ సుఖ మొసంగు దాని సూరాత్రి యందురు
సుఖ మొసంగు నదియ సుదతి కాన
అమృతరూప రాత్రియైనట్టి స్త్రీత్వంబు
నకు కరంబు లొగ్గి నుతు లొనర్తు. 3

తే॥ గీ॥ రాత్రియై సర్వజీవుల రతుల దేల్చి
తా నుషోదయ మగుచు నూతన బలంబు
ప్రాణులందున నింపెడు పరమ శక్తి
యైన స్త్రీత్వంబు నెమ్మది నభినుతింతు. 4

కం॥ ధరఁ బంచభూతముల కుం
బరతత్త్వంబగుచు మూలప్రకృతికి నణు సం
భరితంబౌ చైతన్య
స్థిరతం గల్గించు చితిని శ్రీత్వము నెంతున్. 5

వ॥ ఇవ్విధంబున మత్కావ్య స్వీకార మూర్తియైన శ్రీమూర్తిని ధ్యానించి,
శిష్యగణ పరివృతుండైన శ్రీయలసాని రామనాధశర్మ శిష్యులకు విని
చిన విశ్వభారతమున పురుకుత్స సార్వభామిని చరిత్ర యెట్టిదనిన.
6

—: పురుకుత్స సార్వభౌముడు :—

కం॥ భారతము నేలి నారలు
వీరులు పెక్కండ్రు శౌర్య విక్రమ మూర్తుల్
వారల మాంధాత యనెడు
భూరమణు దయోధ్యనేలె భూరియశుండై. 7

చ॥ అతడు వివాహ మాడెను వియచ్చర కన్యల మించినట్టి య
ద్భుతమగు, సోయగంబుగల పుత్తడి బొమ్మను సర్వసద్గుణాం
చిత శశిబిందు పుత్రిక నశేష విశుద్ధ వినూత్నరాగ సం
తత పతిపాద సేవ్య గుణత్ప్రర బిందుమతిన్ సుహృన్మతిన్, 8

తే॥ గీ॥ వారికిన్ బుట్టి రనురాగ ఫలము నాగ
సరవి పురుకుత్సు డంబరీష ముచికుందు
లనెడు పుత్రకు లతుల బలాఢ్యు లగుచు
జనములును రాజదంపతుల్ సంతసిలగ. 9

కం॥ పెరుగుచు విద్యల నేర్చిన
వరసుతు లందునను ధర్మవర్తనుడౌ యా
పురుకుత్సుని యువరాజుగ
ధరనభిషేకించె రాజుతద్దయు ప్రీతిన్ 10

కం॥ యువరాజా పురుకుత్సుడు
భువి గెలువగ జైత్రయాత్రఁ బోదలచియు తా
న విరళమగు సైన్యంబుల
నవిరామముగాగ జేర్చె నతి దృఢ దీక్షన్. 11

—: పురుకుత్సుని జైత్రయాత్ర :—

కం॥ జననీ జనకుల కడకుం
జని మ్రొక్కియు జైత్రయాత్ర జన నానతి నిం
గొని వారల దీవెన లే
తన రక్షా కవచములుగ దండు వెడలినన్. 12

కం॥ అతులిత శక్తిని గల్గిన
చతురంగ బలంబు లెల్ల జైయనగా,
నుతులిడ జనములు సురల
క్షతలిడ పురుకుత్సుడమిత సైన్యము తోడన్. 13

వ॥ దిగ్విజయము జేయుచు విజయ పరంపరల గొనుచు కత్తి కెదురులేక
సప్త ద్వీపంబులం జయించి మిత్రుల సన్నుతిం గొనుచు సామంతులవద్ద
కప్పములు గొనుచు చరించునెడ, 14

సీ॥ ఎదిరించి పురుకుత్సు గదన రంగంబున
బ్రతికిన వసుధాధి పతియుగాని;
యభయంబుగోరి దుఃఖా క్రాంతుడై యెద
వేదన బడెడు భూవిభుడు గాని;
హితుడుగా మారి యహితుల చేతంగాసి
పడినట్టి రాజ్యాధి పతియుగాని;
శరణమో మఱి వీర మరణమో గాక వే
ఱబఱవిధముతును భూధవుడు గాని;

తే॥ గీ॥ కానరారైరి వెదకినం గంటనాత్తి
వేసికొని, పురుకుత్సుని వీరగాథ
లెల్ల గ్రామీణులుం బాటలల్లి పాడ
జైత్ర యాత్రలజేసె భూజాని సుతుఁడు 15

—: నర్మదాదేవి దర్శనము :—

వ॥ పురుకుత్సు డారీతి జైత్రయాత్ర పూర్తి జేసికొని తిరిగి వచ్చుచో నీశాన్య భారతంబున నొక పర్వత ప్రాంతంబున విశ్రాంతి గొనునెడ నతఁడు. 16

శా॥ కాంచెన్ గాంచన కాంతి దేహలతికన్, కాశ్మీర బింబాధరన్
చంచద్వక్రిత చంచరీక చికురన్ జంద్రాస్య, జక్ర స్తనిన్
కిం చిన్మధ్య మరాళరాజ గమనన్ కృష్టార్థ శాతోదరిన్
మించుం బోడిని భ్రూలతా విలసితన్ మీనాక్షియౌ నర్మదన్. 17

ఆ॥ వె॥ మింటి మంటి గలుపు మెఱపుతీవె విధాన
తళ్కరించి క్షణము ధరణి విభుని
మానసంబు దోచి మాయమై నర్మద
సనియె వానిచెంత మనసు విడిచి; 18

ఆ॥ వె॥ అతివపైన మరులు ననుదినంబును వృద్ధి
చెందు చుండ రాజు కుందుచుండె
వలపు రాజమౌళిపై నిల్పి నర్మద
విరహ బాధచేత వెతల గుడిచె, 19

—: పురుకుత్సుని విజయసభ :—

వ॥ అయినంబురు కుత్సుండు ధీరోధాత్తుండు కాన వెదరిన హృదయంబును పదిల పఱచుకొని విజయుండై నిజనగరంబునకుం జనిన పుత్రుని వీర గాథను, విజయ పరంపరల నెప్పటికప్పు డెఱుంగుచున్న వారవక్షుఁడైన

మాంధాత తద్విజయోత్సాహ పర్వదినంబును పురస్కరించుకొని నగర మంతయు నలంకరింపజేసి మంగళ తూర్యరావంబులతో కుమారు నెదు ర్కొని శత్రుశిలీముఖ క్షతంబులబాధ తన యమృత స్పర్శచే తొలగు నట్లు గాఢ పరిష్వంగమున పుత్రుని కాయంబుఁ దడవి యానందభా ష్పంబుల రాల్చె పురుకుత్సుఁడును తల్లి కడకుంజని నమస్కరించిన నామెయు చిరకాల పుత్ర వియోగంబు వాయనతని శిరంబు మూర్కొని వెన్నునిమిరి యానంద బాష్పాభిషేకితుం జేసె, మఱుదినంబు నిండోల గాన. 20

సీ॥ విజయులై వచ్చిన, వీరయోధుల వారి
నాయక తతుల భూనాయకుండు;
పేరు పేరున సభావేదికపైకి బి
ల్పించియు బహుమతుల్ బిరుదు లొసగి;
గాయమొందిన సైనిక నికాయమునకు, వై
ద్యమున కమేయ మౌధన మొసంగి;
యని మరణించిన యట్టి వీరకుటుంబ
ములకును తర తరములకు తరగ

తే గీ॥ నట్టి ధనరాసులిప్పించి హర్ష వార్ధి
నోలలాడఁగ ప్రజ విజయోత్సవంబు
నిర్వహించెడు వేళ నానిండు సభకు
విప్రుడొక్కఁడు వచ్చి దీవించి పలికె. 21

—: నాగాధీశుని కభయ మొసగుట :—

కం॥ భయమున గలగెడు జనుల క
భయము నొసగి, హృదులఁ జెంతబాపెడు ప్రభుల
క్షయమొసిరి సంపదల న
నయమును వెలుగుందు రనుటను నరపతి వినవే. 22

కం॥ ధరణీశ్వర మాంధాతా
శరణంబును గోరి మీదు చరణాబ్జములం
దొరగిన మమ్ముం గావుమ
కరుణన్; శుభముల్ విభూతి కల్గు యశంబుల్. 23

కం॥ అని దీనాననుఁ డగుచున్
వినయమ్మున దలసువంచి వేడెడు విప్రుం
గని, మానస మదిసీరై
కనికరమున కరఁగి పొఱగా సభవినగా. 24

వ॥ మంత్రి వర్యుండు లేచి. 25

కం॥ భూమీశ డభయ మిడె మీ
భూములు మాకెల్ల విశదపరుపగ వలయున్
బామీసుర వర మీకున్
సేమము సేకూరి సుఖము సిద్ధించుతగున్. 26

మ॥ అన భూమీసురుడంత రంగమున బ్రహ్మానందముం బొంది యే
ననఘా! నాగకులాధి నాధుడును నాగా వాసముంజొచ్చి మా
ధన మానంబుల బ్రాణశీలముల గంధర్వుల్ సదా దోచి జా
తిని నాశంబొనరించ దుర్బలతచే దీనాతి దీనంబుగా, 27

తే॥ గీ॥ కుమిలి కృశియించి, చివరకు కొలచి నార
మాది విష్ణువు నతడు ప్రత్యక్ష మగుచు
పుట్టియున్నాడు, మాంధాత పుత్రకుఁడు మ
దంశమందునఁ బురకుత్సు డనెడు వాడు. 28

చం॥ అతఁడొకండ మిమ్ము విపదంబుధి నుండియు గావగల్గు మాం
ధాతను వేడుకొండతఁడు దప్పక నాపురు కుత్సునంపి మా

యాతన దీర్చునో యురగులార యటంచును జెప్పిపంపె మా
జాతినిగాచి గాంచుడు యశంబు ముదంబు జగద్ధితంబుగన్. 29

వ॥ నావుడు మాంధాత ప్రమోదాబ్ధి మునిగి తేలినవాడై మోమున మంద
హాస మరీచులు వెల్లివిరయ కుమారు మొగంబున చూడ్కుల నిగుడింప
నతడు సవినయంబుగ తండ్రికి నమస్కరించి నాగాధిపుఁగని. 30

కం॥ ఆర్యా! వచ్చెద నని ని
ర్వీర్యుల నొనరించి రిపుల పీచమడచి మీ
కార్యము నెరవేర్చెద ధీ
వర్యులు మీయురగులకు శుభంబగు నికపై. 31

—: గంధర్వుల గర్వాపహరణము :—

తే॥ గీ॥ అంచు నాగరాజున కభయం బొసంగి
అతిధిగా కొన్నిదినములు నాదరించి
శుభముహూర్తమున పురుకుత్సు డురగపతి
పిలుఁద నాగలోకము జేరె! వీరవరుఁడు. 32

కం॥ బలవంతులు గంధర్వులు
బలహీనులు నాగజాతిపై బడి వారిన్
బలు విధముల హింసించుచు
నలయించెడు రీతిగాంచి యతికుపితుండై. 33

కం॥ భూరి రిపు దాహ కార్ముక
నారీ టంకృతులొనర్ప నాలుగు దిశలున్
భేరీ పటాహ కృత భయ
దారావము లుప్పతిల్లె నతిభీకరమై. 34

వ॥ తచ్ఛబ్దంబును విన్న గంధర్వులు తమ తమ నెలవులనుండి వెలుపలికి వచ్చి చేతికందిన యాయుధంబులఁ గొని పురుకుత్సు దాకిన నతండును వెఱగందక తానొక్కఁడ వారికందర కన్ని రూపంబులుగా దోఁచుచు వాఁడి యలుగుల వారి మేనులం జీల్చుచు దన్మాంస రుధిరధారల భూతప్రేత పిశాచములకు విందులిడిన వారు భయభ్రాంతులై పలాయితులైరి. మొదట సారిగనే విజయుండైన మాంధాత పుత్రకునికి నాగులు జేజేలు పలుకుచు తగిన విడిది నేర్పాటు జేసిరి. తత్సమయంబున నాగాధిపుఁడు తన తోబుట్టువైన నర్మదం బిలిచి రాకుమారున కతిథి సత్కార్యముల సేయ వియోగించిన. 35

తే॥ గీ॥ అంత పురుకుత్స భూపతి కాడబోయి
నట్టి తీర్థమే యెదురయినట్టు దోచె;
స్వప్న సుందరి యెదుట సాక్షాత్కరించి
నట్లు హృదయ ముప్పొంగి హర్షాబ్ధిఁ దేలె; 36

కం॥ వందనము జేసి డెందము
నందున నానంద సుధల నానుచు రాకేం
దిందిర సఖ నర్మద రా
ణ్ణందనుగనె వలపు తీఁగ ననలేయ హృదిన్. 37

—: నర్మద వృత్తాంతము :—

ఆ॥ వె॥ నాగవిభుని చెల్లి నర్మద గూర్చి భూ
జాని సుతునకు పరిచయము జేయ
సాగె; వారి వలపు తీగె రాగమరంద
మధురిమంబు నింప మనసులందు. 38

వ॥ అనఘా మాతండ్రియైన నాగరాజు. 39

ఉ॥ వీరుడు నాగవిభుడు బిట్టు చలించక జీవితాంత మాం
గీరస జాతితో సమరఖేల నెదిర్చియు బోరిభిన్నుడై
వారి మదంబడంచు బలవంతుని పుత్రునొసంగ చంద్రునిం
గోరి తపంబు జేసె కడుఘోరముగా బహుకాల మంతటన్. 40

కం॥ రాత్రి కరుండరు దెంచియు
శాత్రవులంగెల్వగల్గు సౌందర్యవతిన్
పుత్రిక నర్మదనిచ్చి ప
విత్రంబగు నీకులంబు వినుమో యనఘా 41

ఆ॥ వె॥ పుట్టినిల్లు మఱియు మెట్టినయిల్లు చ
రిత్ర నిలుచుబో పవిత్రమగుచు
తరుణి వలచి వచ్చు ధాత్రీశచేత గం
ధర్వ జాతికిని మదంబడంగు, 42

కం॥ అన నాటినుండి యీమెను
కనుపాపల రెప్పలట్లు కాచుచు సమయం
బునకై వేచితి మనగా
విని నాగాధీశనకును వీడ్కొలిడియున్. 43

—: విజయ పరంపర :—

వ॥ మఱుదినంబు వీరోచిత వస్త్రాలంకరణంబులతో శస్త్రాస్త్రములతో సం
గ్రామసిద్ధుడై నర్మద వీర తిలకంబు దిద్ద, ద్విగుణీ కృతోత్సాహుడై
నగర మధ్యంబున కుంజని చేసిన దనుష్టంకార ధ్వని దశదిశలుం బిక్క
టిల్ల గంధర్వులు తమ తమ నివాసంబులనుండి వెలికి వచ్చిన, నిన్నటి
పరాభవంబు విని గంధర్వ లోకమునుండి మఱికొందరే తేర వారింగని
పురుకుత్సుడు 44

కం॥ మగటి మిగిలిన మీరలు
నగరంబును విడిచి నిర్జనము సువిశాలం
బగు చోట సంగరంబున
బగతీరగ పోర రండు పౌరుషమున్నన్, 45

కం॥ నావుడు గంధర్వులు రణ
కోవిదులు మహోగ్రమొంది గుంపుగ నొకచో
భూవిభుని దాక నొకతై
తీవర భావమున నేగుదెంచిరి పెలుచన్. 46

కం॥ పురుకుత్సు డొకఁడు రిపులా
పరికింపగ వేన వేలు బహుమాయాడం
బర పరిపూర్ణులు వారిం
ధరణీశుడు తాకె శౌర్య ధైర్యాన్వితుఁడై; 47

సీ॥ బాణముల్ రిపులపై బరపెడు వగ రెండు
కరములు నాలుగు కరము లిట్లు;
చెవి నంటునారి విచిత్ర కంపనము సు
దర్శ నాయుధము విధంబు దోప;
పురుకుత్సుడట విష్ణువును బోలి గంధర్వ
విభుని సేనల కకావిక లొనర్ప;
వివరంబునందు నేప్రక్క జూచిన తానె
యగుచు గంధర్వుల హత మొనర్ప;

తే॥ గీ॥ ప్రాణముల నఱచేతులఁ బట్టుకొని మ
ద ముడుగంగ వెన్నిచ్చి గంధర్వ సేన
పఱచె వెఱచియు చీకాకు పడుచు దిక్కు
దిక్కులకు బొబ్బలిడుచును దీనముగను. 48

—: నర్మద పురుకుత్సుల వివాహము :—

వ॥ ఇవ్విధంబున గంధర్వుల నాగలోకమునుండి తరిమివైచి శత్రునాశ మొన రించిన పురుకుత్సుని మనసెఱింగి నాగరాజు మాంధాతకు వియ్యంకుడై రా వినతిఁ బంపి నర్మద పురుకుత్సుల వివాహంబు కడువైభవంబుగ జేసె. 49

ఉ॥ వైరిచయంబు గూల్చియు నవారిత శక్తిని, సార్వభౌముఁడై
కూరిమి నేలె ధాత్రిఁ బురుకుత్సుడు ధర్మగ తానురక్తుఁడై
యారితి దీర్చి దీనజనులందఱకున్ పురుషార్థ సిద్ధుఁడై
కారణ జన్ముడై కొలువ కామిని నర్మద యేడు దీవులన్. 50

వ॥ తదుపరి పురుకుత్స సార్వభౌముడు అశ్వమేధాదిక్రతువు లొనర్చి ప్రజాను రంజకముగా తొమ్మిదికోట్ల ముప్పది యారులక్షల పదిహేడువేల వందల సంవత్సరముల క్రితము భరత ఖండంబును పాలించె, నావుడు జయకృష్ణ. 51

కం॥ ఈ పౌరాణిక గాథలు
పాపౌఘము లెల్ల నడచి పరమ పథంబున్
జూపునని పెద్దల నియెద
రాపై కథ మాకు దెల్పుడయ్య మహాత్మా; 52

కం॥ అనిన పురూరవు గాథను
ఘనుడౌ శ్రీరామనాథ కవి తల్లజుడున్
వినిపించిన దానిని నే
వినిపించగ బూనుకొంటి వివరము కాగన్, 53

—: పురూరవ చక్రవర్తి :—

వ॥ అది ఋషివాటి మౌనివరుడైన బుధుండు వసించు వీడు సం
విదిత ప్రశిష్య శిష్యగణ విస్తృత సద్గుణ సర్వశాస్త్ర కో

విదులకు పాఠశాల, యలివేణి సరస్వతి కంఠముక్త సు
స్వదిత సుధా రసార్ణవ ప్రశాంత తపోవన వేదశాలయౌ. 54

తే॥ గీ॥ ఘృతము యజ్ఞంబులన్ ప్రేల్చు కతన బుట్టి
నట్టి సౌగంధ లహరి శీతా నిలముల
మిళితమై సర్వ హృదయ కందళితమైన
హాయి నొసగు ననిర్వాచ్య నీయ మగుచు. 55

కం॥ ఓంకారము జన చిత్తా
హం కారమడంచి గిరి గుహావళుల నిరా
టంకముగను ధ్వనియించుచు
సంకటముల బాపు సర్వజన హర్షంబై. 56

వ॥ అట్టి ఋషి వాటిక కొకదినంబు. 57

సీ॥ గాలికిం జెలరేగి కదలాడు ముంగురుల్
హత్తగా వింత సోయగము, లష్ట
మీచంద్రు జిలుగుల మేలమాడగ జాలు
ఫాలంబు మోహన ప్రభల గురియ;
కాటుక కనుల సింగారంబునకు బొమల్
కారయై వలుక చొక్కారములను;
కోటేరునకు సిగ్గు పాటు గల్గించెడు
ముక్కు సంపంగి నువ్వు బువ్వు నవ్వ;

తే॥ గీ॥ చివురు టాకుల చెక్కిళ్ళ జిలుగు, వాని
మధ్య నొక్కులు సరసుల మదుల కుదుప
తరిగి పోనట్టి తేనెల ధార లురలు
వంపు దళుకొత్తు కెమ్మోవి సొంపునింప. 58

సీ॥ మల్లె మొగ్గల రీవి మఱపించు దంతముల్,
గడ్డమునింపు చౌక్కారములును;
శ్రీకారముల సొంపు జిదుము కర్ణంబులు
శంఖంబునుం గేలి సలుపు మెడయు;
జారు భుజంబుల సౌరు తామర తూండ్ల
గేరు కరంబుల తీరు, పసిఁడి
కల శాల తలదన్ను గల బాహు మూలలు
సతనాభి వళుల విన్నాణ గరిమ;

తే॥ గీ॥ గగన మధ్యంబు జఘన సోయగపు సిరులు
నూరు యుగళంబు పాదపం కేరుహముల
సౌరు పొడవైన పెన్జడ తీరు తెన్ను
లలర నటజేరె లావణ్య కలిత యోర్తు. 59

తే గీ॥ ఆమె వైవస్వత మనువు కనుఁగు పుత్రి
బాల శశి మౌళి దత్తవరాల కూన
'యిల' యనెడు పేరబరగు రాకేందు వదన,
గాంచి బుధునకు వల పిగురించ సాగె. 60

—: బుధుని వృత్తాంతము :—

వ॥ ధీశాలియైన బుధుని వృత్తాంత మెట్టిదనిన. 61

చ॥ అతనికి తండ్రి చంద్రుఁడు మహాద్భుత సుందరమూర్తి తల్లియా
వితత మనోజ్ఞ రూపిణియు విప్లవ కారిణి తార వృద్ధుడౌ
పతిని బృహస్పతిన్ విడచి బాల శశాంకుని కూడి కన్న దా
వితరణ శీలుఁడౌ బుధుని ప్రేమకు నిర్వచనంబు దెల్పుచున్. 62

తే॥ గీ॥ తనయుఁ జంద్రున కిచ్చి యాతార, సురల
పలుకు లాలించి పతి బృహస్పతినిఁ జేరె

బుధుఁడనెడు పేరు జంద్రుడా బుడుత కిడియు
సర్వ విద్యల మేధలో జతురుఁ జేసె, 63

వ॥ అవ్విధంబునం బుట్టి పెరిగిన బుధుండు సుగుణ శీలియు, సుందర రూపు
డునై విలసిల్లునెడ దనంతదా ఋషివాటికం జొచ్చిన యిలపై, 64

కం॥ వలపుల తలపులు కడు
సెలగ బుధుంధుడిల కరంబు సేకొని కనియెన్
దులలేని సోయగంబుల
గలుగు పురూరవు జయంత కాంతుల సమునిన్. 65

వ॥ నావుడు విజయుండు నన్ను జూచి బుధ నివాసంబుం జేరి నపూబోణి
యెవర్తుక? ఆమె యెంటి నటకేతెంచు గతంబేమి? అనవుడు మద్గురుం
డు వినిచిన యిలా వృత్తాంతంబును నేవారి కిట్లని వినిపింప దొడంగితి.
66

—: ఇలా వృత్తాంతము :—

కం॥ ఇన సూనుడు వైవ స్వత
మను వునుగుల దీప్తుఁడగు కుమారుని కొఱకై
ముని పతి నొకరిని కడు భ
క్తిని హెూతగ జేసి కొనియు తీవ్రత సెలగన్. 67

తే॥ గీ॥ యజ్ఞముం జేయు నాసమయమున నతని
సుదతి హెూతను పార్థించె సుత నొసంగి
పలుక బడె వషట్కార మాపగిది గలిగె
మనువునకు రూపవతియౌ కుమార్తె యోర్తు; 68

వ॥ అమెకు జాతక కర్మల నిర్వర్తించి యిల యని నామకరణ మిడిపెంచు
చుండిరైనను. 69

వ॥ అతడతి బాధజెంది హృదయాన వశిష్ఠ మునీంద్రు జేరి యో
యతివర పుత్రుగోర సుత న్యాయమె యీయఁగ నంచు బల్కు భూ
పతిఁగని మౌని హెూతను భవత్స్తుతి కోరె నొసంగా సుతన్
వెతలను వీడుమా శివుని వేడిన నీకు శుభంబు గల్గెడున్. 70

కం॥ పదటము వలదని మౌనియు
సదయుండగు పార్వతీశ శంభు, బశుపతిన్
హృది పదిలంబుగ, కామ
ప్రదమౌ మంత్రములతోడ భక్తినుతింపన్. 71

తే॥ గీ॥ వచ్చి భావంబున మునిని మెచ్చుకొనుచు
నిలయు పురుషుడై వంశంబు నిలుపు గాత;
వసుధ సుద్యుమ్నుఁడను పేర వరలు గాత;
మనుచు మనసార దీవించి చనియె శివుఁడు. 72

తే॥ గీ॥ ఇలయు సుద్యుమ్నుడై గ్రహియించి రాకు
మార్తె నోర్తుక గనియె కుమార వరుల
నుత్కళుం గయు విమలుల నూర్జితముగ
విస్తరిలెను వైవస్వత విభుని కులము. 73

వ॥ ధర్మ దేవత కొమ్మగాచుచు నీతి నియమ శీలుండై సుద్యుమ్నుండు రాజ్యం బేలుచుండి కాలబోదితుండై వేట తమకంబున నడవికి చని ద్విగుణీ కృతోత్సాహియై వేటలాడుచు నొకట మనోహరంబైన హరిణిం గని దానిం బ్రాణంబులతో బట్టనెంచి వాయు వేగంబున బోవు దాని పిఱుందన జని యొక వనంబు జొచ్చె. 74

తే॥ గీ॥ గౌరి విహరించు నదియ కుమార వనము
పురుషు లావనిం జొచ్చినం దరుణు లగుదు
రనెడుం పార్వతి శాపాన మనుజ విభుడు
తిరిగి యిల రూపముంగొని తిరుగ సాగె. 75

వ॥ అయ్యిలనే బుధుండు పత్నిగా గొనియె తారుణ్య లావణ్య వతియై వెలు
గొందు నయ్యిలకు, జయంత వసంత కంతు సముండైన బుధునకు
వారల మించిన సోయగంబులు బల పరాక్రమములు గల పురూరవుఁడు
జన్మించె. 76

ఆ॥ వె॥ పెరిగి పెద్ద యగుచు విద్యల నేర్చి పు
రూరవుండు ధర్మ చారి యగుచు
చదివె రాజ ధర్మ శాస్త్రంబులను వాయు
దేవు కడను శ్రద్ధ తేజరిల్ల. 77

—: పురూరవుని వివాహము :—

వ॥ తద్విధి నవయౌవనుడైన యప్పురూరవుండు. 78

ఉ॥ బాల్యమునుండి శౌర్య పదవర్తనయైన గుణైక సాంద్ర సౌ
శీల్యము చెల్వమున్ మిగుల వేదము కల్గిన ధీరురాలు కౌ
సల్యను పెండ్లి యాడి సుఖసాగర మీదుచు రాజ్య మోహ దౌ
ర్బల్యము పల్లవింప రిపురాజ్య రమాహరుడై ప్రచండుడై. 79

తే॥ గీ॥ సైన్యముల జేర్చి సాగించి జైత్ర యాత్ర
పగర నోడించియున్ సార్వభౌముఁ డాయె;
రాజ్ఞి కౌసల్య రాజ్య చక్రంబు ద్రిప్ప
భోగలాలసుఁ డాయె నాభూమిధవుఁడు 80

కం॥ జనమే జయుఁడను పుత్రుని
గనియెం గౌసల్య, రాజు కడుముద మొందెన్,
దిన దినము గ్రొత్త గ్రొత్తగ
కనిపించెను రాణి సోయగము వికసనమై. 81

తే॥ గీ॥ రాజ్య పాలనా మగ్న భారంబు బూని
శాంతి ధర్మంబు నీతి రక్షణములందు.

మునిగి యున్న కౌసల్యచే మనుజ పతికి
కామ సంతృప్తి సుంతయుం గలుగదాయె. 82

వ॥ మహాతేజ శ్శాలినియు పరాక్రమ శీలియు రాజ్య భార నిర్వహణా ధురం ధరయైన కౌసల్య తేజంబు దేరి పార జూడరానిదై తత్సౌందర్యంబు నిరంతర మనుభవింప వీలుగామిని పురూరవుండు రాజ్యభారంబు నా రమణి కప్పగించి నిరంతర కామదాహక చిత్తవృత్తుఁడై నిర్వ్యాపారుఁడై 83

తే॥ గీ॥ కలగి మదమెచ్చి దుష్కార్యములను జేయ
సాగె; నొకనాడు భూసుర సంపదాళి
నపహరింప సనత్కుమారాది భూమి
సురులు వచ్చిరి భూపతిం జూచుకొఱకు. 84

ఉ॥ అంత పురూరవుండు వసుధామరు లంగన నొల్లకుండ సౌ
ధాంతర వాసియై మృదులమైన సుమాంచిత శయ్యపైన నే
కాంతము నందు మన్మథ వికార మనస్థితి దొర్లుచుంచ "నీ
కెంతటి కండకావర మిసీ చరియింపుమ పిచ్చివాడవై. 85

వ॥ అని వారలు శపించిన నావిషయంబు దెలిసి కౌసల్య మనంబునం జింతించి బ్రాహ్మణుల కెదురేగి వారిం దోడ్కొని వచ్చి యర్ఘ్యపూజాది విధుల సంతృప్తి పఱచి హరింపబడిన భూసురల సంపదల వారి వారి కర్పించి శాపావధిం బ్రసాదింపుడని వేడ. 86

తే॥ గీ॥ సవితృ శాపంబుచే వియచ్చర లలామ
యూర్వశి ధరణి చరియించు చుండు దాని
గనిన యున్మత్తతం బాయు మనుజ విభున
కనుచు వలికి మహామును లరగినారు. 87

—: ఊర్వశీ జన్మ వృత్తాంతము :—

కం॥ నర నారాయణులు మును బ
దరి కావనమందు ఘోరతప మొనరింపన్
సురపతి దానిఁ జెఱుప న
ప్సరసల బంపించె; వారు సంరంభమునన్. 88

కం॥ కిల కిల నవ్వుచు గేరుచు
గల కంఠంబులను; నృత్య గానంబులతో
నిలపై తటిల్లతల వలె
కులుకుచు నొయ్యార మొప్ప గ్రుమ్మరుచు వెసన్, 89

ఉ॥ తీయగ నవ్వుచున్ విరుల తీవెల చందము సంచరించుచున్
హాయిగ నాడుకొంచు బరిహాసము లాడుచునుం బరస్పరం
బాయత నేత్రము క్త కుసుమాస్త్ర చయంబుల గుప్పుచుండ నా
రాయణు డప్సరాళిని విరాకున సహ్యము జింద జూచుచున్. 90

కం॥ తీరైన నఖాగ్రముతో
నూరువునుం గీర యప్పు డుద్భవ మొందెన్
సారస నేత్ర యొకర్తుక
సౌరునకున్ వంక దిద్ద జాలెడు నతియున్. 91

తె గీ॥ ఊరువున నుండి జనియించి యూర్వశియను
పేరు వడసిన యాయింతి సౌరుగన్న
నిపుప కచ్చడముల్ తెగు మునులకైన
సతులు పురుషుల యెదల గ్రైజార్లు కారె! 92

వ॥ ఆరీతి నారాయణూర్భవయైన నబ్బిం బాధరి యూర్వశి సూర్యుని శాప
వశంబున నొక డడవిలో పురూవుం గాంచె; 93

—: ఊర్వశీ పురూరవుల సంగమము :—

చం॥ తిరుగుచు పిచ్చి వాని గతి దిక్కులఁ బట్టి పురూరవుండు న
చ్చరలను గేలి సేయగల సౌరును తీరు వెలార్చుచుండు పూ
శరు సతిమించు నూర్వశిని క్ష్మాపతి గాంచగ పిచ్చి వోవ సుం
దరిపయి ఘాటమౌ వలపు తార్కొన వెంగట జేరి మెచ్చుచున్. 94

శా. రావే నెచ్చెలి నిండు కౌగిలిని జేరం బాము లీవేరనా
రావే నీసరి జోడు లేరవనిపై రాకేందు బింబాస్య నా
భావం బందున నిల్చి పోయితివి శోభామూర్తివై యూర్వశీ
యీవే నీయధరామృతంబు విరహం బీడేరగా ప్రేయసీ, 95

చం॥ అని పలు రీతులం బలికి నంతట నూర్వశితేనిజావి యా
తని చెలువంపుటా కృతి యెదందమి నింపగ నూర్యు శాప సం
జనితము గాఢవాంఛ బెలుచన్ జెలరేపగ తాప మోర్వ లే
మిని, దలవాల్చి చెప్పె మిఱుమిట్లు వెలార్పగ దేహ కాంతులున్. 97

తే॥ గీ॥ రాజ నాపైని నీకనురాగమున్న
బ్రోవ వలెను నాయురణకములను నన్ను;
కంట బడ నగ్నముగ నీవు కాన రాక
పోదునన నొప్పుకొనియెను నా భూవిభుండు. 97

వ॥ సమయంబుల విషయంబుగా నతి జాగ్రత్త వహించి పురూరవుండూర్వశీ కరంబు గహించి బలురకంబులం బలు తావులం తృష్ణతీర రతిక్రీడల సలుపుచు రాజ్యంబును రాణిని మఱచి సుఖ డోలలం దేలియాడుచుండు నెడ సురరాజ ప్రేరితుండై యొక యక్షుండా మిథునం బేకశయ్యాగతులై యుండునెడ నూర్వశి యురణకంబుల దొంగలి పోసాగె. తద్భావ వియోగంబు కలుగునని వెఱచి పురూరవుండు మఱొక సమయంబు మఱచి విల్లమ్ము లందుకొని. 98

కం॥ తులువా! నిలుమాఁ యురణక
ముల దొంగిలి బీరు వట్లు పోనుచితంబే
నిలుమంచు మేన వస్త్రం
బులు లేకనె యస్త్ర, శస్త్రముల పిన్ దవులన్, 99

తే॥ గీ॥ నగ్న రూపుడై చనెడు భూనాథుఁ జూచి
సమయమెంచి యూర్వశియు నాసమయమందె
మాయ మాయె పురూరవ క్ష్మావిభుండు
మగుడి విరహాగ్ని గుమిలై నున్మత్తు డగుచు. 100

వ॥ దుర్భర విరహ వేదన నలమటించుచు ప్రియకై దశ దిశలను వెదకుచు నొక్కనాడు కురుక్షేత్రంబున నూర్వశిం బొడగాంచి తనతో రావలసి నదిగా బ్రతిమ లాడగా నామె గంధర్వుల బూచలం దృప్తిపఱచి తన్ను బొందుమని చెప్పి మాయమాయె. నంతట రాజు. 101

తె॥ గీ॥ యజ్ఞ యాగంబులం జేసి యవని సురల
దేవ గంధర్వ జాతులం దృప్తి పఱచెఁ
హర్షమంది యగ్ని స్థాలినపు డొసంగి
నారు వారలు రాజౌ పురూరవునకు. 102

తే॥ గీ॥ గడువగా కొంత కాలమా కరణి, భూమి
కాంతుడామె నగ్నిస్థాలిగా నెఱింగి
విడిచి యామెను ఘోరమౌ విరహబాధ
నోర్వ జాలక కుందుచు నుండెనంత. 103

తే॥ గీ॥ అంతరించెను కృతయుగ మరుగుదెంచె
నంత త్రేతాయుగంబు భూకాంతు డడవి
జమ్మి చెట్టున బుట్టి విశాలమైన
రావి చెట్టునుగని యనురాగ మొప్ప; 104

తే॥ గీ॥ కాండమును గొని రెండు జింకలను జేసి
తనను నూర్వశిగా వాని దలచి మఱియు
నునిచి కాష్ఠంబు తన్మధ్యమున సుతుండ
టంచు నెంచి మంత్రంబు పఠించసాగె; 105

తే॥ గీ॥ మంత్ర సిద్ధిచే నతులిత మహిత శక్తి
జాత వేదు డనెడు నగ్ని సంభవించి
పరగె త్రేతాగ్ను లగుచు బ్రపంచ మందు
బడసె నతడూర్వశిం దపఃఫలము కాగ, 106

వ॥ అవ్విధి బహు ప్రయాసల బడి పడిసిన యూర్వశితో పురూరవుం డతుల సుఖ సౌఖ్య దోలలం దేలి యాడుచు గ్రమంబుగా శ్రుతాయువు, సత్యాయువు, శయుడు., జయుడు, విజయుడు, ఆయువు. ధీమంతుడు, అమావసువు, దృఢాయువు, వసాయువు, శతాయువు, అను పుత్రులం బడసి కాల చోదితుడై యొకనాడు. 107

శా॥ పుణ్యుల్ మౌని వరుల్ తపోనిధులు సమ్మోదంబుతో నైమిశా
రణ్యంబందున సత్ర యాగమును నిర్వర్తించ నావేళలో
గణ్యుల్ పల్వురుఃరా పురూరవుడు యజ్ఞ ప్రాంగణం బెల్ల ప్రా
వీణ్యం బొప్పెడు స్వర్ణ వజ్రమయమై వెల్గొందుటన్ జూచియున్. 108

కం॥ ప్రారబ్ధ సంచితంబగు
ఘోరాఘము లెవరికైన గుడుపు నిడుమలన్
తీర మెఱింగిన గుణసం
చారులకును బుద్ధి జెడుట సాజం బపుడున్. 109

ఆ॥ వె॥ పూర్వ జన్మ కర్మముల బట్టి మనుజుని
బుద్ధి నతము సాగిపోవు చుండు
తరము కాదు దాని బాటగా హరి హర
బ్రహ్మలకును జీవరాసులకును, 110

వ॥ అత్తెఱంగున కాంచన మణిమయ ఖచితమైన యాఋషి వాటిని గని
దానిం గొల్లగొట్ట పురూరవుండు యోచించు తరి, 111

తే॥ గీ॥ నతని భావ మెఱింగిన యతులు వజ్ర
ములను రువ్వి వధించి రాపుడమి పతిని
నిందలేనిదె పోవునే బొందె పూర్వ
జన్మ కృత పాపముందాట జనునె పుడమి. 112

—: సగర చక్రవర్తి :—

కం॥ వినియు పురూరవు గాథను
మనమున సంతోష మొంది మాకున్ సగరుం
డను చక్రవర్తి చరితము
వినిపింపు డటంచు గోరు విద్యార్థులకున్. 113

వ॥ శ్రీయలసాని రామనాథశర్మ సగర చక్రవర్తి సంక్షిప్త గాథను విని
పించు తెఱం గెట్టిదనిన. 114

కం॥ అకలంకమూర్తి సద్గుణ
నికరుండును శత్రురాజ్య నిర్జిత బలుడున్
సకల కళా విభవుండున్
వృకుడను రాజేలుచుండె పృథ్వీతలమున్. 115

కం॥ ఆతని కుమారుడు బాహువు
పితరుని తర్వాతనేలె పృథ్విని దివిజుల్
నుతులిడ ప్రజలు నయోధ్యా
పతికిం జేజేలు సతము బల్కుచు నుండన్, 1.6

ఉ॥ చక్కని వాడు బాహువతి చక్కని కన్యల బెండ్లియాడి వే
జిక్కిన రాజ్య సంపదలు జిందర వందరగాగ భోగియై.

తక్కి ప్రజాహితంబులగు ధర్మములన్, రమణీ విలోలుడై
సౌక్కుచునుండె దా, బ్రజలు శోకముతో గుమలంగ లేమిచే. 117

ఉ॥ హైహయ వంశజుల్ వృక మహావిభు చేత బరాజితుల్ నతుల్
ద్రోహులు నందరొక్కటిగ దోరపు సైన్యముతోడ వచ్చి ఘో
రా హవమందునం విజయమందిన, గాళ్ళకు బుద్ధి సెప్పియా
బాహువరణ్య వీధి బడె భార్యలతో దలద్రావాలు బొప్పునన్. 118

వ॥ సర్వ సౌఖ్యముల దేలుచు రాజభోగము లనుభవించిన బాహువు వనవాస
క్లేశంబున దిన దినము కృశించి పరలోక గతుండాయె నంత. 119

కం॥ సహగమన కాంక్ష నాతని
సహచారిణి చితిని జేర, శాంత పరవి నీ
రుహనేత్రను వారించియు
దుహితంబలె నౌర్వుడామె దోడ్కొని చనియున్. 120

కం॥ తన యాశ్రమంబు జేర్చియు
వనజాక్షీ! నీదుగర్భ వంశాకురమున్
మననీ! నీపతి రూపం
బును హరియింపంగ దోసము గలుగునమ్మా. 121

కం నీ కడుపు నందు పెరిగెడు
నా కుమరుండేలు జగము లన్నింటిని, చీ
కాకేల వినుమ తల్లీ
యాకీర్ణ చరిత్ర కాతడధి నాధుండౌ; 122

వ॥ అని యూరార్చి యామెతో పాటు నామె సపత్నులకు కూడ యాశ్రమం
బున నీడకల్పించి యాదరించె కాని సపత్నులందరు పట్టపు రాణి యెడ
నసూయం జెంది. 123

మ॥ తమ గర్భంబులు పండలే దనెడు వంతంగుంది డెందంబులన్
ధమలో నోర్తుక తల్లియై గనియు సంతానంబురా ణాత్మగా
రమణం జెందు నటం చసూయ కలుగన్ రాణుల్ విషంబిచ్చి రా
యమ గర్భంబు గలంగ నిష్కరుణ నీర్ష్యా ద్వేష భావాలతో. 124

తే॥ గీ॥ గరళ మిచ్చినం గర్భంబు కలగ లేదు
నెలలు నిండిన తర్వాత నెలత గనియె
బిడ్డ నొక్కని; గరళమున్ విరిచె యతడు
సగరుడను పేర బరగెతా సార్థకముగ. 125

వ. అట్లు పెరిగి పెద్ద వాడైన సగరుండు వశిష్ఠ మహర్షి వలన తన తండ్రి
వృత్తాంత మఱసి హైహయ వంశజుల నాగడంబుఁ దెలిసి సర్వ విద్యా
పారంగతుడై సైన్యంబులం జేర్చుకొని. 126

తే॥ గీ॥ తండ్రి నోడించి కానకుం దరిమినట్టి
హైహయ స్త్రీల సౌభాగ్య మపహరించి
జనకు నాత్మకు సంతృప్తి శాంతి గూర్చె
పుడమి వొగడంగ తగినట్టి కొడు కటంచు. 127

వ. అంతటితో నాగక, 128

ఉ॥ రాజ్యము వీరభోజ్యమని రాత్రి బవళ్ళును కత్తి దించకన్
రాజ్యము విస్తరిల్ల, పరరాజుల కుత్తుక లెల్లడుల్ల, సా
మ్రాజ్యము నేర్పరించెను పరాక్రమ విక్రమ శీలురా రిపుల్
పూజ్యత గొల్వగా, సగర భూధవుఁ డంతట సార్వభౌముడై 129

చం॥ సగరుని ధైర్య శౌర్యములు సాహసమ్మున్ విని ముద్దుకూత కుం
దగిన వరుం డటంచును విదర్భ నరేంద్రుడు డొసంగె పుత్రికన్;
మగువలలోన జక్కనగు మానిని కేశిని జూచి ముగ్ధుడై
తగ గరముం గ్రహించె సిరి తల్పుల దట్టును వేళ వచ్చినన్. 130

కం॥ వినతా కశ్యపులకు నం
జనియించిన సుమతి యనెడు చక్కని కన్యం
గొనియున్ పరిణయ మందున
జనసాధుం డీదసాగె సౌఖ్యార్ణవమున్. 131

తే॥ గీ॥ రిపుల విభవంబు లెల్ల హరించి పూర్వ
వైభవంబును మించిన ప్రాభవమున
ధీరు డగుచు నయోధ్య కేతెంచు చున్న
సగర సామ్రాట్టునకుఁ బ్రజా సాగరంబు 132

కం॥ పలికిన జయ జయ ఘోషణ
ముల దిక్కులు పిక్కటిల్లె ముదితలు పుష్పాం
జలు లిడి స్వాగత గీతం
బుల బాడిరి తనులు దేల పులకింతలతో. 133

వ॥ అవ్విధంబున సగర చక్రవర్తి తన తండ్రి తాతల గౌరవం బినుమడింప
చేజారిన రాజ్యరమను హస్తంగతము గావించుకొని, 134

చం॥ ద్విజుల బుధాళి మన్ననల, దీనుల దానముచేత దన్పుచున్
ప్రజలను కన్న బిడ్డలటు బాలన జేయుచు నశ్వమేధ ది
గ్విజయ రమా విలాసుఁ డయి విశ్వ విజేతయునై ధరిత్రపై
న జడిగొన సర్వ సంపదలు న్యాయము, నీతి, వెలుంగ నిచ్చలున్,
135

ఆ॥ వె॥ జగతి నేలు సగర సార్వభౌమునకును
సంతులేని కతన సతుల తోడ
వనము జేరి యౌర్వుఁ డనెడు మహామునిం
గాఢ భక్తి గొలువగా నతండు. 136

వ॥ వారియెడం బ్రసన్నుండై కైలాసంబున కుంజని భవుఁడుశివుని బ్రార్థించి
నం గరుణాళువవై, గౌరీ సమేతుండై, బ్రత్యక్షమై సగరు భార్యలైన
వైదర్భి శైభ్యలంగని వంశ వర్ధనుడైన కుమారు డొకండు వంశ
విస్తారుకులైన పుత్రులు అరువది వేలుమంది నొసంగెద నెవరి కెవరి
కేది ఇష్టమో కోరుండన కేశిని వంశ వర్ధనుడైన గుమారు శైభ్య వంశ
విస్తారుకులైన యరువదివేల మందిని దయసేయుండన దయాకరుండైన
శంకరుండు వల్లె యని యంతర్ధానుండాయె. 137

కం సగరుఁడు భార్యల తోడన్
నగరంబును జేరి భక్తి నగపతి యల్లుం
డగు శివుఁ గొల్చుచు నుం
డగ గర్భంబైరి యాపడంతు కల పుడున్. 138

తే॥ గీ॥ కనియె తాను సమంజసుం డనెడి వాని
తరుణి కేశిని వంశ వర్ధనుని, సుమతి
గనియె నొక్కని నాత డొర్కుని వరాన
నలరె నరువది వేల పుత్రులుగ మారి, 139

ఉ॥ పిల్లలు లేరటంచు దురపిల్లిన వారల మానసంబులన్
జల్లుచు హర్ష మాధురుల, జల్లగ పల్కుచు జిల్కపల్కుల
ల్లల్లిన దప్ప టడ్గుల జనాళిని దన్పుచు రాసుతాళి చే
రల్లరి జేయుచుం బెరిగి రందరి మధ్యను గారవంబునన్. 140

కం। తప్ప టడుంగులు తుదకుం
దప్పు టడంగులుగ మారె; ధర్మము నీతిన్
దప్పి చరించుట ధాత్రిం
గొప్పగ భావించి రతుల క్రూరాత్మకులై. 141

వ॥ యందు సమంజసుని పూర్వ జన్మ వృత్తాంత మెట్టి దనిన. 142

సీ॥ సంగ దోషంబున సన్యాసి యొకడు యో
గ భ్రష్టుడై వైశ్య కాంత గర్భ
మందు జన్మించి ప్రాయంబున, నొక కాన
ధనరాశి గాంచె ; భూతం బొకండు
దాని గాచుచు నుండ తగినంత గోమాంస
మిత్తు నటంచు నావిత్తముగొని
మోసగించెను భూతమును పస్తుతో నది
చనిపోయె, నాయోగి సగర చక్ర

తే॥ గీ॥ వర్తి సూనుఁడై బుట్టి, యాపాప ఫలము
చేత నసమంజ సునిలో వసించి క్రూర
కార్యముల భూతమది జేయు కతన నాత
డ సురవిధము జరించు నవనిపైన. 143

వ॥ దేవ భూసుర ముని జనంబుల బాధించు చుండె తనకు సగర పుత్ర
కులును. 144

కం॥ సోదరుని వోలె మునులన్
వేద బ్రాహ్మణుల శిశుల వేదింపంగా
రోదించుచు సురలుం జని
వేద నిధానంబునైన వేధను వేడన్. 145

కం॥ మనమున దయగని యాతఁడు
మునులారా! విష్ణు వంశమున కపిలుండన్
ముని జనియించియు సగరుని
తనయుల గోపాగ్ని చేత దగ్ధము జేయున్. 146

వ॥ పోయిరండని పంచిన నిట దిన దినంబునకు బెట్రేగుచు. 147

కం॥ న సమంజసుఁ డసురం బలె
విసు మాల్చుచు బ్రజలకెల్ల విపరీతము గా
గస బిస నిడుమల గుడుపగ
విసిగిన సగరుడు మహాకుపితుడై వానిన్. 148

కం॥ నగరము వెడలగ నడచిన
సగర మహా చక్రవర్తి సద్గుణ చయమున్
జగతిని సర్వజనంబులు
వొగడెను వేనోళ్ళ కీర్తి వెన్నెల విరిసెన్.

కం నశ్వర కాయము చేత వి
నశ్వర మోక్షంబు గొను మనంబున, బొగడన్
విశ్వము, సేసెం దెచ్చియు
నశ్వరస మశ్వ మేధ యాగము లతడున్. 150

వ॥ అట్లు సగరుండు షష్ఠాశ్వ మేధ యాగంబుల దిగ్విజయంబుగా నిర్వ హించి, సప్తమాశ్వమేధ యాగంబు జేయ సంకల్పించుకొని, యజ్ఞ దీక్షా పరుండై తన యశ్వంబుం దెచ్చి పూజించి తన యరువదివేల మంది సుతుల దాని రక్షించుటకు నియమించి, యశ్వంబును వదల, నది దశ దిశలుం గ్రుమ్మరుచు చివరకు సముద్ర తీరంబును జొచ్చిన తన్నీర మించి పోయె నప్పుడింద్రుదు నానతి కలువలి తురంగంబు దొంగిలి పాతాళంబున తపో నిష్ఠగల కపిలు నెదుట గట్టివైచి మాయంబాయె:- సగర కుమారులిట నశ్వంబును వెదకి దానింగానగ జింతించుచు విష యంబు జనకున కెఱింగించిన నతండు కుపితుండై తురంగ సహితులై వచ్చిననే వారు నగర ప్రవేశంబున కర్హులని కఠినముగా శాసించిన వారుం జేయునదిలేక మగుడ భూతలం బెల్ల వెదకి తుదకు భూమిక్కి సొరంగంబులు ద్రవ్వి పాతాళంబు జేరి యొకచో. 151

ఉ॥ కాంచిరి దేవహూత ముని కర్ద ముడుంగని నట్టి వాని ని
శ్చంచలు నిన్ సమాధి గతు సంగవి వర్జితు సాంఖ్యయోగ ప్రా
పంచితు ధీవిశాలు సువశీకృత చిత్తు జితేంద్రియున్ మహా
కుంచిత కామునిం గపిలు గుస్తుభ సన్నిభు మౌని శేఖరున్. 152

వ॥ కని సక్రోధులై పూర్వజన్మ కృత పరి పక్వ పాప వశంబున నంధులై
యుచి తాను చితంబులం దొఱంగి. 153

శా॥ యోగీ! యెంతటి మోసగాడవురా! మాయోపాయ జాలంబుచే
యాగాశ్వంబును దొంగలించితి ద్రుష్టాత్ముండ నీయాటలున్
సాగం జాలవు చూడుమా యిపుడు మాశౌర్య ప్రతాపంబు నీ
పోగాలం బిదె దాపురించె నికపై బోనిత్తుమే చంపకన్. 154

కం॥ అని దూషించిన వినియుం
గ నలుచు గనుగవను విప్ప కపిలుని కనులన్
జనియించిన భీకరమౌ
యనలంబున బూది యాయిరట రాకుమరుల్. 155

వ॥ ఈ విషయంబు నారదు వలన విని సగరుండు మనంబునంగుంది యస
మంజసుని కూమారుండును దన పౌత్రుండునైన యంశుమంతుని పిలిచి. 156

కం॥ బాలుండవైన సద్గుణ
శీలుండవు; కపిలమౌనిచే నీజనకుల్
కూలిరి బూదిగ, నేత్రతు
వేలీలం బూర్తి జేతు నిపుడు కుమారా. 157

తే॥ గీ॥ పుత్ర శోకాగ్ని హృదయంబు బూది జేయ
యాగ భగ్నంబు దలచి కాయంబు క్రుంగి
కుమిలె; నిర్మల కీర్తి భంగమున కెడద
భీతి జెందుచు నున్నది వినుమ తండ్రి! 158

వ॥ యజ్ఞ దీక్షాబద్ధ కంకణుండనైన నేను యజ్ఞ వేదిక విడిచి చనరాదు. కాన నీవు తక్షణంబు కపిలు కడకేగి యతనిం బ్రసన్నుం జేసుకొని యాగాశ్వంబుగొని తెమ్మని యానతినిడ నతండు పాతాళంబు సేరంజని. 159

సీ॥ ఉడుగని ఘోర తపోనిష్ఠ బద్మాస
నాసీను కపిల మహర్షి; నతని
బ్రోలను నరువదివేల బూడి దరాసు
లను మఱి వాని ప్రక్కను తురంగ
మును జూచి ఋషికిని మ్రొక్కియు నిలుచుండె
నంశు మంతుండు సుగుణాకరుండు;
నతని సంయమ శక్తి కలరి మదిం దృప్తి
కలిగియు కపిలుండు పలికె నిట్లు;

తే॥ గీ॥ మెచ్చు కొంటిని నిను నీవు వచ్చినట్టి
సంగతి నెఱింగి నాడ నశ్వంబుతోడ
వరము నేదైన గొనుమ ధీవర యనంగ
వినయమున మ్రొక్కి మెల్లన ననియె నతడు. 160

ఉ॥ పాలనులై మదంబునకు బానిసలై తమ శక్తి గుర్తిలం
జాలక మీదుకోప శిఖి జాలములన్ శలభంబు లట్లుగా
గాలి, స్వయం కృతంబులగు కర్మకు బూడిదయైన వీరిపై
జాలిని గాంచి చూపగదె స్వర్గ పథమ్మును మౌనిరాణ్మణీ; 161

వ॥ అనవుడు గపిలుండు నీకోర్కె నీపౌత్రుండు తీర్చగలండంత వరకు వీరు సేసిన కర్మ లనుభవింపకం దీరవని వెండియు మీపితా మహునికి నా మాటలు గొన్నింటిని వినిపింపుమని. 162

తే॥ గీ॥ వెలుగు నీడ, లెఱుక యవివేకములును
పగలు రాత్రులు, సుఖ దుఃఖ భావ తతులు

జనన మరణంబులుం బ్రాణి జాలమునకు
సాజమని దెల్పుమయ్య యాసగరునకును. 163

కం॥ వెలుగున కోడిన నిశి నీ
డల రూపము జెంది కడు యడంగియు బిదపన్
వెలు గంతరించ జగతిన్
దలమున్కల మించి ముంచు ధారుణ గతులన్. 164

కం॥ వెలుగు చొరని చోటున గ
బ్బిలములు నృత్యంబులాడు భీకరగతి జా
త్రిల వెల్గు దివాంధములై
తలగియు నొకమూల వ్రేలు తల క్రిందులుగా। 165

కం॥ శోకము హృదయము నంతటి
చీకటిగాఁ జేయు దీని స్థిరచిత్తుండా
లోకించి మేలుకొనియు వి
వేకముతో జీవితమున వెలుగుల జూచున్. 166

తే॥ గీ॥ వస్తువును నీడ రీతిగా వదల కుండ
నంటి యుండును జీవిగ తాను ప్రాప్త
భవ కృతంబులు పుణ్య పాపములు వాని
గాంచ గలవాడు ధాత్రి విజ్ఞాని యొకఁడ, 167

తే॥ గీ॥ మబ్బు కమ్మిన వేళలో మసక చీఁ క
టులను నీడ జాడలు సుంత దెలియనట్టె
గత భవాను కృతంబులౌ కర్మను నరు
డెరుగ జాలఁడు మూర్ఖత్వ మినుమడింప 168

కం॥ సతులున్, సుతులుం, జుట్టలు
హితులను బంధముల జిక్కి యిహ సుఖములె శా

శ్వతమన భ్రాంతిని మనజుడు
సతమత మగు నెఱుగ లేక సత్య పథంబున్. 169

కం॥ ఇంద్రియ లోలుని హృదయము
సంచదముపై నీరమట్లు చంచల భంగో
త్తుంగమగు లోని జలము జి
తేంద్రియు నెదగతి చలన రహితమై పరంగున్. 170

వ॥ కావున వీతరాగుఁడై జరిగిన దానికి వగవక కార్య కారణములకు తను
కర్తనని భ్రమింపక జముండింటి తలుపుం దట్టు నాడెవ్వరుం దోడురా
రను సత్యం బెఱింగి పుట్టిన ప్రతిజీవికి మరణంబు ధ్రువంబను టెఱింగి
మమతాను పాశముల ద్రెంచి ఇంద్రియ బంధంబుల నుత్తరించి దుఃఖ
రహితుడై నిత్య సత్య పథగామియై వర్తింప గోరితి నిది నాయాధగా
నాసగరుని కెరిగింపుమని యంశుమంతునితో జెప్పిపంపిన 171

తే॥ గీ॥ కపిలు మాటలు సగరు దుఃఖంబు బోన
డంచ నెడద ప్రశాంతి వహించె తనదు
పుత్రకులు త్రవ్వినట్టి యంభో నిధులను
కొడుకులను భావముం జేసి కొనిన కతన 172

తే॥ గీ॥ సాగరములుగ నవియు యశంబు గాంచె
నశ్వమేధంబు సంపూర్ణమైన పిదప
నంశు మంతుని రాజ్య పట్టాభిషిక్తు
చేసి సగరుఁడు తపమును జేయు కొఱకు 173

వ॥ సతులతో గాన కేగి వాన ప్రస్థాశ్రమంబు స్వీకరించి నిష్ఠుర నిశ్చల
తపోనిష్ఠతో. 174

తే॥ గీ॥ ఇంద్రియ మృగ తృష్ణలను జయించి యీాశ
ఇత్రయోర్థతి నెడద నణంచి వైచి

యహరహంబును కడు ఘోరమైన తపము
సలిపి మోక్షంబు నొందె దాసతుల త్రోడ. 175

—: కార్త వీర్యార్జునుడు :—

ఆ. వె॥ కళలు కాంతులకును కాణాచి కల్యాణి
నన్నుగాంచి; నాన్న నిన్ను నేను
వేడుకొందు కార్త వీర్యార్జునుని గాథ
తెలుపు డనఁగ గురునిఁ దలచి హృదిని 176

వ॥ దిక్చ్రక్రంబు నవక్ర విక్రమ పరాక్రమంబున నేలిన షట్చ్రకవర్తులం
దొక్కరుండైన కార్త వీర్యార్జునుని గాథను వివరించుచు. 177

ఉ॥ హైహయ వంశ సంభవు డహస్కర తేజుడు సత్య సంయుతుం
డా హవరంగ భీముఁడు, బలాఢ్యుఁడు, పుణ్యుఁడు, ధర్మ రక్షకుం
డా హత శత్రుతేజుఁడు, గుణాకరుఁడౌ కృత వీర్య భూధవుం
డో హట మింతగానక మహోజ్వలుఁ డేలుచు నుండె నిద్ధరన్. 178

తే. గీ॥ వింధ్య గిరిదాటి రాజ్యంబు విస్తరిల్ల
తులయ లేనట్టి సిరిసంపదల కొటారు
నాగ బరగు మాహిష్మతీ నగర రాజ
మును మహోన్నతుఁడై యేలుకొనుచు నుండు. 179

వ॥ దత్కృత వీర్యునకు మహాతేజ సంపన్నుడైన, కార్త వీర్యార్జునుడు
సుతుండై జన్మించి పెరిగి పెద్ద వాడై రాజ్యాభిషిక్తు డాయె నతని.
180

ఉ॥ గర్జన తోడనే ప్రకృతి కాయ జలంబుల గార్చు గాళ్ళపై
తర్జనితోడ శత్రుజన తండుము వాల్చు శిరాల భీతిమై,
యార్జిత కీర్తి చంద్రిక దిశాంతము వెన్నెల గాయ కార్త వీ
ర్యార్జునుఁ డేల సాగెను ధరాతల మంతటి సార్వభౌముడై. 181

తే॥ గీ॥ కుల పురోహితుడైన గర్గుని హితంబు
నవధరించియు గార్త వీర్యార్జునుండు
ఘోరముగను దత్తాత్రేయు గూర్చి తపము
జేయసాగె నిశ్చంచల చిత్తుఁడగుచు. 182

కం॥ నపు డర్జునుండు సలిపెడు
తపమునకును మెచ్చి వచ్చి దత్తాత్రేయుం
డ పరిమితంబగు దయతో
నపజయ మెఱుఁగని బలంబు నతని కొసంగియున్. 183

తే॥ గీ॥ ఆహవంబున నతఁడు సహస్ర బాహు
వగు నటంచు వరంబిచ్చి యరిగె; నతఁడు
వరబలంబు మదంబు యౌవనము రేపు
మైకమున మంచి తనమునే మఱచి పోయె. 184

కం॥ వరబల గర్వితుఁడుం దగు
పరువంబున మంచి చెడుగు భావించని సుం
దరు డాపై భూరమణీ
కరముం గొని మదము రేగి కనుగప్పంగన్. 185

వ॥ రాజ్య భారంబు మంత్రుల కప్పగించి మారవికార మనస్కుండై తరుణ
తరుణీ లావణ్య మృణాళ కర పరిష్వంగ పులకాంకిత శరీరుండై విహ
రించు నెడ లంకాధీశుండైన రావణుండు కార్త వీర్యార్జునుని శౌర్యపరా
క్రమంబుల విని యూపోపమి. 186

ఆ॥ వె॥ కంఠమొండు వేయి కరములు గలిగిన
నేమగు దశకంఠు నెదుట నిల్వ
గలఁడె యాతమంచు కలహ శీలుండు రా
వణుఁడు కార్తవీర్యు నణఁచ దలచి. 287

వ॥ నతని యునికిని వెదకుచు వచ్చి 188

ఉ॥ కోరిక దీరగా కుసుమ కోమల సుందర మూర్తులైన పం
కేరుహ నేత్రలం గలసి కేరుచు నవ్వుచు నర్మదాన దీ
తీర విహారియై రతుల దేలుచు నుండెడు వాని జూచి నా
రీ రత లోలుఁ డీతని హరించుట తప్పని నవ్వి గేలిమై. 189

తే॥ గీ॥ పలికి చన్నట్టి రావణు పల్కు వాడి
యలుగుగా జీల్చ గుండెల నర్జునుండు
రావణుని తోడ ఘోర మౌరణము జేసె
ప్రజలు ఖేచరుల్ సురలు సెబాసనంగ:- 190

తె॥ గీ॥ రావణుని నోటి కొవ్వు తీండ్రంబు కరుగ
నశని పాతంబునుం బోలు నిశితమైన
యలుగులం గుప్పి నతని నాహవము నుండు
పట్టి బంధించి చెఱసాల బెట్టి యణచె. 191

వ॥ ఈ విషయం బెఱింగి పులస్త్యుల బ్రహ్మ విచ్చేసి కార్త వీర్యార్జునుని శాంతింపజేసి రావణుని చెరనుండి విడిపించె, తద్విజయంబు వలన కార్త వీర్యార్జునుని కన్నులు నెత్తికెక్క, యుచితా నుచితంబు లెఱుంగక స్వైర విహారముం జేయుచు నొకనాడు. 192

సీ॥ అనలు డరుగుదెంచి యాహార మడిగిన
జంకు గొంకులు లేక సార్వభౌము;
డతనికి గిరి నగరా రణ్యమును భుజి
యింప నానతిడె; యథేచ్ఛ వనము
దగ్ధంబు జేయ మైత్రా వరుణు కొడుకు
గార్త వీర్యార్జును కర చయంబు
కంఠంబు భార్గవు గండ్రగొడ్డలి చేత
వసుధపై రాల శాపము నొసంగె;

తె॥ గీ॥ కార్త వీర్యార్జునుడు శాప కారణమున
భీతి జెందియు నది మొదల్ పెక్కు మంచి
పనులఁ జేయుచు ధర్మ దేవతకు బాధ
కలుగ కుండంగ జాగ్రతన్ మెలఁగఁ జొచ్చె 193

వ॥ అట్టి యెడ నతని కుమారకు లొక్కనాడు 194

ఆ॥ వె॥ వేటలాడ సనియు విపినంబు నందున
ముని వతంసు సుగుణ ఖనిని సర్వ
శాస్త్ర విధుని గనిరి జమదగ్ని యను వాని
ధీ విశాలు మౌని తిలకు; నతఁడు. 195

ఆ॥ వె॥ ఆశ్రమంబు జేర నరుదెంచి నట్టి యా
కార్తవీర్య సుతుల గౌరవించి
సర్వ సైన్యములకు షడ్ర సోపేతమౌ
విందు బెట్టె వారు విస్మయపడ. 196

ఆ॥ వె॥ పలు రకమ్ములైన వంట కమ్ముల కామ
ధేనువు సృజియింప తీరి బంతు
లుగను భోజనంబులు భుజించి నారలు
వచ్చిన విభుని పరివార మెల్ల. 197

ఆ॥ వె॥ కామ ధేనువు పయి గనువేసి రాసుతు
లడవిని వసియించు యతి కదేల
యిట్టి గోవు దీని యిమ్మని నయ భయం-
బుల మునీంద్రు రాజ పుత్రులడుగ. 198

ఆ॥ వె॥ వలను పడదటంచు బలుక గా జమదగ్ని
కోప మూని రాజ కొమరు లంత

బలముతోడ(గపిల(బట్టి నెంచిన దాని
యంగకములను జతురంగ బలము. 199

ఆ॥ వె॥ లుద్భవించి వారి యుద్ధతినిం ఘోర
రణము నందణంచ రాసుతాళి
చాల కుపితులగుచు జమదగ్ని శిరమును
నరికి చంపి చనిరి నగరమునకు. 200

ఆ॥ వె॥ ఆశ్రమంబులోన హాహారవంబులు
పిక్కటిల్లె నేడ్చె దిక్కులెల్ల
మంచి చెడుగు లరసి మనక ఘోరంబుగా
రక్త మాను సతము రాచఱికము. 201

ఆ॥ వె॥ వార్త దెలిసి వచ్చి పరశరాముఁడు, తండ్రి
మరణమునకు గుంది మండి, పడుచు
క్షత్రి యాంకురమును సమయించునం దాక
పరశ దించనంచు ప్రతినబూనె. 202

అ. వె॥ కన్న సుతులె తనకు కంఠంబు నందురి
త్రాడు కాగ చావు దాపురించె;
కాన సిద్ధమాయె కార్త వీర్యార్జును
బలము లన్ని తుదకు బవరమునకు. 203

ఆ॥ వె॥ పరశరాము డట్లు ప్రతిన దీర్చు కొనంగ
కను యుగంబు నిప్పు కణము లుమియ
నేగి యొంటరిగ మహిష్మతీ పురవీధి
సింహ గర్జనంబు జేసె: యుద్ధ 204

ఆ॥ వె॥ వీధి బడిన కార్తవీర్యుని, తత్సుత
చయము జంపి దాన శాంతి వడక

పట్టణంబు దగులపెట్టె నాబాల గో
పాల మడలి యగ్ని వాత బడగ. 205

వ: తద్విధి పట్టణంబును పరశరామ ప్రీతిగావించి యిరువది యొక్కసారులు క్షత్రియ కులంబును మట్టుపెట్టి తుదకీ క్ష్మాతలంబున కశ్యప మహర్షికి దానంబిచ్చి తపంబు జేసికొన హిమవత్పర్వతంబున కరిగె, కశ్యపునిచే దానంబుగా గైకొనం బడుటచే నిద్ధాత్రికిం గాశ్యపియను నామధేయంబు గలిగె. 206

—: శిబి చక్రవర్తి :—

తే: గీ॥ కార్త వీర్యార్జునుని బృహద్గాధ విన్న
మా యెడందలు సంతోష మగ్నమాయె
ప్రవిమలంబైన శిబి చక్రవర్తి కథను
వినుపుమని బింధు మాధవి వేడుకొనగ. 207

వ: దైవ కటాక్షాది శిష్య వతంసులకు గురుమూర్తి శ్రీయలసాని రామనాధ శర్మ వినిపించిన యిద్దివ్య గాధను పరమానంద కందళిత హృదయారవిందుఁడనై జెప్ప దొడంగితి. 208

ఉ: ఉత్తర భారతంబున మహోన్నత శీతనగరంబు దాపునం
జిత్తములం బ్రభావితము జేసెడు జాహ్నవి తీరమందులో
కోత్తరమాయుశీ నగరముండె. నుశీనర నామధేయుఁడ
త్యుత్తమ సాధు శీలుడు మహోజ్వలు డేలుచునుండె నప్పురిన్ 209

కం: భూధవుఁడు పెండ్లి యాడియు
మాధవియను రాకుమార్తె మానవతిని గం
గాధరు భక్తిన్ సతమా
రాధనఁజేసెను సుపుత్ర రత్నము బడయన్. 210

వ॥ పార్వతీపండ ద్దంపతుల భ_క్తికి మెచ్చి వారల కాచంద్ర తారార్కము దనుక గీ_ర్తి కాయుండైన పుత్రుం బ్రసాదించి తిరోహితుండాయె మాధవియుం గొన్ని దినంబులకు గర్భవతియై నవమాసంబులు నిండ నొక శుభముహూ_ర్తంబున శుభలక్షణ సంపన్నుండైన పుత్రునుంగనియె, నాతనికి జాతక కర్మలం దీర్చి శిబియను నామంబిడి బాలశీతాంశునివలె దిన దిన ప్రవర్ధమాన మగుచున్న నాతని వేదవేదాంగ వేదిగా సర్వాస్త్ర శస్త్ర కోవిదునిగా తీర్చి దిద్ది యెల ప్రాయము దాటినంతనే యౌవరాజ్య పట్టాభిషిక్తుం జేయ నతండు జైత్రయాత్రా జిగీషువై. 211

సీ॥ చతురంగ బలముల జక్రబంధమున జం
భూ ద్వీప రాజుల పొగరడంచి;
సంగ్రామ మందు పక్షద్వీప నృపతుల
కేతనంబుల ద్రుంచి క్రింద రాల్చి;
శౌర్యంబునం గుశ శాల్మలీ ద్వీప భూ
వరతతి కండ కావర ముడించి;
క్రౌంచ శాక ద్వీప రాజన్యసతుల సౌ
భాగ్యంబు హరియించి వసుధనెల్ల;

తే॥ గీ॥ వేక చక్రంబు క్రింద సంధించి నిల్పి
నాల్గు పాదాల ధర్మంబు నడచు చుండ
ప్రజల దనుగన్న యట్టి పాపల విధాన
పాలనము శే[illegible] శిబి సార్వభౌము డెలమి. 212

వ॥ యట్టి శిబి చక్రవ_ర్తికి నుశీరుండు తగిన కన్యాలలామం దెచ్చి వివాహాది కార్యంబులు నిర్వహించి మకుటాభిషిక్తుం జేసి వీతరాగుండై వాన ప్రస్థాశ్రమంబు స్వీకరించి ప్రశాంత చి_త్తంబున శేష జీవితమును గడప పోగె శిబియు. 213

ఉ॥ న్యాయము శ్వాసకాగ. శరణాగత రక్షణ మెల్ల వేళలన్
ధ్యేయము కాగ, వెల్గు కరదీపికగాఁ గరుణంబు, నీవి సం
ధేయము కాగ, సజ్జన విధేయుడు శాంతగుణుండు సద్యశః
కాయుడు శత్రురాజ లయకారుఁడు నాశిబి రాజ్య మేలుచున్. 215

సీ॥ ఏడు దీవులలోన నెట నెప్పుడును లేమిఁ
దల దాచుకొన నీక దరిమి తరిమి;
మాన వాళిఁగల దానవత్వముం బట్టి
దేవత్వ మగునట్లు దీర్చి తీర్చి
మానవ హృదుల కోమ లతనుబెంచి మృ
గత్వము గరుణచే గడిగి కడిగి;
జన హృదులం దరిషడ్వర్గ తిమిరియున్
విజ్ఞాన కిరణాల విఱిచి, విఱిచి;
తే॥ గీ॥ శాంతి క్రీడింప జగతిపై, సంతసంబు
పొంగి పొరలగ సతతంబు పుడమి పడతి
పులకరింతల ధాన్యరాసుల నొసంగ
నేలె శిబి చక్రవర్తి మహీతలంబు. 216

వ॥ వెండియు. 217

తే॥ గీ॥ జాహ్నవీ తీరమందు ప్రశస్తమైన
యశ్వమేధాది క్రతుల శతాధికముగ
నిర్వహించుచు బాగడ గానృప చయంబు
నేలుచుండెను శిబికీర్తి యినుమడింప 218

వ॥ ఒకనాడు. 219

తే॥ గీ॥ కంకణంబు ధరించి గంగా స్రవంతి
తీరమున యజ్ఞ దీక్షావిధిన్ నిమగ్న

మానసుండై పురోహిత మంత్ర పఠన
మునిగి యుండెడి శిబిరాజమూర్తి కడకు. 219

చం॥ పడుచుచును, లేచుచున్, మిగుల ప్రాణభయంబున చెమ్మటోడ్చుచున్
వడకెడు మేనితో కనుల భాష్ప కణంబులురాల నీకలుం
జిడుముడి పాటుతో జెదరి ఎక్కువడన్ గసరేగ రాజుం పెం
దొడపయి నొక్క పావురము తూలుచు సోలుచు వ్రాలె వచ్చియున్.
220

చం॥ కుడి తొడమీద భీతిమెయి కూర్చొని రాజును దీన దృక్కులం
దడుపగ నెత్తి ప్రేమమున దానిని దాపటి ముందు జేతిపై
నిడి కుడిచేతితోడ నవరించుచు నీకల నార్ద్రచిత్తుడై
జడియకు మింక నీకగుత సర్వశుభంబులు పక్షిరాజమా! 221

తే॥ గీ॥ యనెడు మను జాధిపునితోడ ననియె నదియు
మనుజ భాషణముల నటజన చయంబు
రిచ్చపడి జూచుచుండ నుర్వీతలేంద్ర
శరణు శరణంటి కావుమా కరుణ ననగ. 222

కం॥ విని మంద హాసమొలుకగ
జన నాథుండ భయమొసగి జడియగ మొద్దీ!
మనమున కలతలు విడుమా
మనివెదనిక నీదుప్రాణ మానంబులనే, 223

కం॥ నని పలికె నంత రివురి
వ్వున డేగ యొకండు వ్రాలె భూధవు నెదుటన్,
గని దాని తల్లడిల్ల సా
గెను పారావతము మిగుల ఖిన్నత దోపన్. 224

కం॥ తనయొడి నొడిగిన పావుర
మును ప్రేమగ జూచుచున్న భూపతిఁగని యో

మనుజేశ బోనమిడి నా
కొన యూపిరి నిల్ప వేడుకొంటి మహాత్మా! 225

కం॥ పారావతములు మాకున్
భూరమణా సహజ సిద్ధ భోజనము కదా
ఘోరం బగు క్షుద్బాధన్
వారింపుము పావురంబు వడి నాకిడియున్. 226

కం॥ నావుడు పారావత మా
భూవిభుతో శరణ మొసగి ప్రోచెదనని యో
భూవర పలికితి మఱువకు
నీవే దిక్కని దలంచి నెఱనమ్మితి నూ. 227

వ॥ అని పల్కు పావురము నోడకుమని బుజ్జగించి భయంబు వాపి శ్యేనముం గాంచి యోదీపకమా దీనికే నభయంబొసగితి శరణాగత రక్షణంబు క్షత్రి యోచిత ధర్మంబు కాన దీనినీకిడి నేనన ధర్మాచారుండ గానోప నీకు వలసిన యోగిరంబు మరేదైన కోరుకొమ్మను డాలగుడు. 228

ఉ॥ ఎంతటి వెఱ్ఱివాడవు మహీశ ధరిత్రి విచిత్ర చిత్రమౌ
వింత మృగాల నన్నిటికి విందుల బెట్టుచు మార్తువేమి? మా
స్వాంతము దీర గానగల జంతు చయంబుల హింస జేసి జీ
వింతుము మాంస ఖాదులయి వేధ విధించిన మార్గగాములై. 229

కం॥ బలహీనుల బలవంతులు
బలవంతము గా జయించి పని గొనుటరు దే
యెలుకల బిల్లులు బిల్లుల
బలిగొను శునకములు వాని బలిగొను చిఱుతల్. 230

కం॥ ఆకలికి సొక్కియుండెడు
నాకిప్పు డొసంగకున్న నాహారము ప్రా

ణాకుల్యము తప్పదికన్
నీకును హత్యాప దోషనిందలు ంలుగున్. 231

కం॥ నే మరణించినదే నా
భామము మరణించు నొక్క ప్రాణము గావన్
క్షేమమె బలిగొన పలువుర
భూమీశా చింత సేయ పోలదె చెపుమా. 232

కం॥ ఒక జీవి గాచుటకు వే
ఱొక జీవిని బలి నొసంగు టుచితమె? మాజీ
వికలకు నడ్డు దొరంగు ట
లకలంకా ముఖ్య ధర్మ మనుటెరుగ వాకో! 233

కం॥ శరణ మొసంగితి నే పా
పురమున కని పల్కదగునె భూమీశ! చరా
చర జీవరాసు లన్నియు
దరణీశుల జెందునంచు ధార్మకులనరే. 234

కం॥ న్యాయము దెలిసిన మీకును
న్యాయమె మానోరు గొట్ట, నరపాలుర క
న్యాయంబు పక్షపాతము
ధీయుత తగదంచు మీకు తెలియదె! వినవే. 235

వ॥ యని డేగ పలికిన ధర్మవచనంబులకు శిబి చక్రవర్తి సంతోషించి దాని
తార్కిక శక్తికి మెచ్చుకొని. 236

కం॥ నీ యాకలి దీరుట కొఱ
కై యీపావురపు మాంస మత్యవసరమా
వేయేల దీని విడువిను
బియాకలి ధీర్తు నేను నిక్కము వినుమా. 237

వ॥ నావుడు శ్యేనంబు పట్టిన పట్టు విడువక పారావత మాంసంబు దక్క నన్యంబు ముట్టనన నరపాలుం డశనార్థియై వచ్చినడేగ నూరక పంపు టుచితంబు గాదని దలంచి "కావలనిన యేమాంసమైన" నిప్పింతునన నది పావురంబు బరువునకు సరియైన జేని మాంసంబుగోర నతండు సంతోషాయత్తచిత్తుండై తక్షణమే తక్కెడం దెప్పించి పావురంబు నొక తట్టనిడి తనమాంసంబు గోసి వేఱొక తట్ట నిడసాగె. 238

చం॥ తొడగల కండలన్ దొడరి తొట్టిన సన్నని వాడి కత్తితో
నిడుపుగ జీల్చి కోసి తుల నింపుచు నుండగ పాఱి నెత్తురుల్
మడువులుగట్ట చూపరుల మానసముల్ గగురించి దిగ్భ్రమన్
వెడదలు గా కనీనికలు వెక్కస పాటున నిల్చిరందఱున్. 239

చం॥ పదునగు కత్తితో తొడను పఱ్ఱున జీల్చెడు వేళ గండలన్
గుదికొని సర్రు సర్రుమని కోసెడు వేళ రవంత యేనియున్
బెదురును కాని విక్లబము వేదన జెందెడు జాడ గానియున్
వెదకిన కానరావు శిబి విశ్వ మనోహర మోము దమ్మిలో. 240

కం॥ పిడెకడు పావురమది త
ట్టిడు మాంసమునిడ తులయు జలించక పోగా
పుడమిా తలమున కతికిన
వడువున గాన్పించె నచటి ప్రజ వెఱగందన్ 241

వ॥ శిబి చక్రవర్తియు గాయములనుండి బాలరక్తము స్రవించుటచే నిలువ శక్తిలేక యున్నను జెదరని చిరునవ్వు మొగంబునం జిందులాడ చిత్తరువులబలె నిలువం బడియున్న పరిజనులం దిరువురిం బిలిచి వారికై దండలాధారము గాగొని తానే త్రాసునందు కూర్చొని యాత్మార్పణము జేసి కొని దానమూర్తిచెల్లె తక్షణమ పావురంబుగల తట్టపైకిలేచి సమానంబుగా తూగె నంత. 242

కం॥ సురలెల్ల నింగి నుండియు
విరులను గురిపించి దానవీరా! హరా!
శరణాగత రక్షక, ఘన
బిరుదాంకిత జయము నీకు విజయంబగుతన్. 243

కం॥ అని దీవించగ భూసురు
లును త్యాగంబునను నీకు లోకము లోనన్
గన, విన, సరిలేరని దీ
వెన లిచ్చిరి సంతసంబు వెల్లివిరియగా 244

వ॥ అప్పుడు 245

తే॥ గీ॥ డేగ వెంటనే సురరాజుకాగ నపుడ
పావురము రూపు విడిచిన పావకుండు
ముదము పొంగార హృదయాల మూర్చదేరి
రమ్మనుచు బల్కినట్టి క్షణమ్ములోన. 246

కం॥ పరిపూర్ణ దేహుడై భా
స్కర తేజుండగుచు లేచి కడుభక్తి మెయిన్
గరముల మోడ్చియు మొక్కిన
సురలున్ దీవించి శిబిని జొచ్చిరి దివమున్. 247

వ॥ తదనంతరంబ శిబి చక్రవర్తి ప్రజానురంజకముగ బెద్ద కాలంబు రాజ్యం బును బాలించుచు వృషదర్ప. సువీర. మద్ర, కేకయులను నల్వుర పుత్రులం బడసి యిహ పరంబులం గీర్తి వెన్నెలల పూత పూయించి రాజ్యంబును సుతుల కర్పించి స్వర్గతిం జెందె. 248

—: అంబరీషోపాఖ్యానము :—

తె॥ గీ॥ చెప్పి షట్చక్రవర్తుల జీవితములు
సాటి లేనట్టి యానంద సాగరమున

ముంచి యెత్తితివో తాత ముందుతరము
వారికిది మార్గసూచిగా వరలు గాత. 249

వ॥ వెండియు 250

తె॥ గీ॥ రక్తిమీర షోడశ మహారాజుల కథ
నముల వివరించి మాకు మనంబులందు
సందియము బాపుడని యెడు బిందు మాధ
విని, విజయునిగాంచి గురుని మనసునందు. 251

కం॥ తలచియును, సర్వశాస్త్రం
బుల సార రసాయనంబు, మోక్ష పద మీ
యిల సత్క వికృత సత్కృతి
ఫలమై భాసించు విశ్వభారత గాథన్. 252

వ॥ వినిపించు నిచ్ఛగల వాఁడనై షోడశ మహారాజులం దంబరీషుం గూర్చి
చెప్ప దొడంగితి 253

కం॥ కల డిక్ష్వాకు కులోద్భవ
తిలకుఁడు నాభాగుఁ డనెడు ధీరుఁడు, సతిగా
నలరఁగ పద్మావతి యీ
యిల బరి పాలించె జనుల కీప్సిత మిడుచున్, 255

మ॥ కడు ధన్యాత్ములు వారి ప్రేమఫలమై కల్గెన్ సుతుండం బరీ
షుఁడు పుణ్యాత్ముఁడు మారసుందరుడు తేజోమూర్తి నారాయణో
క్కడ నామామృత పానచిత్తుడు మహాకారుణ్య సంధాముడీ
తఁడు విష్ణుండని లోకముల్ వొగడగా ధర్మంబు చేదోడుగన్.255

వ॥ దిన దిన ప్రవర్ధమానుండై యక్కుమారుడు మకుటాభిషిక్తుఁడై రాజ్య
పాలనంబు జేయసాగె నతఁడు 256

సీ॥ కన్న బిడ్డల రీతిగా బ్రజంగను వాడు
విష్ణు భక్తుండునై వెలయు వాఁడు;
బంగరున్ మట్టిగా బరిగణించెడు వాఁడు
నాడి సుంతయుఁ దప్పినట్టి వాఁడు;
శాంతి శమదమాది సద్గుణంబుల వాఁడు
కరుణా సముద్రుఁడై పరగు వాఁడు;
నల యరి షడ్వర్గముల జయించిన వాఁడు
సద్గుణ మణిగుణ సాగరుండు;
తే॥ గీ॥ పంచ మలముల కంటని పావనుండు
నియమ పంచకముల గల్గు నియతివాడు
నియమ దశకంబు పాటించు నేర్పు కాఁడు
నంబరీషున కీడెవ్వఁ డవని లేడు. 257

సీ॥ అభ్యాగ భక్తుల నలరు చుండెడు పుణ్యుఁ
డష్ట ధర్మాంగ సంశిష్ట పరుఁడు;
నష్ట పాశంబుల కంటని సద్గుణు
డుది తాష్టవిధ భక్తులున్న వాఁడు;
విపులాష్ట దశధాన విధి మెలంగెడు వాఁడు
సతత మృష్టానంద సంయుతుండు;
నాత్మ ధర్మంబుల నధిపసించెడు శిష్టుఁ
డాత్మ సప్తావస్థ లమరువాఁడు;
తే॥ గీ॥ మహి చతుశ్చరణంబుల మలయు వాఁడు
వెలగి గుణపంచకమ్ములు గలుగు వాఁడు
ద్వాదశీవ్రత ఫలలబ్ధి దనరు వాఁడు
నంబరీషుడు లోక విఖ్యాత యశుఁడు. 258

వ॥ అమహారా జనుకూల వతియు నతిధర్మ పరురాలును సుగుణ ఖనియైన 259
యొక సుదతిం బరిణయ మాడె.

ఆ॥ వె॥ అంబరీష గర్భమందు విరూపుడు
కేతుమంత, శభులు, నీతిశాలు
రైన సుతులు సుందరాంగి శ్రీమతి యను
తనయ గల్గి రచ్యుతుని వరాన. 260

వ॥ నాపుత్రి కారత్నంబు పాల సముద్రంబున ప్రభవించిన దేరమావి వలె శక్లపక్ష బాలేందు రేఖవలె దిన దిన ప్రవర్ధమానయై లావణ్య తారుణ్య వతియై ప్రకాశించుతరి పరమ భక్తుండైన యంబరీషుండు విష్ణువుంగూర్చి ఘోరతపం బాచరించె. 251

కం॥ హరి మెచ్చి వచ్చి యెదుటన్
సురపతి రూపంబు బాల్చి శూరవరేణ్యా!
మురిసితి నీ తపమునకున్
వరముల నీయంగ నిపుడు వచ్చితి ననఘా! 262

కం నావుడు పృథ్వీ పతియున్
దేవాధిప నేను విష్ణుదేవు గొలువగా
నీవేల వచ్చితివి యా
గోవిందుడె వచ్చి నాకు కోర్కె లొసగుతన్. 263

వ॥ హెమ్మని తిరిగి తపోన్ముఖుడైన విష్ణు వతని బక్తికి ముదమొంది నిజ రూపంబు దాల్చిన, పురాణ పురుషుని సనాతను గాంచి సంతోష పూర్ణ చిత్తుండై చేతులొగ్గి. 264

కం॥ ఓం కారా లంకారుని
శంకర వేధాది సురల సంసేవ్యుని
త్ర్యంకరు శాశ్వతు సుగుణా
లంకారు నుతింతు మోక్షలాలన తోడన్. 265

కం॥ నగధరు భక్తవశంకరు
ఖగవాహను శిష్టజనుల కల్పకమును ప
న్నగశాయిని సర్వమయున్
జగదాధారుని నుతింతు సద్భక్తి మెయిన్. 266

కం॥ మోహన రూపుని దుర్గుణ
దాహకు మోక్షాది కారదక్షుని సచతు
ర్బాహుని మణిభూషణ సం
దోహాలంకారు గొల్తు దొరపు భక్తిన్. 267

కం॥ నారద సనకస నందన
వారణ సేవితుని విబుధవంద్యుని దుఃఖో
త్తారకు సర్వ వ్యాపకు
నీరజ నాభుని నుతింతు నిశ్చల మతినై. 268

కం॥ రాగ ద్వేష విరహితుని
వాగామృత వేద వేద్య, బరము మహాత్మున్
యోగానందు ప్రసన్నుని
భోగీశ్వర వినుతు గొల్తు మోక్షార్థుడనై. 269

॥కం యజ నిర్వాహక మూర్తిని
సృజిని స్వయంభవును లోకశిష్టు ప్రశాంతున్
విజితేంద్రియు నిర్మలు నీ
రజ నేత్రుని గేలుమోడ్చి రక్తి నుతింతున్. 270

కం॥ "ఓంనమః" నారాయణు "నోం
శ్రీహిమా" ప్రియు "హ్రూం" విశిష్టు "నిమ్" స్థితికారున్
కోమల హృదయుని సస్య
శ్యామల మూర్తిని సురువిరు సన్నుతి జేతున్, 271

॥కం **య**తిరాజ వరదు వనితా
రత కృతు నస్ఖలిత వీర్య రాగవిదూరున్
స్తుతమతివ గొల్తునే సం
తతము నెద సుదర్శనుని సుదర్శన ధారిన్. 272

ఆ॥ వె॥ యోగి బృంద వినుత; **ఓం నమో నారాయ**
ణాయయనుచు నిను మనంబునందు
సన్నుతించునట్టి శక్తియుక్తుల సదా
కరుణ నొసగుమయ్య కమలనాభ. 273

ఆ॥ వె॥ నిష్ట నియమమొప్ప నష్టాక్షరీ మంత్ర
పఠన **జేయు** పృథుల భాగ్యమొసగి
యభయ హస్త ముద్రుడై యాదుకోవయ్య
శంఖ, చక్ర, మకుట శార్జ్ఞధారి. 274

వ॥ అని పలు విధంబుల నుతించు నంబరీషునెడ ప్రసన్నుండైన ముచికుం
దుండు వరంబుల వేడుకొమ్మన నతండు. 275

సీ॥ అచ్యుతా! సర్వకాలావస్థలందు నీ
ధ్యానంబె నాహృదిం డనరవలయు;
ముచికుంద షడ్వర్గముల జయించెడు శక్తి
పుష్కలంబుగ నెద బొదల వలయు;
శ్రీపతి! యుచితానుచిత విచక్షణము శా
శ్వతముగా నాలోన సాగవలయు;
పద్మాక్ష; నీభక్త వర్యుల సేవించు
భాగ్యంబు సర్వత్ర వరల వలయు;
తే॥ గీ॥ గరుడవాహన దుర్భర మరణబాధ
బాసి యావేళ నీనామ భజన సేయు
శక్తి నొసగియు నాకు మోక్ష మ్మొసంగ
వరద పురుషోత్తమా వేడు వాడతండ్రి; 276

ఆ॥ వె॥ అనెడు నంబరీషు నాత్మసిద్ధికి బుద్ధి
కలరి యచ్యుతుండు నట్లె యగుత
మనుచు చ క మొసగి చనియె సుదర్శన
మతని కంటిరెప్ప లట్లుగాచు. 277

వ॥ తద్విధంబు జక్రాయుధ సంరక్షకుడై యంబరీషుండు రాజ్యంబు పాలిం
చుచు సంప్రాప్త యౌవనియు సుందర రూపిణియునైన. 278

తే॥ గీ॥ ముద్దుకూతురు శ్రీమతి ముగ్ధ కప్పు
డవని పతిచాట బంచె స్వయంవరంబు
సకల రాజన్య పుత్ర సంచయము వచ్చె
శ్రీమతీదేవి తమనె వరించునంచు. 279

కం॥ తుంబుర నారద మునులా
బంబర వేణిని వరించి వచ్చి నృపునితో
డంబరము మీరగను ద్వా
హంబున దమలోన నొకని కాత్మజనిమ్మా. 280

వ॥ అని వెండియు. 281

కం॥ భూమీశ వలచి నారము
కామిని నపరంజి బొమ్మ గన్యామణి మీ
శ్రీమతిని మాకొసంగుము
శ్రీమతిగా నీకు సర్వసిద్ధులు కలుగున్. 282

కం॥ అనపుడు మునులారా నా
తనయ కరంబును గ్రహించు తలపున నిట రా
డ్తనయులు పెక్కురు వచ్చిరి
మనసగు వానిని వరించు మానిని సభలో. 283

వ॥ అని పలుకుచున్న సమయంబున. 284

కం॥ శ్రీమన్నారాయణుఁడున్
శ్రీమతి దావలని వచ్చి సేకొని పనియెన్
స్వామికి కన్యక దక్కెను
భూమీశుని కులము జన్మ పూర్ణత జెందెన్. 285

కం॥ ఆ విషయ మెఱిగి మునులా
భూవిభు శపియించిరట తమోమయుఁడవునై
పోవుదువని తక్షణమే
శ్రీవిష్ణు సుదర్శనంబు రివ్వన వడిగా 286

వ॥ వచ్చి తుంబుర నారదాదుల దండించుటకై తరుమసాగె. వారు ప్రాణ
భయంబున విష్ణువును శరణంబువేడ నేభక్తాధీనుండ కాన నంబరీషునే
శరణు వేడుండన వారా భూపతిజేరి క్షమాపణ వేడిన నతండు చక్రా
యుధమును కేలుమోడ్చి ప్రార్థించనది శాంతించె. నమ్మహా భక్తునెడ
నమోఘవచనులైన యమ్మునుల శాపంబుకూడ నిష్ఫలంబయ్యె.
నాయంబరీషుండు. 287

మ క్షితి నాథుండయినన్ మనోజ్ఞ రమణీ శ్రీలాలితుండైన సం
తత ధర్మంబులు నిత్యకర్మములు సద్దానక్రియా కార్య సం
తతికిన్ కారణ కార్యభూతమగు నాదైవంబు నా నేలు స
ద్యతి చందంబున నంటి యంటకయ రాజ్యంబున్ నిరాసక్తుడై. 288

తే॥ గీ॥ చేయు సతము ధర్మంబు నారాయణార్పి
తం బటంచును భక్తి నాయంబరీష
మనుజపతి దాన రాజర్షి యనెడు కీర్తి
వెన్నెలలునిండె బెనుపాల వెల్లివోలె:- 289

వ॥ అట్టి యంబరీషుఁడు ప్రతియేట నియమంబు దప్పక ద్వాదశీ వ్రతంబు
నాచరించు చుండు 290

సీ॥ ద్వాదశీ పుణ్యవ్రతంబును నీమ ని
ష్టల జేయు హరియెదన్ సంత సిలగ;
అ దినమందు ధరామరుల్ పండితుల్
వేదాంతులున్ సర్వవేద విదులు,
పౌరాణికుల్ కళాకారులు పేదలు
షడ్రసోపేత భోజనముఁ దినియు
బహుమతుల్, పెక్కులు బడసి సంప్రీతితో
భూవిభు దీవించి పోవుచుంట

తే॥ గీ॥ సాజమై యొప్పె; నొకపర్వ సమయమందు
వచ్చె ముక్కోపియైన దూర్వాస మౌని
సంతసంబున నాతని సన్నుతించి
యతిథిగా నుండ బ్రార్థించె నవని విభుఁడు 291

ఉ॥ స్నానముఁ జేసివత్తునని చన్న మునీశ్వరుడెంత కాలముం
గానడు, ద్వాదశీ గడియ కాలము దాటగ నున్నవేళ. భూ
జాని మహాత్ములంగని విచారణ జేయగ నుంత తీర్థముం
బానము గొంట లెస్సయని పల్కిరి ధర్మపథాను వర్తనుల్ 292

వ॥ వెండియు. 293

తే॥ గీ॥ జలము గొన ద్వాదశీ వ్రతఫలము దొరకు
భోజనము జేయకుంటచే పూజ్యుడైన
యతిథి పట్లను మర్యాద నాచరించి
నట్లు కాగలదని పల్కిరంద రంత. 294

కం॥ వారల మాటల భక్తిన్
గౌరవమున నాలకించి కడుసంప్రీతిన్
కరములఁ దులసీ తీర్థము
వర హర్యర్పణ మటంచుఁ బానము జేసెన్. 295

వ॥ అప్పు డటకుం గృతస్నాతుఁడై వచ్చిన దూర్వాస మహర్షి కనులు కెంపు లీన నంబరీషుం గాంచి. 296

చం॥ కనుగవ నగ్ని నిప్పులవి గ్రాల వడంకగ మోవి దేహమున్
గనలుచు "గండకాపరము కన్నుల గప్పిన దోయి నన్ వ్రతం
బునకును బిల్చి తీర్థమును బుచ్చుకొనందగ వౌనె? మున్నునిన్
పనిగొని ద్రుంతునిఁక భగవానుఁడె యడ్డిన వీడబోనురా. 297

కం॥ నారాయణ భక్తుడవని
యోరీ! పొగరెక్కియాడ నోర్వం జాలన్
ఘోరముగ గూల్తు నిన్నె
వ్వారలు కాపాడ నిటకు వత్తురొ చూతున్, 298

వ॥ అని జటనుండి కృత్యయను మహాభయదంబగు క్రూరశక్తి నాముని సృష్టిజేసి తనముంగిట మ్రొక్కెడు రాజు జూపి యీతని వేగమ బొరి గొమ్ము విధాతయు, విష్ణుడు, నీశుఁడడ్డినం గనికరమూన బోకు మన గర్జన జేయుచునది యంబరీషుపై. 299

కం॥ బడిన, సుదర్శనమంతట
వడి శక్తి శిరంబు ద్రుంచి వైచి తరిమెనా
జడదారి మెడను దునుమఁగ
వడ వడ వడకుచును దిశల బారగ నతఁడున్. 300

కం॥ జలముల గిరుల గుహాంత
స్థలముల దాగినను విడక దరుముచు వెను ని

ప్పల రాల్చుచు వెన్దవిలిన
నలసి కలంగుచు మహాభయా కులవృత్తిన్ 301

వ॥ దూర్వాసుండు చేయునదిలేక, ధూర్జటి నాశ్రయించి పదంబులంబడి
ప్రాణంబుల గాపాడుమనుచు శివునాశ్రయించి 302

కం॥ వరకైలాసగిరీశా
గిరిసుత పరిరంభ, సౌఖ్యఖేలన చిత్తా
హర. హర శంభోశంకర
పరమేశా శరణు శరణు పరిపాలయమాం. 303

కం॥ అదిగదిగో వెనుదవిలియు
వెదకుచును సుదర్శనంబు వే పరతెంచెన్
జిదుమగ:- కావుమనే నీ
పద యుగళిన్ వీడబోను ఫాలాక్ష! భవా. 304

వ॥ అనపుడు శివుండు, భక్తజనంబుల కెగ్గొనరించిన వాని, భగవంతుం
డైన గాపాడజాల(డంతియకాక నే లయకారుండ. గాన సృష్టి
కర్తయైన నీరజభవుండే నిన్ను కాపాడుంగాన నతని శరణువేడు
మన నా దూర్వాసుండు. 305

ఆ॥ వె॥ పరుగులెత్తి మౌని బ్రహ్మలోకంబున
గనియు నలువ పాదకమలములను
వ్రాలి శరణుగోరె ప్రాణంబుపై నేరి
కైనతీపి సాటిలేని దెన్న! 306

కం॥ పరమేష్ఠి భవత్పదములె
శరణంబగుగాత, విష్ణు చక్రంబదిగో
హరిగొన వచ్చెను నన్నుం
గరుణించి భయంబుబాపి కావుమ తండ్రీ. 307

వ॰ నావుడు విధాత మౌనివరేణ్యా! స్వయం కృతాపరాధంబు జేసి కష్టంబులఁగొని తెచ్చుకొంటివి. నేను సృష్టికర్తను మాత్రమే విష్ణుండు స్థితి కారకుండు దయామయుండు, శరణాగత వత్సలుండు అతండ నిన్ను రక్షింప సమర్థుండు, కాన నతని శరణువేడు మన జేయునది లేక. 308

కం॥ పరుగున వికుంఠపురమున
కరుగుచు తడబడుచునుండ, నడుగులు వెనుకం
బరతెంచు చక్రగతులం
బరికించుచు కాలికొలఁది పరువెత్తివడిన్. 309

కం॥ శరణము లక్ష్మీవల్లభ
శరణము వైకుంఠవాస శరణము తండ్రీ
శరణము లోకేశా నీ
చరణంబులె నాకు దిక్కు సరసిజనాభా. 310

కం॥ బాధించితి నీ భక్తుని
శ్రీధవ శిక్షించినావు చిత్రముగా సం
శోధింప నేలరా నను
మాధవ శ్రీదేవ పాహిమాం పాలయమాం. 311

కం॥ అని పదములఁబడి వేడిన
విని విష్ణుడు నేను భక్త వివశుఁడ కావన్
చని యంబరీషు వేడుము
మునివర్యా! కల్గు శ్రేయములు నీకికపై. 312

కం॥ అనిపల్కు వెడ, పరంధా
మునివెంతకు వచ్చి చక్రము మునిని బలిగా
గొన యత్నించినదే పరు
గున నాతఁడు జేరి రాజుఁగోరె శరణమున్. 313

వ కరుణాళువైన **అయ్యంబరీషుండు** దూర్వాస మౌనికి శరణంబొసంగి
వినమిత మస్తకుండై. కేల్మోడ్చి సుదర్శనంబు శాంతింప బ్రార్థన
జేయ నది శాంతించి వినిర్గమించె:- నంబరీషుండును ధర్మనిరతుండై.
నిత్య సత్యవ్రతుండై ప్రజారంజకంబుగా రాజ్యమేలి పిదప తన
పుత్రులకు రాజ్యంబు నొసంగి భక్తాగ్రగణ్యుండై విష్వక్సేను
నారాధించుచు చివఱకు విష్ణుసాయుజ్యంబు నొందె:- 314

కం॥ విన నంబరీషు గాథను
జనులకు సర్వార్థసిద్ధి సమకూడును శ్రీ
వనములు పూవుల బాటగు
నెనలేని సుఖంబుగల్గు నిలనెల్లరికిన్. 315

కం॥ అనవుడు నమరజ్యోతియు
మనమున సంతోషమొంది మామా మాకున్
వినిపింపుమా విరులే థం
గని నేర్పడెనో మునుపు ప్రకృతికిన్ నగయై 316

—: పుష్పముల పుట్టుక :—

తే॥ గీ॥ పంచభూత సమ్మేళనంబున పుడమిపైన
పంకమేర్పడె నందుండి పలువిధాల
వృక్ష సంబంధమైనట్టి బీజతతులు
పుట్టి మొలకెత్తి నందుండి పూలు బూసె; 317

వ॥ ఆ మొక్కలందు 318

ఆ॥ వె॥ పూలు పూయునట్టి మొక్కలు మఱియును
పూలు బూయనట్టి మొక్కలనుచు
ద్వివిధములుగ వాని విభజించినారు కో
విదులు దేటపఱుప విషయములను. 319

ఆ॥ వె॥ ఉద్భవించె దాన నోషధుల్ లతలును
దాన కొన్ని పూలు తావినింపు;
కాయగాసి కొన్ని తీయని పండ్లిచ్చు
కొన్ని సొంపునింపు గన్నులకును. 320

సీ॥ కొన్నివందల యేండ్లు చన్నపూవుల విత్త
నంబులు ధర సంకరంబులగుచు;
వృక్షబీజంబులై వెలుగొందె నందుండి
పలురకంబుల చెట్లు మొలిచె నిట్లు
రూపొందినట్టి భూరుహములు లతలు ప
రస్పరాధార, ధర్మములచేత
జంతు జాలంబుల కంతకు నండగాన్
మృగభీతి చెట్లకు మేలుగూర్ప

బలిసె నడవులు. మృగములు, పక్షితతులు
క్రూర మృగముల భయదమౌ యారవముల
పక్షిగణ మృధుమధుర నిస్వనము ప్రకృతి
కన్నెకును వింత శోభలం జెన్నుగూర్చె. 321

వ॥ తద్విధంబున మృగ భయంబున మానవులు వృక్షంబుల నాశంబుఁ జేయ వెఱతురు వేటకాండ్రనుండి వృక్షంబులు మృగంబులకు రక్షణ కల్పించుచున్నవి. అని తమ వంశంబును వ్యాప్తిఁ జేసికొను విధానమెట్టిదనిన. 322

—: తరుల తాదుల వంశ విస్తరణ :—

సీ॥ విత్తులు మృగముల నొత్తిరాలియు దూర
మున నేలపైనను మొలుచు కతన
ఫలములఁదిన్నట్టి పక్షులు వేసెడు
రెట్టలో బీజముల్ పుట్టు కతన

గాలిచే విత్తులు దూలి దూరంబుగా
బడి భూమి మొలకలై వరలు కతన.
భ్రమర కీటకముల పాదాల ఱెక్కల
కంటి రాలుచు మొక్కలౌట కతన.

తే॥ గీ॥ నరులు ఫలముల గోరియు నాటు కతన
వేటి కాల్వల వరదలపాటు కతన
జాతులం బెంచుకొంచు వృక్షములు జంతు
జాలములు సహజీవన సరళి బ్రతుకు 323

—: జీవుల సహజీవనము :—

వ॥ అవ్విధంబున కొన్ని జీవులు బ్రతుకు తెఱువు కొఱకు మఱికొన్ని జీవుల నంటియుండు మఱియు కొన్ని జీవులు పరస్పరము సహ జీవనము చేతనే బ్రతుకుచుండు నది యెట్లన. 324

చం॥ మనుగడ కోసమై సులభ మార్గము లేర్పడ కొన్ని తిండికై
వినిమయమైన పద్ధతుల పేరను గొన్నియు, గాంక్షదీర మై
ధనము నిమిత్తమై బ్రతుకు తోడుగ గొన్ని క్రిముల్ చరించుచున్
మును కొనిసాగిపోయినవి బో సహజీవన బద్ధపద్ధతిన్. 325

తే॥ గీ॥ సూక్ష్మజీవులు మనుజుల చొప్పుగలసి
మనుచు నుండును. "క్లోరోక్రామాటియ" మను
నాకుపచ్చని సూక్ష్మ జీవాళితమ్మ
కలిసియుండెడు సూక్ష్మక్రిములను సాకు. 326

తే॥ గీ॥ కిరణజన్య సంయోగపుం గ్రియల వలనఁ
బ్రాణవాయువు దరులిచ్చు ప్రతి ఫలముగ
నవియు వీనికి నిచ్చు నాహారమిట్లు
చేయు సహజీవనము సూక్ష్మజీవతతులు. 327

కం॥ 'కొలబాసిల' నను జీవులు
కలసియు సహజీవనమ్ము గడిపెడువేళన్
గలిగెడు పిండి పదార్థము
పులియగ నందుండి "గ్యాసు" పుట్టును విందై 328

కం॥ మూకలుగా టెజిటెక్కులఁ
"నూకసెలా"లనెడు పేర నొప్పెడు సీతా
కోక విలుకలు సతంబును
యూకా చెట్లను వసించుచుండును బ్రీతిన్ 329

మానినీవృత్తము:-

ఆకుల మెక్కెడువేళ పరాగములంటిన పుప్పొడి పిండుల పా
దా కలనంబున వేరొక పుష్పమునందు విదల్చుటచేత సదా
"యూక"యనంబడు చెట్లు ఫలించుచునుండును కీటకముల్ విధిగా
నీకొనుచున్ కలియున్ సహజీవన మీగతి జేయుచు పెంపుగనున్. 330

సీ॥ "స్పాంజి"తో ఋషిపీత సాలీని పీతయు
నెమ్మిమై సహజీవనమ్ము సేయు;
దమిని "పైశాలియా నొమియస్లు" నీటిలో
నెమ్మిమై సహజీవనమ్ము సేయు
"సీయనిమోన్లుడాంసెల్" చేపలంగూడి
నెమ్మిమై సహజీవనమ్ము సేయు
"ఎట్టినీ" చీమలునట్టై" ఫంగసు నందు
నెమ్మిమై సహజీవనమ్ము సేయు

తే॥ గీ॥ నుడుము గ్రుడ్లను కాపాడుచుండు చెదలు
దుప్పులం జాలగుట్టముల్, నిప్పుకోళ్ళు
పొట్టకోసము రక్షణంబొందుటకును
నెమ్మిమైజేయు సహజీవనమ్ము సతము. 331

తే॥ గీ॥ పుడమి బహుకణ జీవులు "పొరిసెరాకు"
జెంది నట్టివి యౌస్పాంజి జీవులట్లు
తిండికోసమై యొండొండు దిగిచి బతుక
నెమ్మిమైజేయు సహజీవనమ్ము సతము. 332

—: ఆదిమానవ రూపోత్పత్తి :—

వ॥ ఇట్లొకప్రక్క వృక్షకణజీవులభివృద్ధి జెందుచుండ దానిననుసరించి జంతువులందును పెక్కుమార్పులు, కూర్పులుకలిగి యందుండి యక సేరుకంబులు జనించి కొన్నివేల సంవత్సరంబుల పరిణామదశలో పెక్కులు మార్పులొంది సకశేరుకంబులు రూపొందె. నాసకశేరు కంబులనుండి వానరజాతి యుద్భవించె, వాని గుణగణంబులుచేత లెట్టివన. 333

సీ॥ పనిలేక యేచెట్లపై కెగబ్రాకుచు
కాండంబులం గట్టిగా గదల్చు;
గాయలం గొఱికి బుగ్గలనింపు, దుముకు వ్రే
లాడు శాఖలల నుయ్యాల లూగు
నొడలిగోకుచు గోళ్ళ దడవి పేలందించు
నూరక నటునిటు నురుకలెత్తు
మైథునరేత దుర్మాల్యంబు నములుచు
కొమ్మకొమ్మను దాటుకొంచు నఱచు;

తె॥ గీ॥ కీచుకీచని పలుజాతి కీశతతులు
కాయగసురులు మఱియును గందమూల
ముల భుజించుచుఁ గొండ లోయలను వృక్ష
శాఖలందుండు చిర నివాసంబుకాగ. 334

ఉ॥ కాలముదేశమున్ నియత కార్యముబట్టియు నంగమందు, నా
తాలి విధంబు మార్పులు పదంపడి వచ్చుచునుంటచే గొరి

ల్లాలుగ రూపునందిన విలా తలమందున కేశజాతులుం
గేలు పదంబులున్ నడుము కీళ్ళను కీలము నెమ్ములేర్పడన్. 335

వ॥ తద్విధిరూపు నందినట్టి 336

చం॥ మృగములలోన మేధగల మేగల మేటిద మాంస ఖాదులై
నగముల సంచరించుచును నగ్నముగా బిడియంబు దోచకన్
పగలును రాత్రులున్ విసుగు పాటది గానక మైథునంబునన్
దగులుచు గుంపు గుంపుగను దార్కొనుచుండును కొన్నివేళలన్. 337

వ॥ ఇవ్విధంబునం గొన్నివేల సంవత్సరంబులు జరిగిన తర్వాత పంచ
భూతాత్మక ప్రకృతితోబాటు, జీవజంతువులందును బెక్కుమార్పు
లేర్పడె. దానజీవులు ప్రకృతి ధర్మబద్ధాహార సంయోగంబులంబట్టి
గొరిల్లాల కైన విలక్షణమైన జంతువులు జనించినవి. 338

చం॥ నడచును రెండుపాదముల నాల్గు పదంబుల బర్వులెత్తు బెన్
పొడవగు రోమరాజి తనువుల్ తగగప్పుచు శీతుబాధ బో
నడపగ వృక్షరాజిపయినన్ వసియించుచు గందమూలముల్
గుడుచుచునుండు నక్కజము గొల్పుచు గుంపులుగట్టి కొన్నియున్

తే॥ గీ॥ తన్మృగములు గొరిల్లాలు తరతమంబు
లేక, సంకరమౌటఁ బ్రత్యేకమైన
జంతు తతిపుట్టె భిన్నభోజన విహార
ముల గుణంబులునుం బేధములు సెలంగ 340

తే॥ గీ॥ కాలుసేతులవంటి కరాలకాళ్ళ
గలిగి మృగములు మనుజుల కరణిదప్పి
వింతగూర్చెడు నా జాతివేటలాడి
బ్రతుకసాగెను సాంద్రమౌ పర్వతముల 341

చం॥ అఱచుచు గీరుగీరని భయంకర జంతుచయంబుగన్నదే
తఱతఱ మూక మూకగ బ్రతారణ భావన వేఱుచోటికిం
బఱచుచు జంతుమాంసమును భక్షణ సేయుచు కొండలోయలన్
జఱియల గహ్వరంబుల నజస్రము గొన్ని వసించుచిత్రమై. 342

చం॥ మొగముల వెంట్రుకల్ బలిసి ముందుకు వ్రేలగ ముక్కులోనికిం
దిగబడినట్లుదోఁప, కొనదేలిన గడ్డముముందుకుండ, గ్రిం
దగు నదరంబులావుగ నితాంత వికారపురూపునందు యా
మృగములు మానవాకృతి గమించెడిరీతి వసించునిచ్చలున్. 343

వ॥ కటికలను పేరి యా మృగంబులు 344

సీ॥ ఒక బండనుండి వేఱొక బండపైకేరఁ
గుప్పించి యెగసెడు కోపుతోడ
గుండేళ్ల జింకల పందుల దుప్పుల
నిమిషానఁ బట్టెడు నేర్పుతోడఁ
బట్టిన మృగములనట్టె కోరలఁజీల్చి
నెత్తుటిం ద్రావెడు నేర్పుతోడఁ
జచ్చిన మృగముల వ్రచ్చుటకనువైన
కఠినమైనట్టి నఖాలతోడఁ

తే॥ గీ॥ శత్రువులబారి తప్పుకోజాలినట్టి
పరువు వేగము గలిగిన పాటవమున
వేటలాడుచు కటికలు వివిధగతుల
ప్రకృతి నందన వనసీమ బ్రతుకుచుండు. 345

మ॥ చలికాలంబున గుంపులై గుహల వెచ్చన్వెచ్చగాకూడి, మో
ముల నంకంబులజేర్చి గాలియయినం బోలేని చందంబునన్
కలయంగూర్చిన తెట్టుగా భయదమౌ కాంతారమందున్ సదా
పలలంబుం దిని జీవనంబుగడపున్ ప్రాణుల్ యథేచ్ఛన్ సదా 346

వ॥ వాని నుండి కాలక్రమేణ 347

ఉ॥ ముట్టెమొగాలతోడ కనుబొమ్మలు కన్నులుతప్ప మేనులం
దట్టములైన రోమసముదాయము వ్రేలగ జూలుకై వడిన్,
గట్టిగనున్న చేతులును గాళ్లనుఁ గోరలు గోళ్ళ వాడిగా
బొట్టిగనున్న వాలముల పొందికనేర్పడె ఋక్షసంతతుల్. 348

వ॥ ఇవ్విధంబున సూక్ష్మక్రిములనుండి జంతువులు, ఏకదళ ద్విదళ బీజంబులనుండి లతలు. వృక్షంబులు జనియించిన విధానంబును విని రాత్రియగుటఁ రామనాథశర్మ విశ్వభారత కథాప్రవచనంబు నాపి శయ్యాగతుండాయె. 349

సీ॥ గర్భస్థ శిశువుపై గడుప్రేమ నన్న సా
రంబిడి పోషించు రాగమూర్తి
ప్రసవ యాతనకోర్చి బడసిన శిశువు నా
ప్యాయంబుతో సాకు త్యాగమూర్తి
చనుబాల నిచ్చుచు తనువునఁబుల కాంకు
రములదేలెడు స్నిగ్ధవిమలమూర్తి
కంటికిరెప్పగా గాపాడి బిడ్డల
కులమును నిలుపు నిష్కలుషమూర్తి

తే॥ గీ॥ ఇంటప్రేమ మాధురుల బండించుశక్తి
కడలి జీవనౌకను నడిపెడు కళాసి,
పుడమి ప్రేమకోసము వసించెడు తపస్వి
యైనస్త్రీమూర్తి మత్వంబు నభినుతింతు. 350

చం॥ పురుషుల క్రూరచిత్తములబూని ద్రవింపగజేయునెద్ది, చూ
పరుల మనంబులన్ విమలభావములం గలిగించునెద్ది, సుం

దరతర భావినేతల పథంబుల నెయ్యది తీర్చిదిద్దు నా
సురుచిర సత్యమున్ శివము సుందరమౌచితిశక్తి గొల్చెదన్. 351

కం॥ రోగికి నౌషధముంబలె
భోగికి సర్వాఘ ఘోర ముక్త్యంకుశమై
యోగికి మోదప్రదమై
జాగృతి వొనరించు నట్టి శక్తి నుతింతున్. 352

కం॥ వలసిన నమృత సరిర్ఘురు
లలిగిన ఘోరంబులౌ దవానలకీలల్
వెలయించు స్నిగ్ధనేత్రం
బులుగల స్త్రీశక్తి నెడద పూజింతుసదా 353

—: గ ద్య ము :—

ఇది శ్రీ మదలసాని రామనాధ కవిచంద్ర పాదాంభోరుహ
మరందపాన మత్త చిత్తుండును గవితార సజ్జవాసిలి
వేంకట లక్ష్మీనరసింహాచార్య సత్కవీంద్ర ప్రే
రితుండును, మిత్రనామాను సూచిత
రామకృష్ణకటాక్షాభిదానుండును,
రుక్మిణీ కుప్పయ్యార్యుల కుమా
రుండును కృష్ణవేణీ వల్లభుం
డును. జయరామ విరచిత
శ్రీ మదాంధ్ర విశ్వభారత
మున పాంచభౌతిక
పరోక్తోత్తరార్థంబున
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

—: ౦ :—

శ్రీరస్తు

శ్రీ గణేశ శారదా గురుభ్యో నమః

శ్రీ మదాంధ్ర విశ్వభారతము

పాంచభౌతిక పర్వము - ఉత్తరార్ధము

-: చతుర్థాశ్వాసము :-

—: ౦ :—



త్వంబగు పావన పర
తత్వంబై కామితార్థదాయకమౌ. మూ
ర్తిత్వంబుతో జ్వలించెడు
స్త్రీత్వమునకు మ్రొక్కువాడ శిరసా మనసా ! 1

తే॥ గీ॥ ప్రథమ, మధ్యమోత్తమ, చరిత్రాదియుక్త
మైన వృష్టిదేవతల రూపాంతర, పరి
ణామమూర్తి సమిష్టి సమ్యక్స్వరూప.
నాదిశక్తియౌ స్త్రీశక్తి నభినుతింతు. 2

తే॥ గీ॥ మూల ప్రకృతియైనట్టి స్త్రీమూర్తి శుద్ధ
తమమునన్ మహాకాళిరూపమును, శుద్ధ
సత్త్వమందు సరస్వతీ తత్త్వమందు;
త్రిగుణయుత మహాలక్ష్మినన్నుతించువాడ 3

సీ॥ భక్తులు కవివరుల్, పండితుల్ శాక్తేయు
లే స్త్రీత్వమును, నుతియింతురవని
రక్తదంతి భ్రమర యనగ నంద శా
కంబరి భీమ దుర్గలు ననంగ

నెవ్వరే దృష్టిబూజింప వారల కట్టె
కనిపించి మోహాబ్ధి గనల, విజిత
పంచేంద్రియులకు శుభంబును, ధీశాలు
రకు దివ్యమోక్షమార్గమును జూపు

తే॥ గీ॥ నట్టి స్త్రీత్వపు నిజరూపు నరసినట్టి
సజ్జనులఁ జూచినంతనె. సమసిపోవు
సర్వపాపాగ్నికీలలు శాశ్వతముగ
ధన్యమైనట్టి మోక్షపథంబు కల్గు. 4

వ ననిమత్కావ్య స్వీకార పవిత్ర స్త్రీమూర్తి తత్త్వంబునకుం దలయొగ్గి
నా జెప్పంబూనిన శ్రీ మదాంధ్ర విశ్వభారత కథాక్రమంబెట్టిదనిన,
నంతే వాసులచే పరివృతుండైన మద్గురు వరేణ్యుంగని యొకనాడు. 5

చం॥ అకలుషమూర్తి, సర్వసుగుణాకర శ్రీ యలసాని రామనాథా!
కవికులపూర్ణచంద్ర, మముఁదన్పితి జెప్పితి విశ్వభారతా
నక కథనంబు కొంతగ మనంబది తక్కిన గాథలన్ వినం
దకపికలాడె, దెల్పుమని దైవకటాక్షుడు భక్తివేడినన్. 6

కం॥ మృదుహాసము లదరంబుల
కదలాడగ విప్పిలంగ గరుణముగనులన్
ముదమున గయరాణ్మణి కథ
సదమలమతిఁ జెప్పసాగె సద్గురుడంతన్. 7

—: గయ మహారాజు చరిత్ర :—

ఉ॥ భారత రాజవంశ శివభానుఁడు, నక్తుడు ధర్మమార్గ సం
చారకుడాత్మకోవిదుఁడు, సంతతదాన పరుండు, శత్రు సం
హార విలాస శీలుఁడు, దయాగుణసాగరుఁడేలు చుండె నీ
భారతఖండమున్ జనుల పాల మహత్తర కామధేనువై. 8

చం॥ అతని కుమారుడై జననమంది గయాఖ్యను గల్గువాడు సం
తత గుణశీల వర్తనలఁ దన్పుచు బెద్దల సర్వశాస్త్ర సం
గతులను యుద్ధవిద్యలనుఁ గ్రన్ననెర్చి సురల్ నుతింప స
న్మతి మకుటాభిషిక్తుడయె, మక్కువతో ప్రజలెల్ల మెచ్చగా. 9

తే॥ గీ॥ అతుల లావణ్యమూర్తి, జయంతి యనెడు
బసిడిబొమ్మను బడతి వివాహమాడి
చిత్రరథ స్వాతి యవరోధ పుత్రకులను
గాంచె, గయసార్వభౌముండు మించుప్రేమ 10

తే॥ గీ॥ యజ్ఞపురుషు నిల్పియు హృదయంబునందు
నఖిల జీవావళుల్ దేలహర్షవార్ధి;
నేలె భూమాత పులకించి యీప్సితార్థ
ముల నొసంగెడు ధేనువై ముదముగూర్ప 11

కం దిక్కుల జయించి దీనుల
దిక్కై పురుషార్థములను తేకువతోడన్
మక్కువ నిర్వర్తించుచు
చక్కగ నడిపించు ధర్మ చక్రమునతడున్. 12

వ॥ సర్వదిక్కుల జయించి, శత్రురహితుడై, ధర్మానుసారియై, సత్య
శీలుడై రాజ్యమునేలుచు, 13

ఆ॥ వె॥ అగ్నిదేవుఁగూర్చి, నారాధనముఁజేసి
శమ, దమములులేని శాంతిపథము
బొంది యన్నదానమును గొప్పగాఁజేసి
బహుళయశము గయుడు వడసె మఱియు. 14

తే॥ గీ॥ అన్నరాసులు కొండల ననుగమింప
జరుగు నిరతాన్నదానంబు; సాగరమున

జలకణంబుల లెక్కిడవలను కలుగు,
గాని దానగ్రహీతలఁ గాదుదెలుప 15

సీ॥ ధర్మాత్ము డారాజు నిర్మించె యజ్ఞ వే
దికను మేలిమియౌ కనకముతోడ,
చమసపాత్రలను చషాలయూపంబుల
స్థాల్యస్రుక్కువముల స్వచ్ఛమైన:
స్వర్ణంబుతో జేసి జన్నంబుపూర్తిగాన్
బాపల కద్దానిఁబంచిపెట్టి,
గయుఁడు ధన్యాత్ముఁడై గణనకెక్కెను యజ్ఞ
వాటిక "గయ"గా బ్రపంచమందు

తే॥ గీ॥ నాటినుండియు, బెక్కేండ్లు నేటిదాక
పుణ్యతీర్థమై సత్కీర్తిఁబొందెఁనట్టి
గయను దర్శించినంత, యఘంబుదొరగు
మునిగినంతనె. కలుగును మోక్షపదవి. 16

వ॥ గయ మహారాజు తదుపరి వింధ్యాటవీప్రాంతమందున పయోష్ణ
(నేటి తపతి నది యుపనదిపూర్ణా) నదీతీరంబున 17

కం॥ సప్తాశ్వమేధముల నా
దీప్తకరుండైన, గయుడు దృఢచిత్తముతో
దృప్తిగజేసియు, జనులం
దృప్తి మహాసాగరమునఁదేల్చె ముదమునన్. 18

కం॥ సురలం బూజలచే భూ
సురులన్ దానములచేత, శూరులమఱి ధీ
వరుల, కళాకారుల భూ
వరుఁడున్ బహుమతుల దన్పెదరమప్రీతిన్. 19

వ॥ గయుండివ్విధంబున, నందరిం బరితృప్తులుగా యజ్ఞముజేసిన, ప్రదేశంబు గయగా బ్రసిద్ధినొందె, పయోష్ణ తీర్థంబు నేటికిని పుణ్య తీర్థంబుగా బ్రసిద్ధిగాంచె. తద్విధియారాజర్షి సత్కర్మశీలుడై నిత్య సత్యవ్రతుడై మోక్షపదంబుంజెందె. 20

—: పృథు మహారాజు :—

కం॥ గయరాణ్మణి కథనువిని వి
జయుఁడు మహానందమొంది, జనరంజకుఁడై
నయమున నేలిన పృథువుం
దయతో వివరింపు మింక తాతాయనినన్ 21

కం॥ అనఘుడు గురుఁడున్ మాకున్
వినిపించిన, పృథుమహీశ వృత్తాంతంబున్
తనివిం దీరగ వారల
కును వినిపించితిని గురునికోర్కె ఫలింపన్. 22

—: వేనుని దుండగాలు :—

చం॥ కడు విమలుండునంగుడను, క్ష్మాపతి సూనుఁడు, శిష్టకష్టకా
రుఁడు కుటిలుండు పెన్‌వికృతరూపుఁడు, వేనుఁడు క్రూరవృత్తచి
త్తుఁడు మునియాగ ఘాతకుఁడు ధూర్తుడుఁ రాజ్యమునేలుచుండె నా
పుడమినెలంత వేదనలపోడిమివీడి కృశించి యేడ్వగా. 23

సీ॥ వైదిక కర్మలవదలి యాగాదుల
జేయువారలను శిక్షించి, దాన
ధర్మ నిర్వహణుల దండించి, బ్రాహ్మణ
పూజ నిషేధించి. పుణ్యకార్య
పరులను పీడించి ప్రజలను హింసించి
యజ్ఞయాగాదుల కంతరాయ

ములను కల్పించి సన్మునులను వేధించి
శిష్టజనంబుల గష్టపఱచి

తే॥ గీ॥ భూధవుని మించినట్టి దేవుండులేడు
కాన నాయాన శిరమునంబూని సతము
మన్ననంజేయుచున్ ప్రజల్ మనుడటంచు
వేను డాజ్ఞల నొసగె, నజ్ఞానియగుచు. 24

వ॥ వేనుని సన్మార్గవర్తనుంజేసి, ధర్మంబును పునరుద్ధరింపం దలంచు
కొన్నట్టి ధీశాలురు. 25

ఉ॥ భూవిభు దుష్టవర్తనము మూర్ఖతమాన్పగనెంచి నట్టి మే
ధావులు, మౌనిశేఖరు లుదారులు రాజునుచేరి ధర్మముం
గావుమటన్న, గోపమున గన్నుల నిప్పులరాలవారలన్
జావగమోది, కారనిడె సత్యము ధూర్తుల కొంటబట్టువే. 26

వ॥ అవ్విధంబున వేనునికాలంబున నధర్మముపెరిగి నీతినశించి. సత్య
మునకు నిలువనీడలేక పోయినందున కలివురాక్షసి కరాళనృత్యము
చేయసాగె. 27

కం॥ తరుజాలమెండె, పైర్లున్
పొరుగులుగామారె. నీటిచుక్కది నీలాం
బరమున గుసుమంబాయెను
పురములు, పల్లెలును, దుఃఖపూర్ణములాయెన్. 28

కం॥ ధేనువులు. మేత నీరము
గానక కృశియించిచచ్చె. కడుఘోరముగా
మానవులు బరస్పరముం
దానవులై చంపితినెడు దౌష్ట్యముహెచ్చెన్. 29

కం॥ హృదులెండె, శవములెండెను
నదులెండెను, చెఱువులెండె నాయమునీతుల్
మొదలెండె నెండెజీవుల
బ్రదుకంతయునెండె. నెండెవసుమతిగుండెల్. 30

కం॥ వలపులతీవెలు మమతలు
శలబములై మాడిన వరిషడ్వర్గంబుల్
బలిసెన్, క్షామాగ్నియు నా
కలిరాజ్యంబేలె, మిగుల క్రౌర్యంబొప్పన్. 31

కం॥ బలమెవరికికలదో వా
రలు దౌర్జన్యంబుతోడ బ్రతుకు లనెడుబా
టల కొ౯ఁతకాలమరిగియు
నిల మరణమునొంది రతి నికృష్టముకాగన్. 32

కం॥ బీటలువాఱెను భూములు
తోటలు బావులును మఱియు, దొరువులు కడు ఘో
రాటవులెండియు పెను శవ
వాటికగా దోచెజగము భయకారకమై. 33

—: మునిజన విప్లవము :—

వ॥ చివరకు దుష్టుఁడైన వేనుని హరించి. ధర్మంబును గావ, బద్ధ
కంకణులై మునిగణంబులు. 34

ఉ॥ మంత్రబలంబు తీవ్రమయి, మండెడు విప్లవ సూత్నశక్తి నా
మంత్రణఁజేసి ధూర్తుఁడగు క్ష్మాపతిపన్నిన ఘోరదుష్ట దు
స్తంత్రములన్ హరించి మునిసంచయమెల్లను సర్వదేవతా
యంత్రబలంబుతోడ వసుధాధిపుజంపిరి ధర్మరక్షకై. 35

తే॥ గీ॥ అధిపునకుతోడు నిల్చి, పోరాడినట్టి
వీరు(డైన, నిషాదుడు బీరువగుచు
క్రౌర్యమేకూడుగా, ఘోరకాన బ్రతుక
సాగె, గ్రమముగ వారనిషాదులైరి. 36

—: పృథువు రాజగుట :—

కం॥ ముని వరులున్ రాజుగ వే
నుని, ననుజ సుతు(డగు, పృథువునుం భూపతిగా
నొనరించిన, నాతడునుం
జనరంజకుడగుచునేలె జ్యాతలమెల్లన్. 37

కం॥ రాజగు పృథుడున్ వేను(ద
నూజను సుందరిని కడుమనోజ్ఞన్ లక్ష్మీ
తేజోనిధి "నర్చిన్" గుణ
రాజిని పెండ్లాడి సుఖపరంపరదేలెన్. 38

వ. మహా పతివ్రతయైన, అర్చికి పృథువువలన. విజితాశ్వు(డు, ధూమ్రాశ్వు(డు, హర్యశ్వు(డు, ద్రవిణుడు, వృకు(డు, అంతర్ధాను(డు హవిర్ధాను(డను పుత్రులుంగలిగిరి. అయినను పృథువు శాంతి రహితుడై ప్రజల దుఃఖంబు బాపు ప్రయత్నంబులు పెక్కులం(జేసి, యవి నిష్ప్రయోజనముకాగా తన యెదుట గనవచ్చు భయంకర దృశ్యంబుల(గాంచలేక భూవలయంబును దనతోపాడు నొక్క సారిగా భస్మంబుజేసి, శేషజన జీవితంబుల జీవనములను, మరణ యాతననుండి రక్షింపనెంచి, 39

తే॥ గీ॥ ప్రబల కోపంబుతోడ(జాపంబు నెక్కు
పెట్టి; సవరించి నారిని, పృథ్వినే య
దల వింతన, గోరూపధారియగు
నవని భూమీశునెదుట బ్రత్యక్షమయ్యె. 40

—: భూదేవి పృథునకు నాటి దేశకాలస్థితుల వివరించుట :—

కం॥ వడ వడ వడకగ తనువుం
బుడమిూశా కోపమెుంద బోకుమ రాజుల్
విడిచిరి, ధర్మమునీతిని
కడగిరి దుర్మార్గయుక్త కార్యంబులకున్. 41

కం॥ క్రతువుల జేయుటమానిరి
పితరుల. బ్రాహ్మణులపట్ల విడిచిరి భక్తిన్
సతుల మనంబులు సక్రమ
గతిదప్పెనుగాన, కలువు కాటకములిటన్ 42

కం క్షితినేలసాగె, కలభూ
పతులందఱు; మధువు, మగువ, వలలంబడి మ
త్తత జరియించిరి ప్రజలా
యతఃత్తులు నడువగా ధరాధిపు(బథమున్ 43

కం॥ భూరమణుఃరీతి దురా
చారులు.గా, దుష్టమార్గ సంచాలురుగా
చోరులుగా, భోగులుగా
మారిరి జనులెల్ల నీచమార్గంబులకున్ 44

కం॥ తరిగెను పుణ్యము. పాపము
పెరిగెను. నీతియును తరిగె, విచ్చలవిడిగా
దిరుగుచు నధర్మపద్ధతి
జరియించె బ్రజాళి రాక్షసత్వముఁరేగన్ 45

కం॥ కొఱవడె ధనధాన్యంబుల్
కలికలి చెలరేగె, జనుల కలుకుటెడదలన్

కలవది కలగొని దిశలం
గలచెన్ గరినాగు కరణి గలద లుడుగగన్ 46

వ॥ ఇవ్విధంబునం బుడమీ తలంబున పాపభయంబు నశించుటచేత, నానైజరూపంబు నుపసంహరించుకొంటి దాన నేనుంగృశించు చుంటినని భూదేవి వెండియు. 47

తే॥ గీ॥ నెంచితిని వారిగతి బ్రవర్తింతువనుచు
కాని ధర్మానువర్తివియైన కతన
పాపభారంబుతొలగ, శుభంబుగల్గ
నిపుడు నేజెప్పినట్లాచరించు మనఘ 48

—: భూదేవి ధేనువగుట-పృథువు పాలంబిదుకుట :—

ఉ॥ చేయగ యజ్ఞమున్, సురలు జిత్తములందున దృప్తిజెంది పెం
దోయము వర్షరూపమున దూకొనజేతురు; దానిచేత మ
త్కాయము పుల్కరించి తమకంబున, సస్యములిచ్చుకొన, భూ
నాయక పొంగజేయుమ మనంబున వత్సలతన్ దయాళువై. 49

కం॥ వాత్సల్యమూర్తి జననియు
వత్సల సంస్పర్శకలన పరవశయై పే
రుత్సుకత బాలనొసగును
వత్సను కల్పించి నాకు బాల బిదుకుమా 50

తే॥ గీ. అనిన బృథు చక్రవర్తి తాహర్షమంది
మనువు నొక దూడగాజేసి, మహిమగల్గు
నోషధాదులనెల్ల మహోత్సవమున
బిదికె, నైశ్వర్యసంపదల్ వెల్లివిరిసె 51

వ॥ తదుపరి యక్ష, గంధర్వ, కిన్నెర, కింపురుషాదులు, సురగరు డోరగులు, తమకుంగావలసినవారిని, వత్సమ్ములుగాఁ జేసుకొని,

వలసిన సంపదల బిదుకుటంజేసి. భూమాత పరవశించె దాన
భూతలంబెల్ల, సస్యశ్యామలమై ఫలదాయకమై ప్రకాశించె; యజ్ఞ
యాగాధి క్రతువులు యథాతథంబుగా నిర్వహింపఁబడె దానవర్షంబు
దానసంపదలు వానివలన ధానధర్మంబులు విరివిగాగా ధర్మదేవత
నాల్గుపాదముల న_ర్తిలసాగె. 52

మ॥ అమలుండౌ పృథురాజశేఖరుడు. బ్రహ్మావర్తదేశంబునం
దిమి కేశప్రియయౌ, సరస్వతి నదీతీరంబునం, ధైర్యశౌ
ర్యము లొప్పంగ. శతాశ్వమేధముల నిర్వర్తించు పెన్వాంఛడెం
దమునన్. సందడిలంగ పూనుకొనియెన్. ధాత్రీవరుల్ మెచ్చగా 53

శా॥ తొంబైతొమ్మిది యశ్వమేధముల బ్రత్యూహంబులేకుండ. సై
న్యంబున్ బుత్రులవెంటనంపి దురమందా శాంతముల్ గెల్చి. య
శ్వంబున్ దెచ్చిన వీరులన్ జనులు సంభావించు జైయన్న ఘో
షంబుల్ రేగగ స్వాగతంబిడెను. హర్షోత్కర్షముప్పొంగఁగన్. 54

వ॥ నూఱవయశ్వమేధయాగంబు నిర్వర్తించునెడ, సురవల్లభుఁడు.
దనపదవికి, కీడుకల్గునని తద్వ్రతభంగముంజేయ నిశ్చయించి.
యజ్ఞఘోటకము నపహరించునెడ. తద్రక్షకుండం తత్థానుండు,
నింద్రునుద్దేశించి. 55

చం॥ నిలు, నిలు, మోసురేశ్వర. వినీయ వినిర్గత మందబుద్ధి. దొం
గిల జవనాశ్వమున్ హృదినాకింతయు సిగ్గిలవేమి? తేజికా
వలసిన ధైర్యశౌర్యముల. ఖండనమందున నన్నుగెల్చి యా
వలగొనిపోగదే, పిఱికివాడవె నీవు త్రిలోకనేతవే! 56

తే॥ గీ॥ అంచుదరిమె నంతర్ధానుడమరపతిని
ప్రాణములతీపితో వారువమును విడిచి
యరిగెదేవేంద్రుడును విజితాశ్వుడనెడు
బిరుదమునుబొందె, వీరుడౌ పృథుపుసుతుడు. 57

తే॥ గీ॰ అట్లు యాగాశ్వమును, విజితాప్వడమిత
భద్రముగ దెచ్చి యాక్రతు ప్రాంగణమున
విడిచె; మాయతో నమరాధిపుడు తురంగ
మును హరించెనపుడు, కోపమున పృథువు 58

వ॥ దేవేంద్రుని పీచమడచి, యాగాశ్వంబుదెత్తునని, ధనుర్ధారియై లేచిన,
నచటి మునిజనంబు, యాగదీక్షనున్న వార లస్త్రశస్త్రంబులు ధరిం
చుటుచితంబుగాదు. కావున మంత్రబలంబున నింద్రునాహ్వానించి,
వాని నగ్నికాహుతిఁజేత మనుడు పృథువు బాణబాణా సనంబుల
విడిచి, యగ్నికడం గూర్చుండె. 59

కం॥ సురపతి నాహ్వానించెడు
వరమంత్రంబుల పఠించి, బలిపశువుగ నా
ధ్వరమున కాకర్షించుట
సరికాదని బ్రహ్మవచ్చి, సంయమితతితో. 60

కం॥ కరివరదు వంశమందున
ధరపై జన్మించె పృథువు, తప్ప కతనికిం
దొరకుత నే కోనశతా
ధ్వర ఫలములటంచు ధాత, వరము లొసగినన్. 61

కం॥ శాంతించె పృథువు హృదిలో
సంతసపడి దేవవిభుడు, సఖ్యతతోడన్
చెంతకుజేరెను, శివుడున్
స్వాంతంబున, ముదముపొంగ చనుదెంచి దయన్, 62

—: నిర్జరేశుని బోధన :—

కం॥ పనిగొని వేదాంతంబును
వినిపించెను, రాజు హృదిని విజ్ఞానరుచుల్

జనియింప; మోహబంధము
తునుగన్, వైరాగ్యమొదవ(దొల(గ(గ తృష్ణల్. 63

కం॥ సత్పురుషులు బుధసేవా
తత్పరులై, త్రివిధ మార్గదర్శన విదులై
యుత్ప తన రేత సుఖ యో
గోత్పన్నులునై విముక్తినొందుదురనఘా. 64

కం॥ త్రివిధ విరక్తుల గల్గియు
త్రివిధేషణముల జయించి, త్రివిదేంద్రియ సం
భవ గుణవికార యుతమౌ
భవ బంధమడంచు జ్ఞానవంతుండధిపా. 65

తే॥ గీ॥ పాపసప్తకముంద్రుంచి, పాశపంచ
కంబు దెగగోసి దివ్యప్రకాశ నిలయు(
డైన, సర్వేశు(బూజించి యతనిలోన
లీనమయ్యెడువా(డు, విజ్ఞానియధిప 66

తే॥ గీ॥ క్షణికమైనట్టి తనువుతో, శాశ్వతంబు
నిత్యమైనట్టి సత్కీర్తి నెలకొనంగ
మలమకానునట్టి వాడిలా తలముపైన
నుజ్వలుండగు యోగియౌ నుర్వినాథ, 67

కం॥ ఆపదగలిగిన వగవక
శ్రీపతి పాదములపైన, చిత్తమునిలియున్
వాపోవక తన ధర్మము
లాపక జరియించువా(డ యతియౌను నృపా! 68

వ॥ అని తత్త్వోపదేశంబుజేసిన, పృథువు మోహ విరహితుడై. తన కుమారుండైన, విజితాశ్వుని పట్టాభిషిక్తుంజేసి, వాన ప్రస్థాశ్రమం

బును స్వీకరించి భగవంతుని నారాధించుచు తుదిన సతితో విష్ణు
సాయుజ్యంబునొందె. 69

—: యయాతి మహారాజు కథ :—

కం॥ చిత్తంబు కథాశ్రవణా
యత్తంబగుడు, శశిరేఖయుత్కంఠతరా
డ్పత్త్రముఁడు యయాతి నృపుని
వృత్తాంతముజెప్పుడంచు వేడిన నేనున్. 70

కం శ్రీ రామనాథశర్మ యు
నోరూరగ, మాకు మున్నుడివిన దానిన్.
భారతకథ, శశిరేఖకు
ధారాళముగాగ జెప్ప తలకొంటినెదన్. 71

వ॥ అవ్విధంబున, యయాతి మహారాజ వృత్తాంతమును వారికి వివరించు
విధానంబెట్టిదనిన. 72

తే॥ గీ॥ నహుషుఁడను పేరుగల నరనాథుడొకడు
పాలనము జేయుచుండెను భారతమ్ము
నతని సతియౌ, ప్రియంవద యతివమిన్న
పతికి ననుకూలవతియైన పైడిబొమ్మ. 73

తే॥ గీ॥ వారి దాంపత్య జీవన వరమనంగ
ధైర్యశౌర్య పరాక్రమ ధనుఁడు సుంద
రాంగు డురుకరుణా మయుండౌ యయాతి
జననమందెను; దిక్కులు సంతసిల్లె. 74

వ॥ అవ్విధంబున, యయాతి జన్మించి ప్రాప్తయౌవనుండై, సర్వవిద్యా
లంకార సంయుతుండై, యలరారుచు నొక్కనాడు, మృగయా

వినోదియై, వేటకాండ్రు సైనికులు వెంటరా ఘోరారణ్యంబుఁ ప్రవేశించి సునిశిత విశిఖచయంబున, పెక్కుజంతు జాలంబుల మడియించి దారితప్పి యొంటరిగా నడవిఁగ్రుమ్మరుచు, మధ్యాహ్న మగుడు, దప్పహ దాహపీడితుండై పర్వతంబుడిగ్గి, తచ్చరియలఁ గల నొాక సుందరోధ్యానంబుజొచ్చి తన్మధ్యంబునంగల స్వాధుజల కూపంబుంగని చెంతజేరినంత. 75

—: యయాతి దేవయానిని రక్షించుట :—

కం॥ కావుమను, లలనదీనా
రావంబాబావినుండి రా విస్మయుఁడై
భూవిభుడు త్రాడులోనికి
బోవిడిచియు, బలికె పాశమును బట్టుకొనన్. 76

కం॥ వీడకు త్రాటిని, ధృతివిడ
నాడకు నేచేదుకొందు నవలానిను కా
పాడెదనంచును వెలికా
చేడియ, నాభూమిధవుడుచేదె, గరుణతోన్. 77

కం॥ నా కూపమందు చేరిన
చీఁకటినుండియుఁను వెలికి చేరెడు వేళన్
భీకర రాహు విముక్త సు
ధాకర బింబంబువోలె నతిరమ్యముగా. 78

సీ॥ తడిసి ఱెక్కలురాలి పుడమిని బడిన భం
బరమువిధంబు ముంగురులు, ఫాల
తలమునంట, నిడుపుగలిగిన కుటిల కుం
తలములు గప్ప నితంబసీమ;

తడిపేరె రవికె నిద్దపు శరీరంబున
కతికి కొంగ్రొత్త సోయగము నింప
మునిపంటనొక్కిపట్టిన, కెంపుపెదవులు
విట్లియు నెత్తుటి జిందుచుండ

తే॥ గీ॥ కలుకు త్రాటినిపట్టిన కతము లలిత
మైనపల్లవ పాణులు, నరుణిమంబు
దాల్చగా వ్రేలుచునువచ్చు తరుణి మృదుల
కరములంబట్టి దరిజేర్చె ధరణి విభుఁడు. 79

వ॥ అవ్విధంబునం బైకి వేఁదుకొనఁబడిన, నాయువతి మున్న భయంబు చోటుచేసుకొన్న హృదయంబున బిడియము నిండగా, నతనికి నమస్కరించి తడిసిన తన శరీరపు నిమ్నోన్నతంబుల దాచుకొన లేక సిగ్గున తటాలున నొక భూరుహకాండంబును జాటుచేసుకొని యిట్లనియె. 80

మత్తకోకిల:—

భూవరా ననుగాచినాడవు, పుణ్యమూర్తివినీవు, నన్
దేవయాని యటంచుఁబిల్తురు, దేవవంద్యుడు శుక్రుడన్
ధీవరుం డసురేశవంశ సుదేశికోత్తము పుత్రికన్
భావమందున నిల్చిపోతివి, ప్రాణమిచ్చియు రాణ్మణీ 81

కం॥ అనవుడు యయాతి, తరుణీ
చనుమా మీ తండిజేర్చి, చనువాడను నా
యనుచరులు వెదకుచుందురు
ననుగానక భీతి కాననంబున మిగులన్ 82

కం॥ అని దేవయానిఁదోడ్కొని
చని శుక్రుని వీడుజేర్చ, జనకునిగనియున్

గనులం జలజల భాష్పము
లును రాలగ వాయివిచ్చి లులితహృదయయై. 83

కం॥ వగచెడు కూతురి గవుఁగలి
తగఁజేర్చియు, శిరముదువ్వి దనుజగురుండున్
వగవకు తనయా నీకు జ
రిగిన విషయములను, నాకె ఱింగింపఁగదే! 84

వ॥ నావుడు దేవయాని తనకీదురవస్థ రాకుమారి శర్మిష్ఠవలన కలిగిన దన, పుత్రికావత్సలుండైన, శుక్రుండు యయాతి నటు వీడ్కొల్పి తదుపరి తన కుమార్తెతో నగరువీడి యరిగె; నివ్విషయంబెఱింగిన వృషపర్వుండు, హుటాహుటి శుక్రుకడకుంజని కేల్మోడ్చి. 85

చం॥ అసురుల కీవయేడు గడవై మమువీడుట పాడియౌనె, వె
క్కసమగు తప్పుజేసినను కట్టడిజేసియు మందలింపరా
దె? సమవధానమంది, కడతేరెడు మార్గము జూపరాదె! నీ
నిసుగుల గాచుకోగదవె, నేరముదిద్దుకొనంగనీయవే. 86

కం॥ అనవిని యసురాచార్యుని
తనయవలికె శాశ్వతముగ దాసిగను భవ
త్తనయను సహస్రదాసీ
జనపరివృత బంపవలయు సరగుననాకున్. 87

ఉ॥ నావుడుబల్కె దైత్యకులనాధుడు, రాజుల జీవితాలు మే
ధావుల చేతిపావులుకదా! భవదీప్సిత మెల్లదీరుతన్
నీవిక తండ్రితోడ రమణీనగరంబును జేరరమ్మ! సం
భావనలందుకొమ్మ సురవర్యులు పొంగగ క్రుంగదేవతల్. 88

వ॥ అని యసురరాజు వృషపర్వుండు, వారిని నగరమునకుందోడ్తెచ్చి దేవయాని కోరికను శర్మిష్ఠకు వినిపించి. 89

తే॥ గీ॥ మునుప్రజాసేవ సర్వత్ర ముఖ్యమైన
బాధ్యతగ శ్రమియించిరా ప్రభువులెల్ల
వారి యడుగుజాడల నడువంగవలదె
చిత్తమున నీవు సుంతయోచించుమమ్మ. 90

వ॥ అని వెండియు 91

చం॥ అధిపుల జీవితంబులు జనావళికంకితమౌగదమ్మ, యే
విధిబరికించినన్ జనుల వృద్ధి సుఖంబుల జూచువారె గా
యధిపులు కష్టనష్టములవన్నియు రాజులకేగదమ్మ, నీ
వధరము విప్పకమ్మ, పితృనానతిదాటకు మమ్మయిత్తఱిన్. 92

కం॥ నీవొకతె దాసివైనన్
వేవిధముల దైత్యజాతి వృద్ధిన్ బొందున్
కావున కాగలకార్యము
నీవే యోచింపుమమ్మ నిర్మల మతివై 93

వ॥ అని నచ్చంజెప్పి సహస్రదాసీ జనవృతయైన శర్మిష్ఠను దేవయానికి
దాసిగాపంపె. నిరహంకారి గురుపుత్రికం గొల్చుయోగినివలె.
రాకుమారి జీవితంబును గడపుచుండ నొకనాడు వేటకై కానకు
విచ్చేసిన యయాతింగని దేవయాని రాగరంజిత హృదయయై. 94

—: యయాతిని దేవయాని వరించుట :—

మత్తకోకిల:-

దీననై మును నూతిలోపల, దిక్కుదోచక నేడ్చునన్
పూనికాచితి నాడ యిద్దఱి పూత దక్షిణ హస్త సం
ధానమున్ జరిగెంగదా, యిక ధర్మబద్ధకముగా ననున్
సూనృతాశయ పెండ్లియాడుమ, చూడగా బ్రజలెల్లరున్. 95

కం॥ వలచితినిఘాటముగ నిను
వలదని, నామదిని గాయపఱచకు, ప్రేమో

జ్వలలగు, తరుణీమణు లీ
యిలపై, స్వర్గమ్మును సృజియింతురు కాదే. 96

కం మనసునగల కోరికనే
వినివితి, నీముందు సిగ్గువిడివియు నను సే
కొనియెదవో ! కాదనియెదవో !
మనుజాధిప దయవహించి మనుపుమనన్నన్. 97

కం॥ నీవుంగాదని బల్కిన
బోవును నా ప్రాణములును, మునునీపొట్లున్
భూవర నిష్ఫలమౌగద
కావుమ యను దేవయాని, గని భూవిభుడున్. 98

తే॥ గీ॥ అగ్రకుల జను పరిణయమాడ క్షత్రి
యునకు తగవౌనె? యనెడు నామనుజ పతిని
పిలుచుకొనివచ్చి, తండ్రికిఁదెలిపె దేవ
యాని దాగిన తన హృదిలోని వలపు: 99

కం॥ వలచితి నేను యయాతిని
దలఁచితి పెండ్లాడ తండ్రి ! ధాత్రీపతియుం
బలికె నపక్రమ దోషం
బిలగలుగునటంచు, దానికెది మార్గమనన్. 100

కం॥ శుక్రుడు వారిరువురకు, న
పక్రియ దోషంబురాని పగిదిని శాంతిన్
సక్రమముగజేసి వివా
హక్రియ చానిర్వహించె, నతివిభవమునన్. 101

వ॥ పాణిగ్రహణానంతరము. శుక్రుడు తన కుమార్తె నత్తవారింటి
కనుపుచు, అల్లున కప్పగంతలిడు సమయంబున. 102

ఉ॥ తల్లియు దండ్రినై హృదయ ధామమెదోలిక కాగనెంచి, నీ
చల్లని చేతులందిడితి, సర్వశుభాన్విత మత్కుమారి, నీ
యుల్లమునందు, దాచుకొనియున్, గనుపాపగ జూడుమయ్యనా
కెల్లది నీకొసంగితి మహీశ దయంగను మయ్య ప్రేమతో 103

ఉ॥ ఏడుగడీమె కీవదయనేల గదయ్య వతంబు, తప్పులం
దోడకుమయ్య! జీవన మధూలకమాన గదయ్య! ప్రేమ నీ
తోడిద లోక మంతు, హృదిదోరపు కోర్కెలు పల్లవించ, నీ
చేదియ, దేవయాని, వినుజేరుట, నెన్నగదయ్య భూవరా! 104

కం॥ అని కనుల నొలుకు బాష్పము
లసుచేతం దుడిచి కొంచు, లబ్ధాశయ జ
వ్వనిదేవయాని కరమును
మనుజాధిపు కరము గలిపె మమకారముతో 105

వ॥ అవ్విధంబుగా గూతును యయాతికి అప్పగించి వెండియు 106

ఉ॥ ఇష్టుడు నాకు రాక్షస కులేశుఁడునౌవృషపర్వపుత్రి శ
ర్మిష్ఠ, సహస్రసేవిక పరీవృత వచ్చెడు, దేవయానితో,
విష్ఠుర ధర్మబద్ధ ధరణీ పతిపుత్రికి, మత్కుమారికిన్
తుష్టిని గూర్పగావలెను తుల్యతనొక్కెడ తప్పనిచ్చలున్, 107

కం॥ అదిశయ్యా విషయంబని
మదిదెలియుమ, దానదక్కమతి యన్నింటన్
సుదతికి శర్మిష్ఠకునే
కొదువయు లేకుండ జూచుకొనవలెసుమ్మా. 108

వ॥ అని చెప్పిపుత్తెంచిన దేవయాని సహస్రదాసీయుత శర్మిష్ఠ తో,
యయాతినగరం బునకుంజని, యెట్టి పరిస్థితులందునను, తనమగని

దృష్టిలో రాకుమారి పడకుండునట్లు, నామెను ప్రత్యేక భవనము నందుంచి తేడులేని యెడ నాచేడియలచే బరిచర్యం జేయించుకొనుచు, నతి జాగ్రత్త వహించియుండె. కాని యొక్కనాడు యయాతి, వన విహారము సేయుచు నవ్వనమున. 109

సీ॥ మచ్చిక బచ్చిక మబ్బుల పరదాల
మెఱసి కన్మొఱిగిన మెఱపుతీవె;
శ్రావణసాంధ్య తేజమున ప్రకృతి కన్య;
చిన్నెలజిందు మువ్వన్నె విల్లు;
నీలాల పచ్చిక నింగి కొంగ్రొత్తగా
నపురూపమై దోచినట్టి తార;
సహజ ప్రకృతి దివ్య సౌందర్య రుచులాన
చదల నుండి దిగిన, చంద్ర రేఖ;

తే గీ॥ మల్లెపువ్వుల నడుమ చేమంతిపూవు
కలువలందున, వేయి రేకుల కమలము
కమలముల మధ్య పుండరీకము విధాన
కానిపించుచు. మఱుగైన కన్నెనోర్తు. 110

కం॥ చూచిన తడవే హృదయము
దోచిన తన్మోని రుచికి దోసిలివిడియా
రాచకొమరుడు విరాళిని
సేచవకుం దగుచు మిగులచింతిలు వేళన్ 111

తే. గీ॥ దాసియోర్తుక రాడ్స న్నిధానమునకు
వచ్చి భక్తితో దలవాల్చి పలికెనిట్టు
లధిప మీహృది పూర్తిగా నపహరించి
నట్టిరాసుత దాసినే ననఘ వినుమ. 112

కం॥ వలచియు శర్మిష్ఠ నినున్
దలఁచుచు. విరహాగ్ని సతము దగ్ధం బగుచున్
గలగుచుఁనున్నది దయతో
జెలియన్ గాంధర్వ విధిని నేకొనుమధిపా! 113

వ॥ మీముందు కనిపించి, మైమఱపించి, మురపించి వలచి వలపించుకొన్నె
నా శర్మిష్ఠ వృత్తాంతంబెట్టిదనిన 114

సీ॥ వృషపర్వుడను దైత్య విభుడు దేవతలతో
నిరతంబు జేయు సంగరము, లందు
మడిసిన దైత్యుల మగుడ తత్కాల గురు
డైన శుక్రాచార్యు డనవరతము;
శ్రేష్ఠమగు మృతసం జీవనీ విద్యచే
నెల్ల వారల బ్రతికించుచుండ;
అను దినంబును. సురలం తరించగ దైత్య
బల మధికంబునై ప్రబలుచుండ;

తే. గీ॥ అమరులెల్ల బృహస్పతి కొమరు గచుని
నేర్వగా మృత సంజీవనిని. నియంత్ర
ణ మొనరించి, శుక్రాచార్యు సముఖమునకు
పంపినారలు అతఁడును భక్తితోడ. 115

సీ॥ శుక్రుని దల నాల్క చొప్పున వర్తించి
దేవయానికి గుండె తెరగు మెలిగి;
దానవసుతులచే. దహియింప బడి బూది
సురగలుపంబడి శుక్రునుదర
మందు జేరిన దేవయాని ప్రోద్బలమున
గర్భస్థుడైనట్టి కచుని కసుర

గురుఁడు సంజీవనిం గోరినేర్పిన నాతఁ
డుదరంబు జీల్చుక నుద్భవించి

తే. గీ॥ శుక్రు బ్రతికించి తద్విద్యఁ సురల కోర్కె
తీర్చె కచు; డాతనిం జేరి దేవయాని
తన్ను బెండ్లాడు మనుచు బ్రార్థనలఁజేయ
నామెగాంచి, వినమ్రుఁడై యాతఁడనియె. 116

ఉ॥ శుక్రుని గర్భ మందునను జొచ్చియు బుట్టితినేను, నీవునా
శుక్రుని వీర్యబిందు కణసూతివి, శ్రోత్రియులైన నీవునే
నక్రమ మార్గమందు జన న్యాయమె? ధర్మమె చూడుమమ్మభూ
చక్రముపైన, నెవ్వరను జన్మలు దంపతులైరి చెప్పుమా! 117

వ॥ అని మృదువుగా దిరస్కరించిన దేవయాని కినిసి. నీకీసంజీవనీవిద్య పనిచేయకుండుగాక యని శపించెఁ. గచుండును నాకు బనిచేయ కున్నను. నాచేనుప దేశము గొన్నవారికిది పనిచేయుగాత! యని వెండియు, నీవు ధర్మము దప్పి చరించితివి గాన, నిన్ను బ్రాహ్మణుండు చేబట్టకుండు గాకయని, ప్రతి శాపంబిచ్చి దివంబున కరిగె. నంత కొన్ని దినంబులు జరుగ నొకనాడు 118

సీ॥ వృషపర్వు పుత్రి శర్మిష్ఠ, చెలులుదేవ
యానిగూడి జల విహారఖేల,
కరుగుదెంచి కొలను దరి జీరెలును వీడి
జలనీమ్ము లాడెడు సమయమందు;
ననిలు కారణముచేతను, జీరలన్నియు
కలిసిపో శర్మిష్ఠ గట్టు జేరి.
తెలియక ధరియించె దేవయాని వలువ
నలుకఁబూనియు నామె "య్యాగజన్మ

తే. గీ॥ రాల నిష్ఠా గరిష్ఠుండునైన శుక్రు
పుత్రికను నీవు గట్టిన పుట్టమెట్టు
లేను ధరియింతునని వచియింప" రాజ
తనయ కోపించి, యామెతోననియె నిట్లు. 119

కం॥ నిత్యము నీపితపారో
హిత్యము నెఱపుచును బ్రతుకు నీడ్చు ననెడునా
సత్యం బెఱిగియు, నీయభి
జాత్యంబును గూర్చి మాకు జాటం దగునే॰ 120

కం॥ రాకొమరియైన నేనున్
నీ కేవిధిఁదక్కువైతి, నిక్కుకు మనుచున్
శోకునను దేవయానిని
నూకెను శర్మిష్ఠ చెంతనుంగల నూతన్ 121

ఆ॥ వె॥ నూతబడియు నేడ్చు నాతియాక్రందన
విపినమునకు వచ్చి వేటలాడి
యలసి నీటికొఱకు యరుదెంచి మీరలు
గరుణ దేవయాని గాచినారు. 122

వ॥ తక్కు విషయంబులు మీరలెడిగినవియ. కోపకలుషితయైన దేవయాని, పుత్రికా వ్యామోహ పరుండైన శుక్రుని, రాజ్య రమణీ రమాక్రాంత మత చిత్తుండైన, వృషపర్వుని, స్వార్థంబులకు బలిపశువై, సహస్ర దాసే జనపరివృతయై నంతబు దేవి గొల్చు నాశర్మిష్ఠయే మెయీ. ఆమెనను గ్రహింపుడని తచ్చెలి కత్తె నందనవన చందబును డిందు పఱచునత్తోటలో మాయమైన. 123

ఆ॥ వె॥ అంతలో నచటి కరుదెంచి శర్మిష్ఠ
చేరిపూల పొదరు చెంత, రాజు

వినగఁబలికె, మిగుల వినయంబు ప్రణయంబు
కలిపినట్టి మధుర కంఠమలర. 124

చం॥ స్తుతమతివీవు, ధర్మ పథసూక్ష్మ తెఱుంగవె, నేను కన్య, భూ
పతి వృషపర్వు నానతిని, వంశ ప్రవృద్ధికి సర్వసౌఖ్య, సం
పదవిడనాడి, సంతతము దాసిగ వచ్చితి దేవయానికిన్
ఋతుమతియైన నన్ కనికరించి యొసంగుమ పుత్రదానమున్. 125

ఆ॥ వె॥ వసుధ నున్న సర్వవస్తు జాలంబులు
పుడమి పతివికాన, పురుషవర్య
నేను కూడనేడు నీయాస్తి కాన. న
న్నాదరింపు మధిప నేదదీర్చి. 126

ఆ॥ వె॥ దేవయాని కీవడిక్కా మె, నాయజ
మానురాలు కాన. మనుజనాధ
నీవు నాకు పతివి, నిజమును గుర్తించి
యేలు కొమ్మనీకు, మేలుకలుగు. 127

ఆ॥ వె॥ నేను రాజ సుతను, నీవు క్షత్రియుడవు
వలచి వచ్చినట్టి వనిత నేను;
సంతుగోరి వచ్చు చానను వలదంట
పాపమండ్రు నీతి పరులు నధిప. 128

వ॥ అనివేండియు. 129

ఆ॥ వె॥ ఒల్ల నంటివేని యుర్వీశ నీముందె
శవమునౌదు నవిన, సంతసమున
సుందరాంగి కరము, గాంధర్వమునగొని
యనుభవించె సుఖము లవనివిభుడు 130

ఆ॥ వె॥ అంత దేవయాని యదువు, తుర్వసుఁ డను
సుతుల ప్రేమమీఱ సొరిదిగాంచె;
జననమైరి ద్రుహ్యు డనువు పూరుడును, శ
ర్మిష్ఠ గర్భమందు, మిత్రసములు; 131

మా॥ ఒకనాడందఱు రాసుతుల్ గలసి, యత్యుద్దర్ష క్రీడోత్సవో
త్సుకతన్ దేలగ, దేవయాని గనియెన్ చోద్యంబుగా మువ్వురన్
సకలా రాధ్య సురూప గాత్రుల, మచ్చౌందర్య, సన్మూర్తితో
నొకజేసారి, యయాతియైదుగురుగా, నొప్పెన్ ధరంబోయనన్. 132

వ॥ తద్బాలకుల సారూప్యంబునకు, దేవయాని యచ్చెరువంది, యాకుమారకులం బిలిచి. మీతల్లి తండ్రులెవ్వరన, వారలు నగుచు, నిర్భయముగా, దల్లి శర్మిష్ఠ దండ్రి యయాతి మహారాజన. నామాట లీటెపోటులై, కర్ణ రంధ్రముల భేదింప, దేవయాని దిగ్గునలేచి యంతి పురికింజని, దుఃఖ వివశయై కొంతవడికి, శుక్రుంజేరి గోడు. గోడున నేడ్చుచు, జరిగినవి యెల్ల విన్నవింప, కూతు కన్నీటిం జూడనోడు శుక్రుడు, కుపితుండై యయాతి నుద్దేశించి. 133

చ॥ పరువపు గర్వముం గనుల బైపొరగ్రమ్మె నటోయి, కండకా
వరమున, నాకుమార్తెకు సపత్నినిదెత్తువటోయి, నిన్ జరా
భరితునిగా శపించితిని. పట్టుమటంచును శుక్రుడంత భీ
కరమగు శాపమిచ్చె, కలగంగ, యయాతియు, తత్సుతుల్సుతుల్ 134

తే. గీ॥ అంతదీనుడై వచ్చి యయాతి శుక్రు
పాదములఁబడి, హృదయంబు బగులగుములు
తెఱగు మనసును కరగింప, దేవయాని
జనకు శాపావధిందెల్పుదనుచు వేడె. 135

వ॥ పదంపడి యయాతి 136

కం॥ ఋతుమతి పుత్రార్థినియౌ
యతివ నువల దన్న భ్రూణహత్యాఘంబో
యతివర కల్గు నటంచును
సతతంబును జాటుచుండు శాస్త్రచయంబుల్ 137

కం॥ మీసుతవలె శర్మిష్ఠను
భూ సురవర జూచుకొనగ మును బల్కితి, రా
రాసుతకును వ్యక్తిత్వము
వాసియు వన్నెయును నేడు ప్రాప్తించెగదే! 138

వ॥ దీన నాదోషం బత్యల్పంబు; లమోఘ వచనులరైన, మీవాక్యములు
నాహృదయ కుహరంబుం ములుగలవలె జీల్చుచున్నయని. 139

తే. గీ॥ అంచును యయాతి శుక్రు పాదాబ్జములను
వ్రాలి, నేయౌవన సుఖాను భవమునందు
తృప్తిపడలేదు, నీదు పుత్రిక సుఖంబు
నెంచి, శాపావధిం బ్రసాదించుడనిన 140

వ॥ శుక్రుండు దయార్ద్ర హృదయుండై 141

కం॥ ముసలి తనమునొక సుతునకు
నొసఁగియు సమ్మతిని వాని-యుజ్జ్వల పరువం
బెసలారఁగఁ గొనియిఁకపై
కుసుమాస్త్రుని సుఖము లందుకొనుమనె గరుణన్ 142

వ॥ అంత నమోఘ వచనుండైన శుక్రుని శాపంబు వలన జరాభార మావ
హింప ముడుతలుబడి వంగిన శరీరంబును తెల్లనైన శిరోజంబులును

వణకు దేహంబును గలవాడై యయాతి దేవయాని వలన కలిగిన యదువు, తుర్వసులను, శర్మిష్ఠ వలన గలిగిన ద్రుహ్యు. దనువు. పూరుడను

కం॥ తనను సుతులబిల్చి మీయౌ
వనము నొకండెవ్వఁడేని భక్తినొసగి, కై
కొనగోరితి నాయీజర
గొనకొని నేదృప్తినందు కొనునందాకన్ 143

కం॥ అనినంబూరుం డొక్కఁడ
తన సమ్మతి దెలియజేసె, తక్కిన వారల్
మనసొప్పక కాదనఁగా
జననాధుడు కోపగించి శాపం బొసఁగెన్ 144

సీ॥ యదువు వంశజులు రాజ్యార్హత నికపైన
పూర్తిగా గోలుపోవుదురు గాత!
తుర్వసు వంశజుల్ ధూర్తకిరాతక
పాలకజాతి నాబరగు గాత!
ద్రుహ్యు సంతతులు వృద్ధులుగాక పూర్వమే
దుర్మరణంబు జెందుదురు గాత!
అనువు పుత్రులకు, యౌవనము రాకయెకాలు
నిలయ సందర్శన కలుగు గాత!

తే. గీ॥ మని శపించియు పూరునియౌవనమును
గొనియు, నింద్రియ సుఖముల ననుభవించి
అమరపతితోడగాఢ స్నేహంబునెఱపి
పాలనముజేసె, ధాత్రివైభవము మెఱయ. 145

తే. గీ॥ నేస్తునకు, కామగమనంబు నెఱపునట్టి
రథము నింద్రుడొసంగె; నారథమునెక్కి
వైరివీరుల గెలుచుటవలన గాంచె
నలయయాతి "మహారథి" యనెడుకీర్తి. 146

కం॥ ధరణీ ధేనువు పొదుగుస
గురిసెను సంపదలపాలు కొల్లగ, సుఖముల్
విరిసెను, దిశలం ధర్మము
బరగె తిరంబుగ యయాతిపాలన మందున్. 147

ఉ॥ ఈ విధిసర్వ సౌఖ్యముల, నీప్సిత భోగ సుధారసంబులన్
భూవరుడానుచుందనిసి, పుత్రకుబూరుని బ్రేమపిల్చి నీ
యౌవనమున్ గ్రహించి, భరమౌజర నిప్పుడనా కొసంగియున్
నీవ. వసుంధరన్ మిగుల నీమముతోడుగ నేలగావలెను. 148

వ॥ అనియొక శుభముహూర్తంబున, వైభవోపేతముగా సభాభవనమున.
సర్వరాజలోకము. సురభూసుర బృందంబులు బ్రజలు. 149

కం॥ శక్తిబలింవగఁబూరుని
మస్తకమున నిడియు భూరిమకుటము, ననియెన్
స్వస్తింబలుకుచు, వాన
ప్రస్తమ్మునకును. యయాతి పత్నులతోడన్ 150

చం॥ కనులనుమూసి. దృక్కుల వికంపనమాపియు భ్రూలమధ్యమం
దునదగ నిల్పి, వర్గములతోరము దాటియు, దివ్యతేజమున్
గని, దశనాదముల్‌విని, వికారము గెల్చి, సమాధిలోన, సం
జనిత హృదంతరాళ భవసంచితతేజ వినోదమూర్తియై. 151

ఆ వె॥ తపము జేసిజేసి ధన్యాత్ముడై దాన
బ్రహ్మలోక దివ్యవాసియగుచు
నలయయాతి దేవతల సభవెలుగొందు
చుండజూచి యింద్రుడుర్విపతిని. 152

తే. గీ॥ సాటిలేని దితని తపశ్చర్య కెచట
నన, నహంభావియాయె, యయాతి; దేవ
పతియెఱింగియు, వసుధపై బడగనతని
ద్రోసె; దప్పుదెలిసికొని దుఃఖమొంది. 153

తే. గీ॥ గర్వముంగెల్చి, భక్తితోగనులమూసి
యింద్రు బ్రార్థించి తానంరితక్షమంది
సద్భువనమందు వసియించె, సర్వపుత్త్రి
పౌత్రి, దౌహితుల్రింగూడి పార్థివుండు. 154

వ॥ అట్లు కొంతకాలంబుండి, తదుపరి పూర్వజన్మకృత పుణ్య పరిపక్వ
ఫలంబులచే, నూర్ధ్వలోకంబుజేరి, హరిసాయుజ్యంబు నొందె. 155

వ॥ ఇవ్విధంబున యయాతి చరితంబును విన్న శిష్యవర్గంబు ప్రమోదాంత
రంగులై మగుడి గురుమూర్తికి నమస్కరించి. 156

-: శ శి బిం దు డు :-

కం॥ వినవలె నజాత శత్రుం
దను శశిబిందువు కథను మహాత్మ్యదయతో
మనసార నతని చరితము
వినిపింపుమ, మాకు నేడు వీనులలరగన్. 157

కం॥ అను శిష్య వరులగాంచియు
మనసున నానందమొంది మద్గురుఁడాగా

ధను వినిపించెను దానిని.
మనుమఁడు, విజయునికి నేను మాధురిమీరన్. 158

వ॥ చెప్పదలచిన, మద్గురు వక్త్రవిముక్త ముక్తా హారములోని యిక్కథా కథన మెట్టిదనిన. 159

ఉ॥ భారతఖండమున్, ధరణిపాలురు, పల్వురు నేలినారు, ల
వ్వారల కీర్తి చంద్రిక, లవారిత కాంతుల నింపెనర్థిశల్;
భూరిమయంబులై సిరులుపొంగె; మహోన్నతులైన వారిలో
వీరకి శోరుఁడైన, శశిబిందుఁడు, వర్థిలె దాన వీరుఁడై. 160

ఉ॥ వీరవరుండె కాదతఁడు, వేదవిదుండు, జయంతకంత, గం
భీరుఁడు సుందరాంగుఁడు, ప్రవీణుఁడయోధన విద్యలం, దసా
ధారణ శాస్త్రకోవిదుఁడు, ధర్మయుతుండు, వివేకి, సత్కళా
శారద కుంభ్రియుండు. గుణసాగరుఁడా శశిబిందు డల్పుడే. 161

సీ॥ శౌర్య సాహసయుక్తి, సైన్యంబుజేకూర్చి
శిక్షణంబొనగి, యశేషమైన;
శస్త్రాస్త్రముల, వస్తు సముదాయముంగూర్చి
యాశాంతములగెల్చి యాహవమున,
విజితులైనట్టి, భూవిభుల కూతుంద్ర ను
ద్వాహమై, పృథుల బాంధవ్య పాశ
బంధంబులందునం బంధించి వైచుచు,
జైత్రయాత్రలను భూచక్రమెల్ల.

తే. గీ॥ గెలిచి శశిబిందు భూజాని లలనలొక్క
లక్షమందిని పెండ్లాడి లాఘవమున
సాగగా జీవనౌక ప్రశాంతముగను
కరము, సంసారసార సాగరమునీఁదె. 162

కం॥ దానము గొనువాఁడెందును
గానము, శశిబిందురాజు కాలములోనన్
దీనులు, దరిద్రులెవరును
గానరు, సంపదలు దిశల గ్రాలుసంతతమున్. 163

కం॥ బహుపత్నీ సహితుండై
బహు సంతానంబు వడసి, బాంధవతతితో
బహుకాలము శశిబిందుడు
బహు సౌఖ్యములన్ ధరిత్రి బరిపాలించెన్. 164

కం॥ మిత్రత్వ మిగురులిడ, స
స్వత్రధరాధిపుల మధ్యవారధి కాగన్
ధాత్రీశుడే లెపుడమిన్
శత్రుత్వమునడచి, సౌఖ్య శాంతులలరగన్. 165

కం॥ ఆగమ బద్ధములౌ బహు
యాగంబుల నిర్వహించె, యజ్ఞఫలముచే
యోగులు, భోగులు, ప్రజ తుల
తూగుచు, సౌఖ్యములదేలి తూలసతంబున్. 166

సీ॥ కామినీ కాముకుల్కారు, మోక్షార్థ స
    త్కాముకు, లచ్చటగల జనములు;
క్రోధనుల్కారు, నిగూఢ దుష్కర్మస
    క్రోధనులట సెలగుజనతతులు;
లోభులుకారు, సాలోక్య సంపాదన
    లోభులచ్చటనున్న లోకులెల్ల;
మదచిత్తులాకారు, మాలిమిపండు స
    మ్మద చిత్తులచ్చటి మానవాళి.

తే. గీ॥ మోహగుణమది, సత్కార్యములనె, మత్స
రంబు జ్ఞాన విద్యా ధనార్జనములందు
మాత్రమేదోచు, శశిబిందు మానవేంద్రు
రాగమయపూర్ణ, పూర్ణ సామ్రాజ్యమందు. 167

తే. గీ॥ అశ్వ మేధంబులంజేసి యమరతతుల;
విస్తృతంబగు నీవిచే విప్రతతుల,
దాన ధర్మాల జనసముదాయములను
తృప్తులంజేసె, శశిబిందు నృపవరుండు. 168

వ॥ అవ్విధంబున, శశిబిందు మహారాజజాత శత్రుడై, ధర్మానుబద్ధుండై నీతి నియమ ప్రపదుండై, బెక్కేండ్లు రాజ్యమేలి, తుదకు రాజ్యంబుసుతుల కప్పగించి. వానప్రస్తంబు స్వీకరించి, నిర్మలతపః సంపన్నుండై, సతులతో, నిర్యాణపథంబుజెందె. 169

-: మాంధాత :-

కం॥ తాతా ? యిటమాకును, మాం
ధాతృమహారాజు, కథను ధన్యత గలుగన్
పాతకములుడుగ, పొంగఁగ
జేతంబులు, ముదముమీర, చెప్పుండనుచున్. 170

కం॥ వేడగ గృష్ణప్రియ. జిం
దాడగ హర్షాబ్ధి, శశిహృదంబుజ మేనా
నాడుగురుమూర్తి, మాకును
వేడుకతో జెప్పినట్టి, వింతగుగాధన్ 171

వ॥ వివరింపఁదొడంగిన విధానమెట్టిదనిన. 172

మ॥ యవనాశ్వుండను రాజు, భారతము నుధ్య ద్భానసాయుక్తుడై,
స్తవనీయంబుగ నేలుచున్, బడయ సంతానంబు పుత్రేష్టిచే
యవరార్థుండు, క్షయతీంద్రుడౌ భృగువు, రాజాంతఃపుర స్త్రీలకై
సవరించెందగమంత్ర పూతజలమున్, సంతాన సంప్రాప్తికై 173

తే. గీ॥ యజ్ఞ విర్వాహకుఁడు, యవనాశ్వుడమిత
దాహమున కుంది, సుంతైన తాళలేక
తెలియమిని పూతనా మంత్రజలము గ్రోలె;
దానవప్పుడు, గర్భంబు దాల్చెనతడు. 174

ఆ. వె॥ పెరిగి, పెరిగి, శిశువు వృద్ధియై, యాఁతని
పొట్ట జీల్చుకొనుచు బుట్టెనింద్రు
డేగుదెంచి, నోటనిడ్రవేలుగుడిపితా
జనియె, మునుల శక్తికెనయదేది? 175

వ॥ అట్లు జనియించిన యాశిశువు మాంధాత యనుపేరంబెరిగి పెద్ద
వాడగుచు 176

సీ॥ వసుహోమ్ముఁడను రాజు వద్ద, దండోత్పత్తి
క్రమమునుదెలిసి, విక్రమముమెఱయ;
పదియు రెండవయేట, పట్టాభిషిక్తుఁడై
సర్వంసహారాజ చయముగెల్చి;
అందచందంబుల కందంబువించు బిం
దుమతియను, శశిబిందుని కుమార్తె;
కరముజేపట్టియు, పురుకుత్సు, డంబరీ
షుడు, ముచికుందుడన్, సుతులగాంచె;

తే. గీ॥ పసిడిబొమ్మలు, స్ఫటిక శిల్పములవంటి
సుందరాంగుల, బెక్కండ్ర సుతలగనియె;

వారి సౌందర్య కాంతి. వైభవము వర్ణ
నమ్ముఁజేయ, ఫణిపతికైనను తరంబె. 177

:- సౌబరివృత్తాంతము :-

కం॥ పరగన్ సౌభరియనుముని
వరుడు, జలమునందునన్, దపంబును నిష్ఠన్
నిరతముజేయుచునుండగ
దరిజేఱియు, మీనరాజు తాపసితోడన్ 178

కం॥ గరిగొను మిత్రత్వంబున
కరమున్ హర్షంబుతోడ కాలము గడుపన్
గరుడుండును చేపలదిన
నరిబత్తెముగా భుజించి, చనియెడువేళన్. 179

కం॥ శరణను మత్స్యపతిని, సౌ
బరిప్రేమం గారవించి, భయమును బాపెన్
గరుడుని శపించె బగులుత
శిరమని, మత్స్యముల కొలకు జేరిన కొలనున్ 180

వ॥ శాపభీతింగరుడుండ కొలకునుం జేరరాకుండె. మీనంబులు సుఖముంచె
అదిమొదలు. ప్రగాఢమైన, స్నేహంబున, మత్స్యరాజు సౌబరి
వర్తిల్లు సమయమున. 181

కం॥ చేపలరాజు నతంబును
తాపము వాయంగ, మత్స్యతరుణుల తోడన్
కోవున రతులందేలగ
తాపసి హృదయంబు, కామతప్తంబగుడున్. 182

కం॥ తనదగు కామో(ద్రేకం
బునుదీర్చెడు, నందచందములు, నేరుపులుం
దనరెడు కన్యల వెదకుచు
వినియును మాంధాతృసుతల, విషయము, చనియున్. 183

కం॥ దీవించిరాజు తోడం
భూవరపెండ్లాడ మనసుపుట్టె; నొసగుమా
నీవర పుత్రికలందఱి
భావము నందెట్టి విషమ భావములేకన్. 184

కం॥ అనపుడు మాంధాతయు నో
మునివర, నూరేళ్లపండు ముదుసలివగు నీ
కును బంగరు బొమ్మలు. నా
తన యలనెట్లీయ గలను. ధర్మమెయడుగన్? 186

కం॥ వలచుచు, వలపించుటయే
తలపఁగ సౌఖ్యము నొసంగు, దాంపత్యమునన్
దలమొలపండిన విన్నే
జలజాక్షులు కోరుదురు నిజంబుగ జెపుమా 186

కం॥ నావుడుముని నేసేయం
బోవను బలవంత మంతిపురముంజేరన్
బోవుట కనుజ్ఞనిడుమా
యావల నీసుతల కిష్టమైనట్టులగున్. 187

వ॥ అనుసౌబరి మాటనుకూడ, ధర్మ బద్ధంబగుటంజేసి, మీదు మిక్కిలి సౌందర్య ఖనులైన, తన తనయలు, ముదివగ్గయిన, నాయతిని, వరింపరను భావంబునను, తత్త్రిక్రియ చేతనకు శాపభయంబు, వాయునను ధైర్యంబున, సౌబరిని, కుమార్తెల చెంతకుందీసి కొనిచని, యాతని కోరిక నెఱిగించి, మీ యిష్టంబుదెలుపుడన, వారు సౌబరింజూచుతఱి 188

సీ॥ నూనూగు మీసాల, నూత్నయౌవన, మనో
హరరుచితతి బరాబరులు సేయ;
అరవిందనేత్ర సుందర, మల్లికాముక్త
కాంతులురలన్వవక్షస్థలాల;
భ్రూనాశి కాధరంబులు, కర్ణములుకపో
లముల సౌరెడదలం. దమినిరేప;
కంబు కంఠము విశాలంబైన, వక్షమ్మౌ
దీర్ఘబాహులు సౌరుతీరు నింప;

తే. గీ॥ ఎవ్వరెవ్వరి కేరూప మిష్టమట్టి
రమ్య రూపంబులందోచెతాకుమార్తె
లకును, సౌబరి, కాని వేనికనిపండు
ముసలివాడుగ, గాన్పిచెముందు వోలె. 189

కం॥ మనసున మాంధాతయుదన
తనయలు, నీ ముసలి వాని దాపసి, వలదం
చను ముక్తకంఠంబులతో
ననియెదరని యెంచె దాహృదజ్జమునందున్. 190

వ॥ కాని తద్విరుద్ధంబుగ, వారలందఱు, ముక్తకంఠంబున, తమ సమ్మనిం దెల్పిన, రాజుచేయునదిలేక, మాట ప్రకారంబుగ, వారి నందరిని సౌబరికిచ్చి. వివాహంబుచేసె, నతండును వారిందోడ్కొనిసని, వారి వారికి నచ్చినరీతి, సౌధ, ధన, కనకవస్తు వాహనంబులం, ప్రత్యేకంబుగా, తన తపశ్శక్తిచే. నిర్మించి యొసఁగి, తనకునచ్చినరీతి, వారు మెచ్చుకొనుచందంబు బెద్దకాలంబు, నింద్రియ సుఖంబులంబొందె. 191

తే. గీ॥ జరుగగొన్నేండ్లు, దెలిసి సౌబరినిజంబు
నింద్రియంబుల, మరలజయించి, మించి

ఘోరతపమా చరించియు, జేరెతుదకు
నెలతలంగూడి, బ్రహ్మసాన్నిధ్యపథము. 192

వ॥ అట్లు మాంధాత, పుత్రికలకు వివాహబొనరించి, దిక్కులజయించి.
మహాపీఠమందను బేరుబడసి, యుండుతరి 193

ఉ॥ భూతల నాధులంగెలిచి పోరున, గీర్తినిగన్నయట్టి, మాం
ధాత పరాక్రంబువిని, దైత్యకులేశుఁడు, రావణాసురుం
డాతత, గర్వదీప్తుఁడు, మహాహవదాహ నిధానుడై, సమా
ఘాతము పేయరమ్మనుచు, క్ష్మపతిబిల్చి సవాలుజేసినన్ 194

ఆ. వె॥ కయ్యమునకువచ్చి కాల్గిరు రావణు
జూచి, నవ్వి, శిరమునూచి, కినుక
మదమడంతునుంచు, మాంధాత రావణు
దాకె, ఘూనఘాలు దద్దరిల్ల 195

కం॥ ఇర్వురు బోరిరిమెచ్చ సు
పర్వులు శస్త్రాస్త్రప్రయోగ, పాండితిమెఱయన్
నిర్వీర్యుజేసి రావణు
గర్వితు బంధించెనృపుడు, కదనమునందున్ 196

కం॥ ఈ విషయమెఱిగి బ్రహ్మయు
భూ విభున్నర్థించి, విడిచిపుచ్చిన, సనియెన్
రావణుడు లంక. కిటఘో
రావహ, గర్వోన్నతుడు, ధరాధిపుడంతన్ 197

వ॥ విజయోత్సాహంబున, కన్నుమిన్ను గాననివాడై. పుట్టినవేళ నోట
వ్రేలిడి, ధైర్య, శౌర్య, పరాక్రమంబుల గుడిపిన, విషయంబు మఱ
చినవాడై. విలింప నాధునిపై దండెత్తిన. 198

సీ॥ ఇంద్రుడు మాంధాత, కెమరేగివచ్చిన
కారణంబడుగ "నే కదనమునకు
వచ్చితినావుడు" పక్కనగి, యాత
డిలగల రాజులగెలిచి పిదప;
రమ్మన, మాంధాత రణమున ధాత్రీశు
లందరం గెలిచితిననగ, లవణు
నోడించి యాపైన, యుద్ధంబునకు దేవ
నగరంబుజేరుట, మగతనమగు;

తే. గీ॥ ననఁగభూపతి, మధుసుతుడైన వీరు
లవణునెదిరించి భీకరాహవమునందు
శృంగభంగముజెంది, పెన్‌సిగ్గుతోడ
యుద్ధమున వీడి. రాజ్యంబు వృద్ధిజెసె. 199

సీ॥ పేదరికపు చెవుల్, పిండి దేశపు నాల్గు
సరిహద్దులందాట దరిమితరిమి;
అవినీతి, యన్యాయ మవటంబులందునన్
బూని సమాధులన్ బూడ్చి పూడ్చి;
నర్తింప ధర్మంబు నాల్గు పాదంబుల
సతము పరిశ్రమల్ సలిపి, సలిపి,
యజ్ఞయాగంబుల, నన్నదానంబు. ల
హరహంబును, విడక జరిపి, జరిపి;

తే. గీ॥ భూ రమ నొసగి, మాంధాత పుత్రకులకు,
కామలో భాదులంగెల్చికాన కేగి
తపము జేసియు, గలిసెను దైవమందు
జాయలంగూడి, సత్కీర్తి కాయుదగుచు, 200

:- భగీరథమహారాజు :-

వ॥ ఇవ్విధంబున, విశ్వభారత కథాకథన శ్రవణోత్సాహులైన, శిష్యతతిం గాంచి. శ్రీయలసాని రామనాథశర్మ, భగీరథ మహారాజ చరిత్రం దెలుపు విధానం బెట్టిదనిన.

చం॥ సగరుని వంశజుల్, విధివశంబునఁ బెక్కురు శాపవహ్ని బూ
దిగ, తగులంబడంగఁదగ దివ్యపథంబున వారిఁజేర్చ, రే
బగలు తపంబుజేసె, నటభర్గుని గూర్చియు నంశుమంతుఁడన్
సగరుని పౌత్రుఁడొక్కఁడు, విశాల హృదుండయి, నీమనిష్ఠతో. 202

ఆ వె॥ కాని విఫలుడాయె, వాని సూనుడుదిలీ
పుడు, ప్రయత్నమూని, కడ కకాల
మృతిని జెందె, నతని, సతులు నారాయణు
గొలిచినారు కులము, నిలుపుకొనుటకు, 203

కం॥ నారాయణు దయచేతన్
వారలకొక కొడుకుపుట్టె, బలహీనుండై
చేరికినైన, పురాకృత
ఘోరాఘమునుండి, తప్పుకొన సాధ్యంబే. 204

తే. గీ॥ వారలాబిడ్డ కంత, భగీరథుఁడను
నామమిడి, చాకసాగిరి ప్రేమతోడ
చాల బలహీనుడౌట, నాబాలకుండు
పడుచు లేచుచు, కుంటుచునడచుచుండు. 205

వ॥ ఒకనాడా దారింబోవు, నష్టా వక్రుండను, మహాముని, యాబాల కుంబరికించి, తన్ను పహసించుచున్నాడని యెంచి, కొంతవడి కాతీరు తెన్నులు, సహజ సిద్ధమౌనే మోయనితలంచి, సందేహించి. 206

ఉ॥ ఈతఁడు నా విధం బనుసరించినచో పరిహాసదృష్టితో
యాతనతోడ భస్మమగు, నద్దియ నైజమునాయెనేని, వి
ఖ్యాత మనోజ్ఞ రూపుడగుగాత! పరాక్రమ ధైర్యశౌర్య ప్ర
జ్ఞా తపనాత్ముఁడౌత నుతిగాంచుత! శాశ్వత కీర్తికాయుడై. 207

కం॥ అని యష్టావక్రుడు, ప
లికిన మఱు నిమిషంబునం, దిలీప ధరిత్రీ
శునిసుతుడు భగీరథుఁడున్
గొనె మోహనమైనరూపు, గొండాడజనుల్. 2౮8

వ॥ ఇవ్విధంబున నదృష్టశాలియైన, భగీరథుండు, ముగ్ధ మోహనరూపుడై
మోహినీ జనమనోహరుండై. సర్వవిద్యలనేర్చి. పట్టాభిషిక్తుడై
యనుకూలవతియైన, పత్నింబడసి, జైత్ర యాత్రలంజేసి దిక్చక్రంబు
నేక ఛత్రాధిపతిగానేలుచు, యజ్ఞ యాగాదుల నిర్వహించుచు, నిరతాన్న
దానంబుజేయుచు, ధర్మశీలుండై నా బాగుడు, శ్రుతుడను, సుతులం
బడసె. పదంపడి శాపవశంబున దగ్ధమై, ప్రేతాత్ములై చరించు పితరు
లను దలంచి, యశాంతింజెంది, వారలకు మోక్షము సిద్ధింపజేయు దృఢ
ప్రతినంబూని. 209

కం॥ బ్రహ్మాండమెల్ల నిండిన
బ్రహ్మకళన్ బ్రహ్మయోగ, పరిపూర్ణంబున్
బ్రహ్మత్వమును దలంచియు
బ్రహ్మసవము నెఱపసాగె భక్తి నెలంగన్ 210

తే. గీ॥ క్లిష్టతపమునుజేయ భగీరథుండు
వచ్చియును, బ్రహ్మదేవుండు వరములిచ్చె
ధర్మపథమును, సుంతైన దప్పకుండ
యిచ్చవచ్చినరీతి జీవించునట్లు 211

తే. గీ॥ పిదప బరమేశు దయబొంద హృదిదలంచి
"ఓం నమశ్శివాయ" యను మహోన్నతంబు
పాపహరము షడాక్షరీ భవ్యమంత్ర
సిద్ధిగాంచి, తపంబును జేయసాగె 212

ఉ॥ అంత మహేశుడున్ హృదయమందు ముదంబును జెంది దోచె, భూ
కాంతునిముందు పాములును కంఠమునందున వ్రేల; నెత్తిన
శ్రాంతము వెన్నెలల్ గురియ జాబిలి, బొట్టుగ ఫాల నేత్రమున్
వింతగువేష, మెట్టునగు పెన్జడ, మేని విబూతి పూతతో 213

ఉ॥ అట్లుదోచిన యీశున కంజలించి
కపిలు శాపవశంబునం గాలిబూది
యైన తాత ముత్తాతల కందఱకును
ముక్తినొసఁగుమ, గౌరీశ భక్తలోల 214

కం॥ అనిన శివుండు భగీరథ!
వినుమ, వియద్గంగకిదియ వీలగు, నీవా
మెనుతృప్తి వఱచి ధరణికి
గొనితెచ్చిన నాడ నీదుకోర్కెలు తీఱున్. 215

వ॥ అనియానతిచ్చిన, నతండువల్లెయని, సర్వపాపహారిణియైన గంగాదేవిని గూర్చి, ఘోరతపంబాచరించె. సుప్రసన్నయై, ప్రత్యక్షమైన గంగ సుందరస్మిత, వదనారవిందయై, భగీరథునితో. 216

పంచచామరము:- వియత్తలంబునుండి నేను విచ్చినం, ధరిత్రియున్
భయానకంబునై యనేక, బ్రద్ద లౌభగీరథా!
భయంబులేక నన్ భరింప భర్గుడొక్కడే తగున్
నియోగమించవాని దీరునీదు కోర్కెలన్నియున్. 217

ఆ వె॥ అనెడు గంగపల్కు లాలించి యాతడు
శివుని ప్రార్థనంబుజేయ, భక్తు
కోర్కె దీర్చు దలపుగొని నిల్చె. ధీరుడై
త్రిపుర హారకుండు, దేవనుతుడు. 218

సీ॥ పతనవేగము నాట్యభంగిమల్ వెలయింప
అంబువుల్ నీలమైయటుల నిటుల
విడివడియెగిరెడు వెండ్రుకలై దోఁచ
నుఁరుగులు మల్లెల, మురువుజూప,
కంకణ కణగణ ఘటితమౌ హరివిల్లు
రంగురంగుల చీరెభంగి దోఁచ,
పసిఁడి తామరలు, చేపలు తుమ్మెదలును, హం
సలు జిగిపైట బొమ్మలుగ దోఁచ,

తే. గీ॥ గాడ్పు తాకిడిచేగల్గు కదలికలును
మించు యొయ్యారమై దోఁచె మింటినుండి
నేలజారెడు సౌదామిని వలెహరుని
శీర్షమునను, వియద్గంగజేరు తటిని. 219

తే. గీ॥ గంగ పొగరును, వగలను గాంచి శివుఁడు
మందహాసంబుతో. సుంతజిందకుండ
పట్టిబంధించె, శ్వాసని శ్వాసరాక
జడల; గంగయు గర్వంబు విడిచివేడె. 220

కం॥ నంతట భగీరథుండును
స్వాంతము నంజింతనొంది, శర్వునివేడన్
కంతు విరోధియు దయఁ భూ
కాంత పయింధారవోలె గంగను విడిచెన్. 221

వ॥ అడియు. నేడు పాయలై. వివిధ ప్రదేశంబుల బవిత్రంబు నేసె. నందొండు, భగీరథు వెంటజనుచు నొక్కెడ యజ్ఞంబుజేయు జహ్నుముని, యజ్ఞవేదికంగల, పూజాద్రవ్యంబుల. జిందర వందర జేసిన కోపగించి యతఁడు గంగను బీల్చిపుక్కిటం బంధించి గ్రోలెః నంతట భగీరథుండామునిని పలుతెరంగుల బ్రార్థించి ప్రసన్నుంజేసి కొన్ననతడుగంగను, కర్ణద్వారంబుల వెలికింబంపె. పిదపరాజసూను పిఱుందంజని గంగ సగరు పుత్రుల బూదిరాసులతన యమృత కరంబులు, ప్రోక్షించి వారికి ముక్తిని కలిగించె, సాగరములు జలాకీర్ణములాయెను. అవ్విధి భగీరథుండు. 221

సీ॥ దివినుండి భువికిని - దెచ్చుట చేతనే
భాగీరథీయనఁ - బరగె గంగ;
జహ్ను పుక్కిటనుండి జనియించి గంగజా
హ్నవి, నామమునను విఖ్యాతిఁజెందె;
నశ్రాంతమైన బ్రయత్నంబులకు భగీ
రథయత్నమనునుడి రాణగాంచె;
తలి దండ్రి తాతము త్తాతల మోక్ష ప
థముజేర్చి, జన్మసార్థకత నొంది;

తే. గీ॥ ప్రజల గాపాడియున్, కనుపాపలట్లు
రాజ్యమేలియు, నా భగీరథ విభుండు
ఇహపరంబుల గీర్తిగడించి బ్రహ్మ
తేజమున, నైక్యమాయె, సుస్థిరయశుండు. 222

-: దిలీపుడు :-

వ॥ భగీరథుని గాథవిన్న, జయకృష్ణ, శశిరేఖ, బిందుమాధవి, యమంతానంద హృదయులై తాతా, మ్మా కుం దిలీప మహారాజు కథను వినిపింపు

మని వేడిన, మద్గురు దేవునిచే విన్నతత్కథను. వారికింజెప్ప
దొడంగితి. 223

కం॥ కల రిక్ష్వాకు. కులస్థులు
పలువురు, నిష్కామమోక్ష పథికులు సత్య
జ్వలితులు, విమలులు నిశ్చం
చల ధర్మవిధులు, వినీతచారులు వారన్. 224

కం॥ వెలిగె దిలీపుడు, వేలా
వలయితభూ చక్రమేలు, వసుధేశుడు-కో
మలగాత్ర సుదక్షిణ మత
మతిఁబత్నిగబడసి, మిగుల మహిమాన్వితుడై. 225

వ॥ యద్దంపతులకు. 226

కం॥ కొదవేదిలేక పెనుసం
పదలుం గల్గినను సతము బహువేదనలో
న దవిలి, విలపింతురు దా
రెదలో, సంతాన భాగ్యహీనత కతనన్. 227

వ॥ అట్లుండ నొక్కనాడు, సుదక్షిణతనుం జేరవచ్చిన. దిలీప మహారాజు
పదంబులకెఱగి దీనయై విలపించుచు. 228

సీ॥ చిన్నారి పొన్నారి, చిన్నిబిడ్డలులేని
యాయిల్లు. శశిలేని, యసురకాదె?
బుడిబుడి నడకల, బుడుతలు లేనట్టి
మేడ జూడగవల్లకాడు కాదె?
జిలిబిలి, పలుకుల, పులకరించని యిల్లు

కలువలులేనట్టి కొలను గాదె?
బోసి నవ్వుల కాంతి రాసులు లేనిల్లు
కందులు గొట్టిన కళ్లమగును

తే. గీ॥ ముద్దు గులికెడు బిడ్డలు పుట్టనట్టి
గృహము, ఘోరమృగా కీర్ణ గహనమగును
సుతుల సంస్పర్శనములేని, సుదతిఁజూడ
పూతపిందెలు లేనట్టి పొగడతీవె! 229

సీ॥ సంతానిమేలేని, సతిమేను పశువుల
బాటలో నాటిన బసవరాయి;
చిగురుటాకుల చేతిబిగికాంఁగిలికి దూర
మైనస్త్రీ జీవిత మడవిరాయి;
కడుపార బిడ్డను గనిపాల నివ్వని
సతి కాయమదిరేవు చాకిబండ;
పలుకాడుపైడి బొమ్మల గాంచలేనట్టి
యువిద గర్భంబడియోటికుండ;

తే. గీ॥ ముద్దు మురిపాల. ముత్యాల మూటలగుచు
నహరహంబును, సౌఖ్యహర్షాబ్ధిముంచు
నట్టి పాపలగనని గొడ్రాలిసొగసు
లడవి వెన్నెలల్ కావాకోయవనినాథ. 230

కం॥ అనికుందు సుదక్షిణతో
ననియె. దిలీపుడు "మహాత్ముఁడైన. వశిష్ఠున్
గనిపుత్రు బడయు మార్గం
బునుజాపగవేడు కొందము, సఖీయనుచున్. 231

వ॥ సతీసమేతుండై, వశిష్ఠమౌని ఆశ్రమంబుజేరి, భక్తితో మునిచరణార విందంబుల గన్నీటి బాష్పంబుల నభిషేకించి. తమ దుఃఖమునకు గల కారణంబు వివరించిన, దయాళువైన యమ్మౌని. దివ్యదృష్టితో సర్వంబునెఱింగి, దిలీప మహారాజుతో నిట్లనియె. 232

మ॥ అమరేంద్రుంగను కోర్కెతో. చనియునీవచ్చోట. నీముందుప్రే. మమునంజూచెడు. కామధేనువునటన్ మన్నించియున్ భక్తిమ్రొ క్కమిచే గల్గిన ఘోరపాపచయ మత్యుగ్రంబుగా గ్రమ్మితా. పము కల్గించెను. ధేనుపూజవలనం. బ్రాప్తించు సంతానమున్. 233

తే. గీ॥ అనిపలికి, మఱియు వశిష్ఠుఁడని యెనిట్లు
కామధేనువు నిటలేని కతము, దాని
బిడ్డ నాచెంత, నందిని పేరఁబరగు
దాని పూజింప మీకు సంతానమబ్బు. 234

కం॥ హితమతి వశిష్ఠమునియా
గతినానతి నిడగ, రాజు కాంతాయుతుడై
యతిభక్తి నందినిని, నం
తతముం బూజింపసాగె ధర్మనిరతుఁడై 235

వ॥ రాజదంపతులు వేకువనులేచి, కాల కృత్యంబులాచరించి, స్నానమాడి, తడిగుడ్డలతో నందినిని శుభ్రపరచి, పూజించి, వత్సంబును విడిచి, యది త్రావగా మిగిలిన పాలను బిదికి, యాశ్రమవాసుల కిచ్చి, తదుపరి నందినిని మేతకు వదలి, ధరణీశుఁడు, దానివెంట ననుసరించుచు జని సాయంతనము, దాని వెంబడి యాశ్రమంబునకుం, విచ్చేసి, పూజించి, దూడ గ్రోలినపిదప, పాలంబిదికి తదుపరి యది శయనించిన తర్వాతఁదాశయ నించుచుఁ బెక్కేండ్లు గడిపెనంత. 236

సీ॥ ఒకనాడు పశుపాత, నకలంకుఁడగు దిలీ
పుఁడులేచి నందివింగడిగి, యుత్త
రీయంబుతో దచ్ఛరీరంబుదుడువగా
శుచియై సుదక్షిణ శుభ్రవస్త్ర
ధారియైరాగ, నిద్దరు భక్తి బూజించి
వత్సంబు ద్రావియు, వదలినట్టి;
పాలను దీసియు, వంటశాలకు బంపి
విడిచి మేతకు దానివెంట నడువ.

తే. గీ॥ ఘోరకానన మధ్యంబు. జేరిమేత
మేయుచునొక గుహంజొచ్చె; మృగ విభుండా
కండు దానిపైబడి, చంపగాగడంగ
విల్లునంబులగొని, ధాత్రి విభుఁడురేగి. 237

కం॥ వేయగడంగిన నదియే
మాయయొ, స్తంభించ కరకమలములు; వీకన్
నీయాయువు తీరినదని
యాయవనీశుండుబలికి, హరిపైఁబడగా 238

తే. గీ॥ దలచి, యత్నించునెడను, సుంతయు నతండు
కదలలేడాయె; నదియుభూ కాంతుగనుచు
"రాజ పశువులునా కోగిరముగదైవ
దత్తమైయుండ, నీవడ్డు తగులదగునె." 239

వ॥ నావుడు. 240

చం॥ కరముల మోడ్చి దీనమగు గద్గద, కంఠముతో, దిలీపుడో
హరివర! మ్రొక్కువాడ. కరుణార్ద్రమనంబున. నాలకించినా
మొరలను. నందినిన్ విడిచి, భోనముగానను స్వీకరించి, సు
స్థిరమగు కీర్తినా కొసఁగి, చిత్తమురంజిల చేయవేడెదన్. 241

వ॥ అని వెండియు. 242

తే. గీ॥ హరివి కావయ్య నీవు మహానుభావు
డెవఁడవో కాని, కాకున్న నేమి నీకు
భోజనంబైతి, నామనస్ఫూర్తితోడ
విడిచి నందినిన్, నన్ దినవేడు కొందు. 243

వ॥ అని దిలీపుఁడు యాత్మార్పణ జేసికొన్న క్షణంబ, గుహాయు. సింహంబు మాయమాయె, రాజు స్తంభన శక్తినుండి, విముక్తుడాయె, నతనియెదుట, నందినిమాత్రము నిలువంబడి, మనుజ భాషణముల 244

చం॥ మనుజ కులేశకుందకుమ, మాన్యుడవైతివి నేడునిన్ను నీ
మనసు బరీక్ష సేయుటకు, మాయల బన్నితి; నెగ్గినావు; మే
దినినీను వంటి వారరుదు, తీర్తును కోర్కెల గోరుకోముదం
బుననిక, శంకవీడి, పరిపూర్ణమనో రథసిద్ధి కల్గగా. 245

వ॥ అని మ్రోలబ్రత్యక్షంబైన, దేనువునుంజూచి, యానంద బాష్పపూరిత లోచనుండై, సాష్టాంగదండ ప్రణామంబు లీచరించి, మాటలురాక, కొంతవడి, బొమ్మవలె నిలువబడి, గాద్గదిక, కరంబున, జననీ! పున్నామ నరకంబునుండి, రక్షించువాడును, ఇక్ష్వాకువంశ దీపకుండను. మహావీరుండైన బుత్రు ప్రసాదింపుమని వేడిన, నందిని సంతుష్టాంత రంగయై, నాపాలను భక్తితో స్వీకరింపుఁడు, దానమీకోరిక సిద్ధించునన. 246

ఉ॥ చేరి వశిష్ఠు నాశ్రమము, చెప్పి సుదక్షిణతో సమస్తమున్
తీరనికోర్కె దీర్చె గురుదేవుడటంచు, వశిష్ఠుగొల్చి యా
ఘూరమణుండు, నందినిని పూజల దన్పియు, రాణితోడ ద
క్షీరము గ్రోలినన్ విలచె చేడియకంతటచూలు చిత్రమై. 247

కం॥ చన తొమ్మిది మాసంబులు
నినకుల చంద్రునికి సతికి, నీప్సితమమరన్
జనియించె రఘువు; తత్కా-ల
మును, తిరముగనతని, నామమునగనె కీర్తిన్. 248

సీ॥ ఆదిలీపుఁడు యజ్ఞ యాగంబులం జేసె,
దానిచే వర్షంబు ధాత్రి గురిసె;
వానచే సస్య సంపదలు వర్ధిల్లెను
దానిచే హెచ్చెను ధర్మగుణము;
ధర్మంబుచేత సత్యంబు శీలము సత్ప్ర
వర్తన విలసిల్లె వానివలన;
సర్వ ప్రపంచంబు, శాంతి నిలయమాయె,
దానిచే సంతృప్తితనరెఁ దాని

తే. గీ॥ వలననైహిక సుఖముల వాంఛతగ్గి
పరసుఖంబులపై గోర్కె పెరిగె బ్రజకు;
పట్టముంగట్టి, రఘువుకు; ప్రభుఁడు తపము
నాచంచియు బ్రహ్మతో నైక్యమాయె; 249

వ॥ తద్విదంబున, దిలీప మహారాజు గాధనువిని, సంతోష పరవశులై,
వేఱొండు గాధవిన, కుతూహలాయత్త చిత్తులై. 250

-: పరశు రాముఁడు :-

తే. గీ॥ పరశురాముని గాధ జెప్పంగ, మిమ్ము
వేడు కొంటిమి గురువరా! వీనులలర
విప్ర వర్యుని, కథనంబు, వినిచిమమ్ము
ధన్యులం జేయుఁడను శిష్యతండములను. 251

తే గీ॥ గవియు సంతోషము పొంగు మనసు తోడ
జామదగ్ని పరాక్రమ శౌర్య గాథ
పాపహరమును దివ్యమౌభవ్య గాథ
వినిచె నీరీతి, యుత్సాహమున గురుండు. 252

కం॥ జమదగ్ని యనెడు మునివరుఁ
డమలుఁడు. రేణుకను బెండ్లియాడి గృహస్థా
శ్రమ. ధర్మ కర్మతుండై
కొమరుల నేవురను గాంచె, గుణకోవిధులన్. 253

వ॥ వారు, రుమణ్వతుఁడు, సుషేషణుఁడు, వసువు, విశ్వావసుఁడు,
రాముఁడను, నామంబులు గల్గి వర్థిలుచుండ నొకనాడు మునిపత్ని 254

ఉ॥ రేణుకనీరు దెచ్చుటకు, రీతిని జేరగబోయి యందునన్,
రాణులతో జలంబుల, సరాగము జిందుచు నీదులాట, బా
రీణత; జూపు సుందర శరీరుని, చిత్రరథున్ క్షణంబు, పూ
బోణి వినోదియై గనుచు ముచ్చట దీరగ, నాలసించినన్. 255

శా॥ ఆలస్యంబునకైన కారణము, దివ్యజ్ఞాన విస్ఫూర్తిచే
నాలోకించి, యసూయ ఘోరమగు, క్రోధాగ్నిచ్ఛటల్ రేపగ
గ్లోలంబైన, మనంబుతో, నుచితమాలోకించగా లేక, దు
శ్శీలన్ రేణుక జంపుడంచు, సుతులన్ జీరంగ నామౌనితో. 256

కం॥ నలుగురు సుతులాపని. మా
వలనంగా దన్నమౌని వారికి శాపం
బులనిడి, రాముంజెంతకుఁ
బిలిపించి తదాజ్ఞనపుడ వినిపించె వెపన్ 257

తే. గీ॥ ముందువెను కలాలో చనమును దొరంగి
కత్తిగైకోవి తన తల్లి కుత్తుకనొక

ప్రహరణంబున ద్రెంచి శిరంబుఁ దండ్రి
పాదములవిడె రాముఁడు భక్తితోడ. 258

ఉ॥ పుత్రుని సాహసంబుగని మోదమునం జమదగ్ని పల్కె, నీ
ధాత్రిని, నిన్నువంటి గుణధాముఁడు లేడు, వరంబు గోరుమా
శ్రోత్రియులందు క్షాత్రగుణ, శోభన మూర్తివి, నీవచూడగా
పాత్రుఁడవయ్య, రాజ్యపరిపాలనజేయ, కుమార రత్నమా; 259

వ॥ యనిముదితాత్మడై పల్కిన జమదగ్నికి సంతుష్టాంత రంగుడై,
వినయ వినమిత మస్తకుండై, భక్తితో రాముఁడు చేతులు జోడించి
యిట్లనియె. 260

తే. గీ॥ అన్నలకు శాప కారకుఁడగుచు, తల్లి
తలను దున్మ పాతకుడంచు, పలుకుజనము
తండ్రి! యెట్లోర్తు, గరుణ సోదరుల కిపుడు
శాపముక్తివి. ప్రాణముల్ జననికిమ్ము. 261

కం॥ అను సుతు కోరిక మది, కా
దనలేకను, మునివతంసు డట్లేయగు, లె
మ్మన, రేణుక నిద్దుర మే
ల్కని నట్టులలేచి, రాముగౌగిలి జేర్చెన్. 262

కం॥ ఘన శాపముక్తి గాంచిన
ముని సుతులున్ మనసులందు, మోదమలరఁగా
ననుజుని రాముని గుణ ధా
ముని కౌగిట జేర్చినారు పులకింపతనుల్. 263

వ॥ అట్లు పునర్జీవియైన, రేణుక శాపముక్తులైన కుమారులు రాముని
ప్రశంసించుచుండ, జమదగ్ని ప్రసన్నుండై, రేణుకను స్వీకరించె.

మఱియు రాముని, సర్వత్ర విజయ శీలుండవు కమ్మని దీవించె. తదుపరి రాముఁడు. 264

సీ॥ తలి దండ్రి యానతిం దాతబుచీకుని
యాశ్రమంబున జేరి, యచట గొన్ని
దినములు గడపి, యౌర్వుని, నివాసము జేరి
యట గొన్నిదినములు నధివసించి;
పిదప ముత్తాతయౌ బృగుమహర్ష్యాశ్రమ
మును జేరు వేళ, నటనివసించు
ముని శిష్యులంత రాముని తేజముంగాంచ
జాలక నేత్ర సంచయము మూసి

తే. గీ॥ కొనిన, భృగుమౌని మనుమనిగని ప్రమోద
మంది, యాశీర్వదించి, హిమాచలంబు
జేరి, తపమాచరించి, శ్రీగౌరి విభుని
కరుణ బడయుమ, శుభములుం గల్గు గాత! 265

చం॥ అనిభృగు పంపినన్, హిమన గాగ్రముజేరి, వినిశ్చలాత్ముడై
ఘన తపమగ్నుడై ముని, నికాయము విస్మయమంది చూడగా
జనిత తపోగ్ని కీలలు ప్రసారితమై తనువెల్ల నిండ, శం
బుని శశిమౌళి పన్నగ విభూషణు ధూర్జటి శూలినీశ్వరున్. 266

తే. గీ॥ నిలిపి మనమున భక్తితో గొలుచుచుండ
పరమ శివుఁడాత్మ, నతని తపంబునకును
మెచ్చి యచటికి, వ్యాధుడై వచ్చె జామ
దగ్నికిది పరీక్షంబెట్టు తరుణమంచు. 267

వ॥ విచ్చేసిన పరమశివుండు భార్గవ రాముంగని 268

ఉ॥ ఎవ్వడవోయి? యీవిపినమేలెడు నేలిక నాదు, నాజ్ఞలే
కెవ్విధివిందు కాలిడితి? విప్పుడ నాభుజ శక్తిచేత, నీ
క్రొవ్వునడంతు, ప్రాణముల గోల్పడ నెంతువొ? జీవితేచ్ఛతో
నివ్వన వాటికిన్ విడిచి యేగెదవో, మది విశ్చయింపుమా. 269

చం॥ అనవుడు రాముడీ విపిన మందుప్రశాంతి దపంబుచేయు, నా
మనము గలంచనేలఁ జన మంచిది నీకును, నాకు, నిచ్చవ
చ్చిన నొకచో దపంబునిట జేయుమ కూర్చొవి శంభుగూర్చి, కా
దనిన శుభా శుభంబులకు నంతటికీవయె కారణంబనన్, 270

వ॥ అక్కిరాతకుండు కోపించి, కనులెఱ్ఱవాఱ, ముక్కు పుటంబులు
విస్తృతంబులుగా, శ్వాసవి శ్వాసలు వేడిని వేగమందుకొన మేఘ
గర్జన గంభీర కంఠుడై. 271

సీ॥ ఈ దేశమందు నా యాదేశమేలేక
ఆకైనసుంత నల్లాడవెఱచు;
నక్రోదము నజూడ, సర్వలోకమ్ములు
పుడమిని బూడిద ప్రోవులగును;
హస్తమున శరశరాసనముంగొన
బ్రహ్మాండ భాండంబు బ్రద్దలగును;
తూపు సంధింప, చతుర్ముఖు సృష్టిన
ర్వస్వమవుడ జీవరహితమగును;

తే. గీ॥ నాకు నీవెంత? బొమ్మ కాననము వీడి
అనెడు నాతని తేజంబునరసి, యతని

భవుని గానెంచి తన్మృదుపాద పద్మ
ములను వ్రాలిన, భక్తరాముని శిరంబు 272

కం॥ కరముల నిమురుచు, ముఖమున
దరహాసము జిందు ద్రొక్క తనయా నీవున్
వర రౌద్రాస్త్రీవఖలం
భరియింపం జాలవయ్య బాలుడవగుటన్ 273

ఆ. వె॥ కాన తీర్థయాత్ర గడపియు కొన్నేండ్లు
తిరిగి రమ్మటంచు, హరుఁడ బలుక
అట్లెయనుచు, రాముఁడరిగి పుణ్యక్షేత్ర
ములను జూచి తీర్థములను గ్రుంకి. 274

వ॥ తిరిగి వచ్చియథా స్థానంబుజేరి, తపంబొనరించుచుండె. నిదియిట్లుండ
వరగర్వితులైన, సురులమరులపై బడి, వారినిం జీకాకుపఱచి
సంగరమున, నిర్జించి, యమరావతిని స్వాధీన పఱచుకొన, వారు
బెదరి, చెల్లాచెదరై, పరమేశు సన్నిధింజేరి. 275

చం॥ శరణము పార్వతీశ! జయశంకర! పన్నగ భూషణాహరా!
వరబల గర్వితుల్, దనుజ వల్లభులక్కట, భండంబునన్
సురపతినోర్చి, దివ్యసుర సుందరలన్ హరియించి, మమ్మభీ
కరమగు నస్త్ర శస్త్రముల గాసిలజేసిరి, నిర్దయాత్ములై. 276

కం॥ యని దుఃఖి తాత్ములైనం
గని, ధూర్జటి వారి పట్ల గరుణామయుడై
పవిచె, మహోదయుడును వా
నిని, రాముని తోడితెమ్మనియు కడువడి గా 277

కం॥ హరునానతి రాముడు రా
బరశువు తేజంబునిచ్చి, పరిమార్చియునా

వర గర్వితులగు నసురుల,
సురలను గాపాడిరమ్మ శూరాగ్రణివై. 278

కం॥ జయమగు నీకున్ రణమున
రయమున జనుమన్న, పరశురాముం డౌకఁదే
దయనీయులైన సురలం
బయిలోడకు డంచు జెప్పి భుజబలమొప్పన్. 279

ఉ॥ రాముఁడు ధీరుఁడై, పరశురాముడునై, హరుదీవెనల్ సదా
క్షేమ కరంబు వజ్ర కవచంబుగ, దైత్యుల జీల్చి చంపి, స
ర్వామరజాతిఁగాచియు. హిమాద్రినిజేరి, యథాతథంబుగా
సోమ శిఖామణిన్ హృదిని స్తోత్రము జేయుచు నేక దీక్షతో. 280

ఆ. వె॥ కష్ట నష్టములకు గాసి జెందక ఘోర
తపముఁజేయు జామదగ్ని కంత
పరమ శక్తియుతము, భార్గవాస్త్రంబిచ్చె
భక్తవరదుఁడైన, పరమ శివుఁడు. 281

వ॥ అవ్విధంబున నవ్యయుఁడు, పన్నగ భూషణుఁడైన, పరమేశ్వరుని, ప్రేమ పాత్రుడై, శస్త్రాస్త్ర వరప్రసాదితుడై, తిరిగివచ్చు సమయం బునం, బరశురాముండు. 282

తే. గీ॥ శాంతుడను మునిసూనుఁడు, సత్వగుణుఁడు
తల్లి దండ్రిని దారిని దప్పితీర్థ
యాత్రలం జేయుచుంగాన నరుగువేళ
కడఁగి బెబ్బులియొండు, పైబడగవచ్చె. 283

వ॥ అదృశ్యముంజూచి. 284

ఆ. వె॥ పరశురాముడంత బ్రహ్మాస్త్రమును వేయ
పులియు శాపముక్తి బొందిచనియె
బాలుఁ డకృతవ్రణుఁడు పరశురాముని హితుఁడు
శిష్యుఁడగుచు, సతముజేరి తిరుగు. 285

సీ॥ అభిమత మీడేరి, యభిజనంబును జేర
పరశురాముండట్లు వచ్చువేళ;
పులియైన గంధర్వముఖ్య శాపము బాసి
అకృత వ్రణునకును, నభయ మొసఁగి;
యుత్సుకతన్, భృగు వౌర్వ, ఋచీకుల
యాశ్రమంబులజేరి, యచటగొన్ని
దినములు గడిపియు, మనసున దలి దండ్రి
గనుకాంక్ష దట్టమైగడలు కొనగ;

తే. గీ॥ వచ్చి జమదగ్ని ఋషివన వాటిజేరి
తల్లి దండ్రుల విమల పాదముల కెఱగె;
ముదమునన్ కౌగిలింజేర్చి, పొంగువారు
భాష్పముల్రాల, వారిట్లు పలికినారు. 286

కం॥ చక్కని తండ్రీ హరుదయ
దక్కగ శస్త్రాస్త్ర సంపదలఁజే కొనిమా
చక్కిన జేరిన, నినుగన
మక్కువ పెల్లుబికెనయ్య. మదిపులకించెన్. 287

వ॥ అని మృదుమధుర వచనంబుల, జమదగ్ని రేణుకలు, తమ పుత్ర శరీరంబును, స్పృశించి, శిరము వీపునిమిరినంత, పరశురాముడు

ద్విగుణీకృతోత్సాహుడై, యకృతవ్రణునితో, కొంతకాలంబుండి, తల్లి దండ్రి యానతింగొని, తిరిగి తపంబుజేయ, ఘోరకాననంబు జేరిన, నతని మననేదియో, కీడును శంకింకుటచే, తిరిగి తలిదండ్రి కడకేతెంచి యట 288

చం॥ మడిసిన తండ్రి శీర్షముసు, మట్టిన నూరువుపైన నిల్పియున్
జెడధృతి, యేడ్చు రేణుకను, చిత్తము వ్రయ్యలు కాగజూచి, పెన్
ముడిబడ భ్రూలతల్, రుధిరముల్ పెనుకాకల త్రెళ్లుచుండ, వె
ల్వడ వడి కన్నులందు, బడబానలకీలలు, నిల్చె రాముడున్. 289

కం॥ జనకుని చావుం గూర్చియు
జనని వచింపగ వినియు, సక్రోధుండై
కనులను నిప్పులు రాలగ
మనమెటియగ, శత్రునాశమగ్న హృదయుడై. 290

తే. గీ॥ పలికె గంభీర భయద రావంబుతోడ,
నతిథియైవచ్చి, సత్కారమంది, తిన్న
యింటి వాసములెన్నొ లెక్కించినట్టి
హయ హయాఖ్యుఁడు నా చేతనంతమగుత. 291

చం॥ ఇరువది యొక్కసార్లు, జనయిత్రి యెడందున బాదుకొన్న దీ
ధరణిని క్షత్రియాన్వయము తల్ల డిలంగను, పారనెత్రు, నే
నిరువది యొక్కసార్లు పొలియింతు, రాజకులంబునంచు, భీ
కరుఁడయి, రాముఁడున్, పరశుగై కొనెఁదీర్పగ, శత్రుప్రతిజ్ఞలన్. 292

ఆ. వె॥ సలుప తండ్రి కగ్ని సంస్కార మెదనెంచి
నంతవచ్చి, భృగుమహర్షి, మనుము
మంత్రపూత, నీరమహిమచే బ్రతికించి
నిలిపె రేణుకాంబ తలనుపూలు, 293

కం॥ బ్రతికిన తండ్రికి సేవల
నతిముదమునఁజేసి, పిదప నంజలి నిడుచున్
ప్రతినల వినిపించిన, హృది
వెతగుందియు. పరశురామువెన్ను నిమురుచున్. 294

వ॥ జమదగ్ని కుమారుని శాంతింపజేసి, తన్మారణ హోమంబును
నివారింప నిచ్చల వాఁడై 295

శా॥ శత్రుత్వంబు రవంత, హింసనమునం జల్లారదే కాలమున్,
మిత్రత్వంబు సదాయహింస వలనన్ మేలొందు నిద్ధాత్రి, సు
క్షేత్రంబెక్కడ, శ్రోత్రియావళుల, సత్సంస్కార మేడన్, హృదిన్
పుత్రా! శాంతి వహించి, వీడియలుకన్, భూనాథులంగావుమా. 296

కం॥ పరికింపగ, బాపలకున్
సరిపోలదు హింస, సుప్రశాంతి ప్రియులై
వరలుట వారల నైజము
దురమది క్షాత్రంబు దాని దొరఁగుము తనయా. 297

కం॥ వేదాది శాస్త్రవాఙ్మయ
వేదాంతము యజ్ఞయాగ, విధి నిర్వహణల్
పాదగుత్రే తాగ్నిక్రియ,
ప్రోదిని యొనరించు సతము భూసుర తతికిన్. 298

కం॥ అని ప్రేమతోడ బలికిన
జనకునితో "మదముబట్టి చరియించెదునా,
జనపాలుర శిక్షింపక
కనికనకుండుటయు, మన కఘంబగు జనకా॥ 299

కం॥ ఇల ధర్మ రక్ష మేధా
వుల కర్తవ్యంబంచు పుణ్యులనిరి వా
రలమాట నిల్పమదిలో
దలంచితి నాశీర్వదించు, తండ్రీ నన్నున్. 300

వ॥ అనిన జమదగ్ని కొడుకును వారించలేక, క్షత్రతేజస్సున వెలుగొందు
నతని తేరిపారజూచి యిట్లనియె. 301

ఆ. వె॥ ధాతచెంత కరిగి. యాతని దీవెనల్
బడసి, నీకు నిచ్ఛ వచ్చినట్లు
చేయుమయ్య యంచు, జెప్పి పంపించిన
పరశురాముఁడరిగె బ్రహ్మకడకు. 302

ఆ. వె॥ వినియు సృష్టికర్త వృత్తంబు, తనసృష్టి
యైన క్షత్రియాన్వయంబు నాశ
మొంద కూడదంచు, డెందమందు దలంచి
పంపె, పరశురాము భవుని జూడ. 303

కం॥ హరు శ్రీ గౌరీ మానస
హరునిన్ త్రిపురాది దనుజ హారకు, విశ్వం
భరు నురగా భరణు దిగం
బరుగనె నాజామదగ్ని పార్వతి యుతునిన్. 304

వ॥ కని, వారలకు భక్తి నమస్కరించి, స్తుతించి, పార్వతీ దేవింగని 305

కం॥ చైతన్య మూర్తివగుచుం
భూతలమున చేతనత్వమును నింపుచు, వి
ఖ్యాతింజెందిన శక్తివి
మాతవు, కరుణించినన్ను, మనుపుమ తల్లి. 306

కం॥ మదయుతులగు రాజుల, నే
కదనంబున జంపు బలము గలిగింపు మనస్
మదన హరుదయ గలుగ, నె
య్యదియ, యసాధ్యంబు తెలుపు మయ్యకుమారా! 307

కం॥ ఆతవి కృపకుం బ్రాత్రుఁడ
వైతివి, వీరుఁడవు, యుద్ధమందున నీకే
వీతగు శస్త్రాస్త్రములను
భూతాధిపుఁడొసఁగె, తేజమును, నాయుధముల్. 308

తే. గీ॥ అనెడు గిరిజను, క్రీగంటగనుచు హరుడు
వజ్ర సన్నిభమౌ, కవచం బొసంగి
పనుప వచ్చెడు దారిలో గనియు నొక్క-
కొలను, తపమాచరించయా కెలన నిల్చె. 309

వ॥ అత్తఱి వేటగానిచే, తరుమబడి వరుగిడి, డస్సిన. 310

ఉ॥ జింకలు రెండు దప్పిగొని చేరిన వచ్చట, పోతుపెంటితో
"నింక భయంబు వీడుమ, మహీసుర భాస్కరుడైన రాముఁడా
వంక, గొలంకు గట్టున, తపంబొనరించెడు కృష్ణచీరకై
యుంకువ సత్య ధర్మముల కూత, నతండు గలండు రక్షగా, 311

తే. గీ॥ పొందగా గృష్ణ కవచమున్ పుడమిసురుఁడు
తపము గావించుటకన వృథాశ్రమంబు
అల; నగస్త్యుని వలన కృష్ణామృతమను
స్తోత్ర మరసిన, నాపని సులభమగును. 312

వ॥ నావుడు జింద మాధవిలేచి, పితామహా, యామృగంబు లెట్లు మనుజ భాషణముల, మాటాడగల్గె, వాని వృత్తాంతంబుం దెలియజేయుండన, మద్గురు మూర్తియానతిచ్చిన, సూరిశర్మ వృత్తాంతంబు వినిపించు నిప్పగల వాఁడనై. 313

సీ॥ శివదత్తుడనెడు పేరవరలు ద్విజుఁడొక్క-
రుండునతని కుమారుండు, సూరి
శర్మతో నడవికి, సమిధలుదే నేగ
పులియొండు మృగమును బొంచి చంపు.
దృశ్యముం గాంచి భీతింజెంది పాఱిపెన్
రాలపై బడియు, మరణము జెందు,
వేళ జింకం గూర్చి, వెతగుందుటం చేత
మఱు జన్మలోన, బ్రాహ్మణుని సుతుఁడు,

తే. గీ॥ పోతు జింకగా, మఱియు బెబ్బులివధించి
నట్టి మృగమును బెంటిగా నవనిబుట్టె;
నవియ శ్రీకృష్ణ కవచంబునందు కొానెడు
మార్గముం జెప్పె, నావేళ భార్గవునకు. 314

వ॥ అవ్విధి భార్గవుండు. మృగలబులచే, కృష్ణ కవచంబునకు సులభ సాధ్యమైనట్టి. 315

సీ॥ ఆమాట లాలించి, యతడగస్త్యుని యాత్ర
మముజేర, బోయెడి సమయమందు,
వచ్చిన వ్యాధుని వధియించి మృగముల
ప్రాణముల్గాచి. తాపస వరుండు,

ముని ముఖ్యునా శ్రమమును జేరివినియె, గృ
షణస్తోత్రము; నెడదసంతసించి,
శ్రీకృష్ణుడరు దెంచి, చీరనుదే జంబు
విచ్చి, రాముఁడనై జనించి విస్ఫు.

తే. గీ॥ కలిసికొను వేళ, గైకొందు బలము దిరిగి
యనుచు మాయమాయెను, రాము వెనుకవచ్చి
నట్టి జింకలు, స్తోత్రంబునాల కించి
నట్టి కతమున కైవల్యమందె; పిదప. 316

వ॥ సర్వబల సంపన్నుడును, శస్త్రాస్త్ర కోవిదుండును, నైన పరశురాముండు
పగ హృదయంబునం, భగభగమండు చుండ క్షత్రి యాన్వయంబును,
నాశంబుజేయు దృఢసం కల్పంబున, నర్మ దానదిలోస్నాన మాచరించి,
మాహిష్మతీ నగరంబున కరిగి, "పరశురాముఁడు విన్ను వధించుటకు
వచ్చినాడని దూతచే చెప్పిపంపిన" బ్రాహ్మణుడేదడిగిన లేదనను యుద్ధ
మడిగిన వానికి యుద్ధమిచ్చెదనవి, యుద్ధమునకు సేనాధిపతుల,
సామంతుల నాయత్తపరచి పనుప. 317

సీ॥ కార్తవీర్యుని సైని కగళంబులం ద్రుంచి
మత్స్య రాజును జంపి. మగధపతిని
దువిమియు, నానిషాదుల నంహరించి, వి
దర్భాధి పతి సోమదత్తు గూల్చి;
చంపి కన్యాకుబ్జ, సౌరాష్ట్రమిథిలాది
నాధుల, శౌర్య ధనాధిపతుల
బలిగొని వీరు నవంతీశు; ద్వంద్వయు
ద్ధమున సుచంద్రుతో దగుల నతఁడు,

తే. గీ॥ శూలి భక్తుఁడు, విసరెద్రి శూల మదియు
జామదగ్నికి- మెడబుష్పధామ మాయె;
వారి రణమును గాంచి దేవతలగుంపు
పూల వానల గురిపించె, మోదమలర; 318

వ॥ అవ్విధంబున, దేవ గంధర్వాదిఖేచరులు, పరశురామ, సుచంద్రుల యుద్ధ నైపుణ్యంబుగనుచు, వినోదించునెడ, కాళికాదేవి ప్రత్యక్షమై, సుచంద్రుడు, ఆగ్నేయాస్త్రంబున మడియునని జెప్పి, యదృశ్యంబైన, బరశురాముం డాయస్త్రంబును బూజించి, మంత్ర పూతంబొనరించి, సుచంద్రుపై వేయ, దానిచే నతడుమడిసె, తండ్రి మరణ వార్తవిన్న, పుష్కరాక్షుండు, సక్రోధుఁడై, భార్గవ రామునెదుర్కొని, యతనిచే హంతుడాయె. 319

ఆ. వె॥ అంత కార్తవీర్యుడరుదెంచి, శివుని త్రి
శూలమెత్తి విసరె; శూరుఁడైన
పరశురాము, డవనిపై బడి మూర్ఛిల్లె
పొంగక్షత్రియాళి, క్రుంగమునులు. 320

తే. గీ॥ భవుఁడు వచ్చి, సంజీవని వలన, పరశు
రాము బ్రతికించె; శివునకుం బ్రణుతి జేసి
శివ కవచముఁ బఠించి, విశిఖము లేసి
కార్తవీర్యుని, కుత్తుక కత్తరించి. 321

వ॥ పరశురాముఁడు సింహనాదము జేసిన, కోపాగ్ని హృదయంబులం, దగ్ధపఱచుచుండ, బగను, పితౄణమును దీర్చుకొన, దృఢ నిశ్చయులై వచ్చిన. 322

ఉ॥ వాని కుమారులన్ యముని వాసము జేర్చి, యొనర్చి నర్మదన్
స్నానము, యాచమించి, భవు సన్నిధిజేరి నమస్కరించగా
బూని, హిమాద్రిఁనీశు గృహమున్ జొరజూడగ విఘ్నమూర్తి కో
పానల చిత్తుడై యతని నడ్డుకొనెన్, జనువేళ కాదనెన్. 323

కం॥ ఏ కాంతమందు నట, గౌ
రీ కాంతయు నీశుడు నిదురించెడు వేళన్

పోకూడదనిన, కోపము
తేఁకువతో రాముడంత, దిట్టతనమునన్ 324

కం॥ నన్నెదిరించెదు మొనగా
డిన్నాళ్లకు దోచె నిప్పటి వేళభళా!
నన్నెవ్వరడ్డ లేరిక
నిన్నెవ్వరు కావలేరు నిజముగణేశా! 325

సీ॥ అనియెదు పరశురాముని, తొండమున జుట్టి
పైకెత్తగా నేడు లోకములును,
కనిపించెన తనికి, గైకొని పరశువా
తండు, గణేశు దంతంబు విరుగ
గొట్టిన శబ్దంబు బెట్టిదమై విన
వెతగుందినాది దంపతులు వెలిక్,
వచ్చిన కరిరాజ వక్త్రిందు జరిగిన
విషయంబు వారికి వినిచినంత,

తే. గీ॥ తిన్నయింటికి వాసంబులెన్ని యనుచు
లెక్కలిడు వీని, నిపుడేను, నుక్కడంతు
ననెడు శివఁగని శివుఁడు, కన్ననిదలంచ
నేగుదెంచియు, నుమను శాంతింపజేసి.

కం॥ రామునితో శ్రీకృష్ణుడు
క్షేమంకరి మాతయైన, శివ పదయుగళం
బీమహి సర్వజనంబుల
కామిత మీడేర్చు నేడుగడ నీకవియే॥ 327

వ॥ కావున వాని శరణు గోరుమన జామదగ్ని, కరకమలంబులు, ముకు
ళించి, తత్పద యుగళిని చూర్కులు కేంద్రీకరించి. 328

తే. గీ॥ తప్పు లెరిగితి, భక్తి గేల్దమ్మి మోడ్చి
నిల్చితని, పుత్రుదివుడు మన్నించుమమ్మ
అమ్మలంగన్న యామ్మగురమ్మలకును
మూలమై, ముక్తినిచ్చువరాల కొమ్మ॥ 329

వ॥ అనివెండియు, 330

:- దండకము :-

శ్రీ మన్మహాదేవ, హృన్మందిరాంతస్థవాసీ, మహాదివ్య తేజోమయీమాత। గర్వాంధ కారంబునన్ రేగి మీ పుత్రు విఘ్నేశు బాధించినాడన్। దయామూర్తివై నన్ను మన్నించి, పాలించి కాపాడరావే। శివానీ భవానీజయా శారదాదుర్గ, కాత్యాయనీ। కాళికా, చండికాదుర్గ, దాక్షాయణీ. గౌరినారాయణీ, భార్గవీ, తల్లి, నీ పాదకంజంబులన్ వ్రాలి సేవించు, నన్నుం బ్రసన్నాత్మవై బ్రోవుమమ్మా। కృపాదృష్టివీక్షించి కాపాడరమ్మా, సదానిన్ను సేవింతు, నీ దివ్యనామంబె, గమ్యంబుగా నెంతు, కోపంబు బోనాడి, శాంతంబు నిండార, నజ్ఞాన నిర్ధూత, "ఐం" కారిణీ, నిత్యముక్తి ప్రదామాత 'హ్రీం' కారిణీ సర్వలోకోన్నతే దుర్గ 'క్లీం' కారిణీ సర్వతత్త్వ ప్రమోద ప్రదాగౌరి, 'చా'-'ముం'-'డ' శ్రీ 'యై' కపత్యాధి, శక్తిదయామూర్తి, "విచ్చె" త్సదానందమాం పాలయాం, పాహిమాం పాహిమాతా నమస్తే నమస్తే నమ్యః 331

వ॥ అని ప్రార్థించు పరశురామునెడ, పార్వతి ప్రసన్నయాయెం, భర్గుడు శ్రీకృష్ణుడు నతని దీవించిన, దిరిగి వారలనుతించి, యనుమతింబడసి, నిజజనకు కడకు పరశురాముండరు దెంచిన, జమదగ్ని వానింగని సంతసించి, బ్రాహ్మణుడవై జన్మించి, క్షత్రియోచిత కర్మల నను సరించిన పాపంబుతొలంగ, మహేంద్ర నగంబుజేరి తపమారించు మనుడు, నతడట్లే చేయుచుండ నొకనాడు. 332

తే. గీ॥ కార్తవీర్యుని సుతుల, నొకండు రేగి
చంపె జమదగ్ని మునిని, తత్పతి సహగమ
నంబుజేసిన దనువిషయంబు దెలిసి
పరశురాముడు; కోపియై పరశువెత్తె. 333

కం॥ ధరణీ కాంతుల శిరముల
నిరువదియొకమారు, వెదికియిలపైఁబడగా
నరికియు, శ్యమంతపంచక
సరోవరములందు నింపె. శమల రుధిరమున్. 334

వ॥ తదుపరి. 335

సీ॥ మాహిష్మతీపురిన్ మాడ్చియాగ్నే యాస్త్ర
మునను. విశ్వామిత్రు మనుమడౌ ప
రావసుడిడిన ప్రేరణమున, నాబాల
గోపాలముల మెడల్ గోసి చంపి,
ధరణీంద్రుల రుధిరధారల పితృ తర్ప
ణముజేసి మౌనిగణముల మాట
లాలించి సేయుచు నశ్వమేధంబును
చూడవచ్చిన వారి గోడువినుచు.

తే. గీ॥ నుండ, మునివరులైన, శుష్కుండు పలువు
రబ్దిగో కర్ణతీర్థంబు నాక్రమించె
దాని విడిపించి భక్తాళి దన్ను్డనిన
గరుణ పలికెను రాముఁడుఁగాంచి వారి. 336

తే. గీ॥ అశ్వమేధంబు జేయుచున్నట్టి నేను
ధనువు బట్టుట ధర్మ బద్ధంబెయన్న
మునులు న్యాయ మటన్న. సముద్రుజేరి
పలికె గోకర్ణమును బయల్పరచుమనుచు. 337

కం॥ మనసున మఱిమఱి వేడిన,
వినియున్ విననట్టులుండు, వేలావృతమం
బను సాగరుపై కోపం
బున నాగ్నేయాస్త్రమేసె పుడమీ సురుడున్. 338

ఆ. వె॥ దానివలన మంట దశదిశల్ చెలరేగ
వచ్చె వరుణు డెంతవరకు నన్ను
పొమ్మటందువన్న బూని స్రువంబును
విసరియంత వరకు వెనుక కేగ, 339

ఆ. వె॥ నాన తిడిన యోజనంబులు రెండింటి
కవలపడిన నదియు, నంత దాఁక
సాగరుండు తొలిగె, జై జయ ధ్వానముల్
సలిపినారు మునులు, సర్వజనులు. 340

వ॥ అవ్విధంబున గోకర్ణ క్షేత్రంబు, బునరుద్ధరించి, యశ్వమేధ ఫలంబు బొంది, మహేంద్ర నగంబున, తపంబుజేసికొను, పరశురాముడు, దశరధరాముని గూర్చి విని వచ్చుచు దారిలో, 341

సీ॥ జానకింబెండ్లాడి, చనుదెంచు దశరథ
రాముతో నిద్దరు రాములుండ
తగవుకాదా, శివు ధర్మంబుఁ జివికిన
దాని వంచుట గొప్పతనమె! సుదృఢ
మీ విష్ణు చాపంబు నెక్కిడు మన, రాము
డవలీల నెక్కిడినంత, నతడ
శ్రీపతి యనియెంచి, చిత్తంబునం బ్రద
క్షిణజేసి, తపమునుజేసి కొనగ,

తే. గీ॥ నరిగె భార్గవరాముడు, జరుగగొన్ని
వర్షములు గానలోన. రాజర్షి హోత్ర
వాహనుడు, కూతురంబతో వచ్చి పరశు
రాము పదముల కెఱఁగి శరణము గోరి॥ 342

వ॥ మహాత్మా, హస్తినగరాధిపుడైన భీష్మునిచే గాసి వడ్డినేను. 343

సీ॥ కాశీశుడను పుత్రికల నంబనంబికాం
బాలికలను స్వయం వరమువేళ,
రాక్షసమున దెచ్చి, రమణుల, ధమ్మన
కుద్వాహ మొనరించ, మున్నతఁడిని,
అంబ భీష్మునితోడ, ననఘ సాళ్వాధిపు
వలచితినన, పంపివై చెనతడు
సాళ్వుడామెంగొన, సమ్మతింపమి చేత
తిరిగి భీష్ముని చెంత కరుగుదెంచి.

తే. గీ॥ స్వీకరించు మటన్న, నిరాకరించె
కడకు నాసతి నడవులం గడపవలసె.
దుష్ట భీష్మ దొనర్చిన, దుండగముల,
సైచియుంటి మహాత్మనే శవమువోలె, 344

తే. గీ॥ అనుచునెనలేని, దుఃఖాబ్ధి మునిగినట్టి
హోత్ర వాహన రాజర్షి క్షాత్రమూర్తి
కభయమిడి, భార్గవుండును హస్తిపురికి,
వారలంగూడి భీష్ముని వద్దజేరి. 345

సీ॥ తెలిసియో, తెలియకో. తెచ్చితివీమె, నీ
యనుజున్మనకు, వివాహము నొనర్ప!
కానిమించెనునాడు, కన్యక నీమెను
గైకొనుమా గురు కాన్క; ననిన

"బ్రహ్మచర్యముఁబూన ప్రతిన గైకొనియుంట,
దెలిసియు మీరిట్లు పలుకఁదగునె?
వసుని గోరుటచేత, బరకాంతయైన, నీ
మెను స్వీకరింప, నాయనుజు గోర

తే. గీ॥ పాడియే? న్యాయ దృష్టితో బలుకుమయ్య!
అంబ విషయంబు దక్క యన్యంబు నాన
తిమ్ము! నేనిర్వహింతు శిరమ్ముతోడ
భవ్య గుణధామ, గురువర్య పరశురామ॥ 346

సీ॥ అని భీష్ముఁడాడిన, గనలి గయ్యాళి, వియ్య
మోగోరు కొమ్మన భూధవుండు.
నన్యాయ ముడువ, కయ్యంబున కైనను
భయపడ బోనని పల్కినంత,
గురుశిష్యులిరువురు ఘోరంబుగా నిరు
వదినాల్గు దినములు, ఖండనమున,
సమముగా బోరిన, సమరులు మునివర్యు
లరుదెంచి సమరంబు నాపిరంత.

తే. గీ॥ పరశురాముఁడు తాఁజేయ వలసినట్టి
పనులు లేవనియెంచి, తపంబుఁజేయ
కానకేగెడువేళలో కశ్యపునకు
దానముగనిచ్చె. భక్తితో ధాత్రినెల్ల, 347

వ॥ కాననది మొదలీ ధాత్రికి, కాశ్యపియను నామంబు సార్థకంబాయె, కశ్యపునకు మిచ్చిన, భూభాగంబు వదలి, దక్షిణదిశం జేరి, తపంబాచరించుచొనుచున్న పరశురాముని కడకొక్కనాడు. 348

తే. గీ॥ సూతపుత్రుండు, కర్ణుండు జొచ్చి పరశు
రాము కడనేర్చుకొనగ, శస్త్రాస్త్రములను
విప్రబాలకు రీతిగా, వేషమలర
శిష్యుడై, భక్తి శుశ్రూష సేయసాగ, 349

తే. గీ॥ అతని భక్తికి మెచ్చి, బ్రహ్మాస్త్రమిచ్చి
తత్ప్రయోగోప సంహార తంత్రములను
దెలిపి; యొకనాడు మిక్కిలి యలసి యతని
తొడయెదిండుగా, గాఢ నిద్దురను మునిగె, 350

వ॥ అత్తఱి. 351

తే. గీ॥ కీటకమొకండు నా తొడక్రింద జేరి
తొలిచె, రక్తము కారి కాల్వలుగ బాఱె
తడియు భార్గవు తనువున దగిలినంత
లేచి, విభ్రాంతుడై, కర్ణుజూచి బలికె. 352

వ॥ నిక్కంబుగా నీ వెవ్వడవో తెలుపుము. పాఱుడింత బాధకోర్వ
జాలఁడు అని కోపంబున బలుక, కర్ణుండు తన వృత్తాంత మంతయు
చెప్పి సూతుండగాన, విద్యార్థుండు కానను నెపంబున, నను స్వీకపంప
రని విప్ర బాలుని వేషంబున, మిమ్ము గొల్చితినన, 353

తే. గీ॥ కపటముగ విద్యనేర్చిన కారణమున
నాపదలవేళ, నదిస్మృతి కందకుండు
గాత! యని శాపమిచ్చె నిష్కరుణ:- శాప
ముక్తమైచనె, కీటకమును క్షణంబ. 354

వ॥ తదుపరి ఘోరారణ్యంబుల మధ్యకేగి, యొరులకంట బడకుండ దీర్ఘ
తపమాచరించుచు, నప్పరశు రాముఁడు. 355

కం॥ మనిమియు, దాయల నార్గురి
తను వల్లరి శుష్కిల శమదమముల, ప్లవగం
బను మనసు గెల్చి సోహం
బను పథమందున జరించె, నధికరణుండై. 356

కం॥ అనపుడు మద్గురు దేవుం
గనియుం, దొరసామి మ్రొక్కి, కరుణన్ మాకున్
వివిపించి నారు మర్కట
మున నుండియు, మానవుండు బుట్టినటంచున్. 357

కం॥ ఆపరిణామము దెల్పుచు
నాపైన పురాణ పురుషులైన, మహాత్ముల్
భూపతుల గూర్చి చెప్పితి,
రేపగిదిన్ మానవుండు జనించె మహాత్మా॥ 358

వ॥ నావుడు శ్రీయలసావి రామనాథశర్మ, మానవోత్పత్తి, విషయంబును
వివరించుచు, జీవజంతు నిర్మాణంబు, వర్గీకరించుచు, ఋక్ష, కీశకు
కుమన్యుత్పత్తివరకు జెప్పె, తదుపరి విషయం బెట్టిదనిన, 359

కం॥ నల్లమల వృక్షములపై
కొల్ల గొరిల్లాలగుంపు, గుంపులు హ్యాదులం
దుల్లసిలి గాయగస్రుల
నెల్లందివి, బ్రతుకుచుండు, విచ్చదలిర్పన్. 360

తే. గీ॥ ఎఱ్ఱమల కొండగుహల, వసించుచుండి
మానవా కారమును గల్గి, మాంసఖాదు
లగుచును, కుమన్య నిచయంబుల నవతరము
వృద్ధియగుచుండె, వేట ప్రవృత్తి కాగ. 361

ఆ. వె॥ వింధ్య నగమునందు, వేలాదిగా కీశ
తతులు వృద్ధియగుచు, బ్రతుకుచుండె
జంతు చయములివియు, నక శేరుకములు జీ
వించు కొంత రూపభేధమొప్ప. 362

-: ఋక్ష, కీశ కుసుమ్యుపాఖ్యానము :-

తే. గీ॥ పాపికొండల ప్రకృతి భీభత్స కార్య
కలన, నచ్చట గలఋక్షముల బడార్లు
నల్లమల యెఱ్ఱమలలకు కొల్లలుగను
వలస రాసాగె హెచ్చుగా కలకలంబు. 363

వ॥ అట్లు వలసవచ్చిన, భల్లూకములకు, గోరిల్లాలకు, ఘోరయుద్ధంబు జరిగె; నందు గొరిల్లాలకు, కుసుమి నయంబు తోడ్పడె నట్టియెడ; 364

ఉ॥ నేలదియీనె, నేమొయన నెప్పళమై మఱుగుజ్జులుంగొరి
ల్లాలు, సమీకృతంబగు, బలంబున జీల్చి కరాళ దంష్ట్రిలన్
గోల, నఖంబులం బలిమిగీరి క్షతంబుల రక్తధారలుం
గ్రాలగ జేయ ఋక్షములు, గాయములందియు, వెచ్చనూర్చుచున్ 365

తే. గీ॥ ఎదురు తిరిగియు, కోపాన బెదురుమావి
కుసు విచయముల, నవియును గోళ్ల జీరి
కోరలం గొరిల్లాలను గొరికి చంప
పాఱెనెత్తుటి యేఱులా ప్రాంతమందు. 366

తే.గీ॥ ఎలుగుబంట్లును, కోతులు జలము మీఱ
పోరసాగెను, ఘోరమౌపోరు కొన్ని
వర్షములు సాగె, జంతువుల్ పలుచనాయె
తొలగె. కాలక్రమేణ శత్రుత్వ మెల్ల. 367

వ॥ అట్టికాల పరిణామంబు, నాయావరిస్థితులను, వాతావరణముంబట్టి. 368

కం॥ ఆది ప్రథమ పురా ను
ధ్యాదుని కములనుచు గాలమైదు యుగంబుల్
గా, ధర విభజన జేసిరి
మోదముతో, శాస్త్ర విధు లపూర్వము కాగన్. 369

తే. గీ॥ ధర గెరిల్లాలు, కుసుని సంకరము వావి
తోడ, ఋక్ష సంతతుల మైథునము వలన
జెలగె ప్రత్యేక, సృష్టివై చిత్ర్యమందు
పెక్కు జంతువుల్ మనుజువి విధముబుట్టె. 370

వ॥ ఆయా దేశకాల, పరిణామ. పరిస్థితులంబట్టి. 371

తే. గీ॥ వరుస "గలిమూర్లు" రూర్సియన్ ప్రాణితతులు
'వానరములు' 'పకోలాలు వాలిడీలు
జాతులవి పెక్కుచోట్ల, నీజగతి పుట్టె
వరలె జీవులు బెక్కు. సంకరములగుచు. 372

వ॥ నవియన్నిటి కన్న విభిన్నమై. 373

తే. గీ॥ దేహమంతట; రోమ సందీప్తు లెసగ
గాళ్లకంటెను, పొడవుగా గరము లెదుగ
ముఖము, ముక్కును బెదవులు ముందు కెదుగ
స్వల్పదేహాల గిబ్బన్లు జననమాయె. 374

తే. గీ॥ మకర, కర్కాటకములు భూమధ్యరేఖ
మూడు నాఫ్రికా ఖండాన బోవు కతన
నాది మానవుడు దయింప నన్ని విధుల
దగిన శీతోష్ణ మచ్చట దాపురించె. 375

వ॥ అవ్విధంబున, మకర కర్కాటకరేఖల మధ్య బనించిన. యాది మానవుల నాయా ప్రాంతంబులంబట్టి "నీ గ్రోయిండ్లు" కాక సాయిడ్లు మంగోలాయిడ్లు, బుషీ మానవులు. ఆష్ట్రిలాయిండ్లు. పాలనేషన్లు క్రోమాగ్నాన్, మానవులని శాస్త్రజ్ఞులు నామంబిడిరి, అయినను నించుమించు వారందరొక రూపంబు గలిగి. 376

ఉ॥ ముందుకు జొచ్చినట్టుగల, ముట్టెలమోములతోడ, వాడియై
క్రిందున మీద ముట్టెల, వికృష్ట భయంకర దంష్ట్రిరాశితో
దొందగు దీర్ఘ దేహములతో వనమందు "నొరంగుటాన్లు" రూ
పొందిరి. వచ్చుమార్పు నెడుకొద్దిగ, కాలము నాపశక్యమే. 377

కం॥ మెల్లగ నొరంగుటానులు
సుల్లములం దవయవముల, నొడళుల మార్పుల్,
కొల్లగ జెందియు క్రొత్తగె
రిల్లాలుగ నందుకొక్క రీతి జనించెన్. 378

తే. గీ॥ కాలగతితోడ, నాగెరిల్లాలలోన
జననమాయె జింపంజీలు మనిషి జోలి
నేలపైనను దిరుగుచు, చాలవరకు
చెట్లపై నిదురించు నిశీధివేళ 379

:- ఆదిమనివాసి - తజ్జీవన విధానము :-

వ॥ అవ్విధంబున నెనుబది నాల్గు కోట్ల జీవరాసుల నుండి. కోట్లాది వర్షంబులు రూపాంతరము బొందిన చింపంజీల నుండి నాది మానవుడు జనించె, నాయాదిమవాసులు. 380

చం॥ ఉదయములేచి, గహ్వారము నుండియు, వెళ్వాడి దిక్కుదిక్కులం
బదిలముకాగ, చిన్న వగుపాయలుగా విడిపోయి, చేతులం
గుది గొనుబల్మితో నడవి గొఱ్ఱెల, మేకల, లేళ్ల, పందులన్
ముదమునబట్టి, దంతముల మోటుగ, కుత్తుకలు త్తరించుచున్. 381

చం॥ గుటగుటఁద్రాది రక్తమును కోరలఁ గోళ్లను వాని దేహముల్
పటుతర శక్తిఁ జీల్చి కడుపచ్చిది మాంసము జీకి, మెక్కుచున్
పటపట మంచు, నెమ్ములను వక్త్రి గుహాస్థలి దంతఘట్టనన్
జిటులఁగ మూలసారము గ్రసించుచు నుండిరి యాది మానవుల్. 382

తే. గీ॥ మిగిలిపోయిన, జంతుల మేని శకల
పటలమెల్ల గుహాంతర భాగమందు
దాచుకొని మెక్కి తమ జీవితముల గడపు
కొనుచునుండ, వత్సరములు సనియెనొన్ని. 383

సీ॥ దేశ కాలంబుల తీరుల శీతోష్ణ
గతులచే వారి జీవితములందు;
నవయవ నిర్మాణమగుచు జీవన పథ
ముల మార్పులుం బెక్కుగలుగు చుండ;
ప్రకృతిపై సంగ్రామ పాటవంబును బెంచి
యొకచో జయంబు, వేఱొకట ఘోర
మైన పరాజయమందుచు జీవితా
శలుగ్రొత్తగా చిగురులను దొడుగ

తే. ది॥ చలికి గిరిగుహాంతస్థ వాసమ్ము సలిపి
మండు వేసవి జెట్లపై బండుకొనుచు
వేట జీవనోపాధికి వృత్తికాగ
బ్రతుక సాగిరి యాదిమవాసులెల్ల. 384

చం॥ దినములతోడ, వ్రాడి మొనదేరిన, కోరలు గోళ్లతోడ, పె
క్కనమగు రూపుతోడ, జడగట్టిన, వెనలితోడ, బెట్టిదం
బెసఁగు విశాల వక్షముల నెమ్ములతోడ, విశేషధైర్య సా
హసగుణ రాజితోడ, గుహలందు వసించుచు, గుంపు గుంపులై 385

మత్తకోకిల:- పచ్చిమాంసము దించు. జంతుల భంగిఁగొండలఁ గోనలన్
స్వేచ్ఛగా నడయాడుచున్, బెను చిక్కుజుంజురు వెంట్రుకల్
పెచ్చుగాఁదలలందు వ్రేలగ, పేటులంగిరి లోయలం
దైచ్ఛికంబుగ. సాగువిచ్చలు, నాదిమానవ సంఘముల్. 386

వ॥ అయ్యాది మానవ సంఘంబులును. 387

తే. గీ॥ అంగములదోచు. నారహస్యాంగములను
ప్రకృతి వరమైన, కామేచ్ఛ వరముకాగ
పడతుకలకు, మాతృత్వము భాగ్యమనగ
వరలు స్వేచ్ఛగ. లైంగిక వాంఛతోడ. 388

కం॥ ఆకారమొండు దక్కగ
ప్రాకృతము కాగ, దక్కు పనులన్నింటన్
పోకడ, మృగములచేతల
మైకోలన నొప్పెనాది మానవగతులున్. 389

వ॥ ఆపైనాయా ప్రదేశంబుల, వాతావరణ మాధారముగా ప్రపంచ వ్యాప్తం బుగా నేర్పడిన. యాదిమ నివాసుల, నాహారాకార విహారాదులు సిద్ధించె, భూమధ్యరేఖా ప్రాంతంబుల నైరోపా, పశ్చిమాసియా, యాగ్నే యాసియా యండమాన్, ఫిలిప్పైన్సులు, క్వీన్‌లాండు మొదలైన చోట్లగల యాదిమవాసులు. 390

తే. గీ॥ కారునల్లని వర్ణపుం గాయములను
బిరుసు వెంట్రుకల్, మందమౌ పెదవులలర
చదును వెడద మొగాలు విశాలమైన
ముక్కులును, గండుగవదలు ముందుకుండ్లు. 391

వ॥ అవ్విధంబుననే, జర్మనీ, నియాండర్లోయలోను, [illegible] చైనా, యిరాక్, జావా, రొడీషియా, యింగ్లాండు. దేశముల్లవవలోయ, యూసియా

తూర్పు నుత్తర ప్రాంతంబులు, దక్షిణామెరికా, యాస్ట్రేలియాలలో
గల యాదిమవాసులు 392

ఆ. వె॥ పసుపురంగు తోలు; పైడి గోధుమరంగు
కనులు, రాగివెంట్రుకలును, సూటి
ముక్కు. లెఱుపు సన్నముగ నున్న పెదవులు
బలము హెచ్చుగల్గి బ్రతికినారు. 393

వ॥ ఆపైహిమవత్పర్వత సింధూనదీ ప్రాంతములందుండినవారు. 394

ఉ॥ తెల్లని రంగుతో, నునుపుదేలిన చక్కని గండసీమతో
నల్లని కేశపాశముల నాణెముతో, మొనదేలు ముక్కుతో
మల్లడిమై దృఢంబయిన, మాంస వినిర్మిత దేహకాంతితో
నల్లని భ్రూలుకన్నులు ఘనంబగు మేనుల నొప్పిరిచ్చటన్, 395

వ॥ అట్లు కొన్ని వేల వత్సరంబులరుగ, కాలక్రమంబున. నాదిమ నివాసుల యంగాంగంబుల రూపులం దసాహ్యములైన మార్పులు
సంభవించె. 396

సీ॥ అనవసరములైన యంగంబులంత రిం
కంగ. తక్కినవి బలమగుచు నుండ
దట్టమౌ రోమంబులట్టె రాలగ దేహ
కాంతులు సొబగులు గ్రమ్ముచుండ
తగ్గు హెచ్చుల కోరదంతముల్ వరుసగా
మొలచి సౌందర్య దీప్తుల వెలార్ప.
మొరటుగాగల కేశములు. మృదుత్వమ్ము నొంద
ఫాలంబు, ముక్కు శోభల విగుడ్చ

తే. గీ॥ బొమలు. పెదవులు, చెక్కిళ్లు కొమరుమిగుల
గబ్బి గుబ్బలు వలపుల గనులుకాగ

నడుము, కాళ్లు పదాలు విన్నాణె మమర
మానవుల రూపు ప్రకృతియ, మలచెమిగుల, 397

వ॥ ఇవ్విధంబున మానవుఁడు, ప్రకృతి గర్భంబును జీల్చుకొని యుదంబు
చిందు, తన్మాప్రాభవముతో బయల్పడుటకు కొన్ని కోట్ల వత్సరంబులు
పట్టె, నందుకే గుణవృద్ధులైన వేదాంతులు. 398

అ. వె॥ జన్మలందు మనుజ జన్మంబు కడుశ్రేష్ఠ
మందు రొఱకె, కొంతయైన తోడి
వారి మంచినెంచి, వర్తించ వలెనంచు
పలికినారు, విజముదెలిపినారు. 399

తే. గీ॥ జగతిఁ గ్రిమి కీటకములుగా జంతువులుగ
బుట్టి చచ్చుచు, బుట్టుచు పుణ్యవశత
మానవుండాయె గాఁబట్టి మానవత్వ
మునకు సార్థకతం గూర్చుమనిరి మనిరి. 400

వ॥ ఇవ్విధంబున శ్రీయుఁత సానిరామనాథశర్మ వినిచిన యాదిమ నివాసి
వ్యుత్పత్తిం గూర్చి, మదాశ్రయులకు వినిపించి, తదుపరి మత్కృతి
స్వీకార దేవతామూర్తియైన స్త్రీమూర్తి మత్త్వంబు నుతించు విధాన
మెట్టిదనిన 401

సీ॥ ఆలయంబున, హృదయాలయంబునను దే
వ్యాలయంబున గల మూలశక్తి;
కష్ట సుఖంబుల, నష్ట లాభంబుల
బురుషుల కండగా వరలు శక్తి;
ఆహారగతుల, మంత్రాలోచనంబుల
మగవారి నడిపెడు మహిత శక్తి;
శయ్యాతలంబం దసామాన్య సుఖమిచ్చి
పరవశింపఁగఁజేయు పరమ శక్తి;

తే. గీ॥ సారయుతమైన సంసార సాగరమ్ము
దాటి సర్వత్ర కృషిజేయు మేటిశక్తి
బ్రతుకు సత్యం శివం సుందరంబుకాగ
మలుచు శక్తిని, భక్తితో గొలుచువాడ; 402

సీ॥ జనువు బాధ్యతగల్గి బ్రతుకు బండిని లాగు
ప్రక్రియన్ సతము తోడ్పడెడు శక్తి;
భావిపౌరుల బాలబాలికలం దీర్చి
దిద్ది పోషించెడు దివ్యశక్తి;
భయద జరారుజ, బాధలలోఁబరి
చర్యజేసెడు. త్యాగసహనశక్తి;
యింటికిల్లాలునై, కంటిదీపంబునై
సౌఖ్యశాంతుల నింపు సర్వశక్తి;

తే. గీ॥ ఇంటి దివిసీమగా వెలయించు శక్తి.
పురుషతతి నాడిపించు. నపూర్వశక్తి
అన్నిశక్తుల, కాధారమైనశక్తి.
యైన స్త్రీతత్త్వశక్తి నే నభినుతింతు, 403

ఆ. వె॥ ప్రకృతి సూక్ష్మరూప పరిణామ మెన్న ది
వ్యశక్తి దాని బహుళ శక్తియుక్తి
వర్ణనంబుజేయ వాణీశు కైనను
వలను పడదు; దాని దలతు భక్తి

కం॥ సృష్టి స్థితిలయములకున్
కష్ట సుఖంబులకు సర్వకాలములందున్
తుష్టి నొసంగెడు వితత వి
శిష్ట స్త్రీతత్త్వమునకు చేతులు మోడ్తున్.

ఆ. వె॥ అనుదినంబు గుండెయను గుడిలోపల
నయన పర్వమగుచు నియతి నింపు
సూచి స్త్రీత్వమునకు శోభను నా హృద
యమున భక్తితోడ నంజలింతు;

గద్యము

ఇది శ్రీమదలసాని రామనాధకవిచంద్రపాదాంభోరుహా
మరందపానమత్తచిత్తుండును, గవితారసజ్ఞ శ్రీవాసిలి
వేంకటలక్ష్మీనరసింహాచార్య, సత్కవీంద్రప్రేరితుం
డును, మిత్రనామానుసూచిత, రామకృష్ణ కటాక్షా
భిధానుండును, రుక్మిణీ కుప్పయార్యుల
కుమారుండును, కృష్ణవేణీవల్లభుండును,
నైన జయరామ విరచిత, శ్రీమదాంధ్ర
విశ్వభారతమున, పాంచభౌతిక
పర్వోత్తరార్ధంబునం, గయ,
పృథు, యయాతి, శశిబిందు,
భగీరథ, దిలీప, పరశురామ
చరిత్రలుగల చతుర్థా
శ్వాసము, సర్వస్వము
సంపూర్ణము.

శ్రీరస్తు

గణేశ శారదా గురుభ్యోనమః

శ్రీమదాంధ్ర విశ్వ భారతము

పాంచ భౌతిక పర్వము - ఉత్తరార్ధము

:- పంచమాశ్వాసము :-



మాయాకారకమై
కోమల జన జంతుహృదుల కోమలి కంబై
కామన రగిల్చి సృష్టికి
నీమంబౌ పృథులశక్తి నే బూజింతున్ 1

సీ|| శ్రీదేవియై విష్ణుచిత్తంబునన్ వసి
యించి సిరుల గ్రుమ్మరించు శక్తి.
శ్రీ గౌరియై హరుజేరి జీవాళికి
బత్తెంబు గొలిచెడు పరమశక్తి
శ్రీ వాణియై ధాతచే సృష్టి వెలయించి
విజ్ఞాన మొసగెడు విమలశక్తి.
స్త్రీ మూర్తియై ప్రాణి సృష్టి సుఖస్థితి
లయకారకంబైన నియతశక్తి

తే. గీ|| నంబగా సోదరిగను నిల్లాలుకాగ
వదినె మఱదలు కోడలు పౌత్రికాగ
సుతగ దౌహిత్రిగా రంగ సూత్రధారి
యైన స్త్రీమూర్తి మత్వంబు నభినుతింతు; 2

వ॥ అని మత్కృతిస్వీకారమూర్తియు పరతత్వమునకు మూలతత్వం
బను లోక సృష్టిస్థితి లయలకు కారణభూతమైన శ్రీశక్తిని ప్రార్థించి
శ్రీమంధ్రద్రావిశ్వభారత పాంచభౌతిక పర్వోత్తరార్థంబున నా జెప్ప
బూనిన షోడశ మహారాజ చరితలందు శ్రీరామచరితం బెట్టిదనిన 3

శ్రీ రా ము డు

తే. గీ॥ దశరథుండను రఘువంశ ధాత్రివిభుఁడు
నేపు మీరగ తా నయోధ్యాపురంబు
నేలుచుండెను సద్ధర్మశీలుఁడగుచు
పాడి పంటలు సర్వసంపదలు పొదల 4

వ॥ అవ్విధంబున ధర్మశీలుడై రాజ్యంబు బరిపాలించునెడ
తత్సమీపంబునగల 5

ఉ॥ కోసల దేశరాజు గుణకోవిధుఁడాతడు భానుమంతుడన్
భాసయశః విభాకరుడు బాహుబలుం డతి ధర్మశీలుఁడు
ద్భాసిత వీర్యవిక్రముడు ప్రాఘుణ తృప్తి కరుండు బాణబా
ణాసన సిద్ధసిద్ధుఁడు మహాత్ముఁడు పాలనజేయు ప్రీతిమై 6

తే. గీ॥ పుట్టె నతనికి కౌసల్య పుత్రి యగుచు
యవ్వనంబున పొంగు సోయగము గాంచి
యిల జితేంద్రియుఁడైన యతీంద్రుఁడైన
మారు శరఘాత జాతాగ్ని మాడునిజము. 7

తే. గీ॥ చేతనముగల్గు నపరంజి శిల్పమట్లు
పలుకనేర్చిన బంగారు ప్రతిమరీతి
దివ్యసౌందర్య రుచికిం బ్రతీకనాగ
వరలు హరిరాణి శివురాణివలె ధరిత్రిః 8

కం॥ నగలుగ నొయ్యారము నడ
నగరోధ్యానమున నొక్కనాడు దశరథున్
దొగ జేనిబోలు వానిని
వగకానింగాంచె నెడద వలపుచిగుర్పన్ 9

వ॥ అవ్విధంబున నతనిపట్ల గాఢానురక్తి కల్గి 10

కం॥ వరియించిన పంక్తిరథున్
కరమును గైకొందునట్లు కాకుండినచో
విరతము కన్యగ జీవన
పరమావధి నందుకొనగ బ్రతుకుదు ధరణిన్ 11

కం దశరధుఁడున్ కౌసల్యా
వశమై తన మనసు విరహ బాధల వ్రేగన్
నిశియుం బగలున్ ప్రేమవి
వశుడై తావిడిచె నన్న పానీయంబుల్ 12

వ॥ అట్టియెడ కుమార్తె మనస్సెఱింగిన భానుమంతుండు మంత్రి
పురోహిత సమాలోచనుండై వార్తాహరుల బిలిపించి 13

వృత్తకోకిల : భానుమంతుడు వర్తమానము పంపె "పంక్తిరథా! హృదిన్
మాననీయ నినున్ వరించెను మత్కుమారి వరుండవై
దానవాంతక నీదు తల్లియుదండ్రి మిత్ర జనాళితో
పూని తప్పక వచ్చి నాదగు పుత్రి పాణిగ్రహించుమా" 14

వ॥ అనెడు వర్తమాన మందుకొన్నదే 15

కం॥ కని కౌసల్య మహోద్భుత
మనితర సమమైన దివ్యమౌ సౌభాగమున్

నసలేయ వలపు తీవెలు
జననాధుడు బయలుదేరె సంరంభముతోన్ 16

కం॥ తనవారితోడ బెండ్లికి
చనుదేరుచు పొంగిపొరలు ప్రవము నొకండున్
గని దిగ, నాతని వేగం
బుననుంగొరిపోయి నడుసముద్రముజేర్చెన్ 17

కం॥ అంబుధి నుత్తుంగ తరం
గంబుల ఘోషాణ మొందుగనియును నాయా
లంబనముబట్టె కొలవి
లంబునముం దొరగి మిగుల లాఘవమొప్పన్ 18

వ॥ అవ్విధంబున నపేటిక నాధారముగాగొని యొడ్డుజేరి దాని
యందలి సవ్వడింబట్టి యందేదోయున్నదని భావించి 19

కం॥ ఆపై తన ప్రాణమునకు
ప్రాపైతోడ్పడిన బెట్టి బగులంగొట్టన్
భూపతిసుత కౌసల్యయు
నాపేటికి వెలకివచ్చి నరపతిగనుచున్ 20

కం॥ ముప్పరి గొనుసంతసమున
నప్పుడు కౌసల్య దశరథాధిపునెదపై
చప్పునవ్రాలి విధాతయు
నిప్పగిదియ కలిపెమనల నినకులనాధా 21

కం॥ అనినం దశరథు డపుడా
వనజాక్షిని హృదివిజేర్చి వనటతొలగ పీ
పును శిరమునుకర కమలము
లను దువ్వుచు పక్కె మిగుల లాలనతోడన్ 22

కం॥ చెలియా యీ పేటికలో
పలనిను బంధించినట్టి పరమ కిరాతుం
దలదునుముదు నిర్భయముగ
పలుకుమ నావాల్చి తలనుపలికె పడతియున్ 23

వ॥ మహారాజా! లంకేశుడైన రావణునకు ఆశరీరవాణి నాదు 24

కం॥ కడుపునను జన్మమెత్తెడు
బుడుతనిచే ససురశిరము పోరున తెగియుం
బడునని వినియాతఁడు నీ
వడువున బంధించెనన్ను వసుధాధీశా 25

కం॥ అనవిని మనమేలునకీ
పనియని గాంధర్వ విధిని పరిణయమాడెన్
జననాథుడు కౌసల్యను;
విని రావణుడిద్ది మిగుల వేదనతోడన్ 26

కం॥ కరవాలంబున వారిన్
నరికెదనని బయలుదేఱ నారదుడెదురై
సురవైరి! దంపతులనుం
బొరిగొన భావ్యంచె నీదు బొంట్లుకు చెపుమా! 27

కం॥ వారల జంపిన నీవెటు
వీరుడ వయ్యెదవు నగరె పిఱుదన రిపులున్
శూరుఁడు రతిపర వశుడౌ
వారిని వధియింప బోదువసుధం గనుమా 28

కం॥ రోసముకల్గిన కౌస
ల్యాసతి గర్భమున బుట్టునట్టి బలాఢ్యున్

నీసరి వాని నెదిర్చుట
మీసము గల పురుషునకును మేర యెఱుగవే 29

వ॥ నావుడు రావణుండు తన ప్రయత్నయు విరమించె. తదుపరి భాను
మంతుడు పుత్రికను వెదకించి వారిజాడ నెఱుంగక కుములుతరి
దశరథుఁడు తన మిత్రుడైన జటాయువుపై కౌసల్యాసహితుఁడై
కోసల నగరంబునకువచ్చిన నతండానంద బాష్పముల వారి
నభిషేకించె. తదుపరి దశరథుడు 30

సీ॥ కోసలరాడ్సుత కౌసల్య ముగ్ధ శో
భామూర్తి తన ధర్మపత్ని కాగ;
తరుణలావణ్య రుచిరకేకయ విభుని
సుతకైక రెండవ సుదతికాగ;
సుందర వదనారవింద సుమిత్ర సం
భావిలచు మూడవ భార్యకాగ
దశరథ విభుడయోధ్యాపుర మేలె వ
శిష్ఠుడు ధర్మదేశికుడుగాగ

తే. గీ॥ జనులు ప్రేమార గన్నట్టి సంతునాగ
సత్య ధర్మంబులకు నృత్యశాలనాగ
కాని మనమున సంతానహీన బాధ
వేదనమ్మద వాగ్నియై వ్రేల్చెనతని 31

వ॥ నిరంతరమువేదనా భరితుండై తన్నివారణకై యెన్నో పూజలు
వ్రతములుసలిపి నిరాశానిస్పృహలతో క్రుంగుచు తుదకు వశిష్ఠు
నాదేశంబునం బుత్రకామేష్టి యాగంబుజేసె; నప్పుఁడయ్యగ్ని కుండంబు
నుండి పాయసాన్న భరితంబైన నొక కలశంబును పావకుండిచ్చి
మాయమైన పంక్తిరథుండు తన పత్నులరావించి 32

ఉ॥ పాయస మందునన్ సగముభాగము కోసలరాజ పుత్రికిన్
పాయని ప్రేమతో సగముభాగము కేకయ రాజ పట్టికిన్
ధీయుతుడిచ్చి మీరలను దీన సుమిత్రకు తోచినంత నీ
పాయస మిచ్చి. ముచ్చరును భక్తిని గ్రోలుడు వీగ వేదనల్ 33

తే. గీ॥ అనిన భూపతి పలుకుల నాలకించి
తమ కొసంగిన యాపాయసమ్మును చెరి స
గము సుమిత్ర కొసంగి యాకాంతలపుడు
భక్తి దిన్నారు బిడ్డలం బడయగోరి 34

వ॥ తదనంతరంబు గొన్నిదినంబు లరుగ ముచ్చరు రాణులును గర్భవతులై
నెలలునిండగా వరసగా

సీ॥ కౌసల్య రాముని గమనీయమూర్తిని
గన్నది మునిజనుల్ సన్నుతింప;
కైకేయి శౌర్య విక్రమమూర్తి భరతుని
గన్నది సర్వలోకములు పొంగ;
చెలియ సుమిత్ర సత్సీలుర లక్ష్మణ
శత్రుఘ్నులంగనె సాహసికుల;
జాత కర్మంబుల సక్రమంబుగ దీర్చి
ముదితాత్ముడై రాజు ముద్దులీను

తే. గీ॥ పుత్రులంజూచి హృదయము పొంగుచుండ,
బెంచ సాగెను తులలేని ప్రేమతోడ
రాజ్యరమ పులకించె హర్షంబుతోడ
దిక్కులందివ్య తేజంబు తేజరిల్లె; 35

కం॥ అరవిరిసిన నవ కలువల
కరణిని కిసలయ ములగతి గరపదములుఁ, దా

మర నఖ వదనములును సుం
దర నయనములును బరపెను ధవళ కిరణముల్ 36

కం॥ జరిగిన కొలదిని దినములు
పెరుగుచు చిలుక పలుకులను వినుచుచు జనులం
దఱి కనులు చెవులు ముదమున
విరియగ వరలెను దశరథ విభుసుత చయమున్ 37

వ॥ అవ్విధంబున శైశవంబు గడపి బాల్యంబున నడుగిడి యాటపాటల తలిదండ్రులకు ప్రజలకు నానందప్రదులై రాకుమారులు విలసిల్లు నెడ నొకనాడు 39

కం॥ పేరోలగమున దశరథ
భూరమణుం డుండువేళ మోహాది గుణో
త్తారుడు విశ్వామిత్రు డు
దారుడు చనుదెంచె సభకు దైవనియతిమై 39

కం॥ భూవిభుడు స్వాగతంబిడ
దీవించుచు కౌశికుండు దితిసుత చయమున్
గావర మడంప వలయుం
గావున నాతోడ రాము కాన కనుపుమా! 40

చ॥ అన, విని, యాక్షణంబున ధరాధిపుడున్ పిడుగేటు చేత ద్రె
శ్చిన కుజమోయనంగ విచలీకృత చిత్తముతోడ మూర్ఛలో
మునిగి ధరిత్రిగూలె; జనముల్ వెఱగంద, సభాస్థలంబు నం
దున గల వారలుంగలగ, దోచె ప్రశాంత జనార్ణవంబుగాన్ 41

వ॥ కొంత వడికి 42

ఉ॥ తేరి కలంక భూవరుడు దీనత జూడ్కి మునీశు వక్త్రపం
కేరుహ మందునిల్పి, యిరుకేలను మోడ్చి యధీర కంఠుడై
తోరపు దుఃఖ వీచికల ద్రుళ్ళగ చిత్తము, మాటరాక, మో
మారట నడ్డదిడ్డముగ నాయమనంబు దొరంగి త్రిప్పుచున్ 43

వ॥ గనల నవిక్రాంత బాష్ప పూరంబులుం ధారలుగట్ట కొంతవడి నిశ్చేష్టి తుండై యుండి, చివరకు గంతంబువిప్పి, వణంకు స్వరంబున దగ్గుత్తిక దోప 44

సీ॥ కూతటిక్రేవేళ్ళతో కురులు కూడవిబిడ్డ
లెటుదైత్య తతి నెదిరించగలరు?
ఆటలేకాని యాహవరీతు లెఱుగని
కసిగందు లసురుల గడియుటెట్టు?
అంతఃపురంబు నందంతరోధ్యాన వి
హారులు కానల కరుగుటెట్లు?
సుందర సుకుమార సురుచిర దేహాలు
శరకృతక్షతముల సైచుటెట్లు?

తే. గీ॥ మోడ్చి కరయుగ్మమున్ భక్తి మ్రొక్కువాడ
బాలురం ఘోరకానకుం బంపలేను
వత్తుస్వయముగ రాక్షసావళులద్రుంతు
మనుపుమా నన్ను కౌశిక మౌనివర్య 45

వ॥ అని దీనముగా వేడు దశరథుంగాంచి విశిష్ట నిష్టా గరిష్టుండైన వశిష్టుండు 46

కం॥ విను మోరాజా భ్రాంతిం
గొని భీతిం జెందనేల కుశిసుతుతో రా
ముని లక్ష్మణునంపిన మం
చిని పెంచిన యట్లయగుత జెలగుత కీర్తుల్! 47

చ॥ హితుడు పురోహితుండు తన కిష్టుడు నైన వశిష్టుడట్లు స
మ్మతి నెఱిగింప వల్లెయని మానవనాధుడు రాము లక్ష్మణున్
జతగ యతీశుతోననిచె సర్వజనంబులు ప్రాణికోట్లు వి
శ్రుతమతి సన్నుతింపగ వసుంధరడెందము మోద మందగా 48

వ॥ అవ్విధంబున విశ్వామిత్రుండు రామలక్ష్మణుల దోడ్కొనివచ్చి తన యాశ్రమంబున గొన్నిదినంబు లాతిథ్యమొసగి వారికిం దగిన విద్యలనేర్పి 49

మ॥ అరివర్గంబు నడంచు మంత్రయుత శస్త్రాస్త్రప్రయోగోప సం
హరణా ద్యాయుధ విద్యలంగఱపి. "మాయాజాల సంపన్ను లా
సురలంద్రుంపగ ధర్మమున్ నిలుపగా జొత్తెంచియున్నట్టి శ్రీ
హరి నీకేమని విద్యనేర్పగల నాయజ్ఞానమున్ సైపుమా! 50

కం॥ ఐనను గురుముఖ విద్యా
జ్ఞానంబది శ్రేష్టతమము కావున మీకున్
నేను విలువిద్య నేర్పిన
పూవిక నెఱిగితిరిమీరు మూడుగడియలన్ 51

వ॥ అని వారి నుతించి తదుపరి యరణ్య మధ్యమునకుంగొంపోయె నట దైత్యులు విజృంభించి యతివరుల యాగ యజ్ఞంబుల విఘ్నంబు జేయుచు. నగ్నిగుండంబుల మాయచే రుధిర వర్షంబుల గురియించుచు బెదరించుచు నుండుటంగవి రామలక్ష్మణులు 52

సీ॥ సర్వమాయాజాల సంజ్ఞాతుడైన మా
రీచుని నొకకోల పీచమడచి.
బాహుబలుండు సుబాహు ఖండనభీము
తీవ్రమౌ నొకపత్రి దేజముడిపి,
ఖర దూషణాదుల ఖండిచి రాక్షసి
తాటకి నొకఖేలి గీటడంచి,
యజ్ఞయాగాదుల కవరోధముంగల్గ
జేసెడు దైత్యులం జిత్తుజేసి
తే. గీ॥ శిలనుపద దూళిచేతనే చెలిగిమార్చి,
శబరి యాతిథ్యముంగొని సంతసమున

యతుల దీవెన పూజల నందుకొనుచు
రాక్షసులనెల్ల వధియించె రాఘవుండు 53

వ॥ తదుపరి 54

కం॥ సౌమిత్రీయుతుని పరం
ధాముని శ్రీరామచంద్రు దరలించుక వి
విశ్వామిత్రుడు జనకుని పురి
యౌ మిథిలానగరుజేరె నంతట నచటన్ 55

చం॥ జరుగుచు నున్న దాపురిని సంబరమొప్పగ జానకీ స్వయం
వరమట రాజపుత్రకులు వచ్చులుదాపిన పైడిగద్దెలన్
వరసలు దీరినారు మణి వజ్రమయాంగద తారహారముల్
విరియగ బెక్కులైన హరివిల్లులు బంగరులేత యెండలో 56

ఉ॥ బంగరుపీఠిపై జనక పార్థివుడుండగ, పైడిబొమ్మ నా
జెంగట బ్రహ్మనేర్పుమెయి చెక్కిన చక్కని శిల్పమట్లు సీ
తాంగన విల్చియుండెను కరాబ్జములందున హారమూని రా
డ్భృంగ హృదంతరాళ పరిఢీనత కెల్లగు సోయగంబుతో 57

తే. గీ॥ జనక రాజర్షి లేచె నాసభను కలక
లం బడంగెను; రాసుతులన్ శిరంబు
ద్రిప్పి నలువంకలంజూచి“ ధీరులైన
యువక తతికిదే స్వాగతంబొసగె మిథిల 58

కం॥ నాయాహ్వానమును గొని య
మేయం బౌకరుణతోడ మీరందఱు వి
చ్చేయుట నా భాగ్యముగా
ధీయుతులారా దలంతు దృఢముగ, సభలో 59

కం॥ నడుమం గలదదె చూడుడు
కడు వి స్తీర్ణంబు నునుపుగల వేదికపై
పొడవు, ఘనము లావుంగల
మృదు చాపము కానుపించు మీకట్టెదుటన్ 60

తే. గీ॥ బాహుబలమున నెవ్వడీ భర్గధనువు
నెక్కు వెట్టునోవాని వరించు సీత,
అట్టి వీరుడు ముందున కరుగుదెంచి
వింటి నెక్కిడు మంచునే వేడుకొందు 61

వ॥ అనుడు సభా మంటపమున, నిశ్శబ్దము తాండవించె, ధరణీపులం ధరణీ నందన ముగ్ధమోహన స్నిగ్ధ సౌందర్యంబు నోరూరింప, భయంకర భార్గవ చాపము మేరునగ సమమైన విషోరగంబై భయదమై కనుపింప డోలాయ మాన హృదయులై నిట్టూర్పులు నిగుడించుచు నిలువం బడిరి.

కొంత తడవు గడచినదే కొందఱు మృదుచాపము నెక్కిడు తలంపును విరమించుకొన, మఱికొందఱు దాని చెంతకరిగి తేరి పారజూచి వెను దిరుగ, మఱియొకింతమంది దానిని స్పర్శించి యక్కార్యం బసాధ్యంబని తిరిగివచ్చి తమతమ గద్దెలపై నాశీనులై రి.

అత్తఱి విశ్వామిత్రు కనుసన్న నెఱింగి శ్రీరామమూర్తి మృదు మధుర మందహాసారుణ ముఖార విందుండై మంద గమనంబున దాని సమీ పించి, మదగజేంద్రం బిక్షుకాండంబును కరంబున నెత్తుగతి నవలీలగ వామ హస్తంబున శివు ధనస్సునెత్తి దాని నెక్కిడ యత్నించు సమ యంబున 62

సీ॥ బాలచంద్రునివంటి వదనంబు నందుండి
వెలువడు లేత వెన్నెలలు కొన్ని,

ముంజేతి కంకణమ్ములనుండి ప్రసరించి
మిఱుమిట్లు గొలిపెడు మెఱుపుకొంత,
ధనువుపై బడగ నల్లన నెత్తె రాముడు
మింట నయ్యదియొక్క మెఱుపుతీవె
వోలె మెఱయగ తదాలోక నమ్మన
పృథ్వీశులెల్లను రిచ్చపాటు

తే. గీ॥ కలిగి చూడగ రవమొండు కలిగె నదియ
యసుర రణభేరి ప్రజలకు నభయభేరి
దశరథుని జయభేరి సౌందర్యరాగ
లహరి సీతావధూటి కల్యాణభేరి 63

తే. గీ॥ జనపతులు స్తబ్ధతన్ వీడి క్షణములోన
తేరుకొని, దివ్య చారు శృంగారమూర్తి
రామమూర్తి పదంబుల ప్రయ్యలగుచు
విరిగిపడియున్న భర్గుని వింటిగనిరి 64

తే. గీ॥ ఉబుకు నునుసిగ్గు బుగ్గల సొబగుతోడ
కలువ కన్నుల గలలూరు వెలుగుతోడ
డంబు మీరెడుకుసుమ ధామంబుతోడ
సీత యొయ్యారముగ రాము చెంతజేరి 65

కం॥ అమితోద్గంధిని సుమదా
మము నాతని మెడనువేసి మానసహరు సం
భ్రమమున వాల్చూపుల నొక
నిమిషము నెఱసోయగంబు నిమికెంగనులన్ 66

వ॥ తదుపతి సీతాస్వయంవర విశేషంబుల మిథిలేశుండు వార్తాహరులతో
చెప్పి పుత్తెంచిన నయోధ్యానాథుండు నిజ పత్నీసుత, మంత్రి. పురో

హిత హిత, బంధు, భటనట, సేనాసమేతుండై విదేహకేతెంచి,
యఖండ స్వాగతంబువడసె. అంతియకాక జనకు సోదర పుత్రికలను
తక్కిన కుమార త్రయంబునకు వివాహంబు సేయనిశ్చయించె
నంత

సీ॥ శ్రీరామచంద్రుడు సీతామహాలక్ష్మి 67
పల్లవారుణ మృదు పాణిపట్టె;
భరతుండు మధుర బింబానన మాండవిన్
దరుణ లావణ్య నుద్వాహమాడె;
లక్ష్మణుడును సర్వ లక్షణవతి యూర్మి
ళాదేవి కరకమలంబు పట్టె;
శత్రుఘ్నుడతులిత సౌందర్యవతి శ్రుత
కీర్తి కోమలమైన కేలుపట్టె;

తే. గీ॥ కురియ దివినుండి యమదగు విరులవాన,
మంగళ రవాలు దిక్కులమారు మ్రోగ
విబుధులున్ దేవతాళి దీవెనల నొసగ
జరిగె వైభవోపేతమై పరిణయములు;

68

కం॥ వియ్యాలవారి విందులు
నెయ్యమునంగొనుచు దృప్తినిండిన యెదలన్
దియ్యముగ వధూవరులను
నొయ్యన బంపించి నాథయోధ్యాపురికిన్

70

వ॥ అవ్విధంబున బంధుమిత్రుల వీడ్కోలువడసి శ్రీరామమూర్తి మాతా
పితరులతోడ, అనుజులతో విచ్చేయుతటి

70

ఆ.వె॥ దారిగాచిన జమదగ్ని కుమారుండు
పరశురాముడంత పంక్తిరథుని

పుత్రుజూచి పలికె వుడమిపై విర్వురు
రాములుంట చూడ నీమ హౌనెః 71

ఆ వె॥ త్రుప్పువట్టి చివికి దుద్దెక్కి పెళసైన
శివధనస్సు విఱిచి సీత చేయి
పట్టినట్టి నీకు పరశురాముని దెబ్బ
దెలియ జేతు విలము తొలగబోకు 72

కం॥ అను పరశురాము రూపము
గని జనకజ వడకుచుండగా విశ్వామి
త్రుని గన రాముడు, చిఱున
వ్వున నానతి నిడగ రాఘవుండిటులనియెన్ 73

కం॥ మునిరాజ జితేంద్రియులున్
ఘన తాప విదారులైన కడుపుణ్యాత్ముల్
మునిజన మనుయెడు సూనృత
మును కల్లగజేయమీకు బోలునె చెవుమా 75

కం॥ మననను హయమును జపతప
మనుత్రాళ్ళను గట్టివైచు నట్టి మహాత్ముల్
మునిజనులు, వారిలోనం
గనమేటివి నీవ పలుకగావిటు తగునే 76

కం॥ అని పలికెడు రామునిచే
తను భార్గవుడంత విష్ణు ధర్మంబిడి యో
జననాథ! దీని నెక్కిడ
గవనగు నీపస దనంబు ఘన శౌర్యంబున్ 76

కం॥ ఇనకుల నాథుం డంతన్
ధనువును గొనువేళ మౌని ధైర్యము తేజం

బును సంగ్రహించి చాపం
బును దా నెక్కిడెను సులభముగ గనజనముక్ 77

వ॥ అవ్విధి బరిహృత ధైర్యతేజంబులు గలవాడై పరశురాముండు
శ్రీరాముని శ్రీపతిగా నెఱింగి కరకమలంబుల ముకుళించి
ధ్యానించిన 78

సీ॥ నల్ల నల్లనివాడు నాల్గు చేతులవాడు
శార్ఙ్గ గదా శంఖచక్రములను
దాల్చినవాడు. సుధామంబుగలవాడు
చిఱునవ్వు పెదవుల జిందువాడు.
తిరునామములవాడు తిరుచేల మదికటి
పైన వెల్గులనిన వరలువాడు.
వెడద కన్నులవాడు పేరు టురము వాడు
కంబు కంఠంబును గల్గువాడు

తే. గీ॥ ముగ్ధ మోహనమైనట్టి మోముదమ్మి
కళల వెలిజిమ్మువాడు చిత్కళలవాడు
నిర్గుణుండైన సగుణుడై నెగడువాడు
యతికి దోచెను జ్ఞాన నేత్రాంబకమున 79

కం॥ తగురీతి పరశురాముడు
నగుచును నిల్చున్నయట్టి నల్లనివానిం
బొగడి తపంబున కై హిమ
నగముంజేరంగ జనెఘనంగు భక్తిన్ 80

వ॥ ఆరీతి పరశురామునకు గర్వ భంగంబునొనరించి, రామలక్ష్మణులు
సీతయు నయోధ్యకు 81

తే. గీ॥ అరుగుదెంచియు కొన్నేండ్లు జరుగ దశర
థేశుడు వశిష్ఠ మునింబిలిపించి పలికె

వృద్ధుడైతిని, నాకింకి పృథ్వినేలు
నట్టి జవసత్వములు మేన నంతరించె 82

కం॥ కావున మన రాఘురాముని
భూవిభు జేయంగమనసు బుట్టె లగనమున్
భావించి తెల్పి, యతవిం
దీవించుమ మౌనివంశ తిలకా కరుణన్ 83

వ॥ అనవుడు వశిష్టమౌని వల్లెయని శ్రీరామ పట్టాభిషేకంబునకు లగ్నంబు నిర్ణయించె. ఈ విషయమెఱింగిన సర్వభూతంబు లానంద పారవశ్యంబున నర్తనంబుజేసె; నగరంబు సర్వాలంకార సంశోభితమై కళకళలాడ దొడంగె. 84

సీ॥ ఆవార్త గుప్పున నంతఃపురంబెల్ల
వ్యాపింప, రాణులు హర్ష మొంద,
ప్రజలెల్ల సంతోష వారాశి నీదాడ
నగర మాలంకృత మగువకాగ,
కనుగుట్ట మందర యనుదాసి కీవార్త
చేదుదిన్నట్టుగాన్ చెవులు గొఱికె
కైకేయి కడకేగి, కంటివా? వింటివా?
చలిపిడు గిపుడు నీ తలనుబడెను:

తే. గీ॥ రామచంద్రుడు రాజైన రాజమాత
యగును కౌసల్య. నీకేది మిగులు దాసి
తన మొకటితప్పు. సుంతయోచన మొనర్పు
మమ్మ ముద్దులగుమ్మ కైకమ్మ మదిని 85

కం॥ అటు రాముడు రాజగుచో
నిటు భరతుడు సేవకుడుగ నీ బ్రతుకును సం

కటముగ నీద్వగ వలెనాః
కటకట నీకెంత కష్టకాలము వచ్చెన్! 86

వ॥ అని పెక్కుభంగుల మంధర శ్రీరామ పట్టాభిషేకోత్సాహిని యైన
కైకేయి హృదయపు టానందోత్తుంగత రంగంబుల కడ్డువేయుచు
నామె మనస్సును విఱిచి, వెండియు. 87

తే. గీ॥ నీవు ధవళాంగు కడవిద్యనేర్చి దాన
నసుర మాయల విరిచితి వందువలన
శంబ రాసురుజంపె భూజాని, నా డొ
సగిన వరముల గోరుమీ సమయమందు 88

వ॥ దశరథమహారాజు నీకిచ్చిన రెండు వరంబుల నేడు సద్వినియోగ
పఱచుకొమ్మ యెట్లంటేని 89

చం॥ మొదటి వరంబుచేత రఘుముఖ్యుని రాముని ఘోర కానకుం
బదియును నాల్గువర్షములు వాసముజేయగ బంపుమమ్మ ప్ర
ల్లదముననైన రెండవ వరంబున నీసుతుపట్టభద్రుంగా
వదలని పట్టుతోడ నరపాలుడుజేయగ చూచుకోగదే 90

కం॥ అను మంధర పలుకుల గా
మన బలియగ గైక మనసుమారె విభుండున్
దనుజేర వచ్చినప్పుడు
తన కోర్కెల దీర్చుకొన నెదందలపోసెన్ 91

కం॥ రాముడు సుందర సుగుణో
ద్దాముడు. జితశత్రు శౌర్య ధైర్యయశః శ్రీ
కాముడు, భీముడు, మేఘ
శ్యాముడు రాజౌనటన్న సంతోషంబున్ 92

కం॥ పంచుకొన కైకతో, హృది
నెంచుచు వడివచ్చు ధారుణీశ్వరునకు నే
సంచలనము సుంతయు గని
పించని కారణముచే గుబేలనె గుండెల్ 93

వ॥ డోలాయ మాన హృదయుండై దశరథభూజాని కైకకొఱకై యంతఃపురంబెల్ల వెదకి తుది కోపగృహంబునుజేరియట నిరాలం కృతయై, వాడిన మోము దమ్మిని వారికలు కట్టిని కన్నీటిధారలు గలదై వేడినిట్టూర్పులు విడుచుచున్న యామెంగని చెంతజేరగనే కస్సుమనిలేచు నాయమను సరసోక్తుల శాంతింపజేసి, చివరకు కోప కారణంబడుగ కైకమందర పలుకుల చిలుక పలుకలవలె నప్పజెప్పినదే ప్రతి అక్షరమొక్క యశనిపాతంబుకాగా దశరథుడు "హా! రామా! యని మూర్ఛంజెందె; ఆ సందర్భమున శ్రీరామమూర్తి కైకేయి యాశీస్సుల కొఱకరుదెంచి, విషాద భరితమైన యావాతావరణము గని రూపొందిన దైన్యమువలెనున్న కైకేయికి నమస్కరించి కారణం బడుగ నామె. 94

సీ॥ మీ జనకుండొక రోజున రెండు వ
రంబులిచ్చె, నవసరమున దాన
పదునాలుగేండ్లునిన్ వనవాసమునకంప,
భరతు నయోధ్యకు ప్రభునిజేయ,
కోరితి, నీపైని కూరిమితోరాజు
వదలజాలక నిన్ను వడియె మూర్ఛ;
పితృనానతిన్ ఘోర విపినంబు జేరెదో
భరతు రాజుగజేసి, వరకుమార

తే. గీ॥ నీదె కావలెగాతుది నిర్ణయంబు
అనగ; రాముడు కైక పదాంబుజంబు

లంటి యధరాల మృదుమందహాస మొలుక
పలికె నీరీతి ధర్మ సంకలితుడగుచు 95

కం॥ అమ్మా! వినుమా పితృవా
క్యమ్మును శిరమందుదాల్చి కానకు నే మో
దమ్మున జనియెద,- దండ్రికి
నెమ్మది జేకూర్చుమంచు నినుబ్రార్థింతున్ 96

కం॥ పినతల్లివైన దల్లివ,
వనవాసము జేయబోదు, భరతు మకుట ధా
రినిజేసి ధర్మమార్గం
బున నడపుమ రాజ్యరమను పొగడజనంబుల్ 97

వ॥ అని, కైకేయివద్ద వీడ్కోలువడసి, తండ్రి మూర్ఛదేరిన తన విక్రమణకు భంగంబగునని, తలంచి వెనుదిరిగె. అంతకే ఈ వార్త గుప్పున నంతఃపురంబెల్ల వ్యాపించె, రాముడడవికింజను దృఢ నిశ్చయంబు కలవాడై మాతృశ్రీకి, సుమిత్రకు నమస్కరించి అనుజ్ఞ వేడు సమయంబున 98

సీ॥ కన్నీరు మున్నీరుగా విలపించెడు
కౌసల్య ఘోర దుఃఖంబు నుడిపి,
వెక్కిళ్ళ దుర్భర వేదన నేడ్చు సు
మిత్ర నెడద నుదళమింప జేసి,
వినువీడి మనజాలనని దుఃఖమున క్రుంగు
వెలది సీతమ్మను వెంటగొనియు
విడువక, ముందున కడుగైన గదల నీ
యని లక్ష్మణునిరాక కనుమతించి

తే. గీ॥ పసుపు పారాణి పాదాలపైన సుంత
కూడ చెదరని యూర్మిళ గుండె మంట

లార నోదార్చి, వెడలిరి ఘోర కాన
జేరగా రామలక్ష్మణ సీత లపుడు; 99

వ॥ అవ్విధంబున వనవాసార్థమై బయలుదేరిన వారింగని, నార చీరల ధరించుటచే నిసుమడించిన వారి సోయగంబులు మఱింతగా హృదయంబుల గ్రుంగదీయ వారి పిఱుందన జనుచు

సీ॥ వాయి విచ్చుచు నేడ్చు వ్రజల బాంధవుల నా
బాలగోపాలము బాధనుడిపి,
డెందంబులం గ్రిందుమిందు జేసెడు వృద్ధ
జనముల దుఃఖాగ్ని జల్లపఱచి,
అల్లకల్లోలమై గుల్ల గుల్లయినట్టి
మాతలడెందాల మంటనార్పి,
దిక్కు చేష్టల పొక్కు వెక్కుళ్ళ దిగమ్రింగ
జాలని కాంతల శాంతపఱచి

తే. గీ॥ రామచంద్రుడు రఘుకులసోము డపుడు
జానకీసతి సౌమిత్రి సహితుడగుచు
వెంటవచ్చెడు పౌరుల వెనుకకంపి
ఘోరమైనట్టి విపినముం జేర ననియె; 100

వ॥ ఇట నగరంబున రాజాంతఃపురంబున 101

తే. గీ॥ మూర్ఛదేరిన దశరథ భూవిభుండు
రాము డడవికి జన్న వార్తలనెఱింగి
యధికమగు గుండెనొప్పితో "హాకుమారః
రామ గుణధామ" యనివీడె బ్రాణములను 102

వ॥ అయినను కైకేయి పట్టినపట్టు వీడదాయె హృదయంబు కరుగదాయె. 103

చం॥ నెలతల మానసాలు నవనీత సఖంబని వృద్ధు లెల్ల భూ
తలమున నాడు మాటలవి తప్పగుబో,- కఠినత్వ మూనపెన్
శిలగ ఘనీభవించు, జనజీవన సౌఖ్యములన్ హరించు, దా
వలమగు వేదనంబులకు వజ్రసఖంబయి స్త్రీల గుండియల్ 104

కం॥ అవనీపతి మరణించిన
సవతులు తెగడినను జనులు, ఛా"....ఛీ" యనినన్
వివశత నందక కైకయు
నివురుం గలయట్టి సన్ర నిప్పై దోచెన్;- 105

కం॥ అప్పుడు మాతుల గృహమున
చిప్పిల హర్షంబునెద, వసించెడు భరతున్
చప్పున బిలువం బంచిరి
చెప్పక విషయం బమాత్యశేఖరు; లంతన్ 106

కం॥ జరుగగరాని ధదేదియొ
జరిగినదని మనను కీడు శంకింపగ నా
భరతుడులేచి యయోధ్యా
పురముంజేరంగ నాత్రముగవే జనియున్ 107

వ॥ కళాహీనమైన నగరంబును, కాంతిరహిత ముకుళిత ముఖ దామరలున్న పౌరులను, నిద్దంపు చెక్కుటద్దంబులపై స్పష్టముగా దోచు కన్నీటి చారికల కారణముగా నుబ్బిన కన్నులుంగల పౌర కాంతలగని, విల విలలాడు మనంబుతో విషయంబు నెఱుంగగోరి తల్లి నంతఃపురంబు జేరి. 108

కం॥ మ్రొక్కిన భరత కుమారకు
నక్కునజేర్చి నెదపొంగు నానందముతో
జెక్కుల స్పృశించి నీకుం
దక్కెను సామ్రాజ్య లక్ష్మితనయా దానిన్ 109

కం॥ చక్కఁగ పరిపాలింపుమ
మక్కువ నాముద్దుదీర మకుట ధరుడవై
దిక్కులు జనులుం బొగడగ
సొక్కఁగ హర్షంబుతోడ సూర్యకులంబున్ 110

వ॥ అనెడు కైకేయి మాటలం దొక్కొక్కక్షర మొక్కొక్క భయంకర విషయుక్త శిలీముఖంబై హృదయంబును తునాసకలుజేయ దెబ్బదిన్న కిశోరంబువలె మండిపడి, ధర్మాత్ముండు, సత్సీలుడైన శ్రీరాము డొక్కఁడే రాజ్యార్హుండు, అగ్రజుడుండగా నతనికి వంశానుగతముగా రావలసిన హక్కును మఱొక్కరు కోరుట ధర్మంబు కాదనుచు. 111

కం॥ భగ్గున మండగ హృదయము
దిగ్గున లేచియును తల్లిదిక్కై కులమం
దగ్గలముభయద మగు పే
రగ్గని రగిలింపబాడి యగునే నీకున్ 112

కం॥ కలనైన నొరుల కెగ్గుం
దలచని కరుణామయుండు ధార్మికు బాధిం
చి, లలిత హృదయు దశరథే
శులజంపిన నీ మొగంబుజూడగ జాలన్ 113

సీ॥ రక్కసీ నీవు కర్కశశిలా హృదయవై
పాపమెఱుగని రాము వనము కనిపి.
యెండ కన్నెరుగని యిల్లాలు సీతను
వయసు పండకనె తా పసినిజేసి,
గారాల లక్ష్మణు గానల పాల్జేసి,
యూర్మిళ సౌఖ్యంబు నూడగొట్టి.
స్వార్థ కాంక్షకు బలింబలి పశువుగజేసి
చరిత దుశిలపై శాశ్వతముగ

తే. గీ॥ నిలిచిపోతివి, దుష్కీర్తి నిలిపి నాకు,
పాతకీ నీదుగర్భాన బడిన కతన
కలుష మాయెను నాజన్మ, మిలను మిగులు
చంద్ర తారార్కముగను దుశ్చరిత నాకు; 114

కం॥ అని భరతుడు నా కైకే
యిని దూషించి పెనుబాధ యెదద దొలంచన్
జని కౌసల్యా సదనం
బునకుం దత్పాదయుగళ మునశిర మిడియున్ 115

వ॥ వావిందన కరంబులం బంధించి లేపినను లేవక గోడు గోడున నేడ్చు భరతుని శిరంబుందువ్వుచు నోటమాటరాక వివశతతో నిరువురు కొంతవడి దుఃఖించుచుండ నమాత్యులేతెంచి కావలసిన కార్యంబులపై దృష్టి నిగుడించుదని ప్రార్థింప నేదదేరి దశరథ మహా రాజునకు దహన క్రియలను రాజోచితముగా జరిపి తదుపరి 116

చం॥ భరతు డమాత్య శేఖరులు బంధువులుం జను దేరగా భయం
కరము నిశాచరాశ్రయము కానన కేగిరి రామలక్ష్మణున్
ధరణిజ దెచ్చుయత్నమున దల్లులతోడను పౌర ముఖ్యులన్
దరల, నయోధ్య భక్తి గుణ తత్పరతన్ గహనంబు జేరనాన్ 117

వ॥ శ్రీ సీతా రామ లక్ష్మణులగొని తెచ్చుటకు బయలుదేరిని చతురంగ సేనల పద ఘట్టనంబలిసి రేగిన దూళి నింగినేలనిండ, లక్ష్మణుడు కానలనైనను రాము నుండనీయక తరుముటకై భరతుడు సైన్య సమేతంబుగా వచ్చుచున్నాడని తలంచి శ్రీరామమూర్తితో 118

కం॥ భరతుడు దుష్ట హృదుండై
దురమున కేతెంచెనంచు దుందుడుకుగతా
శరముంగొను సౌమిత్రిని
శిరముం దువ్వుచును ప్రేమ సీతాపతియున్ 119

కం॥ సౌమిత్రి శాంత మూనుమ
కోమల హృదయుండు ధర్మ కోవిదుడు సదా
నామన నెఱిగిన భరతుం
డేమో చనుదెంచు నచటనేమి జరిగెనో 120

కం॥ అని పల్కు తరిని భరతుడు
చని రాముని పాద పంకజంబుల బడి నా
జనయిత్రి తప్పు సైచుమ
కొనుమా నీ రాజ్యమేలుకొమ్మా దయతో 121

కం॥ అన్నయ్యా! మనలనందటి
గన్నయ్య యయోధ్య విభుడు కనుమఱుగాయెన్
మన్నన వచ్చియు దీనుల
కన్నీరుం బ్రేమతుడవగా ప్రార్థింతున్ 122

కం॥ జనకుని మరణము విన్నదె
మనమున దుఃఖాగ్ని రేగి మండగ రాముం
డన ఘుడు పామరురీతిగ
కనులను నీరుంచి యేడ్చె కనలుచు మిగులన్ 123

వ॥ అట్లు పలువిధంబుల దుఃఖించుచు మాతలను మంత్రులను, సోదరుల
నూరార్చి గంగానదీ తీర్థంబునం గృత స్నానుండై పిండోదకంబుల
వదలి, పితృవాక్య పరిపాలనా మగ్న మానసుండై సమయంబు నెఱ
వేర్చి వత్తు నను రాముని పదంబులపై బడి నీవులేవి యయోధ్యకు నే
బోనని కన్నీరు మున్నీరుగా విలపించు భరతు సమాశ్వాసించి, తుదకు
వశిష్టాది కుల గురువుల నానతి రాముడు పాదుకల భరతునికిచ్చి
పంపిన నతడు. 124

తే. గీ॥ భద్ర సింహాసనంబున పాదుకలను
నిలిపి, భక్తితో నార చీరలధరించి

మహిని పాలించె నంది గ్రామంబునుండి
సుగుణ ఖనియని లోకముల్ పొగడుచుండ 125

వ॥ ఇట శ్రీరాముడును 126

భాగీరథీపూత వాహినిన్ భక్తి దా
టించిన గుహుని తరింపజేస్తి.
శబరి యెంగిలిపండ్ల సంతసంబున దిని
కైవల్య పదము నాకొంత కొసగి
అత్రి యాశ్రమునందన సూయచే సతీ
ధర్మబోధనల సీతం బ్రపూత
గావించి. మునుల యాగంబులు నిర్విఘ్న
ముగ సాగరక్షసి మూకదునిమి

తే. గీ॥ అసురుడైన విరాధుని హతముజేసి,
అల సుతీక్షణు దాదిగా యతులగొలచి,
కని యగస్త్యు లోపాముద్రలను నుతించి,
పంచవటిజేరె నారామ భద్రుడపుడు 127

వ॥ అట రామునాన లక్ష్మణుడొక పర్ణశాలను నిర్మించి సీతారాములకు అందు చిరుటాకుల పానుపునమర్చి ధనుర్బాణ హస్తుండై నిరంతరరబా యాశ్రమంబును కాపాడుచుండ నొకనాడు. 128

కం॥ ఫలములు గోయుచు లక్ష్మణు
దల జొంపములందు దాగినట్టి యసురునునిన్
ఖలిగొనె తెలియక, విషయము
దెలిపిన శూర్పణఖ చాల తీవ్రముతోడ 129

కం॥ తనసుతు జంపిన వానిని
ననిచెద సమవర్తి యింటికనుచు వెదకుమన్

గనె లక్ష్మణు లక్షణయుతు
ఘన సుందరు విజిత రూపకాముని సౌమ్యున్ 130

సీ॥ అగ్గలంబైన మోహంబున వచ్చిన
పనిని మఱచియు శూర్పణఖ వాని
వెనువెంట జనిరాము వీక్షించి సీతవి
కన్న నాతండెన్న మిన్నయనుచు
చెంతజేర నతని చెంగట గల సీత
గని యీసుచే గుండె కలతజెంది,
మ్రింగదలచి సీత మీదికి పో గని
కుపితుడై సౌమిత్రి కోసెదాని

తే. గీ॥ చెవులు ముక్కును, నెత్తురు జిమ్ముచుండ
కోప మవమానమున గుండె గుల్లకాగ
ఏడ్చుచును దశకంఠు లంకేశు కడకు
పోయి దుఃఖంబుతోడ వాపోయెనిట్లు 131

తే. గీ॥ వనమునందున నడయాడు పసిడిబొమ్మ
నేల దివి తులలేని వరాలబొమ్మ
అందచందాల కిక్కు ముత్యాలబొమ్మ
గంటి గనులార సోదరా కానలోన 132

నీకు సరియైన జంటగా నెగడుకొమ్మ
వయసు జిగిబిగిగల పరువాలరెమ్మ
సీతగని దాని నీసెజ్జ జేర్పనెంచు
కొన్ననాగతి గాంచుమో యన్నకనుల 133

వ॥ అని పలుతెంగుల విలపించు వారు ఖర దూషణాదులకూడ ఖండించిరను శూర్పణఖంగని రావణుడు సీతందెచ్చి విన్ను కురూపింజేసిన రామ లక్ష్మణులపై బగతీర్చుకొందని యోదార్చి పంపి తదుపరి తన మాయా జాలంబు ప్రకటితంబుకాగ 134

సీ॥ మారీచునంపి బంగారు జింకగ పంచ
వటిని రామాశ్రయ ప్రాంతమందు
నడయాడ నియమించె, పడతి సీతాదేవి
పైడి జింకనుబట్ట పతినిబంపె;
నది దూరముగ రాము నలయించి గోంపోవ
కోపించి రాముడు కోలగూల్చె;
"హా లక్ష్మణాయని యఱచి మున్మాయలా
జింక ప్రాణమువీడె, సీత హృదిని

తే. గీ॥ రాము రవముగ నెంచి మఱందితోడ
భూమి పతికేదియో కీడు మూడెనయ్య
పోయిరమ్మన సౌమిత్రి మూగవాని
గతి యొకించుకనేనియు గదలడాయె 135

వ॥ అందుకు కోపించి జానకి 136

కం॥ అక్కడ రాముండీల్గిన
దక్కడ నీకంచునెడద దలచితివేమో
చిక్కను నీకుం ధూర్తుడ
యిక్కడె ప్రాణంబువిడుతు నిదివిక్కంబో 137

కం॥ ఎంతటి కపటివి రాముడు
చెంతంగలవేళ సేవజేయుచు, తుది భూ
కాంతుని మరణము గోరెడు
హంతా! నీహృదిని మోసమంతయు దెలిసెన్ 138

కం॥ అనుచుంబలు తెరగుల నా
తని నోనాడంగ కుమిలి "తల్లీ వినుమా
చనువాడ" ననుచు మ్రొక్కుచు
కనుయుగళము చెమ్మగిల్ల కలగుచుమదిలో 139

వ॥ అలుగు నొకదావి కేలంగొని యాశ్రమ ద్వారంబున మూడు గీతలంగీచి యెట్టి పరిస్థితులందుననుు పీనిందాటి రారాదని యాననిడి లక్ష్మణుండు వినమిత శిరస్కుండై రవంబు విన్న దిక్కునంజనియె; నంత 140

సీ॥ యతివేషమున నసురాధిపుడైన రా
వణుడు శ్రీరాముని పత్ని సీత
దొంగిలి వడిలంకకుం గొనిపోయెడు
వేళ జటాయువన్ విహగ విభుడు
భూపుత్రి కాపాడ పోరె, రావణుడును
పక్షముల్ తెగగొట్టె వాలమునను
సీతను వెదకుచు శ్రీరామలక్ష్మణుల్
వచ్చినవారి కావార్త దెలిపి
తే. గీ॥ ప్రాణముల వీడినట్టి యా పక్షిరాజు
నకును దహనక్రియలను ఘనముగజేసి;
పొంగివచ్చెడు దుఃఖ తరంగతతుల
నడచుకోలేక శ్రీరాము డడలసాగె; 141

శా॥ ప్రీతిన్ సౌఖ్యములెల్లవీడి యటవీ ప్రాంతంబులంజేరి నా
చేతంబందు ముదంబునింపి యెదుటన్ శృంగార చిన్ముద్రతో
ఖ్యాతింజెందగ రాగమాధురి సదా సుస్నిగ్ధ తన్నింపి యో
సీతా! నేడిట దూరమై తకట విచ్ఛిన్నంబుగా జెందమే 142

చ॥ అని విలపించు రాఘవు సమావృత దుఃఖ నిమగ్న భక్తిమై
యనునయ మొప్ప లక్ష్మణుడహర్నిశ లందును కంటి రెప్పగా
వనమున గాచువేళను కబంధుడు ఘోర వికారమూర్తి యో
జనశత దీర్ఘ హస్తముల సాచిగ్రహించెను వారి మ్రింగగా 143
తే. గీ॥ అపుడు రాముడు ఖడ్గ ప్రహారమునను
వాని కరముల నరికె శాపంబుతీర

మానవాధీశనే నొక దానవుడను
పాప ముక్తుండనైతి మీ శక్తివలన 144

తే. గీ॥ రావణుడు సీతగొంపోయె రవి కుమారు
డైన సుగ్రీవుతోడ స్నేహంబుజేసి
పడయుమా కామితంబుల వసుమ తీశ
యనుచు నాతడు మ్రొక్కితానరిగె పిదప 145

వ॥ రామలక్ష్మణులు సీతాదేవిని వెదుకుచు పంపా సరోవర తీరంబుజేరిరి. నిరంతర బాష్పధారాపతన కారణంబున శ్రీరాముని నేత్రంబులకా సరోవర సౌందర్యంబు, చక్షుపర్వంబు కాజాలదాయె అయినను తత్కాసార జలాభిషేక యుక్తపూత శీతలవాయు సంస్పర్శనమున సేదదేఱినెడ, దూరంబున ఋష్యమూక పర్వతంబునగల సుగ్రీవుండు నూతనాగంతకులైన వీరులెవ్వరో తెలిసికొని రమ్మన హనుమంతుడు 146

సీ॥ రఘువంశ తిలకులన్ రవిసూను నంజనీ
తనయుడు స్నేహ బంధమున గలిపె,
సుగ్రీవుడుందెచ్చి చూపిన జానకీ
నగలగాంచి మిగుల వగల బొగిలి,
వాలి నొకేకోల వధియించి యాపైన
సుగ్రీవుని కపిరాజుగ నొనర్చి,
యౌవ రాజ్యంబున కంగదు పట్టాభి
షిక్తుగా నొనరించి, సీత వెదుక

తే. గీ॥ ప్లవగముల దిక్కుదిక్కుల బంపువేళ
జాంబవంతు నంగదునీలు శౌర్యయుతుని
యాంజనేయుని దక్షిణాశాంతమునకు
నంపె యంగుళీయకమిచ్చి యర్కకులుడు 147

సీ॥ ఆంజనేయుండంత నబ్ధిని లఘించి
లంకిణిన్ వధియించి లంకజొచ్చి
కని జానకిని నశోకవనాన నూర్మిక
నిచ్చి శిరోమణిన్ బుచ్చుకొనియు
పొంకంబుతో లంకబూదిగా నొనరించి
అక్షయు నాహవ మందు జంపి
రామచంద్రునకు శిరోమణినొసగి దుః
ఖంబును ఘోరతాపంబు బాపె;

తే. గీ॥ కీశ సైన్యంబుతోడ కిష్కిందనుండి
బయలుదేరి దక్షిణదిక్కు వార్ధి దరిని
జేరి రామలక్ష్మణులునుచేతు లొగ్గి
వేడుకొన్నను దారిని విడువనట్టి, 148

సీ॥ అంబుధి గర్వ భంగంబుగావించి న
లునిచే దృఢమగు వంతెననుగట్టి,
శరణన్న యావిభీషణున కభయమిడి,
రావణుదచ్చతు రంగబలము
ననుజుల, సుత బంధుజనముల బహు సైన్య
ముల నని శస్త్రాస్త్రములను జంపి,
ఆ విభీషణు లంకకధి నాథుగాజేసి
సీతమ్మ నగ్ని పునీతఁజేసి

తే. గీ॥ పుష్పకంబున సాకేత పురముజేరి
మకుట ధారియైయేలె సామ్రాజ్యమెల్ల
నీతికిన్ ధర్మమునకును నెలవు; సిరికి
సౌఖ్యముల కిల్లు రామరాజ్యంబనంగ 149

వ॥ అవ్విధంబున రామరాజ్యంబునం బ్రజలు సుఖసంపదల నొప్పుచుండ, ధర్మదేవత నాల్గు పాదముల నడచుచుండ, నీతి న్యాయములు వెల్లి విరియ, నేయీతి బాధలులేక వర్ధిల్లునెడ సీతా సతిచూలుదాల్చె; 150

చం॥ గుణమణి నిండుగర్భవతి కోమలి జానకి తీరుతెన్నులం
దణకువ సౌమ్యవర్తన దరాధిపు చిత్తముదోచ బల్కెనో
ప్రణయిని నీదుడెందమున వర్తిలు కోర్కెల గోరుకొమ్మ నీ
వణుక మటంచునెంచకు మదాత్మ ముదంబున బొంగెనిన్ గనన్ 151

తే. గీ॥ అనుచు స్పందించు ప్రేమమూర్తిని గుణాభి
రాముగని సీతయనురాగ రాగవార్ధి
మునిగి తేలుచు కానలో మునిజనంబు
గూడి విహరింపనామది కోర్కెలూరె 152

తే. గీ॥ అనిన పలుకులువిని రాఘవుని మనంబు
ఏది యోశంకతోడ దహింపబడియె
నొసట వ్రాసినదే నోటనుడిగ వెడలు
అని మనంబున దర్కించుకొనియు మఱియు 153

కం॥ కటువుగ దోచెడు పలుకులు
వటుతరము గనెడదజీల్చి బాధింపంగా
నటు కానిమ్మనె విధిపెం
దటవట లీమానవులకు దాటతరంబే 154

కం॥ అని తలపోసెడు వేళం
జనుదెంచి యొకండు గూఢచారియు రఘురా
ముని నేకాంతమునందున్
గని బాష్పములు రలుచుండ గడు దుఃఖముతో 155

వ॥ నోరుతడబడ నేదియో చెప్పనుంకించి చెప్పలేక కన్నీరుగార్చు భద్రు నితో శ్రీరాముడు "రాజుల జీవితంబులు ఘోరకంటక శయ్యా తలం బులుగాని కుసుమకోమల శయ్యలుకావు. అంతియకాక కన్నది కన్నట్లు, విన్నది విన్నట్లు చెప్పుట గూఢచారుల కర్తవ్యంబు కాబట్టి నీవు వినికవినవి యథాతథముగా నుడువుమన్న నతండు 156

తే. గీ॥ మారువేషాన నేను గ్రుమ్మరెడువేళ,
పుట్టినింటిలో నొకరాత్రి పొద్దు గడిపి
నట్టి భార్యతో నొకచాకి యనగవింటి
కారుకూతలు ములుకులుకాగ జెవికి, 157

తే. గీ॥ "పరుని యింటిలో నొక్క సంవత్సరంబు
గడపివచ్చిన సీతతో గాపురంబు
వెలగబెట్టెడు శ్రీరామ విభునివంటి
వెఱ్ఱివాడనె నాకొంప వీడిచనవె 158

వ॥ అని యాచాకలి చాకెత గొప్పవట్టి యింటి వెలుపలికీడ్చి వెడలనడచె; వృత్తి ధర్మానుబద్ధత నీపాపపుం బలుకుల తమకు వినిపించవలసి వచ్చెనని దుఃఖించుచు భద్రుండు పనియె. రాము దసహాయునివలె నిట్టూర్పుల నిగుడించుచు దుఃఖ వివశుండై కొంతవడికి తెప్పరిల్లి, సౌమిత్రిం బిలిపించి లక్ష్మణా! 159

సీ॥ దేవేరి సీత పాతివ్రత్యమునకు గా
జాచి యనుచునా మనంబెఱుంగు.
పావకుదేవచ్చి పావని సీతని
పలికిన పలుకులం దెలియుదీవు;
సుర గరు డోర గాసుర యక్షగంధర్వ
జాతు లెఱుంగు పునీతయనుచు.
నిందు చూలాలిని నిర్దయ వహియించి
నడవిలో వేగంబ విడిచిరమ్ము

తే. గీ॥ నొసట వ్రాసిన నుడువులేనోట బలుకు
ననెడు నానుడి నిజముగా జనకపుత్రి
వనములన్ గాంగతీరాన మునుల సతుల
చూడ గానెంచుట యశుభ సూచకమ్మ 160

కం॥ ఋషితతి సతులం గనియెడు
మిషతో నిర్ధయివహించి మిథిలేశుసుతన్
విషయజ్ఞన్ కుల వధువు వి
దుషివి వనంబునను విడిచి తోడ్తేరమ్మా 161

వ॥ అను ఘోరమైన యాజ్ఞనిడిన నిశ్చేష్టితుండై శిలా శిల్పమువలె నిలువ బడిన లక్ష్మణునాలోకించి తన యానతిని మీరు చున్నాడను భావంబున కుపితుండై తిరిగి లక్ష్మణా! నాయాన పాటించి సీతంగాన విడచి వచ్చుటో లేదా నీచేతి కరవాలంబున మచ్ఛిరంబును ఖండించుటో యేదో ఒకటి నిర్ణయించు కొమ్మన సౌమిత్రి వింటినుండి వెలువడ్డ అలుగువలె శుద్ధాంత పురంబునంగల సీతనుజేరి మ్రొక్కి నిలువబడిన జానకి యాతని మొగంబుగని యేదియో కీడును శంకించి 162

కం॥ అన్నా! నగవే తోడై
చిన్నెల వన్నెలను గళల జెలగెడు మొగమున్
విన్నదనంబున మునిగెన్
కన్నులతడి కానుపించె కారణమేమో? 163

సీ॥ అను సీత మాటలు గునపమ్ములై గుండె
జీల్చ లక్ష్మణుడంత శిరమువాల్చి.
వనమున మునిజనమున కొంత కాలంబు
గడపు మీకోర్కెల పుడమి విభుడు

తీర్చ, మిమ్ముల గాంగ తీరానకుంగొని
పోవ వచ్చితినమ్మ. ప్రొద్దుపోక
ముందె కానంజేర పోవలయుంగాన
సిద్ధమ్ము కమ్మన సీత హృదిని

తే. గీ॥ పొంగి రాముడు ప్రేమ సంపూర్ణమూర్తి
మనసు దెలిసి వర్తించెడు మాన్యమూర్తి
సరస సద్గుణశీలి సౌజన్యమూర్తి
రవికులాంబుధి సోముడీరామమూర్తి 164

వ॥ అని మనంబునందెంచి సిద్ధంబుగానున్న రథంబు నధిరోహించి
కావలకుం బయలుదేరె. వేటాడు కిరాతకుని వెంట చనుదెంచు
విహంగమువలె తను నమ్మివచ్చు జానకింగన్న లక్ష్మణుడు గంగానదీ
తీరంబుజేరినదే విలపించుచు 165

కం॥ "అమ్మా" యని జానకి పా
దమ్ములపై వ్రాలి యెడద ద్రవియింపంగా
సొమ్మసిలి యేడ్చు లక్ష్మణు
నుమ్మలికము వాయసీతనోదార్చు నెడన్ 166

కం॥ అమ్మా! నిన్నడవి విడిచి
రమ్మని నాకానతిచ్చె రఘురాముడునే
నిమ్మహి ఘోరంబౌ కా
ర్యమ్ము నొనర్చితినిగా మహాకఠినుండై 167

కం॥ మనుపుమ కరుణామతినన
జనకజ హృదిలోనరగులు శంక నతవితో
ననియెను నిర్మలు డగు నిన్
వనమున దూషించి నట్టి పరిణామమిదే 168

కం॥ నను జుట్టి గుడిపె నిడుమల
మనసున నేకొఅత లేక మఱలి వడి యయో
ధ్యనుజేరి నిందుచూలా
లివి సీతను కానను వదలితి నేననుమా? 169

కం॥ అనిమూర్ఛిలె సద్గుణఖని
జనకజ లక్ష్మణుడు దుఃఖసాగర మందున్
మునిగి విలాపించుచునో
జననీ! నీకెంత బాధ సంప్రాప్తించెన్ 170

కం॥ జననాధ శిఖామణియా
జనకుని గర్భమున బుట్టి సద్గుణఖనియా
యినకుల నాధుని సతివై
మను నీపాట్లను దలంచ మదికుములుగదా 171

తే, గీ॥ అనుచు సౌమిత్రి కుములుచు మనసులోన
జానకియు మూర్ఛ దేరెడు సమయ మందు
దాగె దట్టమౌ యొక్కలతా గృహాన
దీనయౌ సీత మొగమును గానలేక 172

వ॥ ఆపై సీత మూర్ఛదేరి లక్ష్మణుంగానక విలపించు తఱి సమీపమున దాగిన లక్ష్మణుడామె దుఃఖమును గనలేక మౌనముగా కన్నీరు మున్నీరుగా విలపించసాగె 173

కం॥ వనమున రోదించెడునా
జనకజ వృత్తంబు నెఱిగి సమ్యగ్దృష్టిన్
ముని వాల్మీకి సదయుడై
తన యాశ్రమ మందు జేర్చి తగనూరార్చెన్ 174

కం॥ నెలలున్ నిండగ గనెకవ
అల రూపసుల మగపిల్లల నెలత; మునివా
రలకున్ లవకుశులను పే
రుల నిడి ముదమంది పెంచె రుచిర ప్రీతిన్ 175

వ॥ ఇట్లు లవకుశులు పెరిగి పెద్దవారగుచు వాల్మీకి వలన విద్యాబుద్ధుల గడించ సాగిరి. అట సాకేతపురంబున సీతావియోగ బాధచే కుములుచు శ్రీరామచంద్రుడు దుఃఖమయ జీవితంబు నతి బాధతో గడపు చుండ నొక్కనాడు 176

ఉ॥ బాపడొకండు పుత్రుని శవంబును దెచ్చి యకాలమృత్యువే
పాపని కేలవచ్చె ధరపాలుడు నీతిని దప్పుచున్నచో
భూపతి! యంచు నేడ్వ రఘు పుంగవుడంతట కారణంబులన్
జూపుడటంచు మంత్రి తతి సూటిగ గోరిన వారలందఱున్ 177

ఆ.వె॥ అరసి కారణంబులనిరి వర్ణాశ్రమ
ధర్మములను వదలి తపము జేసె
శంభుకుడను శూద్ర సంజాతు డొకడు కా
వున నకాల మృత్యువును ఘటించె 178

వ॥ అనెడు విషయంబు విన్నదే దాశరథి కుపితుండై కరవాలంబు గైకొని ఘోరాటవింజేరి 179

చం॥ ఘనుడగు రామచంద్రుడు వఖండ బలుండట వాడి ఖడ్గమున్
గొని వధియించె శంభుకుని ఘోరముగా మదిమెచ్చి దేవతా
ముని నికరంబు డెందముల మోదము జింద వరంబునేడు కొ
మ్మన బ్రతికించి శంభుకు మహాఘము నుండియు కాపదేసనున్ 180

తే.గీ॥ అవినదే నిద్ర నుండి మేల్కొనిన రీతి
బాలకుడు శంభుకుండట బ్రతికినాడు

రాముడును జానకియు దప్ప రామరాజ్య
మందు సర్వజీవులు సౌఖ్యమనుభవించె 181

సీ॥ తిరిగి వచ్చెడువేళ ధరణీశు కడ కొక
గూబ, గ్రద్ధయు వచ్చె గూటి కొఱకు
తగవులాడుచు, ప్రభూ ధర్మంబు కలిగింప
ప్రార్థింతు మవి మ్రొక్కి పలికె నిట్లు
భూరుహం బయ్యది పుట్టినప్పటి నుండి
నున్నాడనని గూబ విన్నవింప
భూదేవి పుట్టిన మొదలుగా నందు నా
కాపురమని పల్కె గ్రద్ధ బొంకు

తే. గీ॥ లరసి రాముడు గ్రద్ధను నరుక బోగ
"వలదు వలదను" యశరీర వాణి దావి
పైన గరమిడు మన్న నాపగది జేయ
మారె నా గ్రద్ధ వింతగా మనుజ పతిగ 182

తే. గీ॥ మ్రొక్కి శ్రీరామచంద్రనే బ్రహ్మమిత్రు
డనెడు వాడ గౌతము శాపమునను గ్రద్ధ
నైతి నీదయ ముక్తుండ నైతినంచు
పలికి శ్రీరామునానతి బడసి చనియె 183

ఆ.వె॥ అందఱు కొనగూడె నానంద సుఖభోగ
రక్తి భుక్తి రామరాజ్యమందు
కాని సీత పట్ల కఠిన మాయెనువిధి
కర్మఫలము దాటగా తరంబె 184

అ.వె॥ యతుల నానశరము వందు దాల్చిన రాము
డశ్వమేధయాగ మాచరింప

బూవి ధర్మపత్ని లేవి కతంబున
పైడి సీతబొమ్మ బ్రక్కనిలిపి 185

వ॥ యజ్ఞకార్యంబు నిర్వహించునెడ నాతనియేక పత్నీవ్రతంబునకు, ధర్మ
దీక్షకు దేవ మానవ జాతు లబ్బురంపడ యతి జనంబు లానంద మొందిరి.
ఆ సమయంబున వాల్మీకి నాన నాసభలో నిర్వురు బాలకులు రామాయణ
గాథను శ్రవణానందముగా పాడు సమయమున శ్రీరామునకు 186

సీ॥ ఒకకోణమందు నయోనిజ ముఖసోయ
గంబు గాన్పించి మనంబు గలచు,
నొక ప్రక్కజూడ మహోద్ధతుడౌ పంక్తి
రథు తీవికాన్పించి వ్యథలనింపు;
నొకదిశ సూర్యకులోద్భవ పూత గం
భీరత సొరు గాన్పించుచుండు,
నొకదిశంబరికింప ముకురంబు లోదన
ప్రతిబింబములగతి భ్రాంతినింపు

తే. గీ॥ కంఠమాధురి హృదయంబు గలచు, కౌగ
లించ, చుంబించగా నుత్సహించు, పొంగు
నెడద నావేదన జ్వాల లడచు, మాట
లుడిపి కన్నీటి కెరటాల కదలిదేల్చు 187

కం॥ ఆతని వేదన గనియున్
జేతము కరుగంగ జెప్పె శ్రీరామునితో
సీతనయులు వీరనుచు పు
నీతుడు వాల్మీకి — జనులు నివ్వెరపడగా 188

తే. గీ॥ ఆతని మాటలు కర్ణరసాయనములు
కాగ కుశలవులంబిల్చి కౌగలించు

కొవిన శ్రీరామచంద్రుని కనులనుండి
రాలెనానంద బాష్ప పూరముల విరులు 189

ముని వాల్మీకియు బాలకు
లనుగని మృదుహాసమునను లాలనతో మీ
జనకుని రాముని మహనీ
యుని కినుమాంజలి ఘటించు డోసుతులారా! 190

సీ॥ ఆనవిని సంభ్రమమున మ్రొక్కు బాలుర
ఫాలంబులందు చుంబనము లిడుచు,
చెక్కుటద్దంబుల స్పృశియించి చెమ్మటం
దడిసిన ముఖముల దుడిచివల్లె
వాటుతో, కౌగిటం బంధించి సువిశాల
నేత్రంబులను వారి నీటుగనుచు
సడలిన కౌగిలి విడజారి పోవుదు
రను భీతితో సందిటను బిగించి

తే. గీ॥ అడలు రాముని తాపత్రయంబుగన్న
యతులు పౌరులునింగి దేవత లమాత్య
వరులు విస్మయ హర్ష ప్రవంతులైరి;
సుత పరిష్వంగ మెంతటి సుఖమొసంగు 191

వ॥ తచ్చంస్పర్శనము సీతాదేవి శ్వర్యానందమునను గమింప శ్రీరాము
డానంద పరవశుడై యుండి వాల్మీ మహర్షితో 192

కం॥ ఎఱుగుదు, సీత సతీత్వము
నెఱుగుదు తత్సుగుణతతుల నెఱుగుదు సర్వం
బెఱుగుదు ప్రభుత్వ విధులే
నెఱుగను జననాడి సుంతయిన మౌనివరా 193

వ॥ అని వెండియు 194

కం॥ మంగళ కరులగు లవకుశు
లం కౌగిలిజేర్చి దేహలతల నిమురుచున్
పొంగెడు ముదమున రఘుకుల
పుంగవుడును మాటరాక ముద్దులదనిపెన్ 195

వ॥ తదనంతరంబ సీతాదేవి గోమతీ నదీతీరంబున నున్నదను విషయంబు
నెఱిగి శత్రుఘ్ను నంపి యామెను రావించె, మునులు పౌరులునేక
కంఠబున సీతను స్వీకరించుడని వేడినను శ్రీరాముడు సీత స్వయముగా
తాను పవిత్రనని శపథము జేయగోర నామె చేతులుజోడించి 196

ఉ॥ నేను సతంబు భర్తృపద నీరజ పూతమరంద మాధురీ
పాన హృదంతరాంతర ప్రవర్తిత భృంగమ నౌదునేని, స
న్మాన పతివ్రతా సుజన మాన్యత నందిన దాననేని నా
కీనిమునంచె చీలి తెరువిచ్చుత క్ష్మాసతి నిండు ప్రేమతో 197

కం॥ అని సీత వలికినంతనె
ఘన రావముతోడ రెండుగాచీలిన మే
దిని నుండివచ్చి నాగాం
గనలుం గొంపోయి రామె కనకపుడోలన్ 198

ఉ॥ అంతట గోపమొంది ధరనంతటి బూదిగ జేతునంచు శ్రీ
కాంతుడు కార్ముకంబుగొనగా హరుడీశ్వరుడున్ సరస్వతీ
కాంతుడువచ్చి లోకముల గావుమః శాంతము బూనియజ్ఞమున్
జింతలవీడి సేయుమని చెప్పిన మాయదొలంగ రాముడున్ 199

కం॥ మనమున కోపము మఱుగై
జన శంకల వీడి, దాంతి శాంతి శమదముల్

గొని పూర్తిజేసి యజ్ఞం
బును కీర్తింబడసె రామ భూ విభుడంతన్ 200

సీ॥ తూరుచొ శైలూషు సుతులు గంధర్వులు
బాధింప కేకయపతిని, రాము
నానగొని భరతుడు నాతని పుత్రకుల్
రణమున రిపుల గర్వంబడంచి,
పట్టిన రాజ్యంబు పంచియు సుతులకు
భరతుడు సాకేత పురముజేరె,
లక్ష్మణు పుత్రకులకొసగి పశ్చిమ
రాజ్యంబు, శత్రుఘ్న రాడ్సుతులకు

తే. గీ॥ లవకుశులకంత భాగములనిడి సమము
గా రఘుకుల చంద్రుండు రాఘవుడు నెలగి
యిండు పేరోలగమ్మున నుండువేళ
నేగుదెంచిన మునియొక్క డిట్టులనియె 201

వ॥ మహారాజా! మీతో నేకాంతంబున సంభాషించ వలసి యున్నది. అది యత్యంత రహస్యయుతంబు మనమంత నంబులు జరుగువేళ నొరులెవ్వరు రారాదు, మీయాన జవదాటి లోని కరుదెంచిన వానిని శిరచ్ఛేదంబు గావించవలయునన్న రాముడు, వల్లెయని, గృహ బహిర్భాగంబున లక్షణుగాపుంచి విషయంబు నెఱిగించి యాగంతకునితో గృహాంత ర్భాగమునకు జన 202

సీ॥ మునివేషధారి యముడు నిజరూపంబు
నెత్తి శ్రీరాముతో నిట్టులనియె;
"యసుర సంహరణకై యవతరించిన యచ్యు
తుండ వీవు పదునొకండువేల

సంవత్సరంబులుసనె నవతారంబు
చాలింపవలసిన సమయమిదియ
యని వల్కు_నంతలోనను లక్ష్మణుడట కే
తేరగా గాఁడ దృశ్యుడాయె

తే. గీ॥ సమయముంబట్టి లక్ష్మణు సంహరించ
వలసినందుకు రాముడు వగచిమిగుల
ధర్మమూ ర్తులతోడ మంతనము సలుప
వారు దాశరథింగని పలికిరిట్లు 203

సీ॥ ముక్కోపి దూర్వాస మునిలోని కేతేర
నాతని సౌమిత్రి యడ్డగించె,
నారాక వెంటనే శ్రీరామునకుదెల్ప
కున్న మీ కులము శాపోగ్ర వహ్ని
కాల్తు ననకులంబుగాపాడ తన ప్రాణ
ములవీడ దలచిన పుణ్యుడితడు
దేశబహిష్కృతి ధీవర చంపుట
సమమని ఘోషించు శాస్త్రచయము

తే. గీ॥ లవిన రాముడు సౌమిత్రి కాననొసగె
విడువగా మాతృదేశమున్;- విధికిలొంగి
లక్ష్మణుండును సరయూ జలంబులందు
మునిగి భూతాత్మకంబగు తనువువిడిచె 204

కం॥ సౌమిత్రి వియోగము శ్రీ
రాము నెడద గలచగా విర క్తి నెలంగన్
ప్రేమాస్పదులౌ భరతుడు
సౌమిత్రియు వెంటరాగ సరయూనదిలో 205

తే. గీ॥ కలిసి పాంచభౌతిక దేహములను వీడి
కోరి చేరిరి విమల వైకుంఠపదము
శాశ్వతంబైన సత్కీర్తి శట్టకముల
రంగ వల్లుల నిడకవి పుంగవులును 206

వ॥ అని ముద్దురుమూర్తి శిష్య గణంబులకు వినిచిన శ్రీరామ చరితంబు
నేను మత్పుత్ర పౌత్ర జామాత దౌహిత్రులకు వినిచినవారు కడుంగడు
ముదమందరి, తదుపరి మత్పౌత్రి చిన్మయి తన చిన్నారి చివురుటాకు
చేతుల నాకంఠంబు గౌగలించి, తీయని చిలుక పలుకులతో 207

కం॥ మృదు మధుర భాషణంబుల
హృదయము లానందమొంద పృధ్వీశుల దా
న దయాగుణ గాధల కడు
సదమల మతి జెప్పినారు సద్గతి కలుగన్ 208

కం॥ అను చిన్మయి మృదు శీర్షం
బును మూర్కొని ప్రేమతోడ మును సద్గురుచే
వినినట్టి రంతిదేవుని
జననాధుని కథనుచెప్ప సాగితి ప్రేమన్ 209

-: రంతిదేవుని చరిత్ర :-

కం॥ మును సంకృతి యనుభూపతి
తనయుడు సద్ధర్మపరుడు ధాత్రిం బరిపా
లన జేయుచుండె; దానం
బున నాతనికతడె వాటిపోయన జనముల్ 211

తే. గీ॥ రంతి దేవుడనియెడు పేరంబరంగు
నతవి సౌశీల్య దాన సంతతులబొగడ

నలవి కాదాదిశేషునకైన గాని
త్యాగ శీలుర ప్రథము డాతండ సుమ్మ

చం॥ ఉశినొక యజ్ఞనిర్వహణ మూనినవేళను రంతిదేవుతో
బశువులుకొన్ని వచ్చియును పల్కెను మానవ భాషణంబులన్
విశదముగా "మహాత్మ మముఁ బ్రేల్చుమ యజ్ఞమునందు దానిచే
త శుభచయంబు గల్గునన ధారుణినాథుడు సందియంబుతో 213

కం॥ పసులం జంపెడు వారలు
నసురులుగా జనన మగుదురన పెద్దలు, మా
నసమున గతినుండై రా
జసమున పాపంబు జేయ జనునే నాకున్ 214

వ॥ అని పలు తెరంగుల వారింప యత్నించినను 215

కం॥ కలగియు ధేనుచయంబుల్
పలికెను విజ్ఞానులిటకు పంపిరి మము, నీ
వలజడి జెందుకు దావం
గలుగునుగా నీకు మాకు కైవల్యంబున్ 216

చ॥ అనగనిజేడు ధేనువుల "నందొకడైనను ప్రేల్చువేళ జం
కిన, మొగ మందొకింతయును కించ బయల్పడెనేని యాధ్వరం
బునుగొన సాగనీయనను భూపతి కట్టడి కొగ్గి ధేనువుల్
మనముల జంకు గొంకులనుమాని మహాబలిపీఠ మెక్కెనన్ 217

కం॥ బలిగొంచు నాల తేడున్
జలియించని దీక్షయజ్ఞశాల యజత రా
సులు పొంగ బహు ముఖంబుల
విలుపక జరిపింపసాగె నిష్ఠతలిర్పన్ 218

అ.వె॥ సాగి రుధిర ధార చర్మణ్వతీనదీ
పేర బరగెనందు వ్రేల్వబడిన
గోచయంబుజేరె గోలోక;- మొకనాడు
పలికె దూడజూచి పశు వొకండు 219

కం॥ అదిగో బిడ్డా! యకృపులు
గదిసిరి కొంపోవనన్ను కదనము సేయన్
చెదరె నెడంద వికుంఠం
బదియేలనె నీవు దూర మైచను వేళన్ 220

వ॥ అనుచు లేగంజూచి దుఃఖించు పశువుంగని పశుభాష తెలిసిన రంతి
దేవుండాయాగంబు పరిసమాప్తిజేసె; నయినను విరతాన్న
దానశీలుడై 221

సీ॥ ఆకొన్న యతిథి యభ్యాగత తతులకు
విరతాన్న దానంబు నెరపి నెరపి,
భూ. కన్య; గోవస్త్రభూరి. దానంబుల
యెడతెరిపియ లేక యిచ్చి యిచ్చి
యజ్ఞ యాగంబు లహ్నర్నిశంబులును వి
స్తృతముగ మనసార జేసి చేసి,
అర్థులహృదయ కల్పార్థార్థ శాఖియై
నిరతంబు దానముల్ జరిపి జరిపి

తే. గీ॥ తెచ్చి ఋణముల నర్థుల కిచ్చియిచ్చి,
దీనజనముల కోర్కెల దీర్చి తీర్చి
బ్రాహ్మణుల దేవతల దృప్తి పఱచి పఱచి
కడు దరిద్రుడుగామాఱె పుడమిఱేడు 222

తే. గీ॥ రాజ్యముంగోలుపోయి యారణ్యమందు
నాలుబిడ్డలు నాకటి కలమటింప

నలువ దెనిమిది నాళ్ళు పస్తుల బరుండె
దానవీరుడు కష్టముల్ దరికొనంగ 223

ఆ.వె॥ అలసి రంతిదేవు డాలు బిడ్డలతోడ
నీరసించి మగత నెగడువేళ
పాయసంబు మధుర పానీయమొక కొంత
అన్నమొక్క కొంత నడవిదొరికె 224

వ॥ ఆ భోజనంబు నాలుబిడ్డలతో నారగించుటకై కృతస్నానుండై సంధ్యా వందనాదికముల నిర్వర్తించి, కూర్చొని హర్యార్పణ మస్తని భుజింప దొడంగు సమయంబున 225

మత్తకోకిల :-
ఆ కుటుంబము జేరవచ్చి ధరామరేశ్వరు డొందు వే
రాకటం గడు డస్సినాడ దయాకరా గుణ శేఖరా
శ్రీకరా ధరణీశ రిత్తగు చేయిచూపక ప్రేమతో
నాకు వెట్టెడు భోజనంబిడి నాదు ప్రాణము నిల్పుమా 226

ఉత్సాహము :-
అనిన, వేడు దొరికినట్టి యన్నమందు సగము నా
తనికి దృప్తికలుగ దేవతార్పణం బటంచిడన్
చనెభుజించి యాతడంత సంతసాన; నంతలో
న నరుదెంచి యడిగె భోజనంబు శూద్రుదొక్కడున్ 227

సుగంధి వృత్తము :-
అంత రంతిదేవుడున్ మహాదరంబుతోడ నా
గంతకున్ మహాత్మరమ్మ కల్గినట్టి దానినే
చింత వీడియున్ భుజింపజేర రమ్మటంచు ర
వ్వంత వంతలేక శూద్రు కన్నమిచ్చి ప్రేమతో 228

వ॥ హర్యార్పణమని పలుకుచు పరితృప్త మానసుండై భూజానియొసంగిన భోజనంబును 229

పంచ చామరము :-

భుజించి యిడ్డ భోజనంబు పూర్ణమైన భక్తితో
భజించుచున్ ధరిత్రినాథు భక్తి పారవశ్యతన్,
నిజేచ్ఛతోడ శూద్రుడున్ వినిర్గమించె నంతటన్
నజగ్ధిగా భుజింపలేడు సంతసించి కూర్చొనన్ 230

ఆ.వె॥ వేటకాడొకండు వేటకుక్కల గుంపు
వెంటరాగ వచ్చి విభునిజేరి
యలమటించి పోతి మాకటికిన్ శున
కములు నేను భోజనము నొసంగి 231

ఆ.వె॥ ప్రాణములను నిలువ ప్రార్థితునని పల్క
నున్నయన్న మంతయును నొసంగి
పనిచె; నంత దీనవదనుడై చండాలు
డొకడువచ్చి మ్రొక్కి యుర్విపతికి 232

కం॥ ఉడిగెను తేజమ్మును బల
ముడిగెను తడబడియె నడుగులుర్వీశ కనుల్
వడెమూత, తనూలతయున్
వడకెను నిలువడవు ప్రాణ వాయువులకటా 233

మ॥ కలియో! గంజియొ నీరమో యొసగినన్ గాపాడు మీఘోర బా
ధలకేదస్సితి, నంచుకూలబడగా ధాత్రీశుడుం బ్రేమతో
బలికెన్ భోజనవేళ మించెనుకదా! వాయంగ క్షుద్బాధ లీ
జలముల్ త్రావుమ పాయసంబుదినుమా స్వస్తిందగన్ బొందుమా! 234

తే. గీ॥ అనుచు దనయొద్దగల మధురాంబువులను
పుల్కసునకీయ త్రావి సంపూర్ణమైన
తృప్తితోజనె నతడు;- నాధీరవరు కు
టుంబమంతయు మునిగె హర్షాంబురాసి 235

కం॥ ప్రతిదియు కృష్ణార్పణమని
యతి ముదమున దానమిచ్చునట్టి పురుష నం
క్షతి పుత్రుని ప్రోలన్ వా
క్షతి పశుపతి గరుడపతియు ప్రత్యక్షంబై 236

వ॥ వత్సా నీదాన సౌశీల్యము, దీన వాత్సల్యము మా హృదుల నలరించె
కావలసిన వరంబు కోరుకొమ్మన రంతిదేవుండు కరంబులమోడ్చి 237

పంచ చామరము :-
ధరిత్రి నేవసించు నంతదాక సర్వ మానవుల్
దరిద్ర బాధలేక సర్వదా సుఖాల దేలుచున్
దరించ, సత్య ధర్మముల్ సదాభువిన్ వసింపగా
వరంబులిచ్చి, కావరే ప్రపంచమున్ ప్రశాంతిమై 238

వ॥ అని ప్రార్థించిన రంతిదేవుని నిస్వార్థత కలరి యతనికి తిరిగి పూర్వ
వైభవంబుకల్గు నట్లాశీర్వదించి మాయమైరి అంత 239

ఆ. వె॥ రంతిదేవువలచి రాజ్య యశోదాన
ధర్మ రమణులవుడు తరలిరాగ
ఏలి; ముక్తిరమణి కేలంగ్రహించి భూ
కాంతుడవని కీర్తి కాయుడాయె 240

తే. గీ॥ రంతిదేవుని కథను ప్రశాంతితోడ
విన్న శిష్యులు సంతోష వివశులగుచు

కరుణతోడ ననంగుని గాధ తెలుపు
డంచు వేడ గురుండు వచించెనిట్లు 242

-: అనంగ మహారాజు :-

తే. గీ॥ భరత ఖండమునేలిన వారిలోన
కర్దము సుతుండు సుగుణ సాగరుడనంగ
భూపతి యశస్కరుడుగా బొలిచె. వాని
వలన పావనంబాయె తద్వంశమెల్ల 142

వ॥ అనంగ భూపతి తాత-తండ్రుల కాలమున విపరీతముగా 143

సీ॥ పదవుల పెదవులపైన మోహము హెచ్చె.
టాటోటులకును పీఠములు దక్కె,
రౌడీలు గూండాలు రాజ్యాధిపతులైరి
పదవులు దుష్టుల పాలబడియె
వావి వరుస వనవాసమునకు నేగె
జాతి మతంబులు సమసిపోయె
వర్ణాశ్రమముల సద్వర్తన మడుగంటె
కష్టించు నలవాటు కానదానె

తే. గీ॥ మాయమాయెను దాన ధర్మాలమాట
నీతి నియమాలు లోతునం బాతబాడియె
తాత విరజుండు, తండ్రి కర్దముని కాల
మందరాచక శక్తులీయవని నేలె 244

క॥॥ వాని నడంచు నుపాయం
బును గానక విరజ కర్థములు తమ రాజ్యం
బు ననంగునకిడి యరిగిరి
వనమునకుం దపముజేయు వాంఛానిరతిన్ 245

వ॥ అవ్విధంబున రాజ్యాధినేతయై అనంగ భూపతి రాజ్యంబుం జక్కపఱచి
ధర్మంబుగాపాడు దృఢనిశ్చయంబు గలవాడై 266

కం॥ పిలిపించి సుధీవరులం
బలుశాస్త్రజ్ఞులను కవుల పండిత, వేదాం
తులతో జర్చించి కడు వి
పులముగ వ్రాయించె శాస్త్రముల బెక్కింటిన్ 247

వ॥ వాని నాధారంబుగా జేసికొని 248

సీ॥ ప్రజలలోనన్సత్ప్ర వర్తనా విధులను
శాస్త్రబద్ధంబుగా సంస్కరించి,
కర్తవ్య పాలన క్రమమును శాసన
యుక్తమ్ముగా వినియోగపఱచి
అధికారపూరి తాహంకార శక్తుల
క్రమశిక్షణాంకుశ కలన విఱిచి
యన్యాయ మవినీతి నన్నింటి శిక్షయన్
భయదమౌ ముకుద్రాట బట్టి నిలిపి

తే. గీ॥ ప్రజలకెల్ల నొకేనీతి పరిధ విల్ల
నీతి నియమాలు రాజ్యాన నెలకొనంగ,
శాంతి సౌఖ్యముల్ సంపదల్ సందడిల్ల
యేలసాగె ననంగుడీ నేలనెల్ల 249

సీ॥ గూండాల రౌడీల ఘోర కార్యాలకు
బలమైన యడ్డు గోడలనుకట్టి,
బంధు హితాశ్రిత పక్ష పాతంబుల
ధర్మ నిర్వహణచే దవుల నునిచి
చేర్చి సైన్యము మంచి శిక్షణనిచ్చి య

రాచక శక్తుల పీచమడచి
సామంత రాజుల జతరుపాయంబుల
బలము లడంచి కప్పములగొనుచు

తే. గీ॥ కన్నతండ్రిగా బ్రజలెల్ల సన్నుతింప
ధర్మదేవత నాల్గుపాదముల నడువ
విశ్వ మేలె ననంగ భూ విభుడు నతని
కతడె సాటి నా సత్కీర్తి లతచిసర్ప 250

కం॥ అనుకూలవతిని సుందర
వనితం బెండ్లాడి యామె వలనంగనియెన్
ఘనుడౌ కొమరుని "సీత"ని
జన హృదయానందకరుని చక్కని వానిన్ 251

కం॥ అజ్ఞాన తిమిర ముడుగగ
సుజ్ఞాన మయూఖదీప్తి చొర జన హృదులన్
ప్రజ్ఞానపాటవ మేర్పడ
యజ్ఞంబులజేసి గాంచె నతులిత కీర్తిన్ 252

కం॥ భోగించు వసతులున్నన్
యోగి విధంబున జరించి యుజ్వలగతులన్
యాగముల బెక్కొనర్చె:— స
దాగమ బద్ధముగ, దృప్తినంద జనంబుల్ 253

కం॥ భూతముల దృప్తిపఱచుచు
నీతి జనావళుల హృదులనెలకొన ధర్మం
బాతతమై నర్తిలగా
భూతల నాథుండు రాజ్యమును పాలించెన్ 255

ఉ॥ చేసిన దాన ధర్మములచేత నమంగుడు కీర్తికాయుడై
భాసిలె నేటికిన్ జనుల భావములందు జరిత్రలోన బ
ద్మాసనువోలె;— వర్తనమునందు మహోజ్వలమై ప్రశాంతిమై
వాసినిగాంచి పూరుషుడు వర్ధిలుతన్ మృత జీవుడై ధరన్ 255

వ॥ అని శ్రీదాంధ్ర విశ్వభారతమును పరిపూర్ణ దయాహృదయుడై
శ్రీయలసాని రామనాధశర్మ శిష్యతతికి వినుచు నెడ వారానంద కంద
శిత హృదయారవింద భాసితులై 256

కం॥ గురుదేవ మాకు షోడశ
ధరణీశుల పూత జీవితముల వినిచిపెన్
గరుణను వీనుల విందిడి
తిరి వినిపింపుడు మరుత్తు దివ్య కథనమున్ 227

-: మరుద్రాట్చరిత్ర :-

కం॥ ఆరీతిని ముదిగారము
మారాముంజేయు శిష్య మండలిగనుచున్
శ్రీరామనాథ శర్మ యు
దారుడు సద్గుణుడువల్కె దయచిప్పిలగన్ 258

కం॥ కలడు చతురబ్ది వేలా
వలయిత సామ్రాజ్య సార్వభౌముడు కరుణా
కలితు డవీక్షి త్తుడు, పూ
విలుకానికి సముడు విమల విశ్వయశుండున్ 259

కం॥ పరిణయ మాడెం జనపతి
యరవిరి సుమ చారుమూర్తియైన విశాలన్
మరురాణి మించు సొగసరి,
సరి రా రామెకు మహేరు సౌందర్యమునన్ 260

కం॥ ఆదంపతులుం గడు స
మ్మోదంబును బొందివారి పుణ్యఫలముగా
నాదట మునకుం గు ర్తుగ
నాదిత్యునివంటి పుత్రు డల జన్మించెన్ 261

వ॥ అప్పుడు తుంబురు డరుదెంచి యిబ్బాలునకు మరుత్తులందఱు శుభం
బుల సేకూర్తురన నవీక్షితుండు ముదితాత్ముండై యతనికి మరుత్తను
పేరిడియె. 262

కం॥ బాల శశాంకుని రీతిగ
బాలుడు పెరుగుచును నాటపాటల విద్యా
లోలత ధైర్య పరాక్రమ
శీలములన్ మేటియగుచు జెలగుచునుండెన్ 263

వ॥ అవ్విధంబునం బెరిగి పెద్దవాడై సర్వవిద్యలం దారితేరి నవయౌవన
తేజో విరాజితుండై యౌవరాజ్య పట్టాభిషిక్తుండైన మరుత్తు 264

సీ॥ స్తుతమతి యౌ ప్రభావతి సుమనోజ్ఞ స
ల్లావణ్యమూర్తి కేలం గ్రహించి,
మరురాణి కుద్దియౌ మగధ రాడ్తనయ సు
కేశిని మృదులకెం గేలువట్టి,
నవరస భరనృత్య నాట్యమయూరి కే
కయసుత కైకేయి కరమువట్టి,
సంగీత సాహిత్య శారదామూర్తి సు
రంధ్ర కుమార్తె సైరంధ్రిఁవడసి

తే, గీ॥ సింధు కన్యకబోలిన సింధురాజ
పుత్రి పుష్పావతీ కరంబును గ్రహించి

సుగుణరాసి ఛేది ధరణీశుని సుతను సు
శోభనను బెండ్లియాడెనా శూరవరుడు 265

వ॥ అనుకూలవతులైన తత్సతులవలన నతనికి నరిష్యంతుడు, దముడు, అనేకసుడు మొదలగు కుమారు లుద్భవించిరి. మరుద్విభుడు తన రాజ్యమున నేప్రాణికూడ ఆకటికి అలమటించరాదను దృఢ నిశ్చయము కలవాడై 266

కం॥ ధరణీశుడు నిశ్చలమతి
నరువది సంవత్సరంబు లారాధించెన్
గురుతర వితరణ కరు సు
స్థిర కరుణాభరణు నోషధీశుం భక్తిన్ 267

కం॥ పరమేశ శిరోమణియై
పరగెడు చంద్రుండు తుదకు బ్రత్యక్షంబై
నిరతాన్న దాన వసతిన్
వరముగ నిడి చనియెరాజ వరునకు దయతో 268

కం॥ ప్రీతిం బొందగ బ్రాణులు
చేతంబులలో ముదంబు చిప్పిలగ రసో
పేతం బౌ విందులిడుచు
ఖ్యాతింగనె నామరుత్తు కడకొను భక్తిన్ 269

కం॥ పరిశుద్ధత పరిపూర్ణత
విరిసెడు భావంబుతోడ విశ్వాసముతో
"పరమేశ్వరార్పణంబని"
ధరణీశుడు చేయు నన్న దానముసతమున్ 270

కం॥ ధన కనక వస్తు సంపద
లను మణి జతురంగ బలములను భోగములన్

దనకు సముండు మరుత్తుం
గని యీర్ష్య నిలింప విభుడు కలగునె డందన్ 271

వ॥ అవ్విధంబున దుర్భరాసూయచే దేవేంద్రుడు దురపిల్లుచున్న నెడ
మరుత్తు 272

కం॥ యజ్ఞముసేయు తలంపున
ప్రజ్ఞానిధి దేవగురు నుపద్రష్టగ రా
విజ్ఞప్తిసేయు టెరిగియు
నజ్ఞాని మహేంద్రుడతిగి యనియె గురునితో 273

కం॥ నరపతి కృతయజ్ఞంబట
సురగురు నిర్వహణ మటర చోద్యంబని భూ
చరులాడ సైతుమెటు ఖే
చరులము యోచింపుమయ్య సద్గురువర్యా 274

కం॥ ఈవరకే త్రిదివంబున
భూవరు సత్కీర్తి లతల పూలు విరిసి నే
త్రావుల విరజిమ్మెకదా!
ధీవర నాయునికి తుది నదృశ్యంబౌనో! 275

కం॥ అమరేంద్ర పదవిగొన య
జ్ఞముసేయ మనంబువందు సమకట్టిన భూ
రమణున కీవేగతి సా
యముజేసియు నాకుజేతు వన్యాయంబున్ 276

కం॥ అని పలు తెరగుల వేడిన
కనికర మూనియును నమర కాంతునెడ, మరు
త్తునితో రాననె నిష్కరు
ణను దేవగురుండు విభు మనంబు కలంగన్ 277

కం॥ తీరని వేదన దనపురి
జేరిన తద్రాజమౌళి చింతల బాపన్
నారదుడట కేతెంచియు
భూరమణుం డిడినయర్ఘ్య పూజల గొనియున్ 278

కం॥ వగవకు మోయవ నీశ్వర
జగతి బృహస్పతియె కాదు జన్నము నేయం
దగిన యుపద్రష్ట మఱొక
సుగుణాఢ్యుడు కలడుమౌని చూడామణియై 279

కం॥ ఆతడు సంవర్తుడు వి
ఖ్యాతుడు షట్శాస్త్ర షడ్గుణాగమ వేద్యుం
డాతత మేధాయుతుడు వి
నీతుడు చేకూర్చగలడు నీకు జయంబున్ 280

వ॥ ఆతడెవ్వండోకాదు బృహస్పతి సోదరుండు. కాశీపుర వీధులలో బిచ్చగాని విధంబునం గ్రుమ్మరుచుండు. ఆ జనారణ్యంబున నాతని గుర్తించు టతిదుష్కర కార్యము, కాన నతిని గుర్తించుట కొక యుపాయంబు వినుతు, వినుము, కాశీపుర ముఖద్వారంబున నొక శవంబు వ్రేలాడుచుండు. దానిజూచి యెవడు పాఱిపోవునో నతని సంవర్తుడుగా నెఱుంగుము, అతని ప్రసన్నుంజేసికొని నీ కోరికవిన్నవింపుము. నా విషయము నీ కెవ్వరెఱింగిచరని ప్రశ్నించిన నారదమౌని తెల్పెననుము. ఆతడే మాయెనన అగ్ని ప్రవేశంబు జేసెననుము, నీకు విజయంబగు పోయిరమ్మని పంపిన మరుత్తు చాలకాలంబు కాశీనగర ముఖద్వారంబు సమీపంబున నిలువంబడి నిరీక్షించి చివరకొక నాడా శవంబునుజూచి పాఱిపోవు నతనిం బట్టుకొని 281

కక॥ అతని పదంబుల వ్రాలియు
గతి నీవ మహాత్మ శరణు కరుణింగనుమా

యతివర లేవను మీస
మ్మతి నాకు లభించుదాక మాన్యచరిత్రా

కం॥ అవి పట్టుబట్టి పదయుగ 282
శిని వీడనిరాజు గౌగలినిజేర్చియు నీ
పని విర్విఘ్నము గానే
నొనరింతును కుందబోకు మూర్వీనాధా

కం॥ వినుమా ననుపూనించియు 283
వెను కడుగిడితేని నిను శపింతు, నిలిచినం
బనినే దిగ్విజయంబుగ
కొనసాగించియును నీకు కూర్తున్ గీర్తిన్

కం॥ అనవుడు మరుత్తు సంవ 284
ర్తుని మాటలకీయ కొనుచు దృష్టిసెలంగన్
మునివర్యా మీ మాటలు
మనమున నను పూర్ణహర్ష మగ్నునొనర్చెన్

కం॥ అనవుడు ముని పుంగవుడనె 285
జననాధ కపాలమాలి సతి నతి యోగా
గ్నిని బూదియైన పిదపన్
ఘనతపమును జేసెనతడు కడు ఘోరముగా

కం॥ భీము తపఃపీతాంత 286
ర్యామిని విక్షిప్తమాయె బోపెన్నిధు. లీ
భూమిని లభించునవి ని
ష్క్రముం దొనరించునట్టి సత్క్రియ కొఱకై

కం॥ మానవ నాధామన మ 287
వ్వానిని గొనితెచ్చి యక్ష పర్వముగ, నభూ

తో నభవిష్యతియనగ న
నూనముగా నిర్వహింత మధ్వరమనగా 288

వ॥ మరుద్మహారాజు వల్లెయని సంవర్తు నాధ్వర్యంబున నా విధులందెచ్చి యజ్ఞవాటిక నెల్ల బంగారంబున నిర్మించి దేవాసురు లీసుజెందు విధం బుగా వైభవోపేతంబుగా యజ్ఞంబు నిర్వహించుచుండ శక్రి మఱింత చూపోపమింగలిగి కుములుచుండుతరి బృహస్పతి వానికడకుంజని 290

కం॥ ధరణీశుడా మరుద్విభు
డరుదెంచియు భక్తితోడ నడుగుల బడియున్
కరుణ నుపద్రష్టగవే
జరిపించు డటంచువేడె జన్నమునాడున్ 289

కం॥ విని నీ మాటల నపుడే
జననైతిని కానియిపుడు సంవర్తకుడా
పనికై నడుము బిగించెను
ననుజూచి జగంబులెల్ల నవ్వే మహేశా 290

కం॥ ఏలీల నడుచు యజ్ఞము
నే లేకం దివిని భువిని నిఖిలము లాలో
కాల నటంచు మదంబున
దూలితి నా గర్వమిపుడు ధూళింగలిసెన్ 291

కం॥ ఎవ్వండీసు ననూయల
కెవ్విధి దాలొంగడించు కేనియతండే
యివ్వసుధ సద్గురుండగు
నివ్వటిలున్ వానికీర్తి నిఖిల జగాలన్ 292

కం॥ భగవాను డతి పవిత్రం
బగు నీ కార్యమునకీ వనర్హుడవంచున్

తగుబుద్ధి గఱపె నాకీ
వగ నిపుడని తలచువాడ భావమునందున్ 293

కం॥ అని చింతించెడు గురువిం
గని యమరేశ్వరుడెడంద గడుకుందుచు నీ
మన మది శాంతిల విఘ్నం
బును కల్గింతువిదె యజ్ఞమునకు జతురతన్ 294

వ॥ అని పెక్కుభంగుల బృహస్పతి నూరార్చి గృహోన్ముఖుంజేసి తన
మాయాశక్తిని ప్రాబల్యంబు నొసంగి యొక గంధర్వుని 295

కం॥ ఖండన భీముని దృతరా
ష్ట్రిండను గంధర్వ విభుని శూరుగని మరు
త్తుండొనరించెడు జన్నము
గండ బలంబునను జెఱుపగా వలెననినన్ 296

కం॥ చనినని యాతడు సంవ
ర్తుని శక్తికి నిల్వలేక దునిగె, మగుడ య
గ్నినిబిల్చి పంప నతడా
ముని ముఖ్య నమోఘశక్తి ముందు వణకుచున్ 297

కం॥ పరచిన, వజ్రాయుధమును
కరమునగొని దేవ విభుడు కదనంబునకున్
బరతెంచె, శర శరాసన
ధరుడాయె మరుద్విభుండు ధైర్యము పొంగన్ 298

వ॥ అప్పుడు సంవర్తుడాది మునిజన బృందంబు లతని వారించి 299

కం॥ ధరణీశ! శర శరాసన
ధరుడైతివ యేని వజ్రధరుడు నిలువడ

ధ్వర ఫలము లభింపదు సం
గరముం బరికింప మిగుల గర్వ్యాంబనఘా 300

కం॥ కలగుట లలుగుట లస్త్రం
బులు పట్టుటతగదు జన్నములజేసెడు వా
రలకుం గావున నెదలో
గల రిపులనడంచి శాంతిగా మను మధిపా 301

వ॥ అని శాంతింపజేసి మంత్రబలంబున కందలు వశ్యతౌదురవిచెప్పి. యజ్ఞకుండంబున నైవేద్య ఘృతాది బలివస్తువుల మంత్ర బీజాక్షర యుక్తంబుగా వ్రేల్చి, యగ్నిం దృప్తిపఱచి యేక దీక్షతో జన్నంబును కొనసాగించిన 302

కం॥ ఘన మంత్ర బలంబున నా
యనిమిష విభుడాది సురలు నాకర్షితులై
కొనియు హవిర్భాగములన్
మునిగిరి తత్పాన మత్తముదిత హృదయులై 303

కం॥ అరుదగు యజ్ఞమునందలి
పరికరములు పైడికాగ వరమిచ్చియు త
త్పుర లరిగినారు; రాత్రిం
చరవిభుడౌ రావణుండు శస్త్రధరుండై 304

కం॥ అరుదెంచి హవిర్భాగము
సురలకువలె మాకొసంగ సుఖమగు మీకున్
సరిభాగము లేదనినన్
హరింబుతును నీదుప్రాణ మాహవమందున్ 305

వ॥ అనవుడు మరుద్మహీపతి తిరిగి యుద్ధంబునకు సిద్ధంబుకాగా మును లాతని వారించి శాంతింపజేసిరి. అత్తఱి పులస్త్య బ్రహ్మవిచ్చేసి రావణునికి సంవర్తుని తపశ్శక్తిని, మరుద్విభుక్షాత్రశక్తిని తెలియబరచి యాతని దోడ్కొని చనియె; దదుపరి 306

తే. గీ॥ బహుమతులు దానములుగ గావలసినట్టి
రత్నమాణిక్య దివ్య వజ్రముల వడసి,
మోయగలిగిన బంగారమును గ్రహించి
యరిగినారట నుండి భూసురలు దృప్తి 307

కం॥ మునిజనమెల్ల మరుత్తుని
ఘనతను గొనియాడుకొనుచు గడు సంప్రీతిన్
జనె తమ యాశ్రయ ములకున్
జననాథుండేలె విభుని జనరంజకుడై 308

కం॥ అవ్విధి కాలము జరుగగ
గ్రొవ్విన నాగములు మునులకున్ గడు కీడున్
నివ్వెఱగుం గలిగింపగ
నవ్విభునిం జేరి యభయ మందిరి మునులున్ 309

వ॥ అవ్విధంబున నాగులు ఋషి వాటికలపై ఋషులపై దాడిచేసి 310

కం॥ పెక్కురు మౌనుల ప్రాణము
లక్కటికము లేక కొనగ నవనీశుడు దా
నెక్కిడె సంవర్తాస్త్రము
దిక్కులునుం బిక్కటిల్ల తీవ్రతరంబౌ 311

కం॥ కీలల జిమ్మెడు నస్త్ర
జ్వాలల మసియగుచు నాగజాతి బెగడునన్

దూలుచు దన్రాణ్మాత వి
శాలి పదంబులను వ్రాలి శరణముగోరెన్ 312

కం॥ కొడుకును బిల్చి విశాలియు
నుడుగుమ కోపంబు చాలు, నురగుల కిపుడే
విడితి నభయ మనగా నా
తడు ఘన మౌనమువహించె;— తాల్మినశింపన్ 313

వ॥ విశాల కోపించి తనపతియు, మరుత్తుని పితరుడైన యవీక్షిత్తుకడ
కుంజని విషయం బంతయునెఱింగించి మాతృనాన ధిక్కరించి మరుత్తు
పాపంబుజేసెనని విన్నవించె; 314

కం॥ పిలిపించి యతడు సుతు నా
గుల వికహింసించకు మని గోరిన నామా
టల లెక్కింపని సుతుతో
దలపడె సంగ్రామమునకు దండ్రికుపితుడై 315

కం॥ ఇరువురు భీకరముగ బో
రిరి ప్రాణములకు తెగించి రెచ్చియనిమొనన్
కరికరి గిరిగిరి హరిహరి
కరణి సురాసురలుజూడ కడు విస్మితులై 316

వ॥ ఆ తండ్రీ తనయులాగతి ధర్మబద్ధులై వీరా వేశంబున బోరాడు
తఱి 317

కం॥ తనువుల నాటిన యలుగుల
మొనలుం గలిగించు గాయముల నుండియు బో
రన జిమ్ము రుధిరమున పూ
చిన మోదుగులైరి చరిత జీవనకరులై 318

కం॥ అంతట మునజన తతి హృద
యాంతర్గత రాగమొలుక నతిప్రేమమునన్
శాంతించుడంచు నా భూ
కాంతులకున్ నడుమనిల్చి గౌరవమొప్పన్ 319

వ॥ మీరిరువురు ధర్మ సంరక్షణార్థమై బాంధవ్యమును మఱచిపోరుట మీ సౌశీల్యమునకు నిదర్శనంబు. మీ యిరువురి సమయంబులు నెఱవేరు నట్లొర్తుము. పోరు నిలుపుడని పలికి తండ్రీ తనయుల శాంతింపజేసి విగత జీవులైన నాగులను మునులను తమ తపోబలంబున బునర్జీవితులంజేసిన వారందఱు నిదరనుండి మేల్కాన్నట్లు పైకిలేచిరి. అంత మరుద్మహారాజు 320

కం॥ జనకుని పాదంబులబడి
వినయంబున మ్రొక్కగా నవీక్షిత్తుండున్
దనయుని కౌగిటజేర్చియు
తనవును ప్రేమంబుతోడ దడువుచు బలికెన్ 321

వ॥ కుమారా! చిన్నతనంబున నాయెదందన్నుచు నాడుకొన్న నీవు నేడు వేడి వాడిగల బాణంబుల గుప్పించి బాధకలిగించినను నాకది హర్షదాయకమై చూపట్టె కాని సుకుమారమైన నీ శరీరంబుమ విశిఖ వర్షంబున నొప్పించిన నా మొరటుదనంబు నాకు మిగుల వేదనంగలిగించె నన నప్పుడచ్చటికే తెంచిన విశాల పొంగెడు పుత్రప్రేమతో మరుత్తును కౌగలించుకొని యుద్ధ క్షతంబుల తన అమృతస్పర్శచే బాధారహిం బొనర్చె, తదుపతి యవీక్షితుండును. విశాలియు వాన ప్రస్త్రాశ్రమంబు స్వీకరించిన, మరుత్తుమఱికొన్ని వర్షంబులు రాజ్యంబు నేలి తన కుమారుండైన యరిష్యంతుని పట్టాభిషక్తుంజేసి శేష జీవితంబును దైవచింతనమునం గడపి కైవల్య పదంబునుంజేరె; 322

తే. గీ॥ విని మరుద్వృభు గాథను, మనమునందు
హర్షముప్పొంగ గురునితో ననియె శిష్య
గణములప్పుడు మీ కథాకథన గరిమ
మఱువగాలేము సుంతైన మాన్యచరిత 323

కం॥ సదయత సుహోత్రు గాథను
హృదయము లానందమొంద నెఱిగించుమనీ
మృదు పదముల కెఱగెద మో
సదసద్వి మలాంతరంగ సద్గురు దేవా! 324

-: మహారాజు సుహోత్రుడు :-

వ॥ అన శ్రీయలసాని రామనాథాహ్వయుండు శిష్యతతికి సుహోత్రునిగాథ
వినిపింపదొడంగె; 325

సీ॥ తాత భరతుడు, పితామహి కేకయ
నరపతి పుత్రి సునందన, జన
యిత్రి దాశార్హ పతీశ్వరు సుత విజ
య, జనకుడు భుమన్యుడై తరింప,
తాత దండ్రులనుండి ధర్మగుణంబు సు
క్షేత్రంబు గొంచు సుహోత్రుడనెడు
ఱేడు జన్మించి యీరేడు లోకాల
ధర్మంబు సత్యంబు దప్పకుండ

తే. గీ॥ పాలనముసేసె దీనులపాలి కల్ప
వృక్షమై శత్రువులపాల భీముడగుచు
నేలనాలుగు చెఱగుల నీతియనెడు
నెలత నర్తించె; కీర్తి వెన్నెలలు గురిసె 326

ఉ॥ వీర కిశోరుడా తడొక వీరుని పుత్రకు, డొక్కవీర కాం
తా రమణీయ గర్భ జనితంబగు రత్నము, దాన శౌర్య గం
భీర గుణాంబురాసియగు వీరపడంతికి భర్త, సాహసో
దారుడునేలె నీ భరతధాత్రి సహోత్రుడు ధర్మబద్ధుడై 327

తే. గీ॥ సౌరు తీరులమేలి బంగారుబొమ్మ
రాగరంజిత యౌయపరంజి బొమ్మ
వెన్నెచిన్నెల రెమ్మ యిక్ష్వాకువంశ
భవ సువర్ణను పెండ్లాడె పార్థివుండు 328

ఉ॥ లేదు దరిద్రమెచ్చటను, లేవవి నీతు లధర్మ వర్తతుల్
లేదట క్షామమున్ కొఱత లే దిసుమంతయు పాడి పంటకున్
లేదెట నీతి బాధలవి లేవవి దుఃఖ జరాది పీడనల్
లేదు సహోత్రుకాలమున లేదనుపల్కు ధరిత్రి నెచ్చటన్ 329

చం॥ కలుముల తల్లియెల్లెడల కాలికి గజ్జెలుకట్టి యాడ, సం
చలనము లేక విస్తరిల శాంతి దిశావళి, మూడు వానలీ
యిలబడ మాసమాసము, ననేకములౌ విలువైన పైడి చే
పలు జలుజల్లటంచు ధరపైబడు నిత్యము వానజల్లుతో 330

తే. గీ॥ లేమి. సోమరితనము, దుష్కామ చర్య
దొంగతనమును వ్యభిచార దోషములను
పదములకు నర్థ భావముల్ వెదకిచూడ
కానరావాయె నతని నిఘంటువువను 331

తే. గీ॥ యుద్ధములులేవు సౌఖ్య సమృద్ధికాని,
చీడె కనరాదు సస్యశోభితమె కావి,
కఱవునకె వచ్చినది కాటకంబుకాని
కనబడవు ప్రజ కవి కలికమున కైన 332

సీ॥ దాన మిచ్చెడువారు వేన వేలున్నను
దాన గ్రహీతలు కానబడరు,
యుద్ధవీరుల సంఖ్య పెద్దగానున్నను
పోరెట్టి దోకన్న వారులేరు,
శాస్త్ర సాహిత్యముల్ చదువకయున్నను
జ్ఞాన విహీనులు కానబడరు
పుణ్యదాయక కార్యముల జేయకున్నను
పాపకార్యము జేయువారులేరు

తే. గీ॥ అట చతుష్షష్టి కళల సారామృతంబు
ద్రావకున్న నరసిక నిర్దయులులేరు,
భోగ భాగ్యముల్ ప్రతియింట పొంగకున్న
వగల బొగలెడు పౌరులెవ్వరును లేరు 333

సీ॥ సంగీత సాహిత్య శాస్త్రవేత్తల కోడి
యంచ రౌతాయె నాయజుని రాణి
సకల భోగైశ్వర్య సంపన్నులంజూచి
సిగ్గునం దామర జేరెలక్ష్మి
మంగళ ప్రదలైన మహిళల గని హిమ
గిరి శిఖరింజేరె హరునిరాణి
ముగ్ధల సౌశీల్యమును గాంచి యీసునం
జేరిరి సప్తర్షి చెలులునింగి .

తే, గీ॥ కామధేనువు మఱియును కల్పశాఖి
పసులు పాటులులేక దివంబుజేరె
నన సుహోత్రుని సామ్రాజ్యమందు విస్త
రిల్లి ధర్మంబు సతము నర్తించుచుండు 334

తే. గీ॥ కపటమును పాపమను మాటకాని. జనుల
లోన నస్తవ్యసనముల లోలతయును
వెదకినం గంచు కాగడావేసి. సుంత
కాన రావు సుహోత్రుని కాలమందు 335

తే. గీ॥ కడిమి వలురాజసూయ యాగముల జేసి,
చేసి యశ్వమేధంబుల బెక్కు, వివిధ
క్రతువులంజేసి వరలెనా వితతయశుడు
నుర్వి మృతజీవుడగుచు సుహోత్ర విభుడు 336

తే. గీ॥ పుత్రుడై పుట్టె హస్తి సుహోత్రునకును,
చెలగి యాతని మకుటాభిషిక్తుజేసి,
స్వర్ణయుగమును సృష్టించె, ప్రభుని గూర్చి
వ్రాయబడెను సువర్ణాక్షరముల జరిత; 337

వ॥ తదుపరి సతీసమేతుండై 338

కం॥ వానప్రస్థాశ్రమమును
పూనియు, చూడ్కులను నిల్పి భ్రూమధ్యమునన్
గానల సతితో తపముం
భూనాథు డొనర్చిముక్తి ముగుదన్ పొందెన్ 339

వ॥ తదుపరి వేటొండు కథ విన కుతూహల పూరిత చిత్తులై శిష్యులు శ్రీ మదలసాని రామనాథ శర్మంజేరి ప్రార్థించిన నతండు నృగమహా రాజు చరితంబు వివరించ బిందు మాధవి జయకృష్ణ, శశిరేఖ విజయ రాజు మహోత్సాహులై 340

కం॥ వింటిమి కథలం బెక్కులు
మంటిమి మీ కృపను మేము మాతా మహ నే

కొంటిమి కథన్యామృత మీ
కొంటిమి విన నృగు పతీశు గూర్చి మహాత్మా 341

కం॥ నావుడు గురుదేవుడు త
ద్భావక్షీరాబ్ధి మథిత భవ భారత కా
వ్యావిష్కృత రసమయ నృగు
భూవిభు కథనంబు జెప్పబూనె నియతిమై

కం॥ యదుకుల చంద్రుడై దితి సుతాంతకుడై శ్రితరక్షకుండునై
సుదతి యశోదసూనుడయి సుందర వల్లవ కామినీ కుచా
గ్రగదధ తపాంగ భంబర శరండ మనోహర దీర్ఘ నేత్రుడై
ముదమున ద్వారకా నగరమున్ హరి యేలుచునుండె గృష్ణుడై 343

శా॥ నానారాజ సమూహముల్ గొలువగా నందాదివృద్ధుల్ నిజ
స్థానాదిష్టిత పీఠులై వెలయ స్వస్థానంబులందెల్లరున్
సేనానుల్ ప్రజలెల్లరుండ సభలో జిష్ణుండు గొల్వుండె స
న్మానుల్ నారద తుంబురాది సురబృందముల్ నుతిల్ సేయగన్ 344

మ॥ అపు డచ్చోటికి పర్వుపర్వునను భృత్యుండొక్కడే తెంచి కృ
ష్ణపదాంబోరుహ యుగ్మమంటి పలికెన్ చోద్యంబహో దేవ! మీ
రిపుడే వచ్చియు మంచినీటి మడుగందీదాడు చున్నట్టి తో
రపుఘోరంపు శరండమున్ దునిమి సంరక్షించు మాదీనులన్ 345

చ॥ అనవుడు కృష్ణమూర్తి మది నబ్బుర మందుచు తోడివారితో
జని కనియెన్ మహాభయద సంచిత చిత్రవిచిత్ర వర్ణసం
జనితమహేంద్ర చాప రుచి జాలము పర్వగ లేతయెండలో
కన విన రాని తొండను నొకండు జలాశయ మందునంతటన్ 346

మ॥ దనుజారింగని యాశరండమతి వింతంజెందగా జూపరుల్
మనుజేశుండయి వచ్చిమ్రొక్కెడి మహాత్మా! నీదు సందర్శనం
బున శాపంబును వీడి ముక్తుడయితిన్ దోషంబులన్ సైచి ము
క్తి నొసంగంగదె యచ్యుతా భవహరాకృష్ణా నమో పాహిమాం 347

ఉ॥ అల్లసుయోధ నాధిపు మహాసభద్రోవది కన్నిచీరలే
చల్లని చూపొసంగెను, గజంబును గాచిన చూపదెద్ది, యా
వల్లవ కామినీ జనుల పావనజేసిన చూపదెద్ది యా
చల్లని చూపె నన్నిపుడు శాప విముక్తుని జేనె మాధవా! 348

:- వృత్త గర్భకందము :-

చం॥ వరకరుణా స్వరూపుడవు భాసుర మూర్తివి వేడితిన్ వసుం
ధర వడి నీగదే సిరుల ధైర్యము తేజము గొల్తు ప్రేమ బం
ధుర చరణాంబు జాలబడి, దుర్భర బాధలడంచు మాధవా
పరమ పితా ప్రసన్న జనపాలక పాలయమాం రమాపతే 349

కం॥ కరుణా స్వరూపుడవు భా
సురమూర్తివి వేడితిన్ వసుంధర వడినీ
చరణాంబుజాల బడి, దు
ర్భర బాధలడంచు మాధవా పరమ పితా! 350

వ॥ తద్విధంబున శాపవిముక్తుండై హరిని కీర్తించుచు గట్టుజేరిన, యారాజ
పుంగవుంగౌగ లించుకొని శాప కారణంబడుగుడు నతండేను 351

చ॥ నృగుడను పేరుగల్గు ధరణీతలనాథుడ దానశీలుడన్
బగరనైన కావుమని పల్కిన గాచెడు ధీరుడైన నే
నగణిత గోచయం బహరహంబును దానము జేయుచుంటనీ
పగిదిని తొండనై బ్రతకు భారము నీడ్వగ వచ్చె నచ్యుతా! 352

వ॥ అర్థులకు నిరంతర దానంబు చేయుట కలవాడుపడ్డ నేను 353

ఉ॥ పాడినొసంగు ధేనువుల బావని కిచ్చితి వేయిగోవులన్
వేడిన, నందొకండెటులో వీడ్వడి మందనుజేరె, దానితో
కూడ నెఱుంగరామి ననుగోరిన వేరొక వ్యక్తికీయ నా
బాడబు నింటిలో మొదటి పాఱుడు ధేనువు జూచి కోపియై 354

ఉ॥ ఆతడు నీతడుందగవు లాడుచు కొల్వును జేరవచ్చి యో
భూతల నాథధేనువును ముందుగ దానము నాకొసంగ రే,
మేతకు బోయి తప్పియది మిమ్ముల జేర మఱొక్క వ్యక్తికిన్
నీతియె దానమివ్వ ధరణీసురు ద్రవ్యము దాక వచ్చునే 355

కం॥ అనవుడు నిరువుర బ్రాహ్మణు
లను భక్తినుతించి కరములను మోడ్చియు, త
ప్పును సైచి, దిద్దు కొనుదా
రిని చూపుడటంచునే పరి పరి విధంబుల్ 356

కం॥ మనమురియ వేడుకొన్నను
కనికరమటులుంచు, మమిత కఠినత్వముతో
తనదే తనదని యాపశు
వునకై పోట్లాడ బాడబులు, వేదనతో 357

వ॥ నేను వాని నివారించుటకై యత్నించి వేరుమార్గంబులేక చేతులు
మోడ్చి శిరంబునరందిడుకొని మొదటి బ్రాహ్మణుని గాంచి 358

చం॥ తెలియక దప్పుజేసితిని ధీవర దానికి మాఱు వేయియా
వుల నిపుడిత్తునయ్యదయ బూనగదయ్య, క్షమింపు మయ్య యం
జలిఘటి యింతునయ్య యన జక్షువులందున గెంపులీనగా
బలికె నతండు నేను మును పట్టిన దానము వీడ వెఱ్ఱినే 360

చం॥ అనవుడు నేను రెండవ ధరామరు గాంచి నమస్కరించి, కై
కొని పదివేల ధేనువుల కూర్మిని యాతని కావు నిచ్చి నన్
మనుపు మటన్న నా పలుకు మన్నన సేయక పోయెనీత, డా
మునుపటి బ్రాహ్మణుండలుకబూని శపించెను నన్నుతొండగాన్ 360

చం॥ అరయక చేసినట్టిపని కంతటి శిక్ష భరించి నట్టినే
సరసిజ నాభ నీకరుణ శాప విముక్తుడనైతి ద్వారకా
పురవర యంచు మ్రొక్కి నృగు భూపతి గొగిట గారవించియా
వరదుడు వీడుకొల్పె జనవాహిని పల్కగ జైజయధ్వనుల్ 361

చం॥ కొనియును శాపమున్ వెతలగుందిన దానగుణంబు వీడకన్
ఘనగుణ శాలియానృగుడు క్ష్మాతల మేలుచు దానశీలుడై
తనయుని రాజజేసియు ముదంబున మోక్షపథాను వర్తియై
చనియెను శాశ్వతుండగుచు సర్వదయామయులోన లీనమై 362

వ॥ ఇవ్విధంబున బుద్బుదంబను పాంచ భౌతిక శక్తి వినిర్మితంబునైన
శరీరంబును వదలి శాశ్వతంబును సుఖ ప్రదంబునగు నిర్వాణ పథంబు
జేరి నృగుడు యశస్సాంద్రుండాయె నన 363

కం॥ మామా! మానవ కులపతి
నామంబును దశలలో మనంబులలో దీ
వ్యామని పూయగ తీయగ
ధీమతి! వివిచితిరితేట తెల్లము కాగన్ 364

కం॥ అయ్యాదిమ వాసుల బ్రతు
కెయ్యే మార్పులను జెందె నేగతి మారెం
జయ్యన దెల్పగదే మా
మయ్యా యని వేడుచుండు నమరజ్యోతిన్ 365

వ॥ గని మునుశ్రీయలసావి రామనాథ శర్మ పట్టాభి సుగుణ దయానంద దాము దైవకటాక్షాది శిష్యతతి కెఱింగించిన సాంఘిక జీవన పరిణా మంబును వీరికిం దెలుపు విధానంబెట్టిదనిన

-: సాంఘిక జీవనోద్భవ విధానము :-

సీ॥ తెలివి గలుగు మానవులకంటె జంతువుల్
బలము గల్గియుంట వలన నవియు
తిరగబడుచు వీరి దినుచుంట చేబిడా
రమ్ముల లోజీవితమ్ము గడప
సాగినారందున శారీరకంబుగా
బలశాలురను నాయకులుగ దోడి
వారి రక్షకులుగ వర్తించు చునుజీవి
తములు జంతులరీతి దరలి పోగ

తే. గీ॥ ఆదిమనివాసి జీవించెనందునిందు
గుహల యందున జెట్లపై గొన్ని యేండ్లు
నీటి పట్టుల గుడిసెలు నెలవు కాగ
బ్రతికె పిమ్మట వేటజీవనము కాగ 367

కం॥ గుంపులుగ నుంట చేత బ
యంపడి జంతువులు దూరమైచను వేళన్
దెంపున వానిని శిలలం
జంపుచు పలలము భుజించ సాగిరి వారల్ 368

-: శిలాయుగము :-

కం॥ శిలలం గరముల నాయుధ
ములుగా వాడుచును జంతువుల జంపుటచే

శిలాయుగమనిరి శాస్త్ర
జ్ఞులు దన్నిర్ణీతకాల గతినిచరితలోన్ 369

వ॥ తచ్ఛిలాయుగంబును 370

తే: గీ॥ పూవి ప్రాచీన మధ్య నవీనయుగము
లంచు చారిత్ర్యకులు విభజించినారు
క్రొత్తభావాలు హృదులరేకొత్త ప్రకృతి
పైన విజయమ్మునకు బ్రాణి ప్రాకులాడె 371

సీ॥ గుండ్రాళ్ల మృగముల గొట్టి చంపు భుజించు
దశ మెల్ల మెల్లగా దాటిపోయె,
రాతి గునపముల రాతి గొడ్డండ్లను
వాడెదు పద్ధతి వదలివైచి
శిలలచే నతి సునిశితమైన యాయుధ
ముల జేయు పలు పద్ధతుల నెఱింగె
గుహావాసమును వీడి గుడిసెల నివసించు
బ్రతుకుల కతడలవాటుపడియె

తే. గీ॥ నీరు నిప్పుల నుపయోగ నిరతి దెలిసె
గుంపుగానుంటలో మెలకువ గ్రహించె
ఆదిమనివాసి క్రమముగా ననుభవంబె
పాఠముగ బుద్ధి వికసింప ప్రబలమొందె 372

సీ॥ వేట య తమ ముఖ్యవృత్తి యౌటందాన
గలుగు పలుమెలకువల గ్రహించి
పందుల పెంపక మందు నిష్ణాతులై
విశ్వాస పాత్ర మౌ వేపిచయము

బెంచుచు నిరతంబు, వేటలో వానిసా
యమ్ము గైకొనుచు మాంసమును వండి
తినుచు గానల నదీతీరాల లోబిడా
రంబుల బ్రతుకు మార్గముల దెలిసి
తే. గీ॥ సంఘటిత శక్తిలోగల సారమెఱిగి
నాయకులపట్ల వినయ విధేయతలను
కలిగి, వారిని ప్రీతిమై గౌరవించు
దశల నీశిలాయుగములం దాటినాడు 373

ఆ. వె॥ భూషణములుకాగ బూసల గవ్వల
నార తోడగూర్చి హారములుగ
వేసికొనిరి నాడు విస్తృతంబుగ జనుల్
పలురకాల వర్ణములు సెలంగ 374

కం॥ శిలలను నాగరికంబుగ
మలచుచు వివిధప్రయోగ మార్గములందున్
మలయ నవీన శిలాయుగ
కలితులు జీవించినారు కల్పనమొప్పన్ 375

వ॥ ఇవ్విధంబున ప్రాచీన మధ్య నవీన శిలాయుగమందలి మానవులు నిరంతరమైన శ్రమతో ప్రకృతితో పోరాడుచు. కొన్ని యెడల విజయులగుచు. మఱి కొన్నిచోట్ల భయంకర పరాజయంబు బొందుచు, అనుభవమే పాఠముగా ప్రకృతి ప్రాంగణమే పాఠశాలగా బుద్ధి వికసన గలుచుండగా 376

కం॥ వివిధాయుధముల హృదయ
స్తవ దేవప్రతిమలన్, ప్రశస్తములగు పెన్
శవపేటికలన్ శిల్పులు
నవలీలగ జేయసాగి రమిత నిపుణతన్ 377

కం॥ భూతంబులు దయ్యంబులు
ప్రేతాత్మక నమ్మకములు బెరుగంజనులున్
నీతి నియమముల చొప్పున
భీతిం జీవించినారు పెద్దలనానన్ 378

కం॥ ఎవరేయాయుధ ధారిగ
వివసించునో వానిచావు నియతి జరిగినన్
నవినయముగ నద్దానిని
శవ మృద్ఘటమందునిడుట చట్టంబయ్యేన్ 379

సీ॥ సంకటంబులనుండి సర్వ భూతంబుల
సంరక్షణముజేయు శాంతమూర్తి.
సర్వజీవులకు విశ్చయ సత్య విజ్ఞాన
దీప్తిం బ్రసాదించు దివ్యమూర్తి
బాహ్యాంతరింద్రియ వ్యాపారములడంచి
మనసులయ మొనర్చు మహితమూర్తి
ఆదికూర్మము కభేదాశ్రయమై మహా
విష్ణు మాయగ ధాత్రి వెలయుమూర్తి

తే. గీ॥ రేపి జఠరాగ్ని దావిని బాపగల్గు
మాతృ రూపిణియై ధాత్రి మలయుమూర్తి
శ్రీ మహాతత్త్వ శక్తికిం జేతులెత్తి
మ్రొక్కులిడుచుంటి నీవె నాదిక్కువనుచు 380

నవశక్తివగుచు మానవతకు దైవ శ
క్తులచిచ్చి బ్రోచెడు లలితమూర్తి.
తగ విరాణ్మూర్తివై జగతి నిల్పుటకుగా
మగువగా బుట్టిన మాన్యమూర్తి

శిశువుల గనిపెంచు స్థితి దెల్పగా తల్లి
వై దేవతారాధ్య వైనమూర్తి
ఓంకారి, ఐంకారి, హ్రీంకారి క్లీంకారి
చాముండ విచ్చే ప్రసన్నమూర్తి

తే. గీ॥ తప్పులన్ సైచి నాపయిం దయ వహించి
కావ్య యజ్ఞంబునందున గలుగ జయము
దీవెనలనిమ్మ తల్లి నీ దీవెనలవి
అక్షయంబగు శ్రీరామరక్ష నాకు 381

సీసమాలిక ;-

చిత్తూరు పట్టణ స్థిర నివాసుండ, ను
పాధ్యాయ వృత్తి జేపట్టినాడ,
నెనిమిదవ తరగతివిగల యప్పుడే
వ్రాసితి "అమ్మ" కావ్యమును; నూత్న
యౌవన కాల మందమలిన శృంగార
భక్తి సుధారస ప్రాభవములు
పొంగులువాఱ "ముముక్షువు" కావ్యమున్
వ్రాసితి;— మొగలుల వైభవాల
చిహ్నమై మిగిలిన "సిక్రీశిధిల" ఖండ
కావ్యముజేసితి; కవివతంసు
లెల్ల రానందింప "యెఱ్ఱనేల"ను కావ్య
రచనజేసితి వీరరసము తొణక;
"పల్లెసీమ"ను వారపత్రికానేత ప్ర
జాకవియైనట్టి చంద్రునకును
వ్రాసి "శృంగార తరంగాలు" సత్కృతిన్
అంకితమిచ్చితి; అద్భుతముగ

"పద్మావతీ శ్రీనివాస కల్యాణంబు"
వ్రాసితి నృత్య రూపకముకాగ;
ప్రజ మతింపగ "కృష్ణ పారిజాతం"బను
గేయ రూపకము లిఖించినాడ
నూత్నముగా "ఓ తెనుగుతల్లి మాకల్ప
వల్లి" గేయ కవితవ్రాసి కృతికి
భర్తగాజేసితి బాలకృష్ణారెడ్డి
గారిని;— శ్రీ విశ్వభారతమున
పాంచభౌతిక పర్వభాగ పూర్వేందిరన్
దైవ కటాక్షుడు ద్వాహమాడె;
అలసాని రామానాథాచార్య గరుణ శ్రీ
వేంకటరెడ్డి దీవెనల బలము,
సత్కవి వీ. వి. యల్., సరసుడు వై. కే. వి.
గార లందించిన కవనశక్తి
కారణంబుగ విశ్వభారతమును వ్రాసి
నాడ మీ ముందిడినాడ. నేను
రుక్మిణీ తుప్పయార్యుల కూర్మి సూనుడ
జయరాముడనువాడ;- సద్గుణుండు,
మునసామిరెడ్డి సత్పుత్రుం డుదారుడు
శ్రీ బాలకృష్ణుని స్నేహితుండ
ధరగట్టమంచి భాస్కరరెడ్డి సుతుడైన
దైవ కటాక్ష ప్రధాన హితుడ

తే. గీ॥ వరున మాపేర్ల మొదటి శబ్దముల వదలి
శేష శబ్దంబు లొకటిగాజేర్చి నేను
"రామకృష్ణ కటాక్ష"డన్ నామమొప్ప
వ్రాయుచున్నాడ నీ విశ్వభారతమును.

గద్యము

ఇది
శ్రీమదల
సాని రామనాథ
శర్మ పాదాంభోరుహ
మరంద పానమత్త చిత్తుండును
కవితారసజ్ఞ సత్కవీంద్ర శ్రీవాసిలి
వేంకట నరసింహాచార్య ప్రబోధితుండును
మిత్ర నామానుసూచిత రామకృష్ణ కటాక్షాభి
ధానుండును, రుక్మిణీ కుప్పయార్యుల పుత్రుండును, కృష్ణ
వేణీ వల్లభుండును, శీర్కాణీగరవంశ, షడంశ సంభవుండును,
వశిష్ట గోత్రోద్భవుండును, వైఖాయన సూత్రుండును, చిత్పుర
పట్టణ నివాసుండును, నైన జయరామ విరచిత శ్రీమదాంధ్ర
విశ్వభారతమున, పంచాశ్వాసయుక్త పాంచ భౌ
తిక పరోత్తరార్థంబున షడ్చక్రవర్తులైన హరి
శ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవ, సగర కార్త వీర్య
శిభి చక్రవర్తుల కథా కథనంబులును
షోడశ మహారాజులైన
అంబరీష, గయ, పృథువు, యయాతి, శశిబిందు, మాంధాత, భగీరథ, దిలీప
పరుశురామ, శ్రీరామ, రంతిదేవ, అనంగ, మరుత్తు
సుహోత్ర నృగ మహారాజ చరితంబులు
సర్వస్వంబు సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక

పుట సంఖ్య	గద్యం/ పద్యముసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
1	మంగళాచరణం	2 పంక్తి	హృచయ	హృదయ
	..	4	విశ్వభారతము	విశ్వభారత
2	3	3	తిరుట్పాదై	తిరుట్పావై
3	3	1	ఇమ్మవంచు	ఇమ్మటంచు
3	5	1	అగమ్యమైనదయు	అగమ్యమైనదియు
4	1	1	ఎచల	విచల
4	1	4	నెలుగాత	నేలుగాత
4	2	7	మహార్గవ	మహార్ణవ
3	6	2	తొణతన్	తొణకన్
3	7	4	జేయవేయమమున్	జేయవేమమున్
4	8	2	నెడంధలు	నెడందలు
4	9	1	పలుదఱంగులు	పలుతెఱంగుల
9	32	1	బిడియని	బిదియవి
9	34	4	లరిణిమంబు	లరుణిమంబు
14	56	8	విరాచ్యమౌ	విర్వాచ్యమౌ
14	56	9	నాట్యరీ	నాట్య
14	68	2	విరతమును సత్కళాకారు	నిరతము కళావిశారదులదయం
15	60	2	మాజు	మారాజు
15	64	3	ఇంపెసలారా	ఇంపెసలార
18	80	2	సంకలితునిక్	సంకలితునిన్
18	80	2	సత్యాశ్రయునిక్	సత్యాశ్రయున్
28	120	1	వైజ్ఞానికమువ	వైజ్ఞానికముగ
30	139	2	కమలత	కమలిన
33	150	1	ఘూక	ఘూక
36	3	4	చిల్వ	బిల్వ

పుట సంఖ్య	గద్యం/ పద్యముసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
40	178	2	బుద్ధిభూమీశు	భూమీశు
44	196	2	మ్రొక్కిహృదయ	మ్రొక్కితప్త హృదయ
49	222	1	అని	అన
50	224	2	వరమున్నేందితి	వరమున్నేబొంది
50	235	4	నెడమనిమురుచు	నెడమచేతనిమురుచు
52	237	3	వెదకిగునుచు	వెదకికొనుచు
53	239	3	లోహితుదనా	లోహితు దనా
53	240	2	బరికించిగాలేక	బరికించ
53	240	2	ప్రాగ్దిశంజేరె	ప్రాగ్దిశంజనించె
53	240	6	హృదయమై	హృదయయై
54	245	2	అరిరార్గుణ	అరిరాడ్గణ
54	24[illegible]	5	వియచ్చనులు	వియచ్చరులు
61	278	4	విసరిలె	వి స్తరిలె
63	288	4	జీవులను	జీవులును
64	287	1	ద్విచరంబులు	ద్విచరంబులునుం
64	287	2	మనుచుండుట్టి	మనుచుండునట్టి
65	299	2	జేసిబుట్టె	జేసిపుట్టెనాపైదన్మాత్ర
65	300	1	లరిదినుండి	లందునుండి
66	302	2	నిపుణత్వముచేని	నిపుణత్వముచే
67	305	2	చూడదని	చూడగానది
67	307	1	మునులనెల్ల	మునులకెల్ల
67	307	4	భక్త	భక్తి
76	37	12	నిల్వగలదు	నిల్వగలము
79	51	2	దేవ్యాలయముల	దేవ్యాలయమున
80	64	6	నడవుమన	నడపుమని
83	69	3	నారాధనంజేసితీ	నారాధనావృత్తి. సీ
83	74	2	చెలువంబవాచ్వమగు	చెలువంబవాచ్యమగు

పుట సంఖ్య	గద్యం/ పద్యంసంఖ్య	వరస	తప్పు	ఒప్పులు
85	81	2	నమలచెనో	మలిచెనో
86	86	4	రాజులందరాజంట	రాజులందఱకాజంట
87	92	12	ముహోర్తాన	ముహూర్తాన
91	114	3	ధూత్యక్రీడ	ద్యూతక్రీడ
93	124	1	పంతంబు	పంతము
107	170	1	ధైర్యముమూని	ధైర్యమునూని
107	170	2	రాడు రాదనెడుశంక రాకపోయెనెద జిచ్చడ	మనంబును క్రుంగదీయగా రేగవడంక దేహమున్
..	17	2	బెండవడి	బెండువడి
..	..	2	పాపద్మములు	పాదపద్మములు
..	..	3	నెలుగెత్తి	యెలుగెత్తి
113	200	1	పురింబున	పుతంబున
115	215	1	కరంబున	కరంబున్
..	..	4	పట్టి	పట్టివి
117	122	3	కుర్తెగా	కుమార్తెగా
120	135	3	వంచకులైరిదేమ	వంచకులైరి దేమి
125	263	1	తార్వాతవరణంబు	తద్వాతావరణంబు
..	264	3	వ్తెపు	వైపు
126	269	1	కౌగిటం	కౌగిట
127	274	2	వనమునబాను	వనమున పెను బా
128	281	2	సదృశ్యమై	సదృశమై
..	..	3	నన్నడువు	నన్నడవు
132	302	1	కెలుచు	తేలుచు
..	305	1	హైడ్రోజను	హైడ్రొజాను
..	..	7	మాల్దివులు	మాల్దీవులు
..	..	7	సవని	నవని
..	306	1 & 2	దానితల మీటర్లుగలిగి	దానితల రెండు మీటర్లు పొడవుగలిగి

పుట సంఖ్య	గద్యం/ పద్యంసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
133	307	1	సెఫియల	సెఫియలు
133	307	4	తంఠములగ	తండములుగ
..	308	1	ఠేలు	తేలు
..	..	ఆరవపంక్తి	గొల్లభామలు	కీచురాళ్ళు మఱియు
135	314	3	స్పాంని	స్పాంజి
..	318	1	బీడి	బీజ
..	..	2	జన్మలకునాశ్ప్రదము	జన్మలకునాస్పదము
138	8	4	గుణత్వర	గుణతత్వర
139	13	4	జై యనగా	జై జై యనగా
139	15	8	బ్రఅవిధముతును	అవిధముబ్రతుకు
141	22	2	కెంత	జింత
142	26	2	భూములు	బాములు
..	..	3	బామీసుర	భూమీసుర
..	..	4	తగున్	తగన్
143	30	2	వెల్లి విరయ	వెల్లి విరియ
145	40	1	నాగవిభుడు	నాగరాడ్విభుడు
149	62	1	వహోద్భుత	మహోద్భుత
150	65	1	తలపులుకడు	తలపులుపొంగడు
..	65	4	కాంతుల	కంతుల
..	67	2	మనవునుగుల	మనువుంగుణ
..	68	2	నొనంగి	నొసంగ
152	79	2	చేదయు	చేవయు
153	85	3	దొర్లుచుంచ	దొర్లుచుండ
154	90	4	చిరాకున నహ్యము	చిరాకు నసహ్యము
154	93	2	నొకడడవిలో	నొకనాడడవిలో
155	95	3	పోయతివి	పోయితిని
156	100	4	గుమిలై	గుమిలె
156	101	4	బూచిలం	బూజలం

పుట సంఖ్య	గద్యం/ పద్యంసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
157	106	4	దూర్యశి	డూర్వశి
,,	107	2	సౌఖ్యదోల	సౌఖ్యడోల
,,	110	3	దానిజాటగా	దానిదాటగా
160	124	1	రాజాత్మ్రగా	రాజ్ఞామ్రతగా
163	143	12	జరించునవని	జరింనుచునవని
163	144	1	తనకు	తక్కిన
164	149	4	కీర్తివెన్నెల	కీర్తిపున్నమ
,,	150	4	నశ్వరసమశ్వ	నశ్వరసమునశ్వ
168	169	1	శ్వతమన బ్రాంతిని మనజుడు	శ్వతమను బ్రాంతిని మనుజుడు
168	170	2	ఛంగో	ఢంగో
,,	,,	4	పరంగున్	పరగున్
169	181	2	తండుము	తండము
170	183	4	కౌనంగియున్	కౌసగియున్
171	912	1	పులస్త్యలబ్రహ్మ	పులస్త్యబ్రహ్మ
174	209	1	శీతనగరంబు	శీతనగంబు
175	211	4	పుత్రనుంగనియె	పుత్రకుంగనియె
,,	213	2	నుశీరుండు	నుశీనరుండు
176	216	3	దానవత్వముంబట్టి	దానవత్వముబట్టి
,,	,,	7	తిమిరియున్	తిమిరమున్
177	221	3	చేతితొడ	చేతితోడ
,,	223	2	జడియగమొడ్డీ	జడియకుమొడ్డీ
,,	225	2	నొడిగిన	నొదిగిన
178	229	1	విచిత	విచిత్ర

పుట సంఖ్య	గద్యం/ పద్యముసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
179	231	4	నిందలుంలుగన్	నిందలుకలుగున్
..	234	4	ధార్మకు	ధార్మికు
..	237	4	చియాకలి	నీయాకలి
182	252	2	మోక్షపదమీ	మోక్షప్రదమీ
184	261	1	దేరమావి	రమాదేవి
185	270	2	స్వయంభవును	స్వయంభువుని
186	272	3	స్తుతముతివ	స్తుతమతిని
187	280	2	డంబరము	డంబము
202	2	3	సమ్యక్సరూప	సమ్యక్స్వరూప
203	6	1	శ్రీయలసాఖిరామనాధ	సద్గురు రామనాధ సత్
205	16	3	పాతలను	పాత్రలను
..	19	4	దరమ	పరమ
224	119	4	జలనీమ్ము	జలకమ్ము
225	123	1	మీరలెడిగిన	మీరతెరిగిన
..	..	4	దానే	దాసీ
..	..	4	సంతబు	సతంబు
..	..	4	దేవగొల్చు	దేవయానింగొల్చు
235	174	3	పుతనా	పూతమా
238	189	11	జేనికని	జేనికిని
..	..	4	గాన్పిచె	గాన్పించె
246	224	4	పినీత	వినీత
246	227	4	విలిపింతురు	విలపింతురు
247	230	3	బిగికౌంగిలి	బిగికౌగిలి
247	231	4	జాపగ	జూపగ

పుట సంఖ్య	గద్యం/ పద్యముసంఖ్య	వరస	తప్పు	ఒప్పు
248	233	3	గల్గిన ఘోరపాపచయ మత్యుగ్రంబుగా	గల్గిన ఘోరపాపచయ ముగ్రంబై నినుం
248	234	3	బిస్డ	బిడ్డ
250	246	2	తోచనండై	లోచనుండై
251	249	4	బ్రహ్మతో	బ్రహ్మలో
254	266	1	భృగువంపినన్	భృగుడంపినన్
254	267	4	దగ్నికిది పరీక్షం బెట్టు తరుణమందు	దగ్నికొక పరీక్షం బెట్ట తలచిహృదిని
256	275	2	గర్వితులై నసురులు	వరగర్వితులై యసురలు
259	292	3	పొలియింత	పొలియింతును
260	295	1	జమదన్ని	జమదగ్ని
261	300	2	వులకర్తవ్యంబంచు	వులకర్తవ్యంబటంచు
272	349	4	సాగ	సాగె
273	358	4	మానవుండు	మానవుడు
,,	361	3	నిచయంబుల నవతరము	నిచయంబు లనవరతము
276	377	4	నెదుకొద్దగ	నెదురొడ్డగ
281	404	1	మెన్న ది	మెన్న చి
299	85	1	నంఃతవురం	నంతఃపురం
302	99	4	నెదదనుదశమింప	నెదదను శమింప
303	100	3	గ్రిందుమిందు	క్రిందుమిందు
306	114	4	తాళార్క	తారార్క
308	127	2	జేస్తి	జేసి
,,	,,	5	యాశ్రము	యాశ్రమము

పుట సంఖ్య	గద్యం/ పద్యంసంఖ్య	వరస	తప్పు	ఒప్పులు
				రు - 50 - ౦౦ -
308	128	1	విద్మించి	నిర్మించి
308	129	4	దెలిపిన	దెలిసిన
309	130	4	విజత	విజిత
309	131	9	మున్కను	ముక్కను
309	134	1	విలపించు	విలపించుచు
312	144	2	శక్తివలన	వలన కరుణ
322	191	7	విడజారి	విడిజారి
323	195	2	లంకౌగిలి	లంగౌగిలి
330	232	1	నిలువప్రార్థితు	నిలుపప్రార్థింతు
332	244	8	కానదానె	కానదాయె
334	250	2	జతరుపాయంబుల	జతురుపాయంబుల
334	250	12	లతచివర్ప	లతచిగుర్ప
348	332	2	చీడె	బీడె
351	341	1	కథన్యామృత	కథనామృత
352	347	2	దోషంబులన్సైచి	పోగొట్టి దోషాల
3౦3	356	2	శిరంబునరందిడుకొని	శిరంబునందిడుకొని
354	363	1	బుద్బుధంబను	బుద్బుదంబును
354	364	2	దళలలో	దళలతో
355	367	4	రమ్మలలో	రమ్మలుగా